
: fb.com/vaartha Digital
WWW.VAARTHA.COM
epaper.vaartha.com

శ్రీకాకుళం

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

16-7-2025
బుధవారం సంపుటి: 31
సంచిక: 165 పేజీలు: 16 వెల: 6.50



# అంతరిక్షం నుంచి క్షేమంగా అవనిపైకి..

- కాలిఫోర్నియా తీరంలో ల్యాండ్ అయిన శుక్లా బృందం క్యాప్సూల్
- దాదాపు 18 రోజులు ఐఎస్ఎస్‌లో పరిశోధనల్లో పాల్గొన్న శుభాంశు, మరో ముగ్గురు వ్యోమగాములు
- అంతర్జాతీయ స్పేస్ సెంటర్‌లోకి ప్రవేశించిన తొలి భారతీయుడిగా శుక్లా రికార్డ్
- ఏడు రోజుల క్వారంటైన్‌కు ఆ నలుగురు
- గగన్‌యాన్‌కు దారివేసిన శుక్లా: ప్రధాని మోడీ అభినందనలు
- కుమారుడు క్షేమంగా తిరిగిరావడంతో తల్లిదండ్రుల ఆనందబాష్పాలు

**న్యూయార్క్, జూలై 15:** అంతరిక్ష యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకుని భారత్ కీర్తి పతాకాన్ని సమున్నతంగా ఎగరేసిన మన ముద్దుబిడ్డ శుభాంశు శుక్లా పుడమికి తిరిగొచ్చాడు. శుక్లాతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములతో ఐఎస్ఎస్ నుంచి బయల్దేరిన క్రూ డ్రాగన్ ది213 గ్రేస్ క్యాప్సూల్ మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు కాలిఫోర్నియా తీరంలో సురక్షితంగా ల్యాండ్ అయింది. జూన్ 26, 2025న భారత్ వైమానిక దళ టెస్ట్ పైలట్ గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా >>2

# సత్వరమే నిధులు మంజూరు



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసిన సిఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని, ఎంపిలు

### రాష్ట్రానికి సాయం పెంచి ఆదుకోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరిన సిఎం చంద్రబాబు

### వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ

### పోలవరం, బనకచర్ల వివరాలు తెలిపిన ముఖ్యమంత్రి

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రహోం మంత్రి అమిత్ షాతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై ఇరువురు నేతలు చర్చించారు. ముందుగా మాజీ కేంద్రమంత్రి టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతి రాజును గవర్నర్‌గా నియమించడంపై హోంమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం ధన్యవాదాలు తెలియచేశారు. అనంతరం రాష్ట్రానికి చెందిన పలు అంశాలపై అమిత్ షాతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సాయం అందించే అంశాలపై సీఎం హోం మంత్రికి వివరించారు. గత ఏడాదిగా క్లిష్టమైన పరిస్థితుల్లో రాష్ట్రానికి అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలియచేసిన ముఖ్యమంత్రి కేంద్రసహకారంతో ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని తెలియచేశారు. అయితే ఇప్పటికీ ఆర్థిక వనరుల పరంగా తీవ్రమైన కొరతను ఎదుర్కొంటున్న ఏపీకి కేంద్రం నుంచి మరింతగా సహకారం అందించే అంశాన్ని సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారు. విభజన వల్ల ఏపీ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని నిధుల కేటాయింపులు చేసేలా చూ డాలని 16వ ఆర్థిక సంఘానికి నివేదించామని >>2

## హంద్రీ నీవా ఫేజ్-1

# కాలువల విస్తరణ పూర్తి

### 3,850 క్యూసెక్కులకు పెరిగిన సామర్థ్యం

### వంద రోజుల్లో లక్ష్యాన్ని పూర్తి చేసిన సర్కార్

### తీరనున్న సీమ తాగు, సాగునీటి కష్టాలు



**గుంటూరు,జులై 15,ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం చొరవ, వేగవంతమైన నిర్ణయాలు రాయ లసీమకు జలసిరులు తెచ్చాయి. హంద్రీనీవా ఫేజ్1 కాలువల విస్త రణ పనులు పూర్తి కావటంతో సీమ జిల్లాలు సస్యశ్యామలం కానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 17వ తేదీన నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద విస్తరణ పూర్తైన హంద్రీనీవా కాలువకు నీటిని విడుదల చేయనున్నారు. ముందు ప్రకటించినట్టుగానే వంద రోజుల్లో ఈ కాలువ విస్త రణ పనుల లక్ష్యాన్ని కూటమి ప్రభుత్వం పూర్తి చేసింది. రూ.696 కోట్లతో చేపట్టిన ఈ విస్తరణ పనులతో హంద్రీనీవా ఫేజ్ 1 కాలువ ప్రవాహ సామర్థం 3850 క్యూసెక్కులకు పెరిగింది. రాయల సీమకు తాగు, సాగునీరివ్వాలన్న సంకల్పంతో రోజువారీ టార్గెట్లు పెట్టి మరీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఫేజ్ 1, ఫేజ్ 2 కాలువ పనుల్ని పరుగులు పెట్టించారు. ప్రస్తుతం ఫేజ్ 1 కాలువ విస్తరణ పనులతో అదనంగా 1600 క్యూసెక్కుల మేర నీటిని తరలించేందుకు అవకాశం కలిగింది. దీంతో జీడిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి సామర్థంతో నీటిని నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. తద్వారా కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో ఆయకట్టుకు సాగునీరు, 33 లక్షల మంది ప్రజలకు దాహార్తిని తీర్చేలా కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేసింది. మల్యాల నుంచి జీడిపల్లి వరకూ 216 కిలోమీటర్ల మేర హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు పూర్తి కావటంతో జీడిపల్లి, కృష్ణగిరి, పత్తికొండ, గాజులదిన్నె సహా స్థానికంగా రాయలసీమ జిల్లాల్లోని చెరువులను కూడా నీటితో నింపనున్నారు. దీంతో సీమ జిల్లాల్లో భూగర్భజలాలు >>2



హైకోర్టు జడ్జిగా

# బి.దేవానంద్

### మద్రాసు హైకోర్టు నుండి బదలీకి రాష్ట్రపతి ఆమోదం

**విజయవాడ.జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** జస్టిస్ బట్టు దేవానంద్ ఏపీ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఆయన మద్రాస్ హైకోర్టు నుంచి మళ్ళీ ఏపీ హైకోర్టుకు వచ్చేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఆమోద ముద్ర వేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర న్యాయశాఖ సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ దేవానంద ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా త్వరలో ప్రమాణం చేయించనున్నారు. ఏపీ హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తుల నియామకానికి ఆమోదమున్న విషయం తెలిసిందే. జస్టిస్ బట్టు దేవానంద్ రాకతో ఏపీహైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 29కి చేరుతుంది. ఏపీహైకోర్టులో ఆయన4వ స్థానంలో >>2

## ఐటి, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లలో

# 10లక్షల ఉద్యోగాలు


**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** రాబోయే నాలుగేళ్లలో ఐటి, ఎలక్ట్రానిక్స్, డాటా సెంటర్లు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ (జిసిసి) ద్వారా 10లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అధికార యంత్రాంగం పనిచేయాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజిఎస్ శాఖల ఉన్నతాధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐటి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జిసిసి), డాటాసెంటర్ల ఏర్పాటుకు ఇప్పటివరకు 95 ప్రముఖ సంస్థలు లక్షకోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని, ఆ సంస్థలు త్వరితగతిన తమ యూనిట్లను ఏర్పాటు చేయడానికి అవసరమైన అనుమతులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్రతిష్టాత్మక సంస్థలైన టిసిఎస్, కాగ్నిజెంట్ సంస్థలకు విశాఖలో ఇప్పటికే భూకేటాయింపులు పూర్తిచేశామని అధికారులు తెలిపారు. ఆ సంస్థలు సాధ్యమైనంత త్వరగా కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఇటీవల తమ బెంగళూరు పర్యటనలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జిసిసి)ల ఏర్పాటుకు ఎఎన్‌ఎస్ఆర్, సత్వ సంస్థలు ఎంఓయులు కుదుర్చుకున్నాయని, ఈ రెండింటి ద్వారానే యువతకు 35వేల ఉద్యోగాలు రానున్నాయని చెప్పారు. ఎంఓయులు చేసుకున్న సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ యూనిట్లు ఏర్పాటు చేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు. రాష్ట్రానికి వచ్చే చిన్న సంస్థల కోసం 26 జిల్లా కేంద్రాల్లో కో వర్కింగ్ స్పేస్ సిద్ధం చేయాలని సూచించారు.

### ఆ దిశలో కంపెనీల ఏర్పాటుకు చర్యలు

### మరింత సులభంగా 'మనమిత్ర' సేవలు

### రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో 95 సంస్థలు

### సమీక్షలో మంత్రి లోకేష్



మంగళవారం ఐటి, ఎలక్ట్రానిక్స్, జిసిసి, డేటా సెంటర్లపై సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి నారా లోకేష్

**త్వరలోనే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్:** రాష్ట్రంలో నవీన ఆవిష్కరణలు, స్టార్టప్‌ల ప్రోత్సాహానికి తలపెట్టిన రతన్ టాటా ఇన్నోవే >>2

# ఏబివిపై చర్యలు నిలిపివేత

**విజయవాడ,జూలై15.ప్రభాతవార్తప్రతినిధి:** పదవీ విరమణచేసిన మాజీ అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఇంటెలిజెన్సీ) ఏబి వెంకటేశ్వరరావుపై నమోదైన క్రిమినల్ ప్రొసీడింగ్స్‌పై చర్యలను నిలిపివేస్తూన >>2

# ఎంపి మిథున్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

### మద్యం ముడుపుల కేసు



**విజయవాడ.జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురైంది. మద్యం ముడుపుల కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని మిథున్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ని కొట్టేస్తూ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ దశలో ముందస్తు బెయిల్ ఇవ్వలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. మద్యం ముడుపుల కేసులో ఎంపీ మిథున్ రెడ్డి ఏ4 నిందితుడిగా ఉన్నారు. మద్యం ఆర్డర్లు, సరఫరా వ్యవస్థ గతంలో ఆన్‌లైన్ పద్ధతి ద్వారా పారదర్శకంగా ఉండేదని, దీనిని మాన్యువల్ విధానంలోకి తీసుకురావడంతో ఎంపీ మిథున్‌రెడ్డి (ఏ4) కీలక పాత్ర పోషించారని సీఐడీ/సిట్ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా హైకోర్టులో వాదనలు వినిపించారు. ముడుపులు అందిన కంపెనీలకే మద్యం సరఫరా అనుమతులిచ్చారని లూథ్రా తెలిపారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వల్ల రాష్ట్ర ఖజానాకు రూ.3,500 కోట్ల నష్టం జరిగిందని అన్నారు. ఆ సొమ్మును మళ్లించడంలో మిథున్‌రెడ్డి ప్రధాన పాత్ర పోషించారని మద్యం కుంభకోణానికి వ్యూహరచన వేసిన నాటి నుంచి దానిని అమలు చేసే వరకు మిథున్‌రెడ్డి కీలక వ్యూహకర్తగా వ్యవహరించారంటూ సాక్షులు వాంగ్మూలం ఇచ్చినట్లు వాదనలు వినిపించారు. ఇంకా దానికి సంబంధించిన ఆధారాలు లభించాయని వివరిం చారు. మిథున్ రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారిస్తే >>2



మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులను కలిసిన టిడిపి బృందం

## వలసదారులు, వృద్ధుల

# చేర్పు కోసం ప్రత్యేక చర్యలు

### కేంద్ర ఎన్నికల కమిషన్‌కు టిడిపి వినతి

### ప్రత్యేక యాప్ ద్వారా ఓటరు సవరణ చేయాలి

**విజయవాడ.జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** భారత ఎన్నికల సంఘం తీసుకువస్తున్న సంస్కరణలపై పలు కీలకమైన సూచనలని తెలుగుదేశం పార్టీ చేసింది. ఈసీతో ఇవాళ(మంగళవారం, జులై 15) ఆరుగురు సభ్యుల టీడీపీ బృందం ఢిల్లీలో భేటీ అయింది. టీడీఎల్పీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు నేతృత్వంలో సీఈసీ జ్ఞానేశ్వరకుమార్, ఈసీలు డాక్టర్ సుబ్బీర్ సింగ్,వివేక్ జోషిలను టీడీపీ నేతలు కలిశారు. కేంద్ర ఎన్నికల సంఘానికి ఓ లేఖను టీడీపీ బృందం అందజేసింది. ఈవీఎంలపై ఓటర్ల జాబితా పరంగా టీడీపీ నేతలు కీలక సూచనలు చేశారు. సీజీఏ ఆధ్వర్యంలో వార్షిక తృతీయ పక్ష ఆడిట్ నిర్వహించింది. పార్టీలు, ఎన్నికల విధానాల్లో మార్పులతో పాటు పలు అంశాలపై చర్చించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో అన్ని పార్టీల సూచనలు తీసుకుంటున్నామని ఈసీ తెలిపింది. బీహార్‌లో ఈసీ సంస్కరణలను టీడీపీ బృందం స్వాగతించింది. గంట సేపు కేంద్ర ఎన్నికల కమిషనర్‌లతో టీడీపీ నేతలు చర్చించారు. ఆగస్టు జనవరి మధ్య ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ జరుగనుందని సీఈసీ తెలిపారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా రూపొందించాలని లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. అపోహలకు చోటులేకుండా సంస్కరణలు అమలుచేయాలని సూచించారు. ప్రత్యేక యాప్ ద్వారా ఓటరు జాబితా సవరణ చేయాలని శ్రీకృష్ణదేవరాయలు కోరారు. ఏఐ ఆధారిత టూల్స్‌తో డూప్లికేట్, మరణించిన ఓటర్లని గుర్తించాలి. ఇపిఐసీ నంబర్లలో డూప్లికేట్ల తొలగింపు, ఆధార్‌తో క్రాస్ వెరిఫికేషన్ ,సరికొత్త బయోమెట్రిక్ పద్ధతికి మార్పు సూచన బీఎల్‌ఏలకు చురుకైన పాత్ర కల్పించాలి. బూత్ లెవెల్ ఏజెంట్లకు డ్రాఫ్ట్ రోల్స్ ముందుగానే ఇవ్వాలి. అన్ని గుర్తింపు పొందిన పార్టీలకు సమాన హక్కులు ఉండాలి. పబ్లిక్ యాక్సెస్, పారదర్శకతకు బలమైన పిలుపు. జిల్లా వారీగా డాటా విడుదల చేయాలి. ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపుల వివరాలు వెల్లడించాలని సూచించారు ప్రజల ఫిర్యాదుల కోసం రియల్ టైం డ్యాష్‌బోర్డు ఏర్పాటు. చట్టపరమైన సంస్కరణలు అవసరం. బ్లాక్ లెవెల్ ఆఫీసర్లు, డిస్ట్రిక్ట్ అధికారుల నిర్లక్ష్యానికి శిక్షలు విధించాలి. రాష్ట్రస్థాయిలో ఆంబుడ్స్‌మెన్ నియామకం చేయాలి. ఓటర్లుగా వలసదారులు, ఆదివాసీలు, వృద్ధుల చేర్పు కోసం >>2

# నేటి ప్రగతికి బీజం పివి వేసినదే



మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన పివి స్మారక సదస్సులో పాల్గొన్న సిఎం చంద్రబాబు

### ఆయన 17 భాషలు మాట్లాడేవారు..

### నేడు దేశంలో ఒక భాషపైనే చర్చ సాగుతోంది..

### ఢిల్లీలో 'ది లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పివి' సదస్సులో సిఎం చంద్రబాబు

### భారత్ ప్రధానుల మ్యూజియంలో సదస్సు

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఢిల్లీలోని భారత ప్రధానుల మ్యూజియం, లైబ్రరీ ప్రాంగణంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారకోపన్యాస సదస్సు జరిగింది. ద లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ నరసింహారావు పేరుతో కేంద్ర సాంస్కృతిక శాఖ ఈ సదస్సు నిర్వహించింది. ఇప్పటి వరకు ఐదుగురు మాజీ ప్రధానులకు సంబంధించిన స్మారకోపన్యాస సదస్సులు నిర్వహించిన కేంద్ర సాంస్కృతిక శాఖ ఆరో సదస్సుగా పీవీ నరసింహారావు స్మారకోపన్యాస సదస్సు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజకీయాల్లోకి యువత రావాల్సిన అవసరం ఉంది. చదువుకున్న యువత రాజకీయాల విషయంలో విముఖత ప్రదర్శిస్తున్నారు. ఇది సరైనది కాదు. నేను యువకులైన మంచి రాజకీయ నేతల గురించి వెతుకుతున్నాను. యువత అంతా ఆల్ ఇండియా సర్వీసెస్, బిజినెస్, మంచి ఉద్యోగం.. మంచి కెరీర్ అంటున్నారు. కానీ మంచి ఉద్దేశ్యాలు మంచి భావాలు కలిగిన యువత రాజకీయాల్లోకి రావాలి, అప్పుడే దేశానికి మంచి లీడర్షిప్ వస్తుంది. పబ్లిక్ పాలసీలు రూపొందించేది రాజకీయ నాయకులే బ్యూరోక్రాట్లు కాదు. ప్రజలకు మంచి చేసేలా విధానాలు రూపకల్పన చేయాలంటే రాజకీయ నేతల వల్లనే సాధ్యం. ఈ విషయాన్ని యువతరం గుర్తుంచుకోవాలి. టీడీపీ దేశంలోనే యంగెస్ట్ పార్టీ.. టీడీపీలో చాలా మంది యువకులు.. చదువుకున్న వారు ప్రజా ప్రతినిధులుగా ఉన్నారు." అని చంద్రబాబు చెప్పారు. అనేక పార్టీలను ఒప్పించి పీవీ ఆర్థిక సంస్కరణలు తెచ్చారని చంద్రబాబు అన్నారు.దేశంలో లైసెన్స్ రాజ్ విధానానికి స్వస్తి చెప్పారు. పెట్టుబడిదారులు సులభంగా వచ్చేలా చర్యలు తీసుకున్నారు. దేశంలో పారిశ్రామిక పురోగతికి బాటలు వేశారు. పీవీ తీసుకున్న చర్యలవల్లే ఐటీ విప్లవం వచ్చింది.తెలుగు రాష్ట్రాల స్ఫూర్తితో వేళ్లానుకున్న పి.వి.నరసింహారావు తనకు మధ్య ఉన్న స్నేహపూర్వకమైన, గౌరవప్రదమైన సంబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్నారు. ఆయన సమతుల్యత రాజకీయ పరిణతికి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ అని ఆయనను అభివర్ణించారు. ఆయన మన గొప్ప దేశం యొక్క విధిని పునర్నిర్మించిన నిజమైన తెలుగు బిడ్డ."శ్రీ పి.వి. నరసింహారావు అసాధారణ మేధస్సు అద్భుతమని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కొనియాడారు. పీవీ నరసింహారావు బహుభాషలలో ప్రావీణ్యం సంపాదించారు >>2

# క్షేమంగా అవనిపైకి..

>> అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అడుగుపెట్టి చరిత్ర సృష్టించాడు. 39 ఏళ్ల వయసున్న శుక్లా ఐఎస్ఎస్‌కు వెళ్లిన తొలి భారతీయుడిగా, 634వ వ్యోమగామిగా ఘనత పొందారు. మరో ప్రత్యేకత ఏంటంటే 41 ఏళ్ల తర్వాత అంతరిక్షంలోకి వెళ్లిన మొదటి భారతీయుడూ ఆయనే. రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్ష యాత్రలో పాల్గొన్న రెండో భారతీయుడిగా శుక్లా రికార్డుకెక్కారు. యాక్సియమ్ 4 మిషన్‌లో భాగంగా ఫాల్కన్9 రాకెట్‌ను జూన్ 25న అంతరిక్షంలోకి ప్రయోగించారు. ఈ మిషన్‌లో శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్కీవిస్నియెస్కీ, టిబోర్ కాపు పాల్గొన్నారు. భూమి చుట్టూ 28 గంటల ప్రయాణం తర్వాత వ్యోమగాములు బయల్దేరిన స్పేస్‌క్రాఫ్ట్ ఐఎస్ఎస్‌కు డాక్ అయింది. జూన్ 26న ఐఎస్ఎస్‌కుచేరుకున్న ఈ నలుగురు వ్యోమగాములు అమెరికా, భారతదేశం, పోలాండ్, హంగేరీ, సౌదీ అరేబియా, బ్రెజిల్, నైజీరియా, గేడిని, యూరప్ అంతటా ఉన్న దేశాలతో సహా 31 దేశాలను ప్రాతినిధ్యం వహిస్తూ మైక్రోగ్రావిటీలో దాదాపు 60 శాస్త్రీయ అధ్యయనాలు, వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించారు. వాటిలో భారతదేశం ఇస్రో ద్వారా ఏడు కీలక అధ్యయనాలను ఈ మిషన్‌కు అందించింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో 18 రోజుల పాటు విస్తృత పరిశోధనలు జరిపిన అనంతరం సోమవారం నిన్న అంటే జూలై 14న సాయంత్రం 4:45 గంటలకు ఐఎస్ఎస్‌తో క్రూ డ్రాగన్ డి213 గ్రేస్ క్యాప్సుల్ అన్‌డాకింగ్ ప్రక్రియ నిర్వహించారు. పలు ఆర్బిటల్ ప్రక్రియల అనంతరం ఇవాళ మధ్యాహ్నం 3.01 గంటలకు కాలిఫోర్నియా తీరంలో క్రూ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ ల్యాండ్ అయింది. వెంటనే శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ విస్నియెస్కీ, టిబోర్ కాపు వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించనున్నారు. అంతరిక్షంలో భారరహిత స్థితిని అనుభవించిన కారణంగా భూమిపైకి చేరగానే ఇక్కడి వాతావరణానికి వారి శరీరాలు అలవాటు పడేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఇస్రో పేర్కొంది. అందుకోసం వారం రోజుల పాటు రిహాబిలిటేషన్ సెంటర్‌లో ఉంచనున్నట్లు తెలిపింది. ఇస్రోకు చెందిన వైద్యాధికారులు వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్ నిరంతరం పర్యవేక్షిస్తారని వివరించింది.

**చరిత్ర సృష్టించిన శుక్లా: ప్రధాని మోదీ**



అంతరిక్షం నుంచి భూమికి తిరిగి వచ్చిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించిన భారతదేశపు మొట్టమొదటి వ్యోమగామిగా శుభాంశు శుక్లా కొత్త చరిత్ర సృష్టించారు. తన అంకితభావం, ధైర్యం మార్గదర్శక స్ఫూర్తి ద్వారా బిలియన్ల కలలను నిజం చేశారు. ఇది భారత మానవ అంతరిక్ష విమాన మిషన్ – గగన్‌యాన్ వైపు మరో మైలురాయిని సూచిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రధాని ఎక్స్ వేదికగా తన అధికారిక అకౌంట్‌లో పోస్ట్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాంశు శుక్లాను అభినందిస్తూ, చారిత్రాత్మక మిషన్ నుండి భూమికి తిరిగి వస్తున్న గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాను యావత్ దేశంతో పాటు నేను స్వాగతిస్తున్నాను. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించిన భారతదేశపు మొట్టమొదటి వ్యోమగామిగా, ఆయన తన అంకితభావం, ధైర్యం మరియు మార్గదర్శక స్ఫూర్తి ద్వారా బిలియన్ల కలలను ప్రేరేపించారు. ఇది మన స్వంత మానవ అంతరిక్ష విమాన మిషన్ - గగన్‌యాన్ వైపు మరో మైలురాయిని సూచిస్తుందని అన్నారు.

**భగవంతునికి కృతజ్ఞతలు: తల్లిదండ్రులు**



ఐఎస్ఎస్ నుంచి గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా యాక్సియమ్4 సిబ్బంది సురక్షితంగా భూమికి తిరిగి వచ్చిన క్షణాల్లో భావోద్వేగాలు ఉప్పొంగాయి. పసిఫిక్ మహాసముద్రంలో విజయవంతంగా స్ప్లాష్‌డౌన్ అయిన వార్తకు స్పందించిన శుక్లా తల్లి ఆశా శుక్లా కన్నీళ్లు పెట్టుకున్నారు. చాలా రోజుల తర్వాత తన కొడుకు సురక్షితంగా పుడమికి చేరుకోవడంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. తన కుమారుడు శుక్లా ఫైటర్‌గా వ్యవహరించిన యాక్సియమ్4 మిషన్ విజయంపై ఆమె మాట్లాడారు. మొదట్లో నాకు భయం వేసింది. అయితే ఇప్పుడు నాకు చాలా గర్వంగా ఉంది. రాథోడ్ తరం కూడా ప్రేరణ పొంది ముందుకు సాగాలని అన్నారు. ఈ క్రమంలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి యాక్సియమ్4 సిబ్బంది భూమికి చేరుకున్న తరుణంలో లైవ్ ఈవెంట్‌ను కవర్ చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.నా కొడుకు సురక్షితంగా పుడమికి తిరిగి వచ్చాడు. ఐ థాంక్ టూ గాడ్. ఈ లైవ్ ఈవెంట్‌ను కవర్ చేసిన వారందరికీ కృతజ్ఞతలు. నా కొడుకు భూమికి చేరుకున్న క్షణంలో నేను భావోద్వేగానికి గురయ్యాను. ఎందుకంటే చాలా రోజుల తర్వాత నా బిడ్డ భూమికి తిరిగి వచ్చాడని ఆమె విలేకరులతో అన్నారు.

# నేటి ప్రగతికి బీజం పివి వేసినదే

>> అని వ్యాఖ్యానించారు, ఇది భారతదేశ గొప్ప సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుంది. భాష చర్చనీయాంశంగా మారుతున్న నేటి సం దర్భంలో రావు జీవితంలోని ఈ అంశం ప్రేరణగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక సరళీకరణకు ముందు తరువాత భారతదేశం యొక్క సామాజికఆర్థిక మరియు రాజకీయ సవాళ్లను ఎదుర్కొన్న ప్రత్యక్ష అనుభవం ఉన్న అరుదైన నాయకులలో రావు కూడా ఉన్నారని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. "ఒక వినయపూర్వకమైన వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన చిన్నప్పటి నుంచీ అసాధారణమైన ప్రతిభను ప్రదర్శించారు. ఆయన విద్యార్థి నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు మరియు గొప్ప పండితుడు" అని ఆయన అన్నారు. పీవీ తెచ్చిన సంస్కరణలను వాజ్‌పేయి కొనసాగించారు.వాజ్‌పేయి హయాంలో హైవేలు, ఎయిర్‌పోర్టులు, పోర్టులువచ్చాయని చంద్రబాబు అన్నారు.2014లో మోదీ కూడా అనేక సంస్కరణలు తెచ్చారని చెప్పారు.మోదీ హయాంలో భారత్ పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతోంది.. అనేక దేశాలతో మోదీ మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు.సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్.. సబ్ కా విశ్వాస్ పేరుతో ముందుకెళ్తున్నాం.. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచాం. యువత ఆశలు, ఆకాంక్షల సాధనకు మోదీ కృషి చేస్తున్నారు. వికసిత్ భారత్ పిలుపుతో దేశ రూపురేఖలు మారుతున్నాయి. ప్రపంచం ఎదుర్కొనే అనేక సమస్యలకు మనం పరిష్కారం చూపిస్తున్నాం.. మోదీ సంస్కరణల వల్ల దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. అని చంద్రబాబు చెప్పారు. 2014లో దేశానికి ఓ మలుపు వచ్చింది. ప్రధాని నరేంద్ర మోదీ డిజిటల్ ఇండియా, మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం ధైర్యంగా, లక్ష్యంతో ముందుకు సాగుతోంది. 2028 నాటికి జర్మనీని దాటి భారత దేశం ఆర్థిక వ్యవస్థలో మూడో స్థానానికి చేరనుంది. ఆర్థిక స్థిరత్వం, జాతియతా భావం పెంపొందడం, అంతర్జాతీయంగా భారతదేశానికి గౌరవం దక్కడం వంటివి మోదీ నాయకత్వంలో సాధ్యమయ్యాయి. ప్రపంచ బ్యాంక్ లెక్కల ప్రకారం గత దశాబ్దంలో 17 కోట్ల మందికిపైగా ప్రజలు తీవ్రమైన పేదరికం నుండి బయటపడ్డారు ఆపరేషన్ సింధూర్ ద్వారా మోదీ టెర్రరిస్టులకు ధీటుగా సమాధానం చెప్పారు. ఇండియా సత్తా చాటారు. పబ్లిక్ పాలసీలు ప్రజల కోసం తేవాలి. నరేంద్ర మోదీ తెస్తున్న సంస్కరణలు ప్రజల కోసం.. ప్రజల మధ్య అసమానతలు తగ్గించేలా ఉన్నాయి. రైట్ లీడర్.. రైట్ టైమ్.. రైట్ ప్లేసులో ఉన్నారు. మోదీ సారథ్యంలో వివిధ రంగాల్లో భారతదేశం ప్రపంచంలో అగ్ర భాగాన నిలుస్తోంది. సంస్కరణలు తేవడం ద్వారా పీవీ దేశానికి దిశ చూపారు. వాజ్‌పేయి బలమైన పునాదులు వేశారు. మోదీ దేశానికి ఊపు ఇచ్చారు." అని చంద్రబాబు చెప్పారు. ప్రజలు.యువత ఆలోచనలు ఎప్పుడూ దేశాభివృద్ధి దిశగానే ఉండాలి. నేను చాలామంది నేతలను చూశాను. రాజకీయ నేతల్లో దూరదృష్టి కలవారు ఉన్నారు. సమర్థులు ఉన్నారు.. విధ్వంసకారులూ ఉన్నారు. ఎవరిని నమ్మాలి.. ఎవర్ని ఎన్నుకోవాలి.. భారతదేశ అభివృద్ధి కోసం ఎవరికి సహకరించాలనే దానిపై అందరూ ఆలోచన చేయాలి. స్మార్ట్ వర్క్ చేయాలి.. టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది. క్వాంటం మిషన్ కేంద్రం ప్రారంభించింది. సిలికాన్ వ్యాలీ అమెరికాకు ఉంది.. మనకు క్వాంటం వ్యాలీ ఎందుకు ఉండకూడదనే ఉద్దేశ్యంతో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. సంపద సృష్టించాలి.. దాన్ని పేదలకు పంచాలి. ప్రపంచంలో మన దేశానికి ప్రత్యేకత ఉంది. మన సంస్కృతి మన గొప్పదనాన్ని చాటుతుంది, అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో భారత ప్రధానుల మ్యూజియం, లైబ్రరీ కమిటీ ఛైర్మన్ సహా ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును సన్మానించేందుకు పీవీ కుమారుడు, మనవడు వేదిక మీదకు రాగా.. తనకు కాదని.. మీకే సన్మానం చేయాలంటూ చంద్రబాబు వారికి శాలువాలు వేశారు.

# హంద్రీ నీవా ఫేజ్-1 కాలువల విస్తరణ పూర్తి

>> గణనీయంగా పెరిగేందుకు ఆస్కారం కలిగింది. 12 ఏళ్ల తర్వాత మళ్లీ 40 టీఎంసీలుగతంలో హంద్రీనీవా ఫేజ్ 1 కాలువ పూర్తి సామర్థ్యం 2,200 క్యూసెక్కులు మాత్రమే ఉండటంతో ఇప్పటి వరకూ 12 సార్లు మాత్రమే వరద సమయంలో 40 టీఎంసీల నీటిని వినియోగించుకున్న పరిస్థితి. ప్రస్తుతం కాలువల సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెరగటంతో ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం మేరకు 40టీఎంసీల వరద జలాలను ఈ ఏడాదిలో రాయలసీమ జిల్లాలకు వినియోగించుకునే అవకాశం కలగనుంది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు శరవేగంగా హంద్రీనీవా కాలువ ఫేజ్ 1 విస్తరణ పనుల్ని జలవనరుల శాఖ పూర్తి చేసింది. నెలకు దాదాపు 4.27 టీఎంసీల చొప్పున నాలుగు నెలల వరద కాలంలో అదనంగా 17.10 టీఎంసీల నీటిని తీసుకునేందుకు అవకాశం ఈ విస్తరణ పనుల ద్వారా కలిగింది. దీంతో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టుకు కేటాయించిన 40 టీఎంసీల నీరు కర్నూలు, అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాల తాగు, సాగునీటి కష్టాల్ని తీర్చనున్నాయి. హెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్ 1 ద్వారా నంద్యాల జిల్లాలో 2906 ఎకరాలు, కర్నూలు జిల్లాలో 77,094 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాల ఆయకట్టుకు నీరు అందనుంది. ఫేజ్ 2 ప్రాజెక్టులో భాగంగా అనంతపురం జిల్లాలో మరో 2.27 లక్షల ఎకరాలు, కడప జిల్లాలో 37,500 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 1.40 లక్షల ఎకరాల మేర ఆయకట్టుకు నీరు అందనుంది. మొత్తంగా ఫేజ్ 1, ఫేజ్ 2 ద్వారా 6 లక్షల పైచిలుకు ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందనుంది. కూటమి వచ్చాకే మళ్లీ హంద్రీనీవా పనులు201419లో రూ.4,317 కోట్లకు పాలనానుమతులు ఇచ్చిన అప్పటి టీడీపీ ప్రభుత్వం హంద్రీనీవా కాలువల విస్తరణ పనుల్ని 47 శాత మేర పూర్తి చేసింది. 2019 నుంచి 24 వరకూ గత ప్రభుత్వం ఆ పనుల వైపు కన్నెత్తి కూడా చూడలేదు. మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక హంద్రీనీవా ఫేజ్ 1 ప్రధాన కాలువ పనుల్లో కదలిక వచ్చింది. 2025 ఏప్రిల్ లో మొదలైన విస్తరణ పనులు కేవలం వంద రోజుల్లో పూర్తి అయ్యాయి. తదుపరి ఫేజ్ 2 పనుల్ని కూడా ఈ నెలాఖరుకు పూర్తి చేసి పుంగనూరు, కుప్పంలోని చివరి ఆయకట్టుకూ నీళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. దీని కోసం మొత్తం రూ.3,890 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.

# వలసదారులు, వృద్ధుల చేర్పు కోసం ప్రత్యేక చర్యలు

>>ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. మొబైల్ బిఎల్‌వోలతో పున:నమోదు డ్రైవ్‌లు చేపట్టాలి. తాత్కాలిక చిరునామాల ఆధారంగా ఓటింగ్ హక్కు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ తరపున టీడీపీ నేతలు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. 2029 వరకు ఎన్నికలు లేకపోవడంతో త్వరలో ఎస్ఐఆర్ ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు కనీసం 6 నెలల ముందు మొబైల్ బిఎల్‌వోలతో పూర్తి చేయాలని అభ్యర్థించారు.ఎస్ఐఆర్ పౌరసత్వ ధ్రువీకరణ కాదని స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఇవన్నీ తెలుగుదేశం పార్టీ ప్రజాస్వామ్య బలోపేతానికి ఇచ్చిన సూచనలని ఆ పార్టీ నేతలు తెలిపారు. టీడీపీ బృందంలో ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీలు దగ్గుమళ్ల ప్రసాదరావు, బైరెడ్డి శబరి, నేతలు కూన రవికుమార్, జ్యోత్స్న ఉన్నారు.

# ఎబివిపై చర్యలు నిలిపివేత

>> ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం జీఓ ఆర్‌టి నెంబరు 1334ని ప్రభుత్వం విడుదల చేసింది. ఇంటెలిజెన్సీ డిజిగా ఉన్న సమయంలో నమోదైన కేసుల్లో ప్రొసీడింగ్స్ నిలిపివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# 10లక్షల ఉద్యోగాలు

>> షన్ హబ్‌ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంత్రి లోకేష్ తెలిపారు. దీంతోపాటే విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, అనంతపురంలో ప్రాంతీయ స్పోక్స్ కేంద్రాలను కూడా ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సంబంధించి టిసిఎస్, ఎల్ అండ్ టి, ఐబిఎంల భాగస్వామ్యంతో కంపెనీ ఏర్పాటైందని, ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులు దృష్టి సారించాలని అన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 400 ఎకరాల్లో నిర్మించతలపెట్టిన డ్రోన్ సిటీని ఏడాదిలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన ఎకో సిస్టమ్ కల్పించాలని అధికారులను ఆదేశించారు. బుడమేరు వరదల సమయంలో డ్రోన్లసేవలు ఎంతగానో ఉపకరించాయని, వ్యవసాయం, పోలీసింగ్, వాతావరణం తదితర శాఖల్లో డ్రోన్ల వినియోగంపై నెలకో జిల్లాలో ఈవెంట్లు నిర్వహించి ప్రజలను చైతన్యపర్చాలని సూచించారు.

పౌరసేవల్లో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను మరింత విస్తృత ప్రచాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. మొత్తం 702 సేవలకు 535 సేవలను ఇప్పటికే మనమిత్ర ద్వారా అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు తమకు అవసరమైన సర్టిఫికెట్ల కోసం రెవిన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి చెక్ పెట్టాలని, కులధృవీకరణ పత్రంతో సహా విద్యాసంబంధిత అన్నిరకాల సర్టిఫికెట్లు బ్లాక్ చైన్ తో అనుసంధానం చేసి మనమిత్ర ద్వారా సులభతరంగా పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని 45వేల ప్రభుత్వపాఠశాలల్లో ప్రతిస్కూలుకు ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఆదేశించారు. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి వంటి ఎయిర్ పోర్టుల్లో అంతరాయం లేని ఫోన్ కనెక్టివిటీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, ఐటి అండ్ సి స్పెషల్ సెక్రటరీ సుందర్ ఎపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సిఇఓ సాయికాంత్ వర్మ, ఆర్టీజిఎస్ సిఓ ప్రకార్ జైన్, ఎపిటిఎస్ ఎండి సూర్యతేజ, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జిగా బి.దేవానంద్

>> కొనసాగుతారు. జస్టిస్ దేవానంద్ పదవీకాలం 2028 ఏప్రిల్ 13 వరకు ఉంది. ప్రభుత్వ ఉపాధ్యాయులు బట్టు వెంకటరత్నం,మనోరంజితం దంపతులకు కృష్ణాజిల్లా గుడివాడలో 1966ఏప్రిల్ 14న జస్టిస్ జన్మించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. 1989 జులై 6న బార్‌కౌన్సిల్ న్యాయవాదిగా పేరునమోదు చేసుకున్నారు. విశాఖ జిల్లా కోర్టులో ప్రాక్టీసు ప్రారంభించి,తర్వాత హైకోర్టుకు మార్చారు. 1996 నుంచి 2వేలు వరకు హైకోర్టులో సహాయ ప్రభుత్వన్యాయవాదిగా,2014 జులై నుంచి 2019 మే వరకు ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేశారు. 2006లో ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. 2020జనవరి 13న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా భాధ్యతలు స్వీకరించారు.బదిలీపై 2023 ఏప్రిల్ 10న మద్రాస్ హైకోర్టుకు వెళ్ళారు. ఆయన్ను తిరిగి ఏపీ హైకోర్టుకు బదిలీ చేసేందుకు సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల కేంద్రానికి సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. జస్టిస్ దేవానంద్‌కు భార్య,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. జస్టిస్ దేవానంద్ సోదరుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విజయనగరం జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్నారు.

## ఎంపి మిథున్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

>>ముడుపుల సొమ్ము అంతిమంగా ఎక్కడికి చేరిందో తెలుస్తుందని ధర్మాసనానికి తెలిపారు.ముడుపులు రూపేణా డికార్ట్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్(ఏ16) నుంచి మిథున్‌రెడ్డి కుటుంబానికి చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన బ్యాంక్ ఖాతాలో రూ.5 కోట్లు జమైందని కోర్టు దృష్టికి తెచ్చారు. ముడుపుల ద్వారా వచ్చిన సొమ్ముతో బంగారు అభరణాలు కొనుగోలు చేశారని అన్నారు. అలానే మిథున్ రెడ్డి దర్యాప్తునకు సహకరించడం ఆయనికి నేర చరిత్ర ఉందని, ఆయనపై 8 కేసులు నమోదు అయ్యాయని అన్నారు. ఇందువల్ల ముందస్తు బెయిల్ పొందేందుకు మిథున్‌రెడ్డి అనర్హులని ఆయని పిటిషన్ ను కొట్టేయాలని లూథ్రా కోరారు. ఎంపీ మిథున్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది టి. నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం విధానంతో పిటిషనర్‌కు సంబంధం లేదని అలానే పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ సంస్థలో మిథున్‌రెడ్డి డైరెక్టర్ కాదని తెలిపారు. డికార్డు లాజిస్టిక్స్ సంస్థ నుంచి పీఎల్ఆర్ సంస్థకు వచ్చిన రూ.5 కోట్లను తిరిగి ఆ సంస్థకే చెల్లించారని ఓ సాక్షి ఇచ్చిన వాంగ్మూలం మినహా పిటిషనర్ నేరానికి పాల్పడ్డారనేందుకు ఎలాంటి ఆధారాలు లేవని అన్నారు. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం ఇటీవల తీర్పు రిజర్వ్ చేసి నేడు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## రిటైర్డ్ ఇంజనీర్ హత్య కేసులో నిందితుల అరెస్టు

**విజయబాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో జరిగిన రిటైర్డ్ ఇంజనీర్ హత్య కేసులో పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. దీనికి సంబంధించి మాచవరం పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ దామోదర్, మాచవరం సీఐ ప్రకాశ్‌ల వివరాలు ఉన్నాయి. తెలంగాణలోని ఖమ్మం జిల్లా కొత్తగూడేనికి చెందిన పల్లపు మంగ అలియాస్ అనూష 12 ఏళ్ల వయసులోనే రమేశ్ అనే వ్యక్తిని ప్రేమ వివాహం చేసుకుంది. ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చింది. 5 ఏళ్ల కింద ముగ్గురు పిల్లలు, భర్తను వదిలేసి విజయవాడ వచ్చింది. ఇంటిలో పని చేసుకొని జీవనం సాగించింది. అనంతరం హైదరాబాద్ వెళ్లింది. ఓ డేటింగ్ యాప్ ద్వారా రాజా అనే వ్యక్తి పరిచయం అవ్వగా మంగ అతడిని పెళ్లి చేసుకుంది. ఒక సంవత్సరం తర్వాత అతన్ని కూడా వదిలేసింది. అనంతరం యాప్‌లో పరిచయమైన ఖమ్మం జిల్లా నారాయణపురం మండలం తల్లాడ గ్రామానికి చెందిన వేమిరెడ్డి ఉపేంద్రరెడ్డి అనే వ్యక్తిని ఈ ఏడాది మే 29న 3వ పెళ్లి చేసుకుంటుంది. విజయవాడ ఎన్టీఆర్ కాలనీకి చెందిన రిటైర్డ్ ఇంజనీర్ రామారావు ఇంటిలో కేర్ టేకర్‌గా చేరింది. ఆయన ఇంట్లో ఎక్కువ బంగారం, నగదు ఉంటాయనే ఆలోచనతో భర్త ఉపేంద్ర సహాయం తీసుకొని రామారావుని హత్య చేసింది. తర్వాత బీరువాలోని డబ్బు తీసుకుని ఇద్దరూ పరారయ్యారు. సీసీ కెమెరాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా గాలించిన పోలీసులు చివరకు ఇద్దరినీ అరెస్టు చేశారు. కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన ఎస్సైలు శంకర్,శ్రీనివాస్, సిబ్బంది వంశీ, మల్లేశ్వరరావు, రమేష్, తరుణ్, సుభాష్‌లను డీసీపీ దామోదర్ అభినందించారు.

# కేరళ నర్సుకు ఊరట: యెమెన్‌లో ఉరిశిక్ష వాయిదా

**సనా,జూలై 15:** ఉరికంబం ఎక్కాల్సిన కేరళ నర్సు నిమిష ప్రియకు ఊరట లభించింది. ఈనెల 16 అమలు కావాల్సిన ఆమె ఉరిశిక్షను యెమెన్ ప్రభుత్వం వాయిదా వేసింది. ఈ మేరకు విదేశాంగ శాఖ ఓ ప్రకటన చేసింది. యెమెన్ జైలు అధికారులతోపాటు ప్రాసిక్యూషన్ కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. ఈ కేసులో బాధితురాలికి సాయం చేసేందుకు భారత్ ప్రభుత్వం మొదటి నుంచి తనవంతు ప్రయత్నాలు చేస్తోంది. నిమిష, బాధిత కుటుంబాల మధ్య పరస్పర అంగీకరానికి వచ్చి కేసును పరిష్కరించుకునేలా మరింత సమయం ఇవ్వాలని కోరాం. ఈ విషయంలో స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్ ఆఫీసుతో నిరంతరం జరిపిన సంప్రదింపులు ఫలించాయి. మరణశిక్ష అమలును వాయిదా వేసేందుకు యెమెన్ అధికారులు అంగీకారం తెలిపారని విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ కేసులో బ్లడ్ మనీ తీసుకునేలా బాధిత కుటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సంప్రదింపులుజరపుతున్నారు. ఆచర్చలు కూడా సానుకూలంగా జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.6కోట్ల) క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధంగా ఉంది. ఇందుకు వారు అంగీకరిస్తే నిమిష ప్రియకు మరణశిక్ష తప్పే అవకాశం ఉంది. కేరళ పాలక్కాడ్ జిల్లాకు చెందిన నిమిష నర్సు కోర్సు పూర్తి చేసిన తర్వాత 2008లో యెమెన్ వెళ్లి అక్కడే ఉద్యోగంలో చేరారు. 2011లో థామస్‌ను వివాహం చేసుకున్న ఆమె అక్కడే ఓ క్లినిక్ తెరవాలనుకొన్నారు. ఆ దేశ నిబంధనల ప్రకారం స్థానిక తలాల్ అదిబ్ మెహది అనే వ్యక్తిని నిమిష, థామస్ జంట తమ వ్యాపార భాగస్వామిగా చేసుకొన్నారు. వారు అల్‌అమన్ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను ప్రారంభించారు. కొన్నేళ్ల తర్వాత ఆమె భర్త, కుమార్తె కేరళకువచ్చేశారు. నిమిష యెమెన్‌లోనే ఉంటూ సెంటర్‌ను కొనసాగించారు.



మంగళవారం న్యూఢిల్లీలో నీతిఆయోగ్ సభ్యులతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

# సత్వరమే నిధులు మంజూరు

>> అమిత్ షాకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. అలాగే రాష్ట్రంలోని కరవు ప్రాంతాలకు నీటిని తరలించేందుకు కీలకమైన పోలవరం -బనకచర్ల లింక్ ప్రాజెక్టు అంశాన్ని కూడా సీఎం ప్రస్తావించారు. పోలవరం నుంచి కర్నూలు జిల్లా బనకచర్ల రెగ్యులేటర్ వరకూ 200 టీఎంసీల వరద నీటిని తరలించేలా ఈ లింక్ ప్రాజెక్టు ప్రతిపాదించినట్లు తెలిపారు. అనుసంధాన ప్రాజెక్టు పూర్తి అయితే కరవు పీడిత రాయలసీమ ప్రాంతానికి దక్కే ఫలితాలను అమిత్ షాకు సీఎం చంద్రబాబు వివరించారు. గోదావరి నదిలో ఎగువ, దిగువ రాష్ట్రాల నీటి అవసరాలు తీర్చిన తర్వాత కూడా 90 నుంచి 120 రోజుల మిగులు జలాలు ఉంటాయని ముఖ్యమంత్రి తెలిపారు. నదీ ప్రవాహ మార్గంలో చివరి రాష్ట్రంగా గోదావరి మిగులు జలాలను పూర్తిగా వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు హోం మంత్రికి తెలియచేశారు. అంతకుముందు ఢిల్లీలోని ముఖ్యమంత్రి నివాసంలో నీతి ఆయోగ్ సభ్యులు వి.కె.సారస్వత్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఎరో స్పేస్, డిఫెన్స్ పరిశ్రమల ఏర్పాటుపై సారస్వత్‌తో ముఖ్యమంత్రి చర్చించారు. రాయలసీమ ప్రాం తంలో డిఫెన్స్ పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని ఈ పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలు ఆ రంగంలో పరిశ్రమలు, పెట్టుబడులు సాధించేందుకు అనుసరించాల్సిన అంశాలపై ఇరువురూ చర్చించారు. అనంతరం ఢిల్లీ మెట్రో రైల్ ఎండి వికాస్ కూడా ముఖ్యమంత్రిని కలిశారు. విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో నిర్మాణంపై సహకారంపై చర్చించారు.



మంగళవారం ఢిల్లీ మెట్రో రైల్ ఎండి వికాస్‌ను కలిసిన సిఎం చంద్రబాబు

## అటవీశాఖలో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

**విజయవాడ,జూలై 15,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వంలో ఉద్యోగాల భర్తీకి ఏపీపీఎస్సీ మొదటి నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటికే మెగా డీఎస్సీ వచ్చినా ఏపీపీఎస్సీ ద్వారా ఇదే తొలి నోటిఫికేషన్. అటవీ శాఖలో 256 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, 435 అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పోస్టుల భర్తీ కోసం ఈ నోటిఫికేషన్‌ను జారీచేసినట్లు ఏపీపీఎస్సీ కార్యదర్శి పి.రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. నోటిఫికేషన్‌ను కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామన్నారు. అభ్యర్థులు ఈనెల 16 నుంచి ఆగస్టు 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. స్పోర్ట్స్ కోటా ఖాళీలు, ఎస్సీ గ్రూపుల వారీగా ఖాళీల వివరాలను అందుబాటులో ఉంచుతామన్నారు.కాంట్రాక్టు డిగ్రీ లెక్చరర్ల సేవలను రెన్యువల్ చేస్తూ ఉన్నత విద్యా శాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 693 మంది లెక్చరర్ల సేవలు కొనసాగిస్తున్నట్లు పేర్కొంది. ఈ ఏడాది జూన్ నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు 11 నెలలపాటు ఈ కాంట్రాక్టు కొనసాగుతుంది.

# సజ్జల శ్రీధర్‌రెడ్డి, బాలాజీ గోవిందప్ప బెయిల్‌ను తిరస్కరించిన ఎసిబి కోర్టు

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో రిమాండ్ ఖైదీలుగా ఉన్న సజ్జల శ్రీధర్‌రెడ్డి, బాలాజీ గోవిందప్ప బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లను విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టేసింది. సోమవారం న్యాయాధికారి పి.భాస్కరరావు ఈ మేరకు తీర్పును వెలువరించారు. సజ్జల శ్రీధర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌ను కొట్టేయడం ఇది రెండోసారి. ఇంతకుముందు కూడా ఆయన దాఖలుచేసిన పిటిషన్‌ను కోర్టుకొట్టేసింది. దీంతో ఆయన రెండోసారి పిటిషన్ దాఖలు చేశారు.

# ఎఐ ఆధారిత విద్యా విప్లవానికి కేంద్రంగా ఎపి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూలై 15,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో ఏఐ ప్లస్ క్యాంపస్ ఏర్పాటు..ఉన్నత విద్యను సమూలంగా మార్చే నిర్ణయమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఇందుకు ముందుకొచ్చిన ఆదిత్య బిర్లా గ్రూప్ ఛైర్మన్,బిట్స్ విశ్వవిద్యాలయ కులపతి కుమారమంగళం బిర్లాకు సోమవారం ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ' ఈ నిర్ణయం ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ ఆధారిత విద్యా విప్లవానికి కేంద్రంగా మార్చే దిశగా గొప్ప ముందడుగు' అని చంద్రబాబు పోస్ట్ చేశారు.

**బిట్స్ క్యాంపస్ ఏర్పాటుకు స్వాగతిస్తున్నాం**

బిట్స్ కొత్త క్యాంపస్‌ను అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్లు ఆదిత్య బిర్లా గ్రూప్ ఛైర్మన్ కుమారమంగళం బిర్లా చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎక్స్‌లో పోస్టు చేశారు. రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో నెలకొల్పనున్న ఈ క్యాంపస్‌లో 7 వేల మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తారు'అని లోకేష్ పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

16-07-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
షష్ఠి రా.9.02
పూర్వాభాద్ర ఉ.5.44, ఉత్తరాభాద్ర తె.4.50
వర్జ్యం : తె.4.41-7.44
దు.ఉ.11.49-12.40
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం** : వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.కీలక నిర్ణయాలలో కొంత భాగస్వామి సలహాలు తీసుకొంటారు.

**వృషభం** : కుటుంబ సభ్యుల నుండి సహాయసహకారాలు అందుకొంటారు. ఆరోగ్య సమస్యలు చికాకులు కలిగిస్తాయి.

**మిథునం:** గృహనిర్మాణ ఆలోచనలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి

**కర్కాటకం** : శ్రమకు తగిన ఫలితం కష్టమే. ఎదుటివారి విషయాలలో జోక్యం తగదు.ఆర్థిక పరిస్థితి అనుకూలం..

**సింహం:** పెట్టుబడుల విషయంలో తొందరపాటు వద్దు. ఇంటాబయటా కొంతవరకు ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య** : పట్టుదల పెరుగుతుంది. బంధువులకు కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

**తుల** : శ్రమకు తగ్గ ఫలితం దక్కుతుంది. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచన మంచిది. సాంకేతిక, రాజకీయ రంగాల వారికి కొంత అనుకూలంగా వుండును.

**ధనుస్సు:** సోదరుల సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఉద్యోగాలలో స్థానచలనం వుంటుంది.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**కుంభం:** శ్రమకు తగిన ఫలితం దక్కదు. దీర్ఘకాలిక సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**మీనం** : దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. సేవా కార్యక్రమాలలో చురుకుపాల్గొంటారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మహిళామణులను గొప్ప వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలి

## పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్


లైవ్లీ హుడ్స్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిఫ్ యాక్సిలరేషన్ ప్రొగ్రాంను ప్రారంభిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్

**విజయవాడ,జూలై 15,ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళా మణులను ఆర్థికంగా శక్తివంతులను చేసి వారు గొప్ప వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలన్న ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి లైవ్లీ హుడ్స్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిఫ్ యాక్సిలరేషన్ ప్రొగ్రాంను తాడేపల్లి లోని ఓ ప్రైవేటు కన్వేన్షన్ లో మంగళవారం నిర్వహించారు.జ్యోతి ప్రజ్వలన ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ` మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి లీప్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడు తుందన్నారు. వారిలో దాగున్న వ్యాపార నైపుణ్యాలను వెలికితీసి వారిని బలమైన వ్యాపారవేత్తలుగా తయారు చేయడానికి మెప్మా చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 30వేల మందికి పైగా మహిళా వ్యాపారవేత్తలను తయారు చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. స్వయం సహాయక సంఘాల నుంచి రుణం తీసుకుని చిన్న చిన్న వ్యాపార సంస్థలు నెలకొల్పి అంచెలంచెలుగా రూ. కోటి టర్నోవర్ సాధించే సంస్థలుగా రూపాం తరం చెందేలా వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ ఏడాదిలో రాష్ట్రమంతా ఆడిట్ నిర్వహించాలన్న లక్ష్యంతో ముందకు సాగుతున్నామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ అన్నారు. మహిళలు చాలా మంది ఆడిట్ లో పాల్గొంటే తమ కుటుంబాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అందవన్న అపోహ లో ఉన్నా రని, అది వాస్తవం కాదని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో పేదరికాన్ని శాశ్వతంగా దూరం చేయా లన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. నేడు మన సోసైటీలో ఎన్నో విధాలుగా ఆదాయం పొందే మార్గాలు ఉన్నాయని, అవకాశాలను అంది పుచ్చు కోవాలన్న సంకల్పం ఉండాలన్నారు. కుకింగ్, వివిధ అంశాలపై అవగాహన కల్పించే వీడియోలు సైతం ఆదాయాన్ని సమకూర్చు తాయన్నారు. మన గ్రామంలో, మన పట్టణంలోనే సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ పై శిక్షణ పొంది ఆదాయం ఆర్జించవచ్చన్నారు. మెప్మా ఎండీఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి, వారిని సంఘంలో ఒక గుర్తింపు కలిగిన వ్యాపారవేత్తలుగా తయారు చేయడానికి మెప్మా సిబ్బంది శక్తి వంచన లేకుండ పనిచేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు రుణాలు ఇప్పించడంతో బాధ్యత తీరిపోయింద నుకోకూడదని, వారి వ్యాపార ఉన్నతికి తమ వంతు సలహాలు, సహాయ సహకారాలు అందించాలన్నారు. రాష్ట్రంలోని విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి కార్పొరేషన్ లలో లినితిశి ఆడిట్ చివరి దశకు వచ్చిందని, మిగిలిన 14 కార్పొరేషన్ లలో కూడా ఆడిట్ ను త్వరలోనే నిర్వహిస్తామని, అటుపై మున్సిపాల్టీలు, నగర పంచాయితీలలో దశల వారీగా నిర్వహిస్తామన్నారు. ఆడిట్ అంటే వ్యాపారంలో ఉన్న మహిళలకు మరింత మెళుకువలు అందించడం, వారిని ప్రోత్సహించడం వంటివి ఉంటాయని వివరించారు.

# పంచాయతీల్లో ఆడిటింగ్‌కు పారదర్శక ప్రణాళిక

**విజయవాడ,జూలై15,ప్రభాతలవార్తప్రతినిధి:**గ్రామ పంచాయితీల్లో ఆడిట్ ఇక పక్కాగా నిర్వహించేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తోంది. ఇప్పటి వరకు అస్తవ్యస్త విధానాల కారణంగా పంచాయితీల్లో నిధుల వ్యయం,ఆదాయంపై లెక్కాపత్రం ఉండటం లేదు. కార్యదర్శులు,ఉద్యోగుల్లోనూ జవాబుదారీ తనం కొరవడుతోంది. లోకల్ ఫండ్ ఆడిట్ అధికారులు కూడ తూతూమంత్రంగా ఆడిట్ నిర్వహిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇలాంటి పలు లోపాల నేపథ్యంలో పంచాయితీల్లో ఆదాయ,వ్యయాల్లో పారదర్శకత ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ నెల 11,12 తేదీల్లో ఇదే అంశంపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి సదస్సులో పాల్గొన్న పంచాయితీరాజ్,లోకల్ ఫండ్ ఆడిట్,ఎకౌంట్స్ జనరల్ తదితర శాఖల అధికారులు,నిపుణులు చేసిన పలు సూచనల ఆధారంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.గ్రామ పంచాయితీ,మండల పరిషత్ కార్యాలయాల్లోనే పంచాయతీలకు సంబంధించిన ఆడిట్ నిర్వహించాలి. హోటళ్ళు, అతిథిగృహాల్లో నిర్వహించడానికి వీల్లేదు. ఆడిట్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా చేపట్టాలి. నిధుల దుర్వినియోగానికి కారకులైన వారిపై విధిగా చర్యలు సిఫార్సు చేయాలి.రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండేలా పంచాయితీ కార్యదర్శులు,సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలి. పంచాయితీలకు వచ్చే ఆదాయ,వ్యయంపై పక్కాగా రికార్డులు నిర్వహించకపోతే చర్యలు తప్పవన్న సంకేతాలు కార్యదర్శులకు పంపాలి. పంచాయితీల పనితీరుపైనా ఎప్పటికప్పుడు మండల,జిల్లా స్థాయిల్లో అధికారుల సమీక్షలు, క్షేత్రస్థాయి పరిశీలన విధిగా చేపట్టాలి.

# డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు జర్నలిస్టు హెల్త్ స్కీమ్ పొడిగింపు

## - సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకులు హిమాన్షు శుక్ల

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్త ప్రతినిధి:** వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి పొడిగిస్తూ వైద్య ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంగళవారం జీవో యం.యస్ నెం. 77 ను జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకులు హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. కావున రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడిటేషన్లు అమలులో ఉన్న వర్కింగ్ జర్నలిస్టులందరూ ఈ పథకం ప్రీమియం క్రింద రూ. 1250/ సంబంధిత వెబ్ సైట్ ద్వారా ఈ క్రింద తెలిపిన పద్దుకు చెల్లించి లబ్ధి పొందవలసినదిగా సంచాలకులు తెలిపారు. హెడ్ ఆఫ్ అకౌంట్ 8342001200103001 001, డీడీవో కోడ్ 2703 0802 003 ప్రీమియం చెల్లించిన జర్నలిస్టులు ఒరిజినల్ చలానా, రెన్యూవల్ చేయించుకున్న రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ జిరాక్స్ కాపీలను విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్, ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లోని రెండవ ఫ్లోర్ లో ఉన్న సమాచార పౌర సంబంధాల శాఖ, సంచాలకుల కార్యాలయంలోనూ, జిల్లా స్థాయి జర్నలిస్టులు సంబంధిత జిల్లా కేంద్రాల్లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో అందజేయాల్సిందిగా సంచాలకులు హిమాన్షు శుక్ల తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీం ప్రీమియం రూ. 2,500 కాగా ఇందులో జర్నలిస్టు వాటా రూ. 1,250, ప్రభుత్వం వాటా రూ. 1,250 అన్నారు. జర్నలిస్టు, భార్య/భర్త, పిల్లలు, జర్నలిస్టుపై ఆధారపడిన తల్లిదండ్రులకు ఈ స్కీమ్ వర్తిస్తుందన్నారు. ఈ స్కీమ్ లో భాగంగా ప్రభుత్వం కార్పస్ ఫండ్ ను నిర్వహిస్తూ జర్నలిస్టుల వైద్య ఖర్చులను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు విధి విధానాలను అనుసరించి చెల్లిస్తుందన్నారు. జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్యం సంభవించిన ప్రతిసారి రూ. 2 లక్షల వరకు విలువ చేసే వైద్య సేవలు అందుతాయని, ఇలా సంవత్సర కాలంలో ఎన్నిసార్లైనా పరిమితులు లేకుండా ఈ సదుపాయాన్ని అందిస్తారని తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా జర్నలిస్టులకు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తరహాలో నగదు రహితంగా వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టు హెల్త్ స్కీమ్ ద్వారా పొందే వైద్య సేవల విషయంలో ఎలాంటి ఆదాయ పరిమితులు లేవని, అదే విధంగా నిర్దేశిత చికిత్సలకు సంబంధించి ఉచిత అవుట్ పేషెంట్ సేవలు కూడా పొందవచ్చని ఆయన వివరించారు. ఈ పథకానికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీగా, అదే విధంగా సమాచార పౌర సంబంధాల శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహారిస్తుందని ఆయన పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని హిమాన్షు శుక్ల ఆ ప్రకటనలో కోరారు.

# రాష్ట్రంలో 351 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు నాన్ అఫిషియల్ పర్సన్ ఇన్‌ఛార్జి (పిఐసి) కమిటీలు

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 351 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు (పిఎసిఎస్) నాన్ అఫిషియల్ పర్సన్ ఇన్‌ఛార్జి (పిఐసి) కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ఈ మేరకు వ్యవసాయశాఖ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలు ఎన్నికలు జరిగే వరకూ లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకూ కొనసాగుతాయని పేర్కొన్నారు.

# 19న అక్టోబర్ నెల ఆర్జితసేవల టిక్కెట్లు విడుదల

**తిరుమల,జూలై 15ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు...ఆపదమొక్కలవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న అక్టోబర్‌నెలకు సంబంధించి ఆన్‌లైన్ టిక్కెట్లు ఈనెల 19వతేదీ శనివారం విడుదల చేయనుంది. అక్టోబర్ నెలకోటాను 19వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేసేలా టిటిడి ఐటి విభాగం ఏర్పాట్లుచేసింది. ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 21వతేదీ సోమవారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు 21వతేదీ నుండి 23వతేదీ మధ్యాహ్నం 12గంటల లోపు లక్కీడిప్‌ద్వారా టిక్కెట్లు పొందిన భక్తులు నగదు చెల్లించి టిక్కెట్లు అందుకోవచ్చు. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవల టిక్కెట్లు 22న మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. దివ్యాంగులు,

వృద్ధుల కోటా 23న మధ్యాహ్నం 3గంటలకు, 24న గదుల కోటా విడుదలచేస్తారు.

25న శ్రీవారి సేవా కోటా విడుదలవుతుంది. భక్తులు ఆర్జితసేవలు,దర్శన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో టిటిదేవస్థానమ్స్. ఎపి.జిఒవి.ఇన్ వెబ్‌సైట్‌లో మాత్రమే బుక్‌చేసుకోవాలని టిటిడి కోరింది.

# ఎసిబి వలలో నెల్లిమర్ల కమిషనర్

## రూ.15వేలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన తారక్‌నాథ్



**నెల్లిమర్ల, (విజయనగరం జిల్లా) జూలై 15 ప్రభాతవార్త:** నెల్లిమర్ల నగర పంచాయతీ కమిషనర్ ఏ.తారక్‌నాథ్ మంగళవారం ఏసీబీకి చిక్కారు. పట్టణంలోని పద్మశాలివీధిలో నివసిస్తున్న ఓ వ్యక్తి వద్ద నుంచి ఇంటి నిర్మాణం నిమిత్తం ప్లాన్ అప్రూవల్ కోసం మున్సిపల్ కార్యాలయంలోని తన గదిలో రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ఏసీబీ డీఎస్పీ రమ్య అందించిన వివరాలిలా ఉన్నాయి. నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని పద్మశాలివీధిలో నివశిస్తున్న బురిడి మహేష్ అదే వీధిలో ఇల్లు నిర్మించుకుంటున్నారు. సదరు ఇంటికి ప్లాన్ అప్రూవల్ నిమిత్తం ఇటీవల దరఖాస్తు చేసుకున్నారు. అయితే ప్లాన్ అప్రూవల్ కోసం నగర పంచాయతీ కమిషనర్ తారక్‌నాథ్ మహేష్ నుంచి రూ.20 వేలు లంచం డిమాండ్ చేశారు. రూ.15 వేలు నగదు రూపంలో, మిగిలిన రూ.5 వేలకు దివాన్ కాట్ బెడ్ ఇవ్వాలని కోరారు. ప్లాన్ కోసం అవసరమైన ఫీజు చెల్లించానని, లంచం ఇవ్వలేనని మహేష్ ప్రాధేయపడ్డారు. అయినా సరే కమిషనర్ అంగీకరించలేదు. దీంతో మహేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచన మేరకు మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో నగర పంచాయతీ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్‌కు వెళ్లిన మహేష్ రూ.15 వేలు అందజేశారు. లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ రమ్య ఆధ్వర్యంలో సిబ్బంది రెడ్ హ్యాండెడ్‌గా కమిషనర్ తారక్‌నాథ్‌ను పట్టుకున్నారు. కేసు నమోదు చేశామని, బుధవారం కోర్టులో హాజరుపరుస్తామని డీఎస్పీ తెలిపారు. నగర పంచాయతీ కమిషనర్ తారక్‌నాథ్‌పై మొదటి నుంచి అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలో నిర్మాణంలో ఉన్న ప్రతి భవనం వద్దకు వెళ్లి లంచాలు డిమాండ్ చేసినట్లు విమర్శలు గుప్పుమన్నాయి. ఇదే విషయాన్ని గత మూడు దఫాలుగా జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో సభ్యులు ప్రస్తావించారు. ఒకానొక సందర్భంలో బాధితులతోనే నేరుగా సమావేశాల్లో చెప్పించారు. అయినా సరే కమిషనర్ తీరులో ఏమాత్రం మార్పు రాలేదు. అంతా సవ్యంగా జరిగితే ఈ నెలాఖరుకు ఆయన ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఇంతలోనే ఏసీబీ అధికారులకు పట్టుబడటం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

# సిబ్బంది నిర్లక్ష్యంతోనే హిసార్ ఎక్స్‌ప్రెస్ మంటలు !

## - ఇంజిన్ వెనుక బోగీలో విద్యుత్‌షార్ట్ సర్క్యూట్



**తిరుపతి,జూలై 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి రైల్వేస్టేషన్ సమీపంలో ఔటర్‌ట్రాక్‌పై మంటల్లో పూర్తిగా తగలబడిన హిసార్ ఎక్స్‌ప్రెస్‌రైలు (04717) స్లీపర్‌బోగీలో విద్యుత్‌షార్టుసర్క్యూట్ కారణమని రైల్వేవిభాగం అధికారులు నిర్ధారించారు. ఈ ఘటన జరిగిన 24గంటల తరువాత గుంతకల్లునుండి వచ్చిన రైల్వేవిభాగం ఇంజనీరింగ్,ఎలక్ట్రికల్‌అధికారులు, ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి అధికారులు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో ఆ బోగీలో విద్యుత్ వైర్లు షార్టుకావడంతోనే మంటలు వ్యాపించాయని తేల్చారు. తిరుపతి రైల్వేస్టేషన్ ఉన్నతాధికారి కుప్పాల సత్య నారాయణ దీనిపై సమగ్రంగా రైల్వే అధికారులతో కలసి దర్యాప్తులో ఈ ఉదంతమే కారణమని తేల్చారు. దీనివల్లే ఆ రైలు ఇంజిన్‌కు వెనుకనే ఉన్న బోగి మంటల్లో పూర్తిగా కాలిపోయింది. రాజస్థాన్ హిసార్ నుండి సోమవారం ఉదయం 10.50 గంటలకు తిరుపతికి వచ్చిన ఈ రైలు షంటింగ్‌కోసం ముందుకవెళ్ళి ఔటర్‌ట్రాక్ పట్టాలపై ఆగింది. దాదాపు రెండు గంటల ఉన్నఫళంగా రైలుబోగీలో మంటలు వ్యాపించడం స్థానికులు ,రైల్లో ఉన్న గార్డు గమనించి వెంటనే సమాచారం ఇవ్వడంతో మంటలను అదుపుచేయడంతో పెద్దప్రమాదం తప్పింది. అయితే రెండుగంటల ముందే ప్రయాణీకులు రైల్వేస్టేషన్‌లో దిగిపోయారు. వందలకిలో మీటర్లు దూరం ప్రయాణించిన ఈ రైలు వేగానికి తగ్గట్లు తిరుపతికి చేరిన తరువాత షంటింగ్‌యార్డుకు వెళ్ళాలి.

దీనికంటే ముందే రైలు ఔటర్‌ట్రాక్‌పై ఆగడంతో వేడితీవ్రత అధికంగా ఉండటంతో ఇలా జరిగిందని నిర్ధారణకు వచ్చారు.

# సుపరిపాలనలో తొలి అడుగుకు తెలుగు తమ్ముళ్లు వెనకడుగు

## పి.గన్నవరంలో అయోమయంలో పడ్డ టిడిపి శ్రేణులు..

**కోనసీమ బ్యూరో, జూలై 15, ప్రభాతవార్త..** రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా సాధించిన విజయాలు,అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలు, సూచనలు తెలుసుకునేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి పి.గన్నవరం నియోజకవర్గంలో తెలుగు తమ్ముళ్లు వెనకడుగు వేస్తున్నారు. రాజకీయంగా ఎంతో చైతన్యం కలిగిన పి. గన్నవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలమైన కేడర్ తో ముందుకు వెళ్తోంది. టిడిపి అధిష్టానం ఆదేశాలను పాటిస్తూ ఏ పక్షంలో ఉన్నా (అధికార, ప్రతిపక్ష) పాటించడమే వారి విధి. 201924 వరకు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను వ్యతిరేకించి పోరాడిన చరిత్ర పి.గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీది. రాష్ట్రంలో 2024లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పి.గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో మండల కమిటీల నియామకం రూపంలో వర్గ పోరు బహిర్గతమయి,రెండు వర్గాలుగా చీలిపోయింది. నియోజవర్గంలోని అంబాజీపేట,అయినవిల్లి, మామిడికుదురు మండలాల్లో గ్రామ కమిటీల అధ్యక్ష, కార్యదర్శుల ఓట్ల రూపంలో మండల కమిటీలు ఎంపిక నిర్వహించి,పి.గన్నవరం మండల కమిటీ ఎంపికను వాయిదా వేసినట్లు తెలిసింది.ఈనెల రెండు నుండి ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నియోజకవర్గంలో అట్టహాసంగా ప్రారంభించి మూడు రోజులు నిర్వహించి, నాల్గవ రోజు నుంచి తెలుగు తమ్ముళ్లు గ్రామాల్లో కనిపించకుండా పోయారు. నియోజవర్గ టిడిపి కన్వీనర్ గా వ్యవహారిస్తున్న రాజోలు నియోజకవర్గంనకు చెందిన నాయకుడి ప్రమేయం తమకక్కర్లేదని,పి.గన్నవరం నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా ఆయనను కట్టడి చేసే వరకు తాము పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనమని ఒక వర్గం పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తే, కొత్తపేట నియోజకవర్గం చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడి ప్రమేయం పి.గన్నవరం నియోజకవర్గంలో ఉన్నంతవరకు తాము పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటామని మరో వర్గం పార్టీ అధిష్టానానికి ఫిర్యాదులు చేశారని తెలిసింది. తెలుగుదేశం పార్టీ చేపడుతున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించకుండా మూడు రోజుల్లోనే మూలన పెట్టేశారు. అధికారం లేనప్పుడు ఐక్యంగా ఉండి, అధికారం చేపట్టిన తర్వాత వర్గాలుగా విడిపోవడంతో కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు.

# రాజధాని అవసరాలకు కృష్ణానదిలో ఇసుక తవ్వకాలకు అనుమతి

**విజయవాడ,జులై 15,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి నిర్మాణ అవసరాలకు ప్రకాశం బ్యారేజికి ఎగువున కృష్ణా నదిలో పూడిక ఇసుకను తవ్వి తీసేందుకు (డీసిల్టేషన్)కు,దానికి రూ.286.20 కోట్లు వెచ్చించేందుకు సీఆర్‌డీఏకు ప్రభుత్వం పాలనాపరమైన అనుమతులిచ్చింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇసుక తవ్వకాలకు టెండరుల పిలిచే భాధ్యతను జలవనరుల శాఖకు...పర్యవేక్షణ భాధ్యతను సీఆర్‌డీఏకు అప్పగించింది. టెండర్ల ప్రక్రియ నిర్వహణకు సీఆర్‌డీఏ ఒక కమిటీని ఏర్పాటు చేస్తుంది. అన్ని రకాల అనుమతులతో పాటు నిబంధనలకు అనుగుణంగా ఇసుక త్వకాలు చేపట్టేందుకు సీఆర్‌డీఏకు పరిశ్రమల శాఖ అనుమతులు జారీ చేసింది.

# తిరుమల సమాచారం

## కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### - మధ్యాహ్నం 12గంటలకు సర్వదర్శనం మొదలు



**తిరుమల,జూలై 15ప్రభాత వార్తప్రతినిధి:** ఆపద మొక్కులవాడు ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినం పురస్కరించుకుని మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు మహాయజ్ఞంలా ఈ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతటా సుగంధపరిమళ ద్రవ్యంతో శుద్ధి చేశారు. ఉదయం 6గంటల నుండి 11గంటల వరకు సాగిన ఈ మహాయజ్ఞంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ జె.శ్యామలరావు ,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు పనబాకలక్ష్మి, భానుప్రకాశ్‌రెడ్డి, నరేష్‌కుమార్, శాంతారాం,సదాశివరావు, జంగాకృష్ణమూర్తి, జానకిదేవి,మహేందర్‌రెడ్డి, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొని ఆలయంలోపల బంగారువాకిలి నుండి ఉప ఆలయాలు, మహద్వారం వరకు నీటితో శుభ్రంగా కడిగారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం,గంధంపొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పరిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణ చేశారు. ఉదయం 11గంటలకు ప్రోటోకాల్ విఐపిలకు బ్రేక్ దర్శనం చేయించి నంతరం మధ్యాహ్నం 12గంటలకు సర్వదర్శనం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈసందర్భంగా ఆలయంలో జరగాల్సిన అష్టదళపాదపద్మారాధన సేవ రద్దయ్యింది. ఏడాదిలో ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, ఉగాది ఆస్థానం, వైకుంఠ ఏకాదశికి ముందువచ్చే మంగళవారాల్లో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టడం ఆనవాయితీ. ఆలయంలో (నేడు)బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు సాలకట్ల ఆణివార ఆస్థానం నిర్వహిస్తారు. ఆలయం లోపల ఆనందనిలయంలోని గరుడాళ్వార్‌సన్నిధిలో ఈ వేడుక జరిపిస్తారు. సాయంత్రం ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామి సువాసనల పుష్పపల్లకిపై ఊరేగుతారు.

## అలిపిరి పాదాలమండపంలో ఆలయ శుద్ధి




**తిరుమల,జూలై 15ప్రభాత వార్త ప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి అలిపిరి వద్ద ఉన్న పాదాలమండపం శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. మంగళవారం ఉదయం పాదాలమండపంలోని ఆండాల్ అమ్మవారి(గోదాదేవి) సన్నిధి, పెరియాళ్వార్‌సన్నిధి, లక్ష్మీనారాయణస్వామి సన్నిధిలలో మూలవిరాట్టులకు వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచి సుంగధపరిమళ జలంతో ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ విఆర్ శాంతి, ఎఇఒ ఏ.భాస్కర్‌నారాయణచౌదరి, సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## భక్తులకు సౌకర్యాలపై ఛైర్మన్ నాయుడు ఆరా



**తిరుమల,జూలై 15ప్రభాతవార్తప్రతినిధి:** సుదూరప్రాంతాల నుండి తిరుమలకు వచ్చిన భక్తులకు కొండపై వసతి,అన్నప్రసాదాలు, దర్శనం వంటి సౌకర్యాలు ఎలా ఉన్నాయని సామాన్యభక్తులను తానూ ఓ భక్తుడిగా మారి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సమాధానాలు రాబట్టారు .మంగళవారం సాయంత్రం సహస్రదీపాలంకారసేవ అనంతరం ఆయన బోర్డు సభ్యులు సనబాకలక్ష్మి, శాంతారాం, నరేశ్, జానకిదేవిలతో కలసి ఆలయం ముందు,లడ్డూప్రసాద వితరణ శాల, అన్నదానంభవనం ప్రాంతాల్లో భక్తులతో మమేకమయ్యారు. వారిలో ఓ భక్తుడిగా ఇక్కడ సదుపాయాలు ఎలా ఉన్నాయి?తాగునీరు శుభ్రత, అన్నప్రసాదాలు రుచి, క్యూలైన్లలో సక్రమంగా అందుతున్నాయా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. తిరుమలలో మెరుగుపడిన సదుపాయాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా క్యూలైన్లలో సౌకర్యాలు బావున్నాయన్నారు.

## తిరుమల గురించి మాట్లాడేందుకు బండి సంజయ్ ఎవరు?

### తిరుపతిలో మాజీమంత్రి డాక్టర్ చింతా మోహన్




**తిరుపతి,జూలై 15ప్రభాత వార్తప్రతి నిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల గురించి వ్యా ఖ్యలు చేయడానికి బండి సంజయ్ ఎవరని?తిరుమలలో మల మూత్రాలు శుభ్రం చేస్తున్న వారిలో అనేకమంది అన్యమతస్తు లేనని, వారంతా ప్రతి ఆదివారం చర్చికి వెళుతున్నారని కాంగ్రెస్ పార్టీ మాజీకేంద్ర మంత్రి డాక్టర్ చింతామోహన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అన్యమతం పేరుతో వారందరినీ తీసేసి, తెలంగాణా నుండి 5వేలమంది కార్మికులను తీసుకువచ్చి తిరుమలలో మరుగుదొడ్ల శుభ్రం చేయించగలవా?కడిగించగలవా అనే ఘాటైన ప్రశ్నలు గుప్పించారు. బిజెపి నాయకులకు అభివృద్ధి గురించి పట్టదా?వేరే మాటలు రావా, ఎప్పుడూ పదేపదే అన్యమతం అంటూ రచ్చచేస్తారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కూటికి లేక ఉద్యోగాలు లేక ప్రజలు ప్రాణాలు పోతున్నాయని, వారి గురించి పట్టించుకుని ఆలోచన చేయాలని కోరారు. తిరుమల ఆలయంలో అంటరానితనం స్పష్టం కనిపిస్తోందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు తిరుమల ఆలయంలో పేష్కార్, డిప్యూటీ ఇఒ పోస్టులు ఎస్సీలకు ఇచ్చామని అన్నారు. కూటమిప్రభుత్వ పాలనలో ఆలయంలో ఒక ఎస్సీ అధికారి కూడా లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బిసిలకు పెద్దపీట వేశామని చెబుతున్న టిడిపి టిటిడిలో ఎంతమంది బిసిలకు పెద్దపీట వేశారో జవాబుచెప్పాలని డిమాండ్ చేశారు. టిటిడిలో పనిచేసే అర్చకులకు ఒక్కొక్కరికి 5సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని గత సంవత్సరకాలంలో 36 సార్లు ఆందోళన చేసినా పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే జోక్యం చేసుకుని టిటిడి అధికారులు, ఉద్యోగులు, అర్చకులకు 5సెంట్లు అలిపిరి వద్ద ఇవ్వాలని చింతామోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం టిటిడి పరిపాలన భవనం వద్ద ఆయన కాంగ్రెస్‌పార్టీ నేతలు యార్లపల్లిగోపి, రవి,తేజోవతి, మునిశోభ, బాలగురవయ్య తదితరులతో కలసి నిరసన తెలిపారు.

## పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంకు వైద్యపరికరాల సరఫరాకు ఇ టెండర్

**తిరుమల,జూలై 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని పద్మావతిచిన్నపిల్లల హృదయాలయం ఆస్పత్రికి అవసరమైన వైద్య పరికరాలను సరఫరా చేయడానికి అర్హులనుండి ఈ టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు టిటిడి తెలిపింది. జూలై 25వతేదీ సాయంత్రం 4.30గంటలకు టెక్నికల్ బిడ్ ఉంటుంది. ఆసక్తిఉన్నవారు "శ్రీవేంకటేశ్వర ప్రాణదానట్రస్ట్ "పేరున ఒక లక్షరూపాయలు డిడి తీసి ఈ టెండర్‌లో పాల్గొనాలి.

మరిన్ని పూర్తి వివరాలు "డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. తిరుమల. ఓఆర్‌జి, హెచ్‌టిటి పిఎస్: //టెండర్. ఎపిఇప్రోక్యూర్ మెంట్. జిఒవి.ఇన్‌లో తెలుసుకోవచ్చు.

# 18న గుంతకల్లు రైల్వే ఇన్‌స్టిట్యూట్ పాలక మండలిఎన్నికలు

**గుంతకల్లు రైల్వే, జూలై 15,ప్రభాతవార్త** రైల్వేలో నిత్యం రేయింబవళ్లు చెమటోడ్చి కష్టపడి పనిచేసే శ్రామికులకు కాలక్షేపం నిమిత్తం, మానసిక ఒత్తిడిని తగ్గించి ప్రశాంతతను అహ్లాదభరిత వాతావరణాన్ని కల్పించడం కోసం నాటి ఆంగ్లేయులు రైల్వేలో అధికారుల కోసం ఆఫీసర్స్ క్లబ్‌లు, సిబ్బంది కోసం రైల్వే ఇన్స్‌స్టిట్యూట్‌లను ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణకు సభ్యుల నుంచి సభ్యత్వ రుసుము, రైల్వే నుంచి స్టాఫ్ బెనిఫిట్ ఫండ్‌లు ఆయా ఇన్స్‌స్టిట్యూట్‌లకు మంజూరు చేస్తారు. లలిత కళల ప్రోత్సాహకానికి కళాపోషణలకు అధిక ప్రాధాన్యతనిచ్చే రాయలసీమ, సీడెడ్ ఏరియాలో రైల్వే లలితకళల ప్రోత్సాహ వేదిక అయిన గుంతకల్లు రైల్వే ఇన్స్‌స్టిట్యూట్‌కు రానున్న రెండేళ్ల కాలవ్యవధికిగాను కొత్త పాలక మండలిని ఎన్నుకునేందుకు రైల్వే శాఖ ఈ నెల 18న సార్వత్రిక ఎన్నికలను నిర్వహించేందుకు చేపట్టిన ఎన్నికల ప్రక్రియ దాదాపుగా ముగింపు దశకు చేరుకుంది. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కేంద్రంలోని రైల్వే ఇన్స్‌స్టిట్యూట్‌లో ఒకానొక సమయంలో 8వేలపైచిలుకు సభ్యులు ఉన్న ఓటర్ల సంఖ్య ప్రస్తుతం 943కు పడిపోయింది. వీటికి ప్రధాన కారణమేంటో రైల్వేలో సర్వీసు చేసి పదవి విరమణ చేసిన ఎనభయ్యో దశకంలో ఉన్న సీనియర్ సిటిజన్స్ అయిన ప్రతి రైల్వే కార్మికులకి తెలిసిన విషయమే. 1990వ దశకం వరకు లలిత కళల పట్ల ఆసక్తి, అభిరుచి గల ఔత్సాహికులు,సాహితీ బంధువులు,కళాకారులు,క్రీడాకారులు మొత్తానికి లలిత కళల పట్ల ఆసక్తి, అభిరుచి గల ఔత్సాహిక అభిమానులు మాత్రమే ఇన్ స్టిట్యూట్ పాలక మండలికి జరిగే ఎన్నికల్లో పోటీ చేసేవారు. కాలక్రమేనా రైల్వే ఇన్స్‌స్టిట్యూట్ పాలక మండలిలకు జరిగే ఎన్నికలలో రైల్వేలోనూ కార్మిక సంఘాలు తమ తమ ప్యానెల్స్‌ను పోటీకై నిలపడం ఆరంభమైంది. ఏటా సాహితీ, సంప్రదాయ, సాంస్కృతిక క్రీడల పోటీలు నిర్వహించే విధానానికి స్వస్తిపలికి, జయాపజయాలతో తమ ఉనికిని పరిరక్షించుకునేందుకు ఒక చక్కని అవకాశంగా కార్మిక సంఘాలు భావించి తమ తమ ప్యానెల్స్‌ను నిలపడం ప్రారంభించాయి. నాటి నుండి రైల్వే ఇన్స్‌స్టిట్యూట్‌లు అంటే కేవలం వివాహాది శుభకార్యాలకు అద్దెకు ఇచ్చే ఫంక్షన్ హాల్స్‌గా తయారయ్యాయి. వీటిని నిర్వహించుకునేందుకు ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికలు జరగబోతున్నాయి.

## వైసిపి నేత, మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై హైకోర్ట్ అసహనం

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా ఎమ్మెల్యేపై ఆ వ్యాఖ్యలు ఏంటి? అని నిలదీసింది. మాజీ ఎమ్మెల్యే, మహిళా ఎమ్మెల్యేకు ఇచ్చే గౌరవం ఇదేనా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఖిఅలాంటి వ్యాఖ్యలను ఉపేక్షించలేం అంటూ.. వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలను హైకోర్టుతప్పుపట్టింది కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని ఏపీ హైకోర్టు తీవ్రంగా మందలించింది. మహిళా ఎమ్మెల్యే పై ఆ వ్యాఖ్యలు ఏంటని హైకోర్ట్..నిలదీసింది. మాజీ ఎమ్మెల్యే ఆయి ఉండి.. ప్రస్తుత ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు ఎలా చేస్తారు? అని ప్రశ్నించింది. మహిళా ఎమ్మెల్యేను గౌరవించేది ఇలాగేనా అని ప్రశ్నించింది. అలాంటి వ్యాఖ్యలు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని హైకోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేసింది.అనుచిత వ్యాఖ్యలు చేయకుండా అంతేకాదు.. మీ వ్యాఖ్యతో న్యూసెన్స్ చేశారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించిన హైకోర్ట్.. ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ప్రసన్నకుమార్ రెడ్డి తరపు న్యాయవాది సుభోద్ అభ్యర్థనను తోసిపుచ్చింది. సీనియర్ న్యాయవాది వాదనలు వినిపిస్తారని, పిటిషనర్ పై పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు అన్నీ ఏడేళ్లలోపు శిక్షకు వీలున్నవేనని న్యాయవాది సుభోద్ కోర్టు దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశారు. విచారణను బుధవారానికి వాయిదా వేయాలని న్యాయవాది విజ్ఞప్తి చేశారు. ఈ వివరాలు పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై లక్ష్మణరావు నల్లపురెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణను బుధవారానికి వాయిదా వేశారు.

## అనారోగ్యంతో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు స్వాంతన పథకంలో రూ.3 లక్షలు ఆర్థిక సాయం

**- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి**



**విజయవాడ, జూలై 15, ప్రభా తవార్తప్రతి నిధి:** అనారోగ్యంతో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు స్వాంతన పథకంలో రూ. 3 లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరంజనేయస్వామి తెలిపారు. సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి మంగళవారం సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వసతి గృహాలను గ్రామ, వార్డు సచివాలయాల శాఖ వెల్ఫేర్ అసిస్టెంట్లు తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు. విద్య, ఆరోగ్యం, భద్రత అంశాల్లో కూటమి ప్రభుత్వం రాజీపడదన్నారు. గురుకులాలు, వసతి గృహాల్లో మిగిలిన సీట్లను భర్తీ చేయాలని, 10వ తరగతి విద్యార్థులకు ముందుగానే స్టడీ మెటీరియల్ పంపిణీ చేయాలని అన్నారు. పిఎం అజరు పథకంలో నిర్మిస్తున్న నూతన వసతి గృహాల నిర్మాణం వేగవంతం చేయాలని, గురుకులాలు, హాస్టళ్ల మరమ్మతులు త్వరిగతిన పూర్తి చేయాలని చెప్పారు. పరిశుభ్రత, పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని ఆదేశించారు. ఐఐటి, నీట్ ఎక్సలెన్సీ సెంటర్ల సంఖ్యను 10కి పెంచామన్నారు. విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని చెప్పారు.

# దుర్గమ్మ ఆలయంలో 16న హుండీ లెక్కింపు



ప్రసాదం పోటు విభాగంతో కలిసి సారెను తీసుకొస్తున్న ఇఓ



ప్రత్యేక అలంకరణలో దుర్గమ్మ

**ఇంద్రకీలాద్రి, జూలై 15, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 16న హుండీల లెకి ్కంపు నిర్వహిస్తామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. బెజవాడ కనకదుర్గమ్మవారి ఆలయంలో ప్రసాదం పోటు విభాగం వారు మంగళవారం శ్రీ అమ్మవారికి ఆషాఢం సారెను సమర్పించారు. వారితో కలిసి ఇఓ పాల్గొన్నారు. అలాగే దుర్గమ్మవారి ఆలయంలోని కేశఖండనశాల విభాగానికి చెందిన 400 మంది నాయీ బ్రాహ్మణులు

శ్రీ అమ్మవారికి ఆషాడం సారెను, వస్త్రాలను తీసుకురాగా వారితో కలిసి ఇఓ వికె శీనా నాయక్ పాల్గొని శ్రీ అమ్మవారికి సారెను సమర్పించారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె ప్రభుత్వం స్పందించాలి : సిపిఎం

**విజయవాడ.జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** జీతాల పెంపు, సంక్షేమ పథకాల అమలు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం మూడు రోజులుగా సమ్మె చేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు సిపిఎం రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాము అధికారంలోకి వస్తే 25 వేల రూపాయల జీతం ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలని ఈ ప్రకటనలో కోరారు. ఇంజనీరింగ్ కార్మికులు కోరుతున్న విధంగా జిఓ నెంబరు 26 ప్రకారం జీతాలు పెంచి చెల్లించాలని సూచించారు. ఇంజనీరింగ్ కార్మికుల నైపుణ్యానికి అనుగుణంగా జీతాలు చెల్లించకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారని, నిత్యావసర సరుకుల ధరలు కరెంటు ఛార్జీలు తదితర భారాలు మోయలేక కుటుంబాలు అర్థాకలితో గడుపుతున్నాయని తెలిపారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తల్లికి వందనం పథకం అమలు కోసం జారీచేసిన 26వ నెంబరు జిఓలో ఆదాయ పరిమితిని రూ. 25 వేలకు పెంచకుండా, ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయకుండా పారిశుధ్య కార్మికులను, నిరుద్యోగులను మోసం చేశారని పేర్కొన్నారు. గత సంవత్సరం మున్సిపల్ కార్మికులు నిర్వహించిన 17 రోజుల పోరాటం సందర్భంగా ఇచ్చిన హామీలను

అమలు చేయకపోవడంతో కార్మికులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా ఇంజనీరింగ్ కార్మికులు సమ్మెబాట పట్టాల్సి వచ్చిందని, ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధపెట్టి మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# నైపుణ్యం పోర్టల్‌ను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టండి: మంత్రి నారా లోకేష్

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:**యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న నైపుణ్యం పోర్టల్ ను ఆగస్టు నాటికి పూర్తిచేసి సెప్టెంబర్ 1న ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో మంత్రి సమీక్షించారు. డిస్ట్రిక్ట్ ఎంప్లాయింట్ ఆఫీసర్ ను డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ అండ్ స్కిల్ ఆఫీసర్ గా మార్చి.. వారి ఆధ్వర్యంలో జాబ్ మేళాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో 3 నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహిస్తున్న తీరును అధికారులు మంత్రికి వివరించారు. నైపుణ్య శిక్షణ ద్వారా విదేశాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలను ఓంక్యాప్ ద్వారా కల్పించాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. అదేవిధంగా ఉపాధి కోసం విదేశాలకు వెళ్తున్న వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి తగిన సహాయక మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. వారికి ఏమైనా ఇబ్బందులు తలెత్తితే హెల్ప్ లైన్ నెంబర్ 08632340678, లేదా వాట్సాప్ నెంబర్ 8500027678 ను సంప్రదించాలని సూచించారు. ఇటీవల థాయ్ ల్యాండ్ లో ఉద్యోగాల పేరుతో ఏజెన్సీల చేతిలో మోసపోయిన వారిని ఓంక్యాప్, ఎన్ఆర్ టి ద్వారా స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

# కాంగ్రెస్ యువ నాయకుడి దారుణహత్య

## శరీరంలో రెండు బుల్లెట్‌లు..

## ఘటనాస్థలంలో నాలుగు లభ్యం

**సంగారెడ్డి బ్యూరో, కొల్చారం జూలై 15, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దారుణ హత్యకు గురైన సంఘటన మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం సబ్‌స్టేషన్ సమీపంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పైతర గ్రామానికి చెందిన మారెల్లి అనిల్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడిగా పని చేస్తున్నాడు. సోమ వారం గాంధీభవన్‌కు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశంను మధ్యలో దించి, ఒంటరిగా వెళ్తుండగా.. అప్పటికే కారులో వెంబడించిన గుర్తు తెలియని వ్యక్తులు అనిల్‌పై కాల్పులు జరిపారు. దీంతో అక్కడిక్కడే అనిల్ మృతి చెందాడు. స్థానికులు మెదక్‌లోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించగా... అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని శరీరంపైన బుల్లెట్ గాయాలు ఉన్నాయని వైద్యులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలంలో పరిశీలించగా, నాలుగు బుల్లెట్‌లు లభ్యం అయ్యాయి. అనుమా నాస్పద మృతిగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.భూ తగాదా విషయంలో కక్ష య పెంచుకున్న వారే ఈ దారుణానికి పాల్పడి ఉండొ చ్చని స్థానికులు, అనిల్ సన్నిహితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అనిల్ మృతి ప్రమాదంగా భావించినప్పటికీ హత్యగా తేలడంతో, మంగళవారం మెదక్ జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఫోరెన్సిక్ నిపుణులు అనిల్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, బుల్లెట్‌లను తొలగించారు. మారెల్లి అనిల్ హత్య కేసును త్వరలోని ఛేదించి, నిందితులను అదుపులోకి తీసుకుంటామని జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం ఆయన కొల్చారం పోలీస్ స్టేషన్ లో మీడియాతో మాట్లాడుతూ.. బుల్లెట్ గాయాలు ఉండటంతో హత్య గా నిర్ధారణకు రావడం జరిగిందన్నారు. ఈ కేసు విచారణకు 4 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# తిరుమల స్వామికి రూ.44.81 లక్షల విరాళం

## చెక్కు అందజేసిన గ్రామీణ బ్యాంక్ చైర్మన్



**గుంటూరు,జులై15,ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానానికి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి 44 , 81 , 059 రూపాయల విలువైన చెక్కును విరాళంగా అందజేశారు. భక్తుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అలిపిరి చెక్పోస్ట్ వద్ద ఏర్పాటు చేయబోయే సెక్యూరిటీ లగేజ్ స్కానర్ కోసం ఈ విరాళాన్నిఅందజేస్తున్నట్లు ప్రమోద్ కుమార్ రెడ్డి తెలిపారు .తిరుమల తిరుపతి దేవస్థానం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకయ్య చౌదరి కార్యాలయంలో ఈ చెక్కును అందజేసినట్లు గ్రామీణ బ్యాంకు చైర్మన్ తెలిపారు. తిరుమలకు వచ్చే భక్తుల భద్రతను మరింత మెరుగుపరిచేందుకు బ్యాంకు తన వంతు సేవగా వివరాలు అందించిందని ఆయన పేర్కొన్నారు. సమాజానికి సేవ చేసే లక్ష ్యంతో ముందుకెళుతున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ప్రధాన లక్ష ్యం గా కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ప్రాంతీయ మేనేజర్ ప్రకాష్ రత్నబాబు కూడా పాల్గొన్నారు.

## కలెక్టర్లకు ర్యాంప్ అమలు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు

**విజయవాడ,జూలై15,ప్రభాతలవార్తప్రతినిధి:** సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమలను బలోపేతం చేసేందుకు రూపొందించిన ర్యాంప్ (రైజింగ్,యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ ఫెర్మామెన్స్) పథకం అమలు,పర్యవేక్షణ భాధ్యతలను జిల్లా కలెక్టర్లకు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకం క్రింద ఎంఎస్ఎంఈలకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన, మార్కెట్ లింకేజి,ఇన్వాయిస్ ఫైనాన్సింగ్, స్వయం ఉపాధికి శిక్షణ, పర్యావరణహిత ప్యాకింగ్ సదుపాయం,ఎగుమతులకు ప్రోత్సాహం, బిజినెస్ డెవలప్‌మెంట్ ప్రొసీజర్స్‌కు సంబంధించి నిర్వహిజంచే అవగాహన కార్యక్రమాలకు అవసరమయ్యే నిధులను కలెక్టర్ల ఖాతాకు బదిలీ చేసేందుకు అనుమతించింది. ఈ పథకం అమలుకు ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని, కార్యక్రమాల నిర్వహణ భాధ్యతలను కార్పొరేషన్ సిఈఓకు అప్పగిస్తున్నట్లు పేర్కొంది.

## కవి సమ్మేళనం గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్

**విజయవాడ.జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** అంబేద్కర్ స్మృతివనం ఆవరణలో జరుగనున్న ప్రణామ్య కవి సమ్మేళనం గోడపత్రికను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా జి. లక్ష్మీశ మంగళవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. సమాజం కోసం నిరంతరం శ్రమిస్తూ ఒక తపస్సుతో కవిత్వం రాస్తున్న కవుల సమ్మేళనానికి నేను తప్పకుండా వచ్చి, కార్యక్రమాన్ని ప్రారంభిస్తానని, నిర్వాహకులుగా మీరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని మల్లెతీగ బృందానికి సూచించారు. విజయవాడ నగరం నడిబొడ్డున అంబేద్కర్ స్మృతివనం ఆవరణలో డా అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం పాదాల చెంతన, రోజంతా జరుగనున్న ఈ కవి సమ్మేళనాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రారంభిస్తారని, వివిధ ప్రాంతాలకు చెందిన కవులు పాల్గొని భాష, సామాజిక స్పృహ, దేశభక్తి, ప్రపంచశాంతి, పర్యావరణం అంశాలపై తమ కవితల్ని వినిపించవచ్చని మల్లెతీగ అధ్యక్షుడు కలిమిశ్రీ తెలిపారు. పాల్గొన్న కవులందరికీ ప్రశంసా పత్రం, బుక్ ఆఫ్ భారత్ రికార్డ్స్ చిరు జ్ఞాపికతో సత్కారం వుంటుందని, మధ్యాహ్నం భోజన ఏర్పాటు, అంబేద్కర్ స్మృతివనం పార్కు సందర్శన టికెట్స్ కూడా అందజేస్తామని మల్లెతీగ ఉపాధ్యక్షుడు చొప్పా రాఘవేంద్రశేఖర్ తెలిపారు. పూర్తి వివరాలకు 92464 15150 నెంబరులో సంప్రదించవచ్చు.

# నోరుంది కదాని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు : మంత్రి కొల్లు రవీంద్ర



**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** వైసిపి నాయకులు నోరుంది కదాని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని, మాజీ పేర్ని నాని మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోమంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేర్ని నాని వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారసత్వంగా వచ్చిన వ్యాపారాలను అవినీతి సంపాదన అని చెప్పడానికి వైసీపీ నేత పేర్ని నానికి సిగ్గుండాలన్నారు. తల్లిని, తండ్రిని రోడ్డున పడేశాడు. కొడుకుతో గంజాయి వ్యాపారం చేయించి నియోజకవర్గంలో యువత జీవితాలను బుగ్గి చేసిన నీచుడు పేర్ని నాని అన్నారు. మా తాత ముత్తాతల నుండి ఉన్న ఆస్తుల్ని చూపించి నేను అవినీతి సొమ్ము కూడబెట్టుకున్నానని చెప్పడంపై మండిపడ్డారు. ఐదారు దశాబ్దాల క్రితమే వందలాది మందికి మా నాన్న ఉపాధి కల్పించారు. వారు కష్టార్జితంతో ఎంతో మందికి ఉపాధి కల్పించిన చరిత్ర మా కుటుంబానిది. ఇసుకలో దోపిడీ చేశానని చెబుతున్న పేర్ని నాని రామాలయంలో ప్రమాణం చేయడానికి సిద్ధమా? అని ప్రశ్నించారు. మా నాన్న రాసిన వీలునామా ప్రకారం ఆస్తులు పంచుకున్నాం. దాన్ని కూడా రాద్ధాంతం సృష్టించి కుటుంబాల మధ్య గొడవలు సృష్టించేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు. లంకిశెట్టి భూములకు 2016లో రిజిస్ట్రేషన్ చేయించి రూపాయికి మూడు రూపాయలు కట్టించింది మీరు కాదా? ఇళ్లు కట్టుకోవాలనుకున్నవారికి పర్మిషన్లు ఇవ్వడానికి కూడా డబ్బులు డిమాండ్ చేసిన పేర్ని నాని కూడా మాట్లాడడం హాస్యాస్పదం గా ఉందన్నారు. మచిలీపట్నంలో రెడీ మిక్స్ ప్లాంట్స్ లేకపోవడంతో మేఘా నుండి కాంక్రీట్ తెప్పించుకుంటే దానిపైనా విమర్శలు చేశారు. రాజారత్నపురం ప్రాంతంలో మా నాన్న, తాత భూములు సేకరించి అక్కడ రైస్ మిల్లు ఏర్పాటు చేశారు. చెరువుల కారణంగా ఇబ్బంది ఎదురైతే వాటిని ఐస్ ఫ్యాక్టరీగా మార్చారు. వాటిని మా అన్న, వారి కుమారులు నడుపుతున్నారు. దాన్ని కూడా రాద్ధాంతం చేయాలని ప్రయత్నించడం పేర్ని నాని నీచ మనస్తత్వానికి నిదర్శనం. నా కుటుంబం గురించి గానీ, కుటుంబ సభ్యుల గురించి గానీ తేడాగా మాట్లాడితే క్షమించేది లేదు. మచిలీపట్నంలో చిన్న పరిశ్రమ పెట్టుకుని పది మందికి ఉపాధి కల్పించేందుకు ప్రయత్నిస్తున్న నా కొడుకు గురించి తేడాగా మాట్లాడుతావా? నీ కొడుకులా నా కొడుకు గంజాయి వ్యాపారం చేయడం లేదు. మర్యాదగా మాట్లాడినపుడు మర్యాదగా వ్యవహరిస్తాం.. తేడాగా మాట్లాడితే ఒప్పుకునేది లేదని ఆయన వ్యాఖ్యానించారు. నేను సంపాదించే ప్రతి రూపాయికి, ఖర్చు చేసే ప్రతి పైసాకు లెక్క ఉంది. అవినీతి చేస్తున్నామని మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# అత్యున్నత ప్రమాణాలతో పారదర్శకంగా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

## ప్రతి హైస్కూల్‌కు ఇంటర్నెట్, కంప్యూటర్ ల్యాబ్

## పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్



పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, ఇంటర్మీడియట్ విద్య ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష

**విజయవాడ,. జూలై 15,ప్రభాత వార్తప్రతినిధి:** ఉపాధ్యాయుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థి అభ్యసన సామర్థ్యాల పెంపునకు గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్(ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) కార్యక్రమం చేపట్టాలని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, ఇంటర్మీడియట్ విద్య ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. స్కూల్ ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ ద్వారా ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అసెంబ్లీలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిపాదించిన విధంగా గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమ వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విద్యార్థి ప్రాథమిక స్థాయిలోనే గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. ఇటీవల విడుదల చేసిన పరాక్ సర్వేలో జిల్లా స్థాయి ర్యాంకులను, రాష్ట్రస్థాయి ర్యాంకులను మెరుగుపర్చేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అకడమిక్ ఫోరమ్ లను బలోపేతం చేసి, ఉపాధ్యాయులను ప్రేరేపించడం ద్వారా అభ్యసన ఫలితాలు మెరుగుపర్చాలని సూచించారు. అత్యున్నత ప్రమాణాలతో పారదర్శకంగా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిసెప్టెంబర్ 5న ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికను అత్యున్నత ప్రమాణాలతో పారదర్శకంగా చేపట్టాలి. ప్రతి హైస్కూల్ కి ఇంటర్నెట్ సదుపాయం కల్పించడంతో పాటు కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుచేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ను పునర్ వ్యవస్థీకరించి నిపుణులను భాగస్వామ్యం చేయాలని, త్వరలోనే బోర్డ్ మీటింగ్ నిర్వహించాలని ఆదేశించారు. అటల్ టింకరింగ్ ల్యాబ్స్(తిగిలి) ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సమర్థవంతంగా స్టెమ్ యాక్టివిటీస్ చేపట్టాలని ఆదేశించారు. హైస్కూల్ ప్లస్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు రాష్ట్రంలో హైస్కూల్ ప్లస్ ల పనితీరుపై సమగ్రంగా చర్చించారు. హైస్కూల్ ప్లస్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

# పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

## టూరిజం మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,జూలై15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని, విస్తృత ప్రచారం కల్పించి మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని రాష్ట్ర పర్యాటక, సాంస్క ృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అధికారులకు సూచించారు. మంగళవారం వెలగపూడి సెక్రటేరియట్ రెండవ బ్లాక్ లోని తన పేషీలో ఈ మేరకు రాష్ట్ర పర్యాటక శాఖ అధికారులతో మంత్రి కందుల దుర్గేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత పర్యాటక ప్రాజెక్టుల స్థితిగతులు, కొత్త ప్రాజెక్టులకు డీపీఆర్ ల తయారీ, క్యారవాన్, హోమ్ స్టే పాలసీ విధివిధానాలు, ఇతర రాష్ట్రాల్లో ప్రచారం, కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే నిధులు, రీజినల్ సమ్మిట్ లు, శాఖాపరమైన సమావేశాలు, ఇటీవల కుదుర్చుకున్న ఎంవోయూలు, క్షేత్రస్థాయి పర్యటనల షెడ్యూల్ తదితర అంశాలపై మంత్రి దుర్గేష్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏపీలో 25 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులు, 50వేల గదుల ఏర్పాటు లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరాన్ని అధికారులకు వెల్లడించారు. ఈ క్రమంలో హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై, కలకత్తా, ముంబయిలలో రోడ్ షోలు ఏర్పాటు చేసి రాష్ట్ర పర్యాటక ప్రాంతాలకు ప్రాచుర్యం కల్పించాలని ఆదేశించారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా 22 దేవాలయాల్లో టెంట్ సిటీలతో పాటు ఇగ్లూ తరహా ఇళ్ల విషయం ఆలోచించాలన్నారు. అనంతరం విశాఖపట్నంలోని రుషికొండ బ్లూఫ్లాగ్ బీచ్ సుందరీకరణ అంశంపై చర్చించారు. పర్యాటకుల సంఖ్య క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాణాలకు అనుగుణంగా పర్యాటకుల భద్రత, బీచ్ పరిశుభ్రత విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. నిరుపయోగంగా ఉన్న నిర్మాణాలను తొలగించి పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.లేపాక్షి, లంబసింగి పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన సరైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు.

# బాంబే స్టాక్‌ఎక్ఛేంజీకి బాంబు బెదరింపు

**ముంబయి, జూలై 15:** ప్రతిష్టాత్మకమైన ఈక్విటీ స్టాక్ ఎక్ఛేంజి కంపెనీ బాంబేస్టాక్ ఎక్స్ఛేంజికి బాంబు బెదిరింపులు వచ్చాయి. ఇమెయిల్‌ద్వారా ఈ హెచ్చరిక అందడంతో పోలీసులు విస్తృత గాలింపు చేపట్టారు. చివరకు బోగస్ బెదిరింపుకాల్ అని పోలీసులు నిర్ధారించారు. బిఎస్ఇ ఉదోనయగి ఒకరికి ఆదివారం ఒక మెయిల్ వచ్చింది. దక్షిణాదిలోని ఒక రాజకీయ నాయకుడిపేరుతో ఈ మెయిల్ వచ్చింది. ఈ మెయిల్‌లోనే ఆర్డీఎక్స్, ఐఇడిలను బిఎస్ఇ భవనంలో ఉంచామని, సోమవారం మధ్యాహ్నం 3 గంటలకల్లాభవనం పేలిపోతుందని ఆ మెయిల్‌లో ఉంది.

దీనితో ఆ ఉద్యోగి వెంటనే స్టాక్ ఎక్ఛేంజి అధికారులను అప్ర మత్తంచేసి ముంబయి పోలీసులకు సమాచారం ఇచ్చారు. బాంబ్ డిటెక్షన్‌బృందం, ముంబయి పోలీసులు వెంటనే బిఎస్ఇ హైటవర్‌వద్దకు చేరు కుని విస్తృత గాలింపు జరిపారు. అయితే అను మానాస్పద వస్తువు ఏదీ కనిపించలేదని తేలింది.

# సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టుల కట్టడికి చర్యలు: సుప్రీం

**న్యూఢిల్లీ, జూలై 15:** సోషల్ మీడియాలో కొందరు యూట్యూబర్లు, స్టాండప్ కమెడియన్లు, కళాకారులు ఇష్టానుసారం అభ్యంతరకర పోస్టులు చేస్తున్నారని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అలాంటి పోస్టుల కట్టడికి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. సోషల్ మీడియాలో ఏం చేసినా, ఏం చెప్పినా చెల్లిపోతుందనే ధోరణి పలువురిలో కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇటువంటి ఘటనలు తరచుగా చోటుచేసుకుం టున్నాయని మండిపడింది. ప్రధాని నరేంద్రమోడీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో తనపై నమోదైన కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కార్టూనిస్ట్ హేమంత్ మాలవీయ వేసిన పిటిషన్‌పై విచారణ సమయంలో సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. భావ ప్రకటనా స్వేచ్ఛను దుర్వినియోగం చేయవద్దని హెచ్చరిస్తూ కార్టూనిస్ట్ హేమంత్ మాలవీయకు అరెస్టు నుంచి సుప్రీంకోర్టు రక్షణ కల్పించింది. అయితే ఇదే విధంగా సోషల్ మీడియాలో అభ్యంతకరమైన పోస్టులను షేర్ చేస్తే చట్ట ప్రకారం అతడిపై చర్యలు తీసుకునే అధికారం రాష్ట్రానికి ఉందని జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం హెచ్చరించింది. ప్రధాని నరేంద్రమోడీ, ఆరెస్సెస్‌పై వేసిన కార్టూన్ అభ్యంతరకరంగా ఉండటంతో కార్టూనిస్ట్ హేమంత్ మాలవీయపై న్యాయవాది, ఆర్ఎస్ఎస్ కార్యకర్త వినయ్ జోషి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. మాలవీయ సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన విషయాలను అప్‌లోడ్ చేయడం ద్వారా హిందువుల మతపరమైన మనోభావాలను దెబ్బతీశారని జోషి ఆరోపించారు. ఈ కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ హేమంత్ మాలవీయ మధ్యప్రదేశ్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేయగా న్యాయస్థానం దాని తోసిపుచ్చడంతో ఆయన సుప్రీంను ఆశ్రయించారు.

# రష్యా చమురుకొంటే 100% అదనపు సుంకాలే!

## ప్రత్యేక బిల్లు తెస్తున్న అమెరికా

**మాస్కో,జూలై 15:** రష్యా నుంచి చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ సహా ఇతరదేశాలకు షాక్ ఇచ్చేందుకు అగ్రరాజ్యం అమెరికా సిద్ధమవుతోంది. రష్యాతో వ్యాపారాన్ని కొనసాగిస్తే భారత్ సహా ఇతర దేశాలపై 500 శాతం టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించింది. రష్యా అధ్యక్షుడు పుతిన్ 50 రోజుల్లో ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించడంలో విఫలమైతే మాస్కోపై 100 శాతం సెకండరీ టారిఫ్‌లు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన తర్వాత యూఎస్ సెనేటర్లు లిండ్స్ గ్రాహం, రిటర్డ్ బ్లూమెంటర్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. రష్యాతో వ్యాపారాన్ని కొనసాగిస్తే భారత్ సహా ఇతర దేశాలపై కూడా భారీ ఆర్థిక ఆంక్షలు విధిస్తామని లిండ్స్ గ్రాహం, రిటర్డ్ బ్లూమెంటర్ హెచ్చరించారు. అలాగే రష్యాపై 100 శాతం సెకండరీ టారిఫ్‌లు విధిస్తామన్న ట్రంప్ నిర్ణయాన్ని స్వాగతించారు. అమెరికా అధ్యక్షుడి నిర్ణయాన్ని ప్రశంసిస్తూ, దీన్ని కీలకమైన ముందడుగుగా అభివర్ణించారు. ఈ క్రమంలో యూఎస్ సెనేటర్లు లిండ్స్ గ్రాహం, రిటర్డ్ బ్లూమెంటర్ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. చైనా, భారత్, బ్రెజిల్, ఇతర దేశాలు రష్యా నుంచి చౌకగా చమురు, గ్యాస్ కొనుగోలు చేస్తున్నాయి. ఈ దేశాలు రష్యా యుద్ధ పరిస్థితులను ఆసరాగా చేసుకుంటున్నాయి. రష్యాకు సహాయం చేసే దేశాలపై 500 శాతం వరకు సుంకాలు విధించాలి. రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడానికి అంతిమ అవకాశం చైనా, భారత్, బ్రెజిల్ వంటి దేశాలపై సుంకాలు విధించడమే. రాబోయే 50రోజుల్లో శాంతి ఒప్పందం కుదరకపోతే రష్యన్ చమురు, గ్యాస్‌ను కొనుగోలు చేసే దేశాలపై 100 శాతం సుంకాలను అమలు చేయాలనే అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాన్ని గౌరవిస్తున్నాం. వీటి లక్ష్యం పుతిన్ శాంతి ఒప్పందానికి వచ్చేలా చేయడమే. రష్యా నుంచి చమురు, గ్యాస్ ను కొనుగోలు చేసి ఉక్రెయిన్‌కు సహాయం చేయని దేశాలపై 500 శాతం వరకు సుంకాలను అమలు చేసే మా ద్వైపాక్షిక రష్యా ఆంక్షల చట్టంపై వైట్‌హౌస్‌తో కలిసి పనిచేస్తామని గ్రాహం, బ్లూమెంటల్ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. దక్షిణ కరోలినా రిపబ్లికన్ సెనేటర్ గ్రాహం, డెమోక్రటిక్ సెనేటర్ బ్లూమెంటల్ ఈ ఏడాది ప్రారంభంలో కాంగ్రెస్‌లో ప్రవేశపెట్టిన ద్వైపాక్షిక బిల్లుపై 85 సహ స్పాన్సర్లకు నాయకత్వం వహించారు. ఈ బిల్లును మాస్కోపై ఆంక్షలను అమలు చేసేందుకు రూపొందించారు. భారత్, చైనా, బ్రెజిల్, ఇతర దేశాలను పుతిన్ యుద్ధతంత్రానికి ఆజ్యం పోయకుండా నిరోధించడానికి సెనేటర్ గ్రాహం, నేను రష్యా ఆంక్షల బిల్లు కోసం ఒత్తిడి చేస్తూనే ఉంటామని రిచర్డ్ బ్లూమెంటల్ తన సోషల్ మీడియా హ్యాండిల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుత్తెతో సమావేశం అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను రష్యా వైఖరిపట్ల చాలా అసంతృప్తిగా ఉన్నానన్నారు. 50రోజుల్లో శాంతి ఒప్పందం కుదరకపోతే రష్యాపై 100శాతం సెకండరీ టారిఫ్‌లను విధిస్తామని హెచ్చరించారు. రష్యా వైఖరి పట్ల తాము చాలా అసంతృప్తిగా ఉన్నామని తెలియజేయడానికే నాటో చీఫ్‌తో భేటీ అయ్యానని తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే అమెరికా బిల్లు గురించి ఇటీవలే భారత విదేశాంగ మంత్రి జైశంకర్ స్పందించారు. రష్యాపై బిల్లుకు సంబంధించి భారత రాయబార కార్యాలయం సెనేటర్ గ్రాహంతో సంప్రదింపులు జరిపిందన్నారు. ఇంధనం, భద్రతపై భారత్ తమ ఆందోళనలు, ఆసక్తులను గ్రాహంకు వివరించిందని పేర్కొన్నారు. సెనేటర్ లిండ్సే గ్రాహం రూపొందించిన బిల్లు భారత ప్రయోజనాలను ఏమైనా ప్రభావితం చేస్తుందా అనేది తెలుసుకుంటున్నాం. అందుకే మేము సెనేటర్ లిండ్సే గ్రాహంతో సంప్రదింపులు జరుపుతున్నాం. అమెరికాలోని భారత రాయబారి ఆయనతో చర్చలు జరిపారు. ఇంధనం, భద్రతపై భారత్ ఆందోళనలు, ఆసక్తులను ఆయనకు తెలియజేశామని జైశంకర్ తెలిపారు.



# యుద్ధాలను ఆపాలంటే నన్ను మించినవారు లేరు..

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్,జూలై 15:** దేశాల మధ్య యుద్ధాలను ఆపడంలో తనను మించిన వారు లేరని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ప్రపంచంలో ప్రస్తుతం నెలకొన్న యుద్ధ వాతావరణాన్ని తన చాతుర్యంతో తప్పించానని చెప్పారు. భారత్ పాకిస్థాన్ ల మధ్య అణు యుద్ధం జరిగే ప్రమాదాన్ని తానే తప్పించేశానని మరోమారు పేర్కొన్నారు. ఇటీవల ఆ రెండు దేశాలు పరస్పరం దాడులు చేసుకున్నాయని, యుద్ధం ముదిరి అణ్వాయుధ ప్రయోగానికి దారి తీసే ముప్పు ఏర్పడిందని ఆయన గుర్తు చేశారు. దీంతో తాను జోక్యం చేసుకుని ఇరు దేశాలను గట్టిగా హెచ్చరించినట్లు తెలిపారు. యుద్ధం ఆపకపోతే వాణిజ్య ఒప్పందాలను రద్దు చేసుకుంటామని, భవిష్యత్తులో ఎలాంటి ఒప్పందాలు కుదుర్చుకోబోమని ఒత్తిడి చేశానని వివరించారు. దీంతో ఇరు దేశాలు వెనక్కి తగ్గాయని, ప్రపంచానికి మరో అణు యుద్ధ ముప్పు తప్పిందని ట్రంప్ తెలిపారు. రువాండా కాంగోల మధ్య గడిచిన 30 ఏళ్లుగా కొనసాగుతున్న వివాదం గురించి ప్రపంచం మొత్తానికీ తెలుసని ట్రంప్ గుర్తు చేశారు. ఇందులో సుమారు 70 లక్షల మంది చనిపోయారని ట్రంప్ చెప్పారు. ఈ వివాదాన్ని కూడా తాను సమసిపోయేలా చేశానని చెప్పుకున్నారు. ఈమేరకు సోమవారం అమెరికా అధ్యక్ష భవనం వైట్ హౌస్‌లో ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఉక్రెయిన్ ప్రభుత్వంలో ప్రక్షాళన





## ప్రధానిగా ఆర్థిక మంత్రి యూలియా స్విరిడెంకో నియామకం

### ప్రస్తుత ప్రధాని డెనిస్ ష్మీహాల్‌ను రక్షణమంత్రిగా నియమించుకున్న జెలెన్‌స్కీ

**కీవ్(ఉక్రెయిన్), జూలై 15:** మూడేళ్లుగారష్యాతో జరుగుతున్న యుద్ధంతో సతమతం అవుతున్న ఉక్రెయిన్‌లో ఇపుడు ప్రభుత్వ ప్రక్షాళన సాగుతోంది. అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ కొత్తప్రధానమంత్రిని నియమించారు. అంతేకాకుండా ఇప్పటివరకూ ప్రధానిగా కొనసాగిన డెనిస్ ష్మీహాల్‌ను తన కేబినెట్‌లో రక్షణ మంత్రిగా నియమించుకున్నారు. కొత్తప్రధాన మంత్రిగా ఇప్పటివరకూ మొదటి డిప్యూటి ప్రధానిగా కొనసాగిన యూలియా స్విరిడెంకోను నియమిస్తున్నట్లు ప్రకటించారు. సోషల్‌మీడియా టెలిగ్రామ్‌లో డెనిస్ తన రాజీనామా లేఖను కూడా పోస్టు చేసారు. తనను ఇప్పటిరకూ సమర్థించినవారికి రుణపడి ఉంటానని, ఇపుడు మరింత కీలక స్థానంలోకి వస్తున్నామని, ఉక్రెయిన్‌ను శత్రుమూకలనుంచి రక్షించేందుకు అధ్యక్షుడు జెలెన్‌స్కీతో కలిసి పనిచేస్తామన్నారు. డిప్యూటి ప్రధానిగా ఉన్న యూలియా ఎకానమి మంత్రిగా కూడా పనిచేసారు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం అనుకోని సవాళ్లను తెచ్చింది. దీనికి తోడు అంతర్జాతీయంగా కూడా దౌత్యబంధాల పటిష్టతకు దోహదంచేసేవిధంగా ఉండాలని రష్యా పూర్తిస్థాయిలో మూడేళ్లుగా సాగిస్తున్న యుద్ధానికి చెక్‌పెట్టేందుకే ఈ విధానం అనుసరిస్తున్నట్లు వెల్లడి అయింది. జెలెన్‌స్కీ అధికార సోషల్‌మీడియా ఛానెళ్ల ప్రభుత్వానికి కొత్త ఉత్తేజం తీసుకురావాల్సిన అవసరం ఉందన్న వార్తలుప్రసారంచేసాయి. అందువల్లనే జెలెన్‌స్కీ యూలియా స్విరిడెంకోను ప్రధానిగా నియమించారని చెపుతున్నారు. అలాగే విశేష అనుభవం ఉన్న ప్రస్తుత ప్రధాని డెనిస్‌ను రక్షణమంత్రిగా నియమించుకోవడం జెలెన్‌స్కీకి ఎంతోమేలు చేస్తుందన్న భావన వ్యక్తం అవుతోంది. ఉక్రెయిన్ ఆర్థిక నాయకత్వంలో కీలక పాత్రపోషించిన 39 ఏళ్ల స్విరిడెంకో అమెరికాతో చర్చల్లోకూడా కీలకపాత్రపోషించారు. అత్యంత కీలకమైన మిలిటరీ భాగస్వామితో జరిగిన చర్చల్లోకూడా ఆమె పాల్గొని కీలకపాత్రపోషించారు.

# చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో జైశంకర్ భేటీ

## ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు



**బీజింగ్,జూలై 15:** భారత విదేశాంగ మంత్రి జైశంకర్ మంగళవారం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను కలిశారు. ఇటీవలి కాలంలో ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల్లో జరిగిన పరిణామాల గురించి ఆయనకువివరించారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ తరఫున ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. 2020లో గల్వాన్ ఘటనతో ఇరుదేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తిన విషయం తెలిసిందే. ఇది జరిగిన తర్వాత భారత విదేశాంగశాఖ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే మొదటిసారి. ఈ రోజు ఉదయం బీజింగ్‌లో నా తోటి షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) విదేశాంగ మంత్రులతో కలిసి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ను కలిశాను. ఇటీవల ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల పురోగతి గురించి ఆయనకు వివరించాను. ద్వైపాక్షిక సంబంధాలను ముందుకు తీసుకెళ్లడంలో దేశ నాయకత్వాల నిరంతర మార్గదర్శకత్వం ఎంతో అవసరమని వివరించాను. 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత తొలిసారి షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సు కోసం జైశంకర్ చైనాలో పర్యటిస్తున్నారు. చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్, విదేశాంగమంత్రి వాంగ్ యీతో భేటీ అయిన ఆయన, చైనాభారత్ సంబంధాలు క్రమంగా బలపడుతున్నట్లు వివరించారు. ద్వైపాక్షిక సంబంధాలు, సహకారాలను మరింత బలోపేతం చేసుకోవడం వల్ల ఇరుదేశాలతో పాటు ప్రపంచానికి కూడా ప్రయోజనకరమని అభిప్రాయపడ్డారు. చైనా వైపు నుంచి ప్రవహించే సరిహద్దు నదుల్లో నీటికి సంబంధించిన సమాచారాన్ని అందించడంపై జైశంకర్ వారితో చర్చించారు. సరిహద్దు సమస్యలను పరిష్కరించడం, ప్రజల రాకపోకలను అనుమతించడం, నిర్బంధ వాణిజ్య చర్చలను, అడ్డంకులను నివారించడం మా బాధ్యత. పరస్పర గౌరవం, ఆసక్తులు, సున్నితత్వం ఆధారంగా ద్వైపాక్షిక సంబంధాలు సానుకూల పథంలో అభివృద్ధి చెందుతాయని ఆశిస్తున్నాము. రేపు టియాంజియన్‌లో జరిగే ఎస్‌సీఓ విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరుకావడానికి ఎదురుచూస్తున్నాము. మంచి ఫలితాలు, నిర్ణయాలను నిర్ధరించడానికి భారత్ కట్టుబడి ఉందని జైశంకర్ అన్నారు. సింగపూర్ పర్యటన ముగించుకున్న జైశంకర్ ఎస్‌సీఓ సమావేశంలో పాల్గొనేందుకు చైనా వెళ్లారు. ఈ సందర్భంగా ఇరుదేశాల మధ్య విమానాల పునరుద్ధరణ సహా భారత్ పాక్ ఉద్రిక్తతలు, దలైలామా వారసత్వంపై ఇటీవల చెలరేగిన వివాదం మొదలైన అంశాల గురించి ఆయన చర్చించే అవకాశం ఉందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. జూన్ నెలలో భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్‌లు చైనాలో పర్యటించారు. అప్పుడు రాజనాథ్ సింగ్ చైనాలోని క్వింగ్డావోలో జరిగిన షాంఘై సహకార సంస్థ సభ్యదేశాల రక్షణ మంత్రిత్వ స్థాయి సదస్సుకు హాజరయ్యారు.



# ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరం సింగపూర్

**సింగపూర్‌సిటీ, జూలై 15:** విలాసానికి అవధులుండవు. కానీ, దానిని అనుభవించాలంటే కచ్చితంగా డబ్బు కావాల్సిందే. మీరు ఖర్చుకు వెనకాడని వ్యక్తి అయితే ప్రపంచంలో బోలెడు ఖరీదైన నగరాలున్నాయి. సకల సౌకర్యాలను అనుభవించడంతోపాటు ఎంచక్కా మీకు కావాల్సిన ఖరీదైన వస్తువులను కూడా కొనుక్కోవచ్చు. జూలియస్ బేర్ వార్షిక నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యంత ఖరీదమైన నగరంగా సింగపూర్ నిలిచింది. వరుసగా మూడో యేడాది ఈ ఘనతను సింగూర్ దక్కించుకోవడం విశేషం. మరోవైపు రెండో స్థానంలో ఉన్న హాంగ్‌కాంగ్‌ను పక్కను నెట్టి ఆ స్థానాన్ని లండన్ కైవసం చేసుకుంది. హాంగ్‌కాంగ్ మూడో స్థానానికి పరిమితమైంది. కనీసం 1 మిలియన్ డాలర్ల బ్యాంక్ బ్యాలెన్స్ కలిగిన వ్యక్తులు కొనుగోలు చేస్తున్న వివిధ రకాల ఉత్పత్తులు, వారు అనుభవిస్తున్న విలాసాల ఆధారంగా వారి జీవన వ్యయాన్ని జూలియస్ బేర్ లైఫ్‌స్టయిల్ ఇండెక్స్ విశ్లేషించి ఈ నివేదికను తయారుచేసింది. ఈ యేడా ఫిబ్రవరి-మార్చి మధ్య డేటాను పరిగణనలోకి తీసుకున్నట్లు జూలియస్ బేర్ వెల్లడించింది. **ఖరీదైన నగరంగా సింగపూర్ ఎందుకు?** సింగపూర్ ఆర్థిక, రాజకీయ పరిస్థితులు అందరికీ అనుకూలంగా ఉన్నాయి. దీంతో పలువురు అంతర్జాతీయ వ్యాపారులు సింగపూర్ కేంద్రంగానే తమ బిజినెస్‌ను నిర్వహించేందుకు మొగ్గు చూపుతున్నారు. అంతేకాకుండా గతంలో వెళ్లిపోయిన వ్యాపారులను కూడా తిరిగి రప్పించేందుకు సింగపూర్ కొన్ని సంస్కరణలు చేపట్టింది. దీంతో అక్కడి జీవన వ్యయం అమాంతం పెరిగిపోయింది. ఇక్కడి ప్రజలు ఎక్కువగా బంగారం కొనుగోలు చేసేందుకు ఇష్టపడతారు. ఇదే సింగపూర్‌ను అత్యంత ఖరీదైన నగరంగా నిలిచేలా చేసిందని రిపోర్టు పేర్కొంది. అంతేకాకుండా స్థానికులు ఎక్కువగా ఆహారం, బూట్లు, హెల్త్‌కేర్ ప్రొడక్ట్స్, విద్యపై ఎక్కువగా ఖర్చు చేస్తున్నట్లు జూలియస్ బేర్ నివేదిక పేర్కొంది. తాజా ఫలితాల ప్రకారం కరోనా మహమ్మారి తీవ్రత సాధారణ స్థితికి వచ్చినప్పటికీ.. ద్రవ్యోల్బణం, పెరుగుతున్న జీవన వ్యయాలు, భౌగోళిక రాజకీయ పరిస్థితులు ప్రపంచవ్యాప్తంగా ధరలను ప్రభావితం చేస్తూనే ఉన్నాయని నివేదిక పేర్కొంది.

**హాంగ్‌కాంగ్‌ను వెనక్కి నెట్టి..** గతేడాది ఫలితాలతో పోల్చుకుంటే లండన్ మహానగరం ఓ మెట్టు ఎక్కింది. రెండో స్థానంలో ఉన్న హాంగ్‌కాంగ్‌ను వెనక్కి నెట్టి ఆ స్థానాన్ని కైవసం చేసుకుంది. జ్యూరిచ్ సహా ఇతర ఐరోపా నగరాలు కూడా ర్యాంకింగ్స్‌లో మెరుగుపడ్డాయి.

**టాప్ 10 ఖరీదైన నగరాలు ఇవే:** 1. సింగపూర్ 2. లండన్ 3. హాంగ్‌కాంగ్ 4. షాంఘై 5. మొనాకో 6. జ్యూరిచ్ 7. న్యూయార్క్ 8. పారిస్ 9. సావోపాలో 10. మిలాన్.


# ఆత్మహత్యకాదు వ్యవస్థీకృత హత్య: విద్యార్థిని మృతిపై భగ్గుమన్న విపక్షాలు



**భువనేశ్వర్,జూలై 15:** ఒడిశాలో ప్రొఫెసర్ లైంగిక వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని మృతి చెందడంతో ప్రతిపక్ష పార్టీలు భగ్గుమన్నాయి. ఇది ఆత్మహత్య కాదని, వ్యవస్థీకృత హత్య అని దుయ్యబట్టాయి. మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌తో పాటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బిజెపి తీరును తీవ్రంగా ఖండించారు. ఒడిశాలో ప్రొఫెసర్ లైంగిక వేధింపులు తాళలేక నిప్పంటించుకున్న 22 ఏళ్ల విద్యార్థిని 3 రోజులుగా ప్రాణాలతో పోరాడి ఓడిపోయింది. 95శాతం కాలిన గాయాలతో ఐసీయూలో చికిత్స పొందుతూ మృతిచెందింది. ఆమెకు మూత్రపిండాల మార్పిడి కూడా చేసినట్లు ఎయిమ్స్ భువనేశ్వర్ వైద్యులు తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థ వైఫల్యం వల్ల ఒక ప్రాణం పోయిందని తలుచుకుని ఆవేదన చెందుతున్నాం. ఇది అత్యంత బాధాకరమైన విషయం. వాస్తవానికి ఇది ప్రమాదం కాదు. ఆమెకు సాయం చేయకుండా సైలెంట్‌గా ఉన్న వ్యవస్థ వైఫల్యం వల్లే ఇలా జరిగింది. కళాశాల అధికారులు పట్టించుకోకపోయినా ఆమె ధైర్యం కోల్పోలేదు. న్యాయం కోసం కేంద్ర విద్యాశాఖ మంత్రిని, ముఖ్యమంత్రిని న్యాయం చేయాలని అడిగింది. బాలేశ్వర్ ఎంపీని స్వయంగా కలిసింది. ఎవరైనా ఒకరు బాధ్యత తీసుకుని ఉంటే ఆ విద్యార్థిని బతికే అవకాశం ఉండేదని మాజీ సీఎం నవీన్ పట్నాయక్ అన్నారు. కాగా, ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇది ఆత్మహత్య కాదని, వ్యవస్థీకృత హత్య అని బిజెపిపై మండిపడ్డారు. బాధితురాలిని రక్షించడంలో ఒడిశాలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందంటూ రాహుల్ మంగళవారం ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయం కోసం బాధిత విద్యార్థిని ధైర్యంగా, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా తన గొంతుకను వినిపించింది. అందుకు, ఆమెకు న్యాయం చేయడానికి బదులుగా బెదిరించి, హింసించారు. పదేపదే అవమానించారు. ఎప్పటిలాగే బిజెపివ్యవస్థ నిందితుడిని కాపాడేందుకు ప్రయత్నిస్తోంది. ఒక అమాయకురాలైన విద్యార్థిని తనకు తాను నిప్పంటించుకునేలా చేసింది. ఇది ఆత్మహత్య కాదు వ్యవస్థీకృత హత్య. మోడీజీ ఒడిశా లేదా మణిపుర్‌లో అయినా దేశంలో కుమార్తెలు కాలిపోతున్నారు, ప్రాణాలు కోల్పోతున్నారు. మీరు ఇంకా మౌనంగానే ఉంటారా దేశానికి మీ మౌనం అవసరం లేదు. వీటన్నింటికీ సమాధానాలు కావాలి. భారతదేశ మహిళలకు భద్రత, న్యాయం కావాలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# న్యూయార్క్, న్యూజెర్సీలను ముంచెత్తిన ఆకస్మిక వరదలు

**వాషింగ్టన్, జూలై 15:** అమెరికాలోని న్యూయార్క్, న్యూజెర్సీ నగరాలకు వరదలు ముంచెత్తాయి. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ వరదలకు అనేక ఇళ్లు నీట మునిగాయి. ప్రధాన రహదారులు సాధారణ జనజీవనం స్తంభించిపోయింది. రవాణా ఆగిపోయింది. ఈ ప్రభావం విమానాల రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావం పడింది. భారీ వర్షాలు, ఆకస్మిక వరదల నేపథ్యంలో న్యూజెర్సీ గవర్నర్ ఫిల్ మర్ఫీ రాష్ట్రంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, అధిక వర్షపాతం కారణంగా అత్యవసర పరిస్థితి ప్రకటిస్తున్నట్లు తెలిపారు. నివాసితులు ఇళ్లలోనే ఉండాలని, అనవసర ప్రయాణాలను పెట్టుకోవద్దని ప్రజలకు సూచించారు. మరోవైపు న్యూయార్క్ సిటీలోని మన్‌హటన్, బ్రూక్లిన్, క్వీన్స్, స్టేటెన్ ఐలాండ్ ప్రాంతాలకు నేషనల్ వెదర్ సర్వీస్ ఆకస్మిక వరద హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు న్యూయార్క్ సిటీ మెట్రో వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నది. సబ్‌వేల్లోకి వరద పోటెత్తింది. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. దీంతో అనేకమంది నివాసితులు అంధకారంలో ఉండిపోయారు. పలు ప్రాంతాలను వరదలు చుట్టుముట్టడంతో



వేలాది మంది నివాసితులు జలదిగ్బంధంలో చిక్కుకుపోయారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం చూపాయి. వరదలు, వర్షాల కారణంగా పలు విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి.

# సంజయ్‌దత్ తలుచుకుంటే ముంబయి పేలుళ్లు ఆపేవారు

## ప్రముఖ న్యాయవాది ఎంపి ఉజ్వల్‌నికమ్



**ముంబయి, జూలై 15:** మహానగరం ముంబైలో 1993లో జరిగిన పేలుళ్ల కేసును వాదించిన ప్రముఖ న్యాయవాది ఉజ్వల్ నికమ్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ తలుచుకుని ఉంటే ఆ పేలుళ్లను ఆపి ఉండేవాడని ఆయన పేర్కొన్నారు. న్యాయవాదిగా పలు సంచలన కేసులను వాదించిన ఉజ్వల్ నికమ్ ఆ తర్వాత రాజకీయ అరంగేట్రం చేశారు. మీడియా ఇంటర్వ్యూల్లో ఆయన ముంబై పేలుళ్ల గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. 1993, మార్చి 12న ముంబైలో వరుస పేలుళ్లు జరిగాయి. ఆ పేలుళ్లకు కొన్ని రోజుల ముందు సంజయ్ ఇంటికి ఆయుధాలతో నిండిన ఓ వ్యాన్ వచ్చింది. గ్యాంగ్‌స్టర్ దావూద్ ఇబ్రహీం అనుచరుడు అబూం సలేం తీసుకొచ్చిన ఆ వ్యాన్‌లో హ్యాండ్ గ్రనేడ్లు, ఏకే 47 తుపాకులు, బాంబులు ఉన్నాయి. వాటిని సంజయ్ పరిశీలించారు. వాటిల్లో నుంచి ఒక ఏకే 47 తుపాకీని తీసుకుని తన దగ్గర ఉంచుకున్నారు. అయితే ఆ ఆయుధాల వ్యాన్ గురించి పోలీసులకు సంజయ్ సమాచారం ఇచ్చి ఉంటే ఆ పేలుళ్లు జరిగి అంత మంది చనిపోయి ఉండేవారు కాదు అని ఉజ్వల్ పేర్కొన్నారు. ముంబై పేలుళ్లతో సంబంధం ఉందనే కారణంతో సంజయ్‌పై అప్పట్లో టాడా కేసు నమోదైంది. సంజయ్ ఉగ్రవాది అని ఆరోపణలు వచ్చాయి. కోర్టు మాత్రం సంజయ్‌ను నిర్దోషిగా ప్రకటించింది. అయితే అక్రమంగా ఆయుధాలు కలిగి ఉన్నాడనే అభియోగం మాత్రం రుజువు కావడంతో సంజయ్‌ను దోషిగా నిర్ధారిస్తూ కోర్టు ఐదేళ్లు జైలు శిక్ష విధించింది. పుణెలోని యరవాడ జైల్లో శిక్ష అనుభవించిన సంజయ్ 2016లో విడుదల అయ్యాడు. కాగా, న్యాయవాది ఉజ్వల్ నికమ్ బిజెపిలో చేరి 2024లో ముంబై నార్త్‌సెంట్రల్ లోక్‌సభ స్థానానికి పోటీ చేసి ఓడిపోయారు. తాజాగా ఆయనను బిజెపిరాజ్యసభకు నామినేట్ చేసింది.

# మారథాన్ యోధుడు రోడ్డుప్రమాదంలో దుర్మరణం

**జలంధర్,జూలై 15:** మారథాన్‌ను పూర్తి చేసిన అత్యధిక వయస్కుడిగా ప్రపంచ రికార్డు సృష్టించిన ఫౌజా సింగ్ ఓ రోడ్డు ప్రమాదంలో మరణించారు. సోమవారం జలంధర్ పఠాన్ కోట్ జాతీయ రహదారిపై ఆయనను ఓ కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన ఫౌజా సింగ్‌ను స్థానికులు హుటాహుటిన దగ్గర్లోని ఆసుపత్రిలో చేర్పించారు. ఈ ప్రమాదంలో ఫౌజా సింగ్ తలకు తీవ్ర గాయమైందని, రక్తస్రావం కారణంగా ఆయన తుదిశ్వాస వదిలారని వైద్యులు ప్రకటించారు. విదేశాల్లో ఉంటున్న ఆయన పిల్లలు వచ్చే వరకూ ఫౌజా సింగ్ మృతదేహాన్ని మార్చురీలో ఉంచుతామని వారు చెప్పారు. పంజాబ్ లోని జలంధర్ జిల్లా బేయాస్ గ్రామంలో 1911 ఏప్రిల్ 1న ఫౌజా సింగ్ జన్మించారు. ఆయనకు ప్రస్తుతం 114 ఏళ్లు. భార్య, కొడుకు మరణం తర్వాత ఫౌజా



సింగ్ రన్నింగ్ ప్రాక్టీస్ చేశారు. 89 ఏళ్ల వయసులో మొదలు పెట్టిన పరుగును వందేళ్లు దాటినా ఆపలేదు. ఈ వయసులోనూ ఫౌజా సింగ్ ఉత్సాహంగా పరుగులు తీసి రికార్డులకెక్కారు. పలు మారథాన్లను పూర్తిచేసిన ఘనతను సొంతం చేసుకున్నారు. లండన్, న్యూయార్క్, టొరంటోలలో జరిగిన మారథాన్ లలో ఫౌజా సింగ్ పాల్గొన్నారు. ఫౌజా సింగ్ మరణంపై పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా విచారం వ్యక్తంచేశారు. వందేళ్లు దాటినా ఉత్సాహంగా పరుగులు తీస్తూ యువతకు ఆయన స్ఫూర్తిగా నిలిచారని అన్నారు.

# సంక్షిప్తంగా

## రైతుల భూమిసేకరణపై వెనక్కి తగ్గిన కర్ణాటక సర్కార్

**బెంగళూరు, జూలై 15:** కర్ణాటకలోని దేవనహల్లి తాలూకా చెన్నరాయపట్న హుబ్లి వద్ద 1,777 ఎకరాల రైతు భూములను సేకరించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను పూర్తిగా ఉపసంహరించుకున్నట్టు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంగళవారంనాడు ప్రకటించారు. బెంగళూరు రూరల్ జిల్లా చెన్నరాయపట్న హుబ్లి, సమీప గ్రామాల్లో 1,777 ఎకరాల సారవంతమైన వ్యవసాయ భూములను సేకరించాలన్న కర్ణాటక ప్రభుత్వ ప్రతిపాదనకు వ్యతిరేకంగా మూడున్నర ఏళ్లుగా రైతులు, ల్యాండ్ రైట్ యాక్టివిస్టులు తీవ్ర నిరసనలు సాగిస్తున్నారు. ఈ ప్రాంతంలో హైటెక్ డిఫెన్స్, ఏరోస్పేస్ పార్క్ పెట్టాలని ప్రభుత్వ ఆలోచనగా ఉంది. రైతుల సుదీర్ఘ



ఆందోళన నేపథ్యంలో సిద్ధరామయ్య అధ్యక్షతను మంగళవారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ అధికారులు, రైతు సంఘాలు, భూముల యజమానులు, ల్యాండ్ రైట్స్ యాక్టివిస్టులు విధానసౌధలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. భూసేకరణకు సంబంధించిన తుది నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని ఈ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయించింది.

## సైన్యంపై వ్యాఖ్యల కేసులో రాహుల్‌గాంధీకి బెయిల్

**లక్నో, జూలై 15:** ఇండియన్ ఆర్మీపై పరువునష్టం కలిగించే వ్యాఖ్యలు చేశారన్న కేసులో కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీకి ఊరట లభించింది. ఆయనకు ఎంపి/ఎమ్మెల్యే కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. రూ. 20,000 వ్యక్తిగత పూచీకత్తు, రెండు ష్యూరిటీలు సమర్పించాలని అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ అలోక్‌వర్మ ఆదేశించారు. తదుపరి విచారణకు ఆగస్టు 13వ తేదీకి వాయిదా వేశారు. రాహుల్ మంగళవారం కోర్టు ముందు హాజరుకాగా, గతంలో ఐదుసార్లు ఆయన విచారణకు గైర్హాజరయ్యారు. 2020లో భారత్, చైనా బలగాల మధ్య ఘర్షణలు సమయంలో భారత సైనికుల మనోభావాలను దెబ్బతీసేలా రాహుల్ వ్యాఖ్యలు చేశారంటూ బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ మాజీ డైరెక్టర్ ఉదయ్‌శంకర్ శ్రీవాస్తవ ఈ పిటిషన్ వేశారు. భారత్ జోడో యాత్ర సమయంలో సరిహద్దుల్లోని పరిస్థితిని రాహుల్ ప్రస్తావిస్తూ అరుణాచల్ ప్రదేశ్‌లో భారత సైనికులను 'కొడుతుంటే' మీడియా ఎలాంటి ప్రశ్నలు వేయడం లేదని అన్నట్లు పిటిషనర్ పేర్కొన్నారు.

## ఎన్నికల్లో పార్టీ బలంతోనే ప్రభుత్వం ఏర్పాటుచేస్తాం: పళనిసామి



**చెన్నై,జూలై 15:** బీజేపీ తదితర పార్టీల కలయికతో ఏర్పడిన పొత్తు పటిష్టమని, సొంత బలంతోనే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని మాజీముఖ్యమంత్రి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, ప్రతిపక్షనేత ఎడప్పాడి పళనిసామి మరోమారు ధీమా వ్యక్తంచేశారు. సేలం అసెంబ్లీ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటుచేసిన పార్టీ కార్యాలయాన్ని సోమవారం ఉదయం ప్రారంభించిన ఈపీఎస్ అక్కడినుంచి ఎన్నికల ప్రచారానికి బయలుదేరారు. ఈపీఎస్ మీడియాతో మాట్లాడుతూ, అన్నాడీఎంకే కూటమి ఏకాభిప్రాయంతో దృఢంగా, విజయం సాధిస్తామన్న నమ్మకంతో ఉందని, అందువల్ల 2026లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమి ఘన విజయం సాధించి తీరుతుందని అన్నాడీఎం సొంత బలంతోనే అధికార పీఠమెక్కుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## విద్యార్థినిపై లెక్చరర్ల అఘాయిత్యం: తల్లిదండ్రుల ఫిర్యాదుతో అరెస్ట్

**బెంగళూరు, జులై 15:** విద్యార్థులకు విద్య నేర్పి మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురువులే మానవ మృగలలా ప్రవర్తించారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ దారుణం జరిగింది. బెంగళూరులోని ఓ ప్రైవేట్ కాలేజీలో నరేంద్ర అనే వ్యక్తి ఫిజిక్స్ లెక్చరర్‌గా, సందీప్ బయాలజీ లెక్చరర్‌గా, అనూప్ నాన్‌టీచింగ్ స్టాఫ్‌గా పనిచేస్తున్నారు. అదే కాలేజీలో ఇంటర్ చదువుతున్న విద్యార్థినిని నరేంద్ర అకడమిక్ నోట్స్ షేరింగ్ పేరుతో పరిచయం చేసుకున్నాడు. ఆ తర్వాత అనూప్ ఇంటికి పిలిపించుకుని ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. నరేంద్ర విషయం బయటపెడతానని బ్లాక్‌మెయిల్ చేసి కొన్ని రోజుల తర్వాత సందీప్ కూడా అత్యాచారం చేశాడు. ఆ ఇద్దరితో కలిసేందుకు తన రూమ్‌కు పలుమార్లు వచ్చిన సిసి ఫుటేజ్ ఉందని బెదిరించి అనూప్ కూడా అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇలా ముగ్గురూ ఆమెను బెదిరిస్తూ దఫాలుగా అఘాయిత్యానికి ఒడిగట్టారు. చివరికి ఆ విద్యార్థిని తనను కలిసేందుకు వచ్చిన తల్లిదండ్రులతో విషయం చెప్పగా వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. బాధితురాలికి వైద్యపరీక్షలు చేయించారు.

Main tab page 2_2_Main tab page 2_2.qxd 7/15/2025 11:52 PM Page 1



## భూసారాన్ని పెంచేందుకు పచ్చిరొట్ట ఎరువులు

**రాంబిల్లి ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం కొప్పుగుండుపాలెం మరియు రాంబిల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిని సి. సమంత అధ్యక్షతన నిర్వహించారు,ఆమె మాట్లాడుతూ భూసారాన్ని పెంచేందుకు పచ్చిరొట్ట ఎరువులు వేసుకోవాలని కొబ్బరి జీడి చెట్లకు 50 గ్రాములు చొప్పున బోరాన్ జింక్ వేసుకుంటే పూత పిందెలు రాలడాన్ని అరికట్ట వచ్చునన్నారు, రాయితీపై అందిస్తున్న 20 రకాల విత్తనాలతో కూడిన ఎం. డి. ఎఫ్, కిట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, అలాగే వ్యవసాయ పనిముట్లను ప్రభుత్వం సబ్సిడీపై ఇవ్వడం జరుగుతుంది, అన్నదాత సుఖీభవ పథకం ఈ నెలలో ప్రారంభించడం జరుగుతుందని అన్నారు, పథకంలో పేర్లు లేని వారు సచివాలయాన్ని సంప్రదించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీనివాస్, కుమారి, వీఏఏలు పైడికొండ, కోటేశ్వరరావు, అనిల్, గగన్, రైతులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన "కొప్పిశెట్టి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి పిఏసిఎస్ అధ్యక్షులుగా ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి మంగళవారం నక్కపల్లి సొసైటీలో బాధ్యతలు చేపట్టారు. ఆయనతోపాటు డైరెక్టర్లుగా కోసూరు శ్రీనివాసరావు, మన బాలకొండ బాబులు బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు బుజ్జిని కూటమి నాయకులు కొప్పిశెట్టి కొండబాబు, కర్రి వెంకట సత్యనారాయణ (కేవీ), అల్లాడ సన్యాసిరావు, తాతారావు, ప్రగడ వీరబాబు, పెద్దిరెడ్డి రమేష్, నాగేశ్వరరావు, తోలేటి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా పరదేశమ్మ పండగ

**రాంబిల్లి ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం మూల జంప గ్రామంలో పరదేశమ్మ పండగ ఘనంగా నిర్వహించారు, ఉదయం నుండి భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు, అమ్మవారి ఆలయాన్ని పూలతో సుందరంగా అలంకరించారు, సాయంత్రం మేళ తాళాలతో సారెను ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు, ఉత్సవం సందర్భంగా కోలాటాలు భజనలు నృత్యాలు ప్రదర్శించారు. పండగ సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా యువత చూసుకున్నారు అని గ్రామ పెద్దలు తెలిపారు.

## చోడవరం మండలానికి చేరుకున్న ఉపాధ్యాయ కరదీపికలు

**చోడవరం, జూలై 15, ప్రభాతవార్త**



చోడవరం మండలంలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఒకటి నుంచి 10 తరగతి వరకు అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయుల కరదీపికలు మండల కేంద్రానికి చేరాయి.ఈ కరదీపికలను చోడవరం మండల విద్యాశాఖాధికారులు లక్ష్మణరావు, సింహాచలం లు పాఠశాలలకు పంపిణీ చేస్తున్నారు.ఈ సంధర్భంగా ఎంఈఓ లు మాట్లాడుతూ ఈ కరదీపిక సామర్థ్యాధారిత బోధన అభ్యసన ఉపాధ్యాయ వనరని,ఇది ఉపాధ్యాయులకు లెసన్ ప్లాన్ గాను ,డైరీ గాను,వార్షిక ప్రణాళిక గాను ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు అర్జునరావు,గరిమెళ్ల శ్రీను,గొల్లు శ్రీనివాసరావు,సి.ఆర్.యమ్.టిలు, కె.వి.యమ్.నాయుడు, సరోజినీ, భూలక్ష్మి, ఉపాధ్యాయులు గంగు నాయుడు, నాగరాజు,దేవి,సౌజన్య పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల ఏదుట కాల్వలో కూడికతీత పనులు

**గొలుగొండ జూలై 15, ప్రభాతవార్త**



ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీ ప్రధాన రహదారి ఆనుకొని ఉన్న ప్రాథమిక పాఠశాల దారిలో కాలువ పూడికతీత పనులు చేపట్టారు. సర్పంచ్ లోచుల సుజాత ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కు ఆదేశాలిచ్చి మంగళవారం ఉదయం పంచాయతీ సిబ్బందితో కాలువలలో పేరుకుపోయిన పూడికను తొలగించారు. గత ఆదివారం జరిగిన మెగా పేరెంట్స్ డే కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు కాలువ మురికినీరు ప్రవాహం దాటుకొని వెళ్ళాల్సిన పరిస్థితి గమనించి వెంటనే ఈ పనులు చేపట్టామన్నారు. దీంతో మురుగు ప్రవాహానికి ఆటంకం లేకుండా కాలువ మొత్తం పూర్తిచేత పనులు పూర్తి చేశామన్నారు.

## సుపరిపాలనతో అన్ని వర్గాలకు న్యాయం

**అనకాపల్లి, జూలై 15, ప్రభాతవార్త**



సుపరిపాలనతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీష్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం మంగళవారం 84 వ వార్డులో వడ్డీలు వీధి చినరాజుపేట ఇంటింటి ప్రచారం చేస్తూ, ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ ప్రజలు రామరాజ్యం కావాలని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుంటే, ఆర్థిక నేరస్తుడు జగన్ రెడ్డి పోలీసులను బెదిరిస్తూ, తనలాగే నేరస్తులను ప్రోత్సహిస్తున్నాడని, ఇటువంటి అరాచక శక్తులు ఆంధ్రప్రదేశ్ కు అవసరమా అని నాగ జగదీష్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బోధ వెంకటకృష్ణ కూటమి జగన్ శ్రీకాకుళం గణపతి గుర్రాల వాసు పంచాది సత్యనారాయణ యర్ర సత్యనారాయణ వానపల్లి త్రినాధరావు నెక్కెన సర్పంగరావు పరమేశ్వరరావు వెంకటాప్ బూడిద జానకి పండారి రమణమ్మ మావూరు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా మండలంలోని పెద్ద తీన్నార్లకు చెందిన గొనెల కాసులు కు మంజూరైన 63 వేల రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం సుపరిపాలన తొలి అడుగులు కార్యక్రమాన్ని గ్రామంలో ఇంటింటికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, మెరుగు నాగేశ్వరరావు, కురం దాసు సూరరాజు ,గొనెల చిన తాతారావు, కర్నెయ్య, దేవుళ్ళు ఉన్నారు.

## డిగ్రీ విద్యార్థులు ఆంధ్ర యూనివర్సిటీ దూర విద్యాకేంద్రాన్ని సంప్రదించండి

**పాడేరు, జూలై 15, ప్రభాతవార్త**

పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్ర యూనివర్సిటీ దూర విద్యాకేంద్రం=20222023 సంవత్సరం అడ్మిషన్ పొందిన ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్కు (ఇయర్ అండ్ బ్యాచ్)2024 సంవత్సరం అడ్మిషన్ పొందిన సెమిస్టర్ బ్యాచ్కు ట్యూషన్ ఫీజు మరియు పరీక్ష ఫీజును ఆన్లైన్లో చెల్లించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తృతీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు మూడు సెమిస్టర్ బిఏ, బికాం, బీఎస్సీ విద్యార్థిని విద్యార్థులకు మీ యొక్క లాగిన్ లో అసైన్మెంట్ టాపిక్స్ ఇవ్వబడిందని కావున అసైన్మెంట్ ను ఇన్ టైంలో రాసి సబ్మిట్ చేయవలసిందిగా ఆయనసూచించారు.ఇతర వివరాలు కొరకు కళాశాల అధ్యయన కేంద్రం:9441415881 ఈ ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## జడ్డంగిలో ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ కార్యక్రమం

**రాజవొమ్మంగి, జూలై 15, ప్రభాతవార్త**



జడ్డంగి గ్రామంలో జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు ఆధ్వర్యంలో మంగళవారం ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ కార్యక్రమంలో భాగంగా కిరాణా దుకాణాలను తనిఖీలను నిర్వహించారు. జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు 100 మీటర్లు దూరంలో ఉన్న కిరాణా దుకాణాలను చూసారు. కోప్టా చట్టాన్ని అతిక్రమించి ఎవరైనా పాఠశాలకు 100 మీటర్లు దూరం లోపల గుట్కా, పొగాకు వస్తువులు విక్రయిస్తే చట్టపరంగా చర్యలను తీసుకొంటామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో ఎస్. ఐ చిన్న బాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు

## జి.కొత్తపల్లిలో జిపిఎస్ స్కూల్ కొనసాగించాలి

**రాజవొమ్మంగి, జూలై 15, ప్రభాతవార్త**



వంచంగి గ్రామపంచాయతీ జి. కొత్తపల్లి జిపిఎస్ పాఠశాలలో 3,4,5 తరగతుల విద్యార్థులను హాస్టల్స్ కు తరలించవద్దని వంచంగి పంచాయితీ సర్పంచ్ కొర్రాబు పద్మావతి ఆధ్వర్యంలో గిరిజనులు సోమవారం ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, యంఇఓలు కె. వి. వి సత్యనారాయణదొర, టి. సూరయ్యరెడ్డిలకు వినతిపత్రాన్ని ఇచ్చారు. చిన్న వయసులో పిల్లలు గిరిజన ఆశ్రమ పాఠశాలలో వ్యక్తిగత కార్యక్రమాలు చేసుకోలేరన్నారు. ఐదో తరగతి వరకు మా గ్రామంలోనే పాఠశాలను కొనసాగించాలని అర్జీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కొండ్ల సూరిబాబు, కొర్రాబు పద్మావతి, కె.లోవకుమారి, కోచ్చా వరలక్ష్మి, జనమూరి శ్రీలక్ష్మీ, గోము దేవి, బొబ్బిలి కృష్ణ, కొచ్చా దుర్గాదేవి, జనమూరి శ్రీనివాస్ రెడ్డి, కె.రమణబాబు, యాట్ల లోవ కుమారి, బచ్చుల అర్జున్ కుమార్, బచ్చలి రమణమ్మ, జి.కొత్తపల్లి గిరిజనులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు..

**అనంతగిరి, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో సిపిఎం కార్యాలయం సమిపంలో మంగళవారం మధ్యా హ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కి తీవ్ర గాయాలయ్యాయి.. అనంతగిరి పారెస్ట్ బీట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న కూడ భాస్కరరావు, తన అన్నయ్య కూడ వెంకట నారాయణతో కలిసి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా అరకు వైపు నుంచి ఎదురుగా వస్తున్న షిఫ్ట్ కారు ఢీకొట్టడంతో కూడ భాస్కరరావు కుడికాలు విరిగిపోగా కూడ వెంకటనారాయణ కు కుడికాలు విరిగిపోయింది.. విషయం తెలుసుకున్న ఎస్ఐ డి. శ్రీనివాసరావు, జడ్పిటిసి గంగరాజు, టిడిపి యువ నాయకుడు మోస్య రంజిత్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిట్టం మురళి క్షతగాత్రులు తరలింపు ప్రత్యేక చొరవ చూపారు గాయాపడిన వారిని మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కింగ్ జార్జ్ ఆసుపత్రికి తరలించారు ఘటనపై పోలీస్ లు కేసు నమోదు చేశారు

## పాడేరు ఏటీడబ్ల్యూఓగా జి.అఖిల భాధ్యతలు స్వీకరణ

**పాడేరు,జూలై15, ప్రభాతవార్త**

పాడేరు ఏటీడబ్ల్యూ ఓగా జి.అఖిల మంగళవారం భాధ్యతలు చేపట్టారు.ఈమె విశాఖపట్నం నుంచి పాడేరు ఏటీడబ్ల్యూఓ గా బదిలీపై వచ్చారు. పాడేరు ఏటీడబ్ల్యూఓ గా విధులు నిర్వహిస్తున్న ఎల్.రజనీ ని రిలీవ్ చేసారు.ఇంచార్జి డీడీ గా రజనీ భాధ్యతలు నిర్వహిస్తున్నారు. పాడేరు ఏటీడబ్ల్యూఓ విధులు నిర్వహిస్తు న్నఎల్.రజనీ పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మిపురం ఏటీడబ్ల్యూఓ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎస్.భార్గవి బదిలీ చేసారు.11 మంది ఏటీడబ్ల్యూఓల బదిలీల్లో ఎల్.రజనీ ఉన్నారు.దీంతో రజనీ ని పాడేరు ఇంచార్జి ఐటీడీఏ పీ.ఓ రిలీవ్ చేసారు.

## మంచానికే పరిమితమైన వ్యక్తికి సి.యం సహాయం

**రాజవొమ్మంగి, జూలై 15, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన పోలుపర్తి అప్పలనాయుడు ఏడాదిగా పక్ష వాత సమస్యతో మంచానికే పరిమితమైనారు. పరిస్థితిని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి దృష్టికి తీసుకొని వెళ్లారు. ముఖ్యమంత్రి సహాయనిది నుండి రూ. 33 వేలు చెక్ ను ఇవ్వడం జరిగింది. మంగళవారం ఆ చెక్ ను పెద్దిరాజు, పార్టీ శ్రేణులుతో కలిసి అందించారు. ఈకార్యక్రమంలో గొల్లపూడి పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్,ఎంపిటిసి నల్లా సత్యనారాయణ, పెదిరెడ్ల సత్తిబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాడు మంత్రి లోకేష్ ప్రారంభించిన కొల్లాపుట్ కాటేజీలలో సమస్యల స్వాగతం

### - పర్యాటకులకు శాపం..సౌకర్యాలు శూన్యం..అధికారుల నిర్లక్ష్యం

**డుంబ్రిగుడ, డుంబ్రిగుడ రూరల్, జూలై 15, ప్రభాతవార్త**




అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ప్రసిద్ధికెక్కిన ఆంధ్ర ఊటీ అందాల అరకులోయ లో పర్యాటకులను ఆకర్షించే సందర్శిత ప్రాంతాలకు కొదవలేదు. ఎన్ని అద్భుతమైన, ఆకర్షనీయమైన అందాల సందర్శ నీయ ప్రాంతాలు ఉన్నప్పటికీ ఒక సందర్శనీయ ప్రాంతం గురించి గొప్పగా చెప్పక తప్పదు. ఆ పర్యాటక ప్రాంతమే డుంబ్రిగుడ మండలం కొల్లా పుట్టు. ఈ ప్రాంతం పకృతి సహజ సిద్ధంగా వెలసిన అందాలకు నిలయంగా ఉండడమే కాకుండా, దేశ విదేశీ పర్యాటకులను ఆకర్షిస్తూ మైమరిపింపజేస్తుంది. గలగల పారే సెలయేర్లు, పకృతి ప్రసాదించిన వనరుల మధ్య, శబ్ద కాలుష్యానికి దూరంగా నిశ్శబ్ద వాతావరణానికి అనుకూలంగా ఉన్న కొల్లా పుట్టు పర్యాటక ప్రాంతం కొంతమందికే సుపరిచితం అని చెప్పక తప్పదు. అయితే ఈ పర్యాటక ప్రాంతం లో సమస్యలు కొలువు దీరి, పర్యాటకు నిత్యం స్వాగతం పలుకుతున్నాయి.



2018 సంవత్సరంలో అప్పటి టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా పంచాయితీ రాజ్ అలాగే ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కొల్లా పుట్టు గ్రామంలో 35 లక్షల 50వేల రూపాయలతో నిర్మాణం చేపట్టిన ఎనిమిది కాటేజీలను ఆయన అట్టహాసంగా ప్రారంభించారు. అయితే కొన్ని ఏళ్ల పాటు ఘనంగా నిర్వహణ కొనసాగినప్పటికీ, ప్రస్తుతం నిర్వహణ లోపంతో అనేక విమర్శలను ఎదురుకుంటుంది. నాడు ప్రారంభం ఘనం, నేడు నిర్వహణ శూన్యం అన్న విధంగా కొల్లా పుట్టు పర్యాటక ప్రాంత పరిస్థితి నెలకొంది. ప్రకృతి సహజ సిద్ధ వాతావరణం మధ్య సేద దీరుదామని ఇక్కడకు వచ్చే పర్యాటకులకు సమస్యలు నిత్యం స్వాగతం పలుకుతున్నాయి. కొల్లాపుట్ కాటేజీలలో అధికారుల నిర్లక్ష్యం పర్యాటకులకు శాపంగా మారిందని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. ఎంతో ఆనందంగా ఆనుభూతులను నెమరు వేసుకునేందుకు ఇక్కడకు వచ్చిన సందర్శకులకు అద్భుత అందాలు ఆనందానికి గురి చేస్తున్నప్పటికీ నిర్వాహకుల నిర్వహణ లోపం పర్యాటకులకు ఆవేదనకు గురిచేస్తుంది. పర్యాటకులు ఎంతో ఆనందంతో అనుభూతి పొందేందుకు ఇక్కడకు వస్తున్నప్పటికీ ఇక్కడ ఎటువంటి కనీస సౌకర్యాలు లేక పోవడంతో పర్యాటకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పర్యాటకులకు ఎటువంటి కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఎంతో ఆనందంతో నమ్మకం తో కొల్లాపుట్ ప్రాంతానికి వచ్చిన పర్యాటకులకు ఇక్కడ అధికారుల పర్యవేక్షణ లోపం నిరాశ నిస్పృహలకు గురిచేస్తున్నాయని కొల్లాపుట్ కాటేజీలలో బసచేసిన పలువురు పర్యాటకుల ద్వారా వినిపిస్తున్నాయి. దర్జాగా రూములకు సంబంధించి డబ్బులు వసూలు చేసే నిర్వాహకులు పర్యాటకులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని సందర్శకులు వాపోతున్నారు. ఉదయం 9 గంటలు దాటినా టీ పానీయాలు ఇవ్వడం లేదని, కనీసం టీ మేకర్లు కూడా లేకపోవడం విచారకరమని సందర్శకులు ఆగ్రహం వ్యక్తం చేయడం ఇక్కడ నిత్యం పరిపాటిగా మారింది.



ప్రధానంగా కాటేజీలలో వినోదాన్ని అందించే టీవీలు,వేడినీల్లు అందించే గ్లీజర్లు పనిచేయక పోవడం, కొళాయి నుండి ఒక్కోసారి బురద నీళ్ల రావడం వంటిసమస్యలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని,కాటేజీల పరిసర ప్రాంతాలు అపారిశుద్ధంగా ఉంటున్నాయని సందర్శకులు మండిపడుతున్నారు. అలాగే కాటేజీ గదులకు వేసిన రంగులు వెలిసిపోయి ఉన్నాయని, ముఖ్యంగా పర్యాటకులకు భద్రత కల్పించే సిసి కెమెరాలు పనిచేయకపోవడం శోచనీయమని పర్యాటకు పేర్కొంటున్నారు. అదేవిధంగా సమాచారాన్ని తెలియపరిచే సెల్ సిగ్నల్ లేకపోవడం మరింత దారుణమని ఇక్కడికి విచ్చేస్తున్న పర్యాటకులు అంటున్నారు. మంచి లక్ష్యంతో ఏర్పాటుచేసిన కొల్లాపుట్ కాటేజీలు విమర్శలు ఎదురుకోవడం బాధాకరం. ఇప్పటికైనా కలెక్టర్ దినేష్ కుమార్, ఇన్చార్జి పీవో అభిషేక్ గౌడ్ స్పందించి కాటేజీలో సమస్యలను తక్షణమే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మీ రాజీనామా కోతలు..వట్టి కూతలు...!

### - టిడిపిని భ్రష్టు పట్టించడం మీ తరం కాదు ఖబడ్దార్ సీనియర్ నేతల హెచ్చరిక

**కొయ్యూరు, జూలై 15, ప్రభాతవార్త**



మండలంలో టిడిపిని భ్రష్టు పట్టించడం ఎవరి తరం కాదని, కొంతమంది నేతల రాజీనామాల కోతలు నీటి మూటలని మండలంలోని పలువురు సీనియర్ నేతలు కొట్టిపారేశారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిపై కొంతమంది నేతలు విమర్శలు గుర్తించడంపై మరో వర్గానికి చెందిన కొంతమంది నేతలు ఇలా స్పందించారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి టీడీపీని నమ్ముకుని, పార్టీ ఇచ్చినటువంటి కార్యక్రమాలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. పార్టీని బలోపేతం చేస్తున్న గిడ్డి ఈశ్వరి మీదగాని విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పార్టీ కార్యక్రమాలను ఎన్నడూ ఏ గ్రామంలోకి వెళ్లి చేయలేనటువంటి వ్యక్తులు, మొన్న జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో వైసిపి పార్టీకి పనిచేసిన గొలిసింగి సత్యనారాయణ. కొర్రు రామమూర్తి, మరికొంతమంది షో కాల్డ్ నేతల తీరుపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఇప్పుడు పత్రికా ప్రకటనలు ఇస్తున్నటువంటి నేతలు ఒక్కరైనా తొలి అడుగు కార్యక్రమాన్ని ఏ గ్రామంలోనైనా చేశారా? అని ప్రశ్నించారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను చేయలేని వారు,పార్టీని నాశనం చేయడం కోసమే వర్గ విభేదాలు చేస్తూ గొడవలు చేయాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత సుమర్ల సాంబశివరావు, మండల క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు సీనియర్ నేతలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆర్గానిక్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాల కొనసాగింపు

### - మాజీ మంత్రి బాలరాజు హర్షం

**చింతపల్లి జూలై 15 ప్రభాతవార్త**



చింతపల్లి ఆర్గానిక్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలు ప్రవేశాలు కొనసాగిస్తామని అధికారులు తనకు సమాచారం ఇచ్చినట్లు మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ చింతపల్లి ఆర్గానిక్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల మూసివేస్తారని తెలిసిన మరుక్షణమే సంబంధిత అధికారులకు ప్రభుత్వానికి కళాశాల మూసివేయడం తగదని విజ్ఞప్తిని చేశామని అన్నారు. మాజీ మంత్రి చేసిన విజ్ఞప్తిని పరిశీలించిన వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందించి చింతపల్లి వ్యవసాయ ఆర్గానిక్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలు కొనసాగిస్తామని తనకు సమాచారం ఇచ్చారని ఆయన తెలిపారు. సేంద్రీయ వ్యవసాయానికి ఊతమిచ్చే విధంగా కళాశాల కొనసాగిస్తూ తీసుకున్న నిర్ణయానికి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారానికి, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు కి, విశ్వవిద్యాలయం ఉపకులపతికి , అలాగే కళాశాల కొనసాగడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి బాలరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## గరిమండలో దాహం.. దాహం..!

### - గుక్కెడు తాగునీరు కావాలంటూ గిరిజనుల వేడుకోలు

**కొయ్యూరు, జూలై 15, ప్రభాతవార్త**



మండలంలోని మారుమూల బూదరాళ్ల పంచాయతీ, గరిమండ సంతబయలు వీధి గిరిజనులు గుక్కెడు తాగునీటికై ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో ప్రైవేటు సంస్థల ద్వారా నిర్మించిన కుళాయిలు తప్పా, ప్రభుత్వం ద్వారా ఒక్క మంచినీటి బోరు కూడా నిర్మించలేదని గిరిజనులు వాపోతున్నారు. ప్రస్తుతం ఉన్న కుళాయిలనుండి కూడా తాగునీరు సరఫరా కాని పరిస్థితి ఏర్పడడంతో గ్రామస్తులు దాహంతో కొట్టుమిట్టాడుతున్నారు. తాము పలుమార్లు ఫిర్యాదు చేసినా, అధికారులు గాని, స్థానిక ప్రజా ప్రతినిధులు గాని, సర్పంచ్ గాని పట్టించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రాణం తీసిన ఈత సరదా. ఇద్దరు చిన్నారులు మృతి

**హుకుంపేట, జులై 15, ప్రభాతవార్త**





తమ స్నేహితులతో సరదాగా ఈతకు దిగి మృతి చెందిన ఇద్దరు చిన్నారులను చూసి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొన్నాయి. దీనికి సంబంధించిస్థానికులు అందించిన వివరాలు ప్రకారం మండల కేంద్రానికి సమీపాన గల గడ్డికించుమండ గ్రామపంచాయతీ కేంద్రంలోగల గడ్డిమర్రి గ్రామానికి చెందిన గెమ్మెలి అఖిల్(8) గెమ్మెలి సంతోష్(8) అనే ఇద్దరు గిరిజన విద్యార్థులు గడ్డికించమండ ఎంపీపీ పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్నారు. పాఠశాల నుండి తమ ఇంటికి వచ్చిన తర్వాత ఇంటిలో తల్లితండ్రులు లేక పొలం పనులు కువెళ్లడం వలన వారి వద్ద వెళ్లడానికి సుమారు5గంటల సమయంలో బయలుదేరి వెళ్లారు. పొలాల మధ్యలో ఉన్న ఎన్ఆర్ఈజీఎస్ నీటి కుంట కనిపించడంతో తమ స్నేహితులతో కలిసి ఈతకు దిగారు అయితే నీటి కుంట సుమారు 12 అడుగుల పొడవు ఉండటంతో నీటి కుంటలో ఈతకు దిగిపోయారు. నీటి కుంటలో మునిగి నా ఇద్దరు విద్యార్థులు ను చూసిన పశువుల కాపారి గెమ్మెలి సొపాయి పిల్లలను రక్షించే ప్రయత్నం చేసింది. అయితే నీటి కుంట లోతు ఎక్కువగా ఉండటంతో ఆమె కుంటలో దిగడానికి సాహసం చేయలేకపోయింది. ఇంతలో చుట్టుపక్కల ఉన్న వారందరినీ పిలిచి నీటి కుంటలో ఇద్దరు దిగిపోయారని చెప్పక వారిని వెతికించగా అప్పటికే ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. ఈ విషయాన్ని పిల్లల తల్లిదండ్రులకు మరియు పోలీస్ శాఖ వారికి సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఈశ్వరమ్మ మరియు మండల విద్యా అభివృద్ధి అధికారి చెల్లయ్య సంఘటన స్థలానికి చేరుకొన్నారు. చిన్నారుల మృతి చెందడంతో గ్రామం తీవ్ర దుఃఖసాగరంలో మునిగిపోయింది.

## జడ్డంగిలో స్మశానవాటిక కోసం గిరిజనులు ర్యాలీ

**రాజవొమ్మంగి, జూలై 15, ప్రభాతవార్త**





జడ్డంగి గ్రామ చైతన్య నగర్ కు చెందిన గిరిజనులను స్మశాన వాటిక లేదని, జడ్డంగి, చిన్నయ్యపాలెం, వాల్మీకి నగర్ వారికి ఇళ్ల స్థలాలు కావాలంటూ ఆదివాసీ నేత తెడ్ల రాంబాబు ఆధ్వర్యంలో మూడు ప్రాంతాలు వారు జడ్డంగి గ్రామ వీధులు గుండా ర్యాలీని నిర్వహించారు. మూడు రోడ్లు జంక్షన్ వద్ద మానవహారాన్ని నిర్వహించి నినాదాలు చేశారు. అనంతరం జడ్డంగి గ్రామ సచివాలయం ఎదురుగా బైఠాయించారు. ఈసందర్బంగా రాంబాబు మాట్లాడుతూ పలుమార్లు స్మశానవాటిక కోసం అధికారులకు అర్జీలను ఇచ్చామన్నారు. సమస్యను తెలుసుకొన్న మండల తహసీల్దారు అల్లు సత్యనారాయణ జడ్డంగి సచివాలయం వద్దకు చేరుకొని స్మశాన వాటిక కోసం సర్వే చేయిస్తున్నానని హామీ ఇచ్చారు. ఇళ్ల స్థలాలు లేని గిరిజనులు సచివాలయంలో వెంటనే అర్జీ చేసుకోవాలని తహసీల్దారు సూచించారు. తహసీల్దారు హామీ తో నిరసనను విరమించారు. ఈకార్యక్రమంలో తహసీల్దారు అల్లు సత్యనారాయణ, వీఆర్వో నానాజీ, ఆదివాసీ నాయకులు తెడ్ల రాంబాబు, తెడ్ల అబ్బాయి, గూడెం లక్ష్మీ, తెడ్ల ముసలమ్మ, పూసం లోవకుమార్, మోసర సత్తిబాబు, తాటికొండ శ్రీనివాస్, లోత మల్లిరెడ్డి, గూడెం వేనమ్మ, లోతా నాగార్జున, చెట్ల శ్రీను, పంది సింహాచలం, కాకూరి చిన్న, కొరకూటి గౌరమ్మ, బచ్చల బేబి, దబ్బకోట దుర్గాదేవి, బారీగా గిరిజనులు పాల్గొన్నారు

## దుర్గానగర్‌లో మెడికవర్ ఉచిత వైద్య శిబిరం

### - 150 మందికి పరీక్షలు.. 20 మందిని కంటి ఆపరేషన్‌కు రిఫర్

**రాజవొమ్మంగి, జూలై 15, ప్రభాతవార్త**

చికిలింత పంచాయితీ దుర్గానగర్ గ్రామంలో ఏ. బి. కాలనీ ప్రైవేటు వై ద్యులు జి. శేషగిరిరావు, అమి నాబాద్ ఉపసర్పంచ్ చేదులూరి నాగు ఆధ్వర్యంలో మంగళవారం విశాఖపట్నం మెడికవర్, విజయనగరం పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు సంయుక్తంగా ఉచిత వై ద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిభిరం సర్పంచ్ కోండ్ల సూరిబాబు అధ్యక్షతన జరిగింది. మెడికవర్ ఆసుపత్రికి డాక్టర్ జి భాగ్యరాజ్ గుండె వైద్యులు నిపుణులు జి శ్రావణ్ కుమార్ లు 150 మందికి వై ధ్యపరీక్షలను నిర్వహించారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎం ఎస్ ఎన్ రాజు మంది వైద్య పరీక్షలు చేసి మందులను ఇచ్చారు బిపి ఫిగర్ పాప్ స్మయర్ అన్ని అంటి పరీక్షలు నిర్వహించారు దుర్గా నగరం ఏ బి కాలనీ, చికిలింత గ్రామాలలో నుండి 20 మందిని చంటి ఆపరేషన్ల కోసం విజ యనగరం ఆసుపత్రికి ప్రత్యేకబస్‌లో తర లించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండ్ల సూరిబాబు, పాండవుల సత్యనారాయణ, కన్నూరి పెద్ద వెంకటరమణ, గ్రామ పెద్దలు మెడికవర్ మార్కెటింగ్ సిబ్బంది నాయుడు, సిబ్బంది నీరజ, శిరి, రాధ పాల్గొన్నారు. కార్యక్రమానికి సర్పంచ్ కోండ్ల సూరిబాబు, పాండవుల సత్యనారాయణ, వెంకటరమణ వైద్య శిబిరాలు సహకారం అందించాల మెడికవర్, పుష్పగిరి వైద్యులు తెలిపారు.





# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌కు ప్రైవేటు ఆసుపత్రుల సహకారం





## గీతంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 15, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అందించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడంలో 8వ పేజీలో

### నాడు మంత్రి లోకేష్ ప్రారంభించిన

# కొల్లాపుట్ కాటేజీల్లో సమస్యల స్వాగతం

**సౌకర్యాలు శూన్యం.. పర్యాటకులకు శాపం -అధికారుల నిర్లక్ష్యం**




డుంబ్రిగుడ/ డుంబ్రిగుడ రూరల్, జులై 15, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ప్రసిద్ధికెక్కిన ఆంధ్ర ఊటీ అందాల అరకు లోయలో పర్యాటకులను ఆకర్షించే సందర్శిత ప్రాంతాల కు కొదవలేదు. ఎన్ని అద్భుతమైన, ఆకర్షనీయమైన అందాల సందర్శనీయ ప్రాంతాలు ఉన్నప్పటికీ ఒక సందర్శనీయ ప్రాంతం గురించి గొప్పగా చెప్పక తప్పదు. ఆ పర్యాటక ప్రాంతమే డుంబ్రిగుడ మండలం కొల్లా పుట్టు. ఈ ప్రాంతం పకృతి సహజ సిద్ధంగా వెలసిన అందాలకు నిలయంగా ఉండడమే కాకుండా, దేశ విదేశీ పర్యాటకులను ఆకర్షిస్తూ మైమరిపింపజేస్తుంది. గలగల పారే సెలయేర్లు, పకృతి ప్రసాదించిన వనరుల మధ్య, శబ్ద కాలుష్యానికి దూరంగా నిశ్శబ్ద వాతావరణానికి అనుకూలంగా ఉన్న కొల్లా పుట్టు పర్యాటక ప్రాంతం కొంతమందికే సుపరిచితం అని చెప్పక తప్పదు. అయితే ఈ పర్యాటక ప్రాంతం లో సమస్యలు కొలువు దీరి, పర్యాటకు నిత్యం స్వాగతం పలుకుతున్నాయి. 2018 సంవత్సరంలో అప్పటి టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా పంచాయితీ రాజ్ అలాగే ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కొల్లా పుట్టు గ్రామంలో 35 లక్షల 50వేల రూపాయలతో నిర్మాణం చేపట్టిన ఎనిమిది కాటేజీలను ఆయన అట్టహాసంగా ప్రారంభించారు. అయితే కొన్ని ఏళ్ల పాటు ఘనంగా నిర్వహణ కొనసాగినప్పటికీ, ప్రస్తుతం నిర్వహణ లోపంతో అనేక విమర్శలను ఎదురుకుంటుంది. నాడు ప్రారంభం ఘనం, నేడు నిర్వహణ శూన్యం అన్న విధంగా కొల్లా పుట్టు పర్యాటక ప్రాంత పరిస్థితి నెలకొంది. ప్రకృతి సహజ సిద్ధ వాతావరణం మధ్య సేద దీరుదామని ఇక్కడకు వచ్చే పర్యాటకులకు సమస్యలు నిత్యం స్వాగతం 8వ పేజీలో

# విశాఖ వెలిగిపోతోంది



## లింక్డ్ ఇన్ నివేదికలో దేశంలోనే నంబర్-1గా విశాఖకు గుర్తింపు -విశాఖ ఇప్పుడు ఉద్యోగాలు కల్పించే, కొత్త ఆవిష్కరణలు తీసుకువచ్చే ఒక కేంద్రం : విశాఖ ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 15, ప్రభాతవార్త

ఉద్యోగ అవకాశాల పరంగా దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో విశాఖపట్నం నంబర్-1గా నిలిచింది. ప్రముఖ వృత్తిపరమైన నెట్‌వర్కింగ్ సంస్థ లింక్డ్ ఇన్ జూలై 15న విడుదల చేసిన 'సిటీస్ ఆన్ ది రైజ్' తొలి నివేదికలో ఈ గుర్తింపు లభించింది.

ఈ నివేదిక ప్రకారం, విశాఖపట్నం ప్రస్తుతం ఒక ప్రధాన పారిశ్రామిక, ఐటీ, ఫార్మా కేంద్రంగా ఎదుగుతోంది. మౌలిక సదుపాయాలపై రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవడం, టెక్నాలజీ, ఫార్మా సంస్థలు భారీగా ఏర్పడటం వంటి అంశాలు ఈ అభివృద్ధికి బలమవుతున్నాయని పేర్కొన్నారు. డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, మిరాకిల్ సాఫ్ట్‌వేర్, లారస్ ల్యాబ్స్ వంటి సంస్థలు నగర అభివృద్ధికి పెద్దవిగా నిలుస్తున్నాయి అని లింక్డ్ ఇన్ పేర్కొంది.

ఈ సందర్భంగా విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ మాట్లాడుతూ "ఇది విశాఖ ప్రజలందరికీ గర్వకారణమైన విషయం. లింక్ దిన్ నివేదికలో దేశంలోనే నంబర్-1గా విశాఖ ఎంపిక కావడం చాలా సంతోషకరమని, ఇది ప్రభుత్వాలు, పరిశ్రమలు, యువత, ప్రతిభావంతుల కృషికి ప్రతిఫలం అన్నారు. విశాఖ ఇప్పుడు ఉద్యోగాలు కల్పించే, కొత్త ఆవిష్కరణలు తీసుకువచ్చే ఒక జాతీయ కేంద్రంగా మారుతోందని, మౌలిక సదుపాయాలు, డిజిటల్ అభివృద్ధి, టాలెంట్‌తో కలిసి విశాఖ త్వరలోనే దేశంలోనే అత్యుత్తమ నివాసయోగ్య నగరంగా మారుతుందని నమ్మకం" అన్నారు.

### డ్రైవింగ్‌లో...

# సెల్ఫోన్తో సావాసం.. పరలోకానికి ప్రయాణం!



8లో

నిర్లక్ష్యం.. నిండు ప్రాణాలను బలిగొంటోంది.. చెవికి భుజానికి మధ్య సెల్ఫోన్ రూపంలో మృత్యు మార్గానికి తరలేపుతోంది.. నూరేళ్ల జీవితానికి అర్ధంతరంగా ఫుల్ స్టాప్ పెట్టేస్తోంది.. లేదా మంచానికే పరిమితం చేస్తూ జీవచ్ఛవంలా మార్చేస్తోంది.. కుటుంబాలను కంఠశోషకు గురిచేస్తోంది.. పెద్ద దిక్కును విగత జీవిగా మార్చి ఇంటిల్లిపాదిని రోడ్డు పాలు చేస్తోంది.. విపరీతంగా పెరిగిపోతున్న ఈ ధోరణిపై సర్వత్రా ఆందోళనలు వ్యక్తం అవుతున్న వైనంపై "ప్రభాతవార్త" అందిస్తున్న ప్రత్యేక కథనం..

**చిన్నపాటి నిర్లక్ష్యంతో ప్రాణాలు పోగొట్టుకుంటున్న వైనం -నాకేం అవుతుందన్న ధీమాతోనే కుటుంబాలు రోడ్డు పాలు -పోలీసుల కొరడా తోనే అదుపుకు అవకాశం!**

# ఆధునిక వసతులతో కూడిన భవనాలు ప్రారంభం




8లో

# బాబోయ్ .. రౌడీ మూకలు..!

ప్రశాంత విశాఖ నగరాన్ని రౌడీ మూకలు గుప్పెట్లో తీసుకొంటున్నారు.. నడి రోడ్డుపైనే మందు కొడుతూ కత్తులు ప్రదర్శిస్తూ క్రిమినల్ రౌడీ గ్యాంగ్ లు విశాఖ వాతావరణాన్ని చెడగొడ్తున్నారు.. గత కొన్ని రోజులుగా రౌడీలు రెచ్చిపోతూన్నారు.. గంజాయి, మద్యం మత్తులో హల్చల్ చేస్తూ ఒకరిపై ఒకరు కత్తులు దూసుకొంటూ విశాఖలో రక్తపు మరకలు అంటిస్తూ ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారు.. కొన్ని రోజుల క్రితం ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ లోహిత్ హత్య..తర్వాత ఎల్లమ్మ తోటకు చెందిన శెట్టి ఎల్లాజీ ని వెంటాడి మరీ కత్తులతో హత్య చేసిన ఘటనలతో హడాలిపోతున్న సమయంలో విశాఖలో మరో రౌడీ మూకల వార్ జరిగింది.. అర్ధరాత్రి నడి రోడ్డుపై మద్యం సేవిస్తూ రువ్వుకున్నారు.. ప్రశ్నించిన వారిని బీరు సీసాలతో దాడి చేసారు. దీంతో మరోసారి విశాఖలో శాంతిభద్రతల పరిస్థితి తేటతెల్లం అయ్యింది.. రౌడీల మధ్య జరిగే వార్ కారణంగా ప్రశాంత విశాఖ నగరం నెత్తుటి మరకలతో ఎర్రబడుతోంది. వరుస నేరాలతో ఉలిక్కి పడుతోంది. తరచూ లైంగికదాడులు, హత్యలు,దొంగతనాలు, దాడుల భయం నీడలా వెంటాడుతోంది. సిటీ ఆఫ్ డెస్టినీగా పిలుచుకునే సుందర విశాఖ నగరంలో రోజూ ఏదో ఒక నేర నమోదుతో ప్రజల్లో కలవరం మొదలైంది. ఒక విషాదం తర్వాత మరొకటి జరుగుతుండటంతో నగరంలో ఏం జరుగుతుందోనన్న భయం అందరిలోనూ నెలకొంది..



**విశాఖలో వీధివీధినా రెచ్చిపోతున్న రౌడీలు**
**-అర్ధరాత్రి గాజువాక, బీసీ రోడ్డులో 11 మంది హల్చల్**
**-నడి రోడ్డుపై మందు కొడుతూ.. ఒకరిపై ఒకరు రాళ్లు దువ్వుకొన్న వైనం**
**-ప్రశ్నించిన స్థానికుడి ఇంట్లోకి చొరవబడి బీర్ బాటిల్‌తో దాడి**
**-బాధితుడికి గాయాలు.. ఆసుపత్రికి తరలింపు -భయాందోళనలో నగర ప్రజలు**
**-రౌడీ మూకల ఆగడాలకు అడ్డుకట్ట వేయలేకపోతున్న పోలీసులు**
**-సీపీ ఫోకస్ పెట్టినా కనిపించని రిజల్ట్**

8లో

# ఓటర్ల జాబిత సవరణ పారదర్శకంగా జరగాలి

**కేంద్ర ఎన్నికల సంఘంపై పూర్తి నమ్మకం ఉంది -ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశానికి హాజరైన టీడీపీ నేతలు -కేంద్ర ఎన్నికల సంఘంతో సమావేశమైన టీడీపీ నాయకులు -ఎన్నికల విధానాల్లో సంస్కరణలపై సూచనలు చేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు**






8లో

## రూ. 4,700 కోట్లతో భీమిలిని అభివృద్ధి చేశాం

### ఇప్పుడూ అదే స్ఫూర్తితో ముందుకెళ్తున్నాం : భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, జూలై15, ప్రభాతవార్త



పిఎంపాలెంలో 4,700కోట్లు ఖర్చు చేసి 2014-19లో అభివృద్ధి అంటే ఏంటో భీమిలి నియోజకవర్గం ప్రజానీకానికి చూపించామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. జీవీఎంసీ6వ వార్డులో రూ.1,77కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతు వార్డులో ఏడాది కాలంలో రూ.5కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులను చేపట్టామని చెప్పారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ అభివృద్ధిని విస్మరించిందని, 2014-19 మధ్యలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను కూటమి ప్రభుత్వమే పూర్తి చేస్తుందన్నారు. రూ.200 పెన్షన్‌ను రూ.వెయ్యి రూపాయలను2వేలకు పెంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 3వేల పెన్షన్ ను రూ.4వేలకు పెంచారని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంతపెద్ద మొత్తంలో పెన్షన్ ఇవ్వడంలో లేదన్నారు. ప్రతి బిడ్డచదుకుకోవాలనే ఉద్దేశంతో ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం పథకం అందిస్తున్నామని తెలిపారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ ఉచిత గ్యాస్ సిలిండర్లు, వంటి హామీలను అమలుచేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు, రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలను వచ్చే నెల నుంచి అందిస్తున్నామని వెల్లడిరచారు. నిరుద్యోగ భృతి వంటి హామీలను తొందర్లోనే అమలు చేయ దానికి కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆర్ హెచ్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన సంక్షేమం ...అభివృద్ధి గురించి వివరించారు. అర్హులైన వరాఇకి పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. స్థానికంగా ఉన్న తాగునీటి సమస్య పరిష్కారానికి జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మీ, 6వ వార్డు నాయకులు గుర్నాధ్, లొడగల జానికరామ్, మాన్యాల సోంబాబు, నాగోతి శివాజీ మొల్లిలక్ష్మణరావు, బోయి వెంకటరమణ, పోలిశెట్టి నాగేశ్వరరావు పోతిన ప్రసాద్ నాగోతి సూర్యప్రకాష్, నారాయణరావు, కార్పొరేటర్లు పివి నరసింహం లొడగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### 6వ వార్డులో ప్రతిపాదిత పనులివే..

జీవీఎంసీ 6వ వార్డు పరిధిలోని రూ. 1.77 కోట్లతో ప్రతిపాదించిన రోడ్లు డ్రెయిన్లు, కల్వర్టులు, వాకింగ్ ట్రాక్, ప్రహరీగోడల వంటివి రూ. 44లక్షలతో ఉత్కర్ష అపార్ట్మెంట్ నుంచి నవోదయ డబుల్ రోడ్డు వరకు బీటీ రోడ్డు రూ. 34లక్షలతో బక్కన్నపాలెం బ్రైట్ బడ్డీస్ స్కూల్ నుంచి ప్రభుత్వ దివ్యాంగుల ఐటీఐ కాలేజీ వరకు డ్రెయిన్లు కల్వర్టులు నిర్మించనున్నారు. మిగిలిన రూ. 99.78 లక్షలతో డిఆర్కె రాజు లే అవుట్ సమీపంలో కల్వర్టు కొమ్మాది వాటర్ పాండ్ దగ్గర వాకింగ్ ట్రాక్...రైలింగ్ పచ్చదనం పెంచడానికి అవసరమైన వసతులు, చిల్డ్రన్ ప్లే ఏరియా, జిమ్ పరికరాలు, అలాగే ఏపీ హెచ్ బి కాలనీలో కే కే ఫంక్షన్ హాల్ నుంచి సిల్వర్ స్టోర్ అపార్ట్మెంట్ వరకు సీసీ రోడ్డు నిర్మిస్తారు.

## మహిళల అభివృద్దే... దేశాభివృద్ధి

గాజువాక,జులై 15,ప్రభాతవార్త




మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలలో డిగ్రీలో నూతనంగా ప్రవేశించిన విద్యార్థినులకు నిర్వహిస్తున్న మూడు రోజుల ప్రత్యేక శిక్షణ శిబిరంలో ఆమె మహిళాభివృద్ధి - వ్యూహాలు అనే అంశంపై మంగళవారం ప్రారంభోపన్యాసం చేస్తూ - మహిళాభివృద్ధిని సాధించడం కోసం వారంతా అక్షరాస్యులు కావాలని, నైపుణ్యవంతులు కావాలని, ఉపాధిని పొందాలని అన్నారు.చట్ట సభలో వారికి రిజర్వేషన్, మహిళల రక్షణ, భద్రతలపై ప్రత్యేక శ్రద్ధ ప్రభుత్వాలు చూపించాలని అన్నారు. భేటీ బచావో- బేటీ పడావో, ప్రధానమంత్రి ఉజ్వల యోజన తదితర పథకాలను శక్తివంతంగా అమలు చేయాలని అన్నారు. తొలుత డాక్టర్ దుర్గాబాయి దేశ్ ముఖ్ జయంతి సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి మహిళా సాధికారతకు డాక్టర్ దుర్గాబాయి దేశ్ ముఖ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్ మెంట్ అధికారి బి.శాంతి,రేణుక, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భద్రతకు, సమాజ శాంతికి అంకితమై ఉంటాం..

### - అవహగానా కార్యక్రమంలో పెందుర్తి సీఐ సతీష్ కుమార్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పోలీస్ శాఖ ఎల్లప్పుడూ విద్యార్థుల భద్రతకు, సమాజ శాంతికి అంకితమై ఉంటుం దని పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ అన్నారు. పోలీస్ కమిషనర్ శంక బ్రత ఆదేశాల మేరకు, జోన్-2 డీసీపీ మేరీ ప్రశాంతి మార్గ దర్శనంలో, వెస్ట్ సబ్‌డివిజన్ ఏసీపీ పృధ్వి రాజు పర్యవేక్షణలో మంగళవారం ఆయన చినముసిడివాడ కేకేఆర్ గౌతమ్ స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ విద్యార్థులకు పలు కీలక అంశాల పై సమాచారం అందించారు. పోక్సో చట్టం గురించి - పిల్లలపై లైంగిక నేరాలకు సంబంధించిన నిబంధన లు, బాధ్యతలు, శిక్షలు గురించి వివరించారు. శక్తీ మొబైల్ యాప్ పై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితులలో మహిళలకు తక్షణ సహాయం కోసం ఉపయోగించే శక్తి యాప్ ఎలా డౌన్‌లోడ్ చేయాలి, ఎలా ఉపయోగించాలనే వివరాలు అందించారు. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వేదికల ద్వారా జరిగే మోసాలు, ఫేక్ లింక్స్, ఫోటో మానిప్యులేషన్, చాట్ బేస్డ్ ఎక్స్‌ప్లోటేషన్ వంటి అంశాలపై సూచనలు ఇచ్చారు. గంజాయి, డ్రగ్స్ వంటివాటికి బానిస కాకుండా ఉండేందుకు, వాటి వలన జీవితం ఎలా నాశనమవుతుంది అనే దానిపై స్పష్టమైన అవగాహన అందించారు. .మహిళలపై జరుగుతున్న నేరాలు నేరాలను అరికట్టేందుకు యువత భాగస్వాములు కావలసిన అవసరం, భద్రత కోసం ఉండవలసిన అప్రమత్తత గురించి చర్చించారు. ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిన అవసరం, హెల్మెట్ ధరించడం, మైనర్ డ్రైవింగ్ నిషేధం వంటి అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బాలికలు, బాలురు, టీచర్లు, పెద్ద సంఖ్యలో పాల్గొనగా, వారి నుండి మంచి స్పందన వచ్చింది. విద్యార్థులు తమ సందేహాలను వ్యక్తపరచి సిఐ సతీష్ కుమార్ ద్వారా సమాధానాలు పొందారు. ఈ కార్యక్రమం అనంతరం, విద్యార్థులకు పలు హెల్ప్‌లైన్ నంబర్లు, నిబంధనల కాపీలను అందజేయడమైనది. పాఠశాల యాజమాన్యం పోలీస్ శాఖకు ధన్యవాదాలు తెలియజేసింది.

## డ్రైవింగ్‌లో..

గోపాలపట్నం, జూలై 15, ప్రభాతవార్త

గతంలో ఆటో డ్రైవర్ల డ్రైవింగ్‌పై విమర్శలు ఎక్కువగా వినిపించేవి. విపరీతమైన వేగంతో అడ్డు అదుపు లేని డ్రైవింగ్ తో ప్రమాదాలకు కారకులవుతున్నారన్న వాదనలు వినవచ్చేవి. అయితే ఇప్పుడు వీరిని మించిన నిర్లక్ష్యంతో కొందరు ద్విచక్ర వాహనదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడం పరిపాటిగా మారింది. అధిక శాతం మంది ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడపడంలో విపరీత ధోరణితో వ్యవహరిస్తున్న తీరు తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ముఖ్యంగా "చెవికి భుజానికి"మధ్య సెల్ఫోన్ ఉంచుకొని సొల్లు కబుర్లు చెప్పుకుంటూ డ్రైవింగ్ చేయడం నేడు ఫ్యాషన్ అయిపోయింది.

### చిన్న పెద్ద తేడా లేకుండా..

ఈ తరహా డ్రైవింగ్కు వయసుతో పని లేకుండా పాల్పడుతుండడం గమనార్హం. యువత కన్నా వివాహితులు, వయసు మీద పడ్డవారు కూడా చెవికి భుజానికి మధ్య సెల్ఫోన్ పెట్టుకుని మాట్లాడుకుంటూ వాహనాలను నడుపుతున్న దృశ్యాలు కోకొల్లలు. ఒక ప్రక్క ప్రమాదాలు ఈ కారణంగానే చోటు చేసుకుంటూ ప్రాణాలు పోతున్న ఎవరూ ఖాతర చేయకపోవడం విపరీత ధోరణికి నిదర్శనం. భార్య పిల్లలతో ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారుడు కూడా సెల్ఫోన్ డ్రైవింగ్ చేస్తూ మొత్తం కుటుంబాన్ని ప్రమాదం మాటున పెడుతుండడం విచారకరం. సమాజ శ్రేయస్సుకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఈ తరహా అలవాటున్న తండ్రి తన పిల్లలను ఏ విధంగా ప్రయోజకుడు చేయగలుగుతాడు? అన్న ప్రశ్నలు ఇప్పుడు తలెత్తుతున్నాయి. కుటుంబ పెద్దే ఈ విధంగా ప్రవర్తిస్తుంటే ఇక పిల్లలు తప్పు చేయడంలో విశేషమేముందన్న వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి.

### కొందరు మహిళలకు ఇదే అలవాటు..

ద్విచక్ర వాహనాలు నడుపుతున్న కొందరు మహిళలు కూడా సెల్ఫోన్ డ్రైవింగ్కు అలవాటు పడిపోయి ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నారు. ఇటీవల కాలంలో కొందరు యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్ తదితర సామాజిక మాధ్యమాలలో రీల్స్ చూస్తూ వాహనాలు నడుపుతుండటం బట్టి ఈ తరహా రుగ్మత ఎంతగా పెరిగింది అన్నది స్పష్టమవుతుంది.

### పోలీసులే కొరడా ఝులిపించాలి..

భయంతోనే బాధ్యత వస్తుందన్న నానుడి నిజం చేసేలా పోలీసులు సెల్ఫోన్ డ్రైవింగ్ పై ఉక్కు పాదం మోపాల్సి ఉంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుడు సెల్ఫోన్ వినియోగిస్తే భారీ జరిమాణాలు వసూలు చేస్తే పరిస్థితి కొంతవరకు అదుపులోకి వచ్చే అవకాశం ఉంది. రెండు చక్రాల మీద బ్యాలెన్స్ సక్రమంగా లేని వాహనాలు నడుపుతున్న సమయంలో చోధకుని దృష్టి సెల్ఫోన్ మీద ఉంటే దాని దుష్ప్రభావం ఎంత మేర ఉంటుందన్నది కాస్త ఆలోచించినా అర్థమవుతుంది. ఈ కోణాన్ని దృష్టిలో ఉంచుకొని పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## పి-4 యాక్షన్ ప్లాన్‌పై సమావేశం

### పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




విశాఖపట్నం, జూలై 15, ప్రభాతవార్త

పి-4 సమీక్ష సమావేశంలో సౌత్ టిడిపి ఇన్చార్జ్ సుధాకర్, జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంట్రాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి, కార్పొరేటర్లు, కూటమినేతలు, అధికారులు పాల్గొన్నారు. నియోజవర్గంలో సంవత్సరకాలంలో అభివృద్ధి చేసిన పనుల వివరాలు, అభివృద్ధి చేయాల్సిన పనులు వివరాలను సంపూర్ణంగా ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి అంశాలపై ఎమ్మెల్యే దృష్టికి కూటమి నేతలు తీసుకువచ్చారు. రానున్న కాలంలో చేపట్టబోయే పనుల అభివృద్ధి పనుల వివరాలను కూలంకుషంగా సమావేశంలో ఎమ్మెల్యే చర్చించారు. స్వర్ణాంధ్ర 2047లో భాగంగా దక్షిణ నియోజకవర్గంలో చేపట్టాల్సిన పి-4 యాక్షన్ ప్లాన్‌పై నియోజవర్గ స్థాయి అధికారులకు దిశా నిర్దేశం ఎమ్మెల్యే చేశారు. రాష్ట్రంలో అత్యాధునిక సాంకేతిక విధానాన్ని పి-4 ను ప్రవేశ పట్టడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. పీపుల్, పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్ షిప్ వల్ల నియోజకవర్గంలో కొన్ని ప్రైవేట్ సంస్థలు భాగస్వామ్యం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. పి-4 విధానంలో కొన్ని బంగారు కుటుంబాలకు నియోజవర్గ స్థాయి అధికారులు, స్వచంద సంస్థలు, కంపెనీలు ప్రతి ఒక్కరు నిరుద్యోగ యువతీ యువకులకు, పేద కుటుంబాలకు చేయుతను ఇచ్చే విధంగా ముందుకు రావాలని అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. ఈరోజు జోన్-4 కార్యాలయంలో జరిగిన పి-ఫోర్‌పై జరిగిన ముఖ్య సమావేశంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్‌లు, కూటమి పార్టీల వార్డు అధ్యక్షులు, గతంలో పోటీ చేసిన కార్పొరేటర్ అభ్యర్థులు, జోన్ల కమిషనర్ ఏపీడితో జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనులను కూలంకుషంగా చర్చించడంతోపాటు రాబోయే కాలంలో చేపట్టబోయే పనులు వివరాలను సంపూర్ణంగా కూటమి నేతలకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కూటమి నేతలు అనేక అంశాలను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ముఖ్యంగా వివిధ వార్డ్‌లలో సీసీ కెమెరాలు, కమ్యూనిటీ హాల్ కొరకు, రైతు బజార్ కొరకు, బస్ షెల్టర్, కాలుష్య సమస్యలు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు సమస్యలు, సచివాలయానికి సంబంధించిన సమస్యలు, సానిటేషన్ సిబ్బంది కొరత, సచివాలయ సిబ్బంది కొరత, బోడి బంగ్లా సమస్య, అధిక టాక్స్ వసూలు, రేషన్ కార్డుల సమస్య, తల్లికి వందనంపై అభ్యంతరాలు, పిహెచ్‌సి సమస్యలు, ఇల్లు పట్టాలు సమస్యలు, పలు చోట్ల గోడలు నిర్మించాలని, బస్సు సదుపాయాలు కల్పించాలని, ఇతర అనేక సమస్యలపై చర్చించారు. అదేవిధంగా నియోజకవర్గంలో బంగారు కుటుంబాలు సర్వే పూర్తిగా అవగాహన కల్పించి వారికి తోడ్పాటు అందించే విధంగా కృషి చేయడంలో ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, వివిధ హోదాల్లో జీవీఎంసీలలో ఉన్న కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, టిడిపి, జనసేన, బిజెపి వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్‌గా పోటీ చేసిన అభ్యర్థులు, ఏపీడి పద్మ పాల్గొన్నారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌కు ప్రైవేటు ఆసుపత్రుల సహకారం

7వ తరువాయి ..

ప్రైవేట్ ఆసుపత్రుల సహకారం కూడా అవసరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం ఆసుపత్రిలోని అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటైన 40 పడకల ఎమర్జెన్సీ విభాగాన్ని, ఆపరేషన్ థియేటర్ల సమూహాన్ని మంగళవారం విశాఖ పార్లమెంట్ మరియు గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్, విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బాగ్చి సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలను అందించడానికి మానవతా దృక్పదంతో గీతం ఆసుపత్రి విభాగాలను అభివృద్ధి చేయడం అభినందనీయం అన్నారు. ఇప్పటి వరకు తాను చూసిన వైద్య కళాశాలలో గీతం వైద్య కళాశాల, ఆసుపత్రి విభాగాలు అత్యున్నతంగా ఉన్నాయన్నారు. బయోమెడికల్ వ్యర్థాలను శుద్ధి చేయడంలో సహితం గీతం ఆసుపత్రి ఆదర్శనీయంగా ఉందన్నారు. మానసిక ఆరోగ్య విభాగంలో బ్రెయిన్ మ్యాపింగ్ ద్వారా రోగికి స్వాంతన చేకూర్చే పద్దతులను ఆయన అభినందించారు. స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి ఉన్నత లక్ష్యంతో ఏర్పాటు చేసిన గీతం ఆసుపత్రిని సమున్నతంగా తీర్చిదిద్దడంలో శ్రీభరత్ ప్రణాళికలు ఉపయోగపడగలవన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ ప్రభుత్వ ప్రాథమిక బాధ్యతగా భావించి ఎన్‌టిఆర్ వైద్య సేవల క్రింద రూ. 25 లక్షల వరకు వైద్య సహాయం అందిస్తున్నామని, దీనికి గాను కోటి 60 లక్షల కుటుంబాలకు వర్తించేలా భీమా సంస్థలకు ముందే ప్రీమియం చెల్లించడం ద్వారా నెట్‌వర్క్ ఆసుపత్రులపై బారం పడకుండా చూస్తున్నామన్నారు. విశాఖలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో ఏర్పాటైన ఏపి మెడ్‌టెక్ జోన్ సాధిస్తున్న విజయాలు స్పూర్తిదాయకమన్నారు. వైద్య పరికరాల ఎగుమతిలో మెడ్‌టెక్ జోన్ గణనీయ అభివృద్ధి సాధిస్తోందని పేర్కొన్నారు. గీతం అధ్యక్షుడు, విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు కార్పోరేట్ వైద్యాన్ని అందించడం లక్ష్యంగా గీతం ఆసుపత్రి ద్వారా కృషి చేస్తున్నామని తెలిపారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనలో రాష్ట్ర ప్రభుత్వానికి వెన్నంటి ఉంటామని పేర్కొన్నారు. జిమ్‌సర్ ఆసుపత్రి ప్రో%-%వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి మాట్లాడుతూ గీతం ఆసుపత్రిని 750 పడకలతో, 16 మేజర్ ఆపరేషన్ థియేటర్లతో, 3 మైనర్ ఆపరేషన్ థియేటర్లతో పాటు అధునాతన డయాలసిస్ యూనిట్, కేథ్ ల్యాబ్‌లతో అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి చేసామని కొత్తగా అత్యవసర విభాగాన్ని ఏడు ఐసియు పడకలతో, ఆసరేషన్ థియేటర్‌తో ఇంటెన్సివ్ కేర్ యూనిట్ మరియు రేడియాలజి, పెయిన్ క్లీనిక్‌తో తీర్చిదిద్దినట్లు తెలియజేశారు. ప్రభుత్వ వైద్య పధకాలైన ఎన్‌టిఆర్ వైద్య సేవ, ఇఎస్ఐ, ఇహెచ్ఎస్, బిఎస్‌కేవై ద్వారా ప్రజలు వైద్య సేలను పొందవచ్చునని తెలిపారు. ఎన్ఎబిహెచ్ గుర్తింపుతో ప్రజలకు మరింత ఉన్నతమైన వైద్య సేవలను అందించడానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ఎమ్.గంగాధరరావు, గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్‌డిసౌజా,గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, గీతం జిమ్‌సర్ కళాశాల డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, జిమ్‌సర్ ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ వి.వి.నరిసింహరావు, డాక్టర్ కృష్ణకార్తీక్‌భోగవల్లి, జిమ్‌సర్ వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాడు మంత్రి లోకేష్ ప్రారంభించిన..

పలుకుతున్నాయి. కొల్లాపుట్ కాటేజీలలో అధికారుల నిర్లక్ష్యం పర్యాటకులకు శాపంగా మారిందని బహిరంగ విమర్శలు వినిపిస్తు న్నాయి. ఎంతో ఆనందంగా అనుభూతులను నెమరు వేసుకునేందుకు ఇక్కడకు వచ్చిన సందర్శకులకు అద్భుత అందాలు ఆనందా నికి గురి చేస్తున్నప్పటికీ నిర్వాహకుల నిర్వహణ లోపం పర్యాటకులకు ఆవేదనకు గురిచేస్తుంది. పర్యాటకులు ఎంతో ఆనందంతో అనుభూతి పొందేందుకు ఇక్కడకు వస్తున్నప్పటికీ ఇక్కడ ఎటువంటి కనీస సౌకర్యాలు లేక పోవడంతో పర్యాటకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పర్యాటకులకు ఎటువంటి కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఎంతో ఆనందంతో నమ్మకంతో కొల్లాపుట్ ప్రాంతానికి వచ్చిన పర్యాటకులకు ఇక్కడ అధికారుల పర్యవేక్షణ లోపం నిరాశ నిస్పృహలకు గురిచేస్తున్నాయని కొల్లాపుట్ కాటేజీలలో బసచేసిన పలువురు పర్యాటకుల ద్వారా వినిపిస్తున్నాయి. దర్జాగా రూములకు సంబంధించి డబ్బులు వసూలు చేసే నిర్వాహకులు పర్యాటకులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని సందర్శకులు వాపోతున్నారు. ఉదయం 9 గంటలు దాటినా టీ పానీయాలు ఇవ్వడం లేదని, కనీసం టీ మేకర్లు కూడా లేకపోవడం విచారకరమని సందర్శకులు ఆగ్రహం వ్యక్తం చేయడం ఇక్కడ నిత్యం పరిపాటిగా మారింది. ప్రధానంగా కాటేజీలలో వినోదాన్ని అందించే టీవీలు, వేడినీల్లు అందించే గ్లీజర్లు పనిచేయకపోవడం, కొళాయి నుండి ఒక్కోసారి బురద నీళ్లు రావడం వంటి సమస్యలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, కాటేజీల పరిసర ప్రాంతాలు అపారిశుద్ధ్యంగా ఉంటున్నాయని సందర్శకులు మండిపడుతున్నారు. అలాగే కాటేజీ గదులకు వేసిన రంగులు వెలిసిపోయి ఉన్నాయని, ముఖ్యంగా పర్యాటకులకు భద్రత కల్పించే సిసి కెమెరాలు పనిచేయకపోవడం శోచనీయమని పర్యాటకు పేర్కొంటున్నారు. అదేవిధంగా సమాచారాన్ని తెలియపరిచే సెల్ సిగ్నల్ లేకపోవడం మరింత దారుణమని ఇక్కడికి విచ్చేస్తున్న పర్యాటకులు అంటున్నారు. మంచి లక్ష్యంతో ఏర్పాటుచేసిన కొల్లాపుట్ కాటేజీలు విమర్శలు ఎదురుకోవడం బాధాకరం. ఇప్పటికైనా అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఇన్చార్జి పీవో అభిషేక్ గౌడ్ స్పందించి కొల్లాపుట్ కాటేజీ లలో నెలకొన్న సమస్యలపై స్పందించి తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పలువురు పర్యాటకులతో పాటు స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆధునిక వసతులతో కూడిన ..

విశాఖపట్నం, జూలై 15, ప్రభాతవార్త

పెదవాల్తేర్ పరిధిలోని మెంటల్ కేర్ ఆసుపత్రి ప్రాంగణంలో ఆధునిక వసతులతో కూడిన రూ.30 కోట్లతో నిర్మించిన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ భవనాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమైన తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి రావు, స్థానిక ఎంపీ శ్రీ భరత్, ఉత్తర ఎమ్మెల్యే విషుకుమార్ రాజు, జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబిత సవరణ పారదర్శకంగా జరగాలి..

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 15, ప్రభాతవార్త

సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల విధానాల్లో సంస్కరణలు, ఓటరు జాబితా సవరణలపై రాజకీయ పార్టీల అభిప్రాయాలను తెలుసుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ఢిల్లీలో నిర్వహించిన అఖిల పక్ష సమావేశానికి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ తరఫున రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస రావు యాదవ్, టీడీపీ ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ, ఓటరు జాబితాల్లోని లోపాలను సరిచేయాలన్న ఎన్నికల సంఘం లక్ష్యాన్ని స్వాగతిస్తున్నామని, కేంద్ర ఎన్నికల సంఘంపై తమకు పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. ఓటరు గుర్తింపులో ఆధార్‌ను ఏకైక ఆధారంగా పరిగణించకూడదని సూచించారు. 11 రకాల గుర్తింపు పత్రాలను అంగీకరించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని టీడీపీ స్వాగతించిందన్నారు. డూప్లికేట్ ఓటర్లను తొలగించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) సహాయంతో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని, ప్రతి ఓటరుకు ప్రత్యేక డోర్ నంబర్ కేటాయించడం ద్వారా డేటా చోరీని నిరోధించి, యూనిక్ ఓటర్ ఐడెంటిటీ సృష్టించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఓటరు జాబితా పరిశీలనలో ఎన్నికల సంఘానికి ప్రత్యేక హక్కులు ఉన్నప్పటికీ, పౌరసత్వ నిర్ధారణ వారి అధికార పరిధిలో లేదని, 1995 సుప్రీంకోర్టు లాల్ బాబు హుస్సేన్ కేసు తీర్పును ఆయన గుర్తు చేశారు. అభ్యంతరాలు లేవనెత్తిన వారే ఆధారాలు సమర్పించాలని, ఆధారాలు చూపలేకపోయినంత మాత్రాన ఓటర్ల హక్కును రద్దు చేయడం సరికాదని స్పష్టం చేశారు. బిహార్‌లో ఈ ప్రక్రియ కారణంగా గందరగోళం నెలకొందని, గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యత తక్కువగా ఉండటం, ఆధార్ ఉన్నా ఇతర పత్రాలు లేని వారు ఎక్కువగా ఉండటం వల్ల నిజమైన ఓటర్లు తొలగింపుకు గురయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బిహార్‌లో సుమారు 3 కోట్ల మంది ఓటర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడం ఆర్టికల్ 326కు విరుద్ధమని, గుర్తింపు పత్రాలు లేని వారు భారతీయులేనని నిర్ధారించే బాధ్యత ప్రభుత్వ సంస్థలదేనని ఆయన అన్నారు. టీడీపీ తరఫున పల్లా శ్రీనివాస రావు, ఓటర్లకు అన్యాయం జరగకుండా న్యాయపరమైన, పారదర్శకమైన విధానాలను అమలు చేయాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలను అన్ని రాజకీయ పార్టీలకు అందజేయాలని, ఫీల్డ్ లెవెల్ అధికారుల నియామకంలో పారదర్శకతను నిర్వహించాలని సూచించారు. వాలంటీర్ వ్యవస్థలు, మొబైల్ వాహనాలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పత్రాల సేకరణకు ప్రభుత్వం సహాయం అందించాలని కోరారు. వాట్సాప్ హెల్ప్‌లైన్లు, వార్డు స్థాయి సమస్యా పరిష్కార విధానాలు సమర్థవంతంగా పనిచేయాలని, పార్టీ బూత్ స్థాయి ప్రతినిధులను అన్ని దశల్లో భాగస్వామ్యం చేయాలని సూచించారు. ప్రతి పౌరుని ఓటు హక్కును కాపాడేందుకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బూత్ లెవెల్ అధికారులకు ప్రస్తుతం అందిస్తున్న రూ.250 ప్రోత్సాహకాన్ని పెంచాలని, బూత్ లెవెల్ ఏజెంట్లు మరియు బిఎల్వోలు సమన్వయంతో పనిచేస్తే పని మరింత వేగంగా, సమర్థవంతంగా జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం తరుపున పల్లా తోపాటు పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, శబరి, కూన రవికుమార్, జ్యోత్స్నగార్లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన కుందన సోమశ్రీ



ఆరిలోవ, జుల్లై 15, ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీల్లో తోటగరవు ఎస్ఎంబిసి బాక్సింగ్ అకాడమీకు చెందిన పైలా కుందన సోమశ్రీ (33-35) కేటగిరిలో గోల్డ్ మెడల్ సాధించి సత్తా చాటింది. అదేవిధంగా కృష్ణాపురం ప్రాంతానికి చెందిన హరిని(46-49) కేటగిరీలో సిల్వర్ మెడల్, ఆరిలోవకు చెందిన వెంకట్ లోకేష్ (37 - 40) వెయిట్ కేటగిరిలో బ్రాంజ్ మెడల్ సాధించి వచ్చే నెలలో జరగబోయే నేషనల్ బాక్సింగ్ ఛాంపియన్షిప్‌కు అర్హత సాధించారు. ఈ సందర్భంగా తెదేపా 12వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు మంగళవారం చిన్నారులను అభినందిస్తూ ఇలాంటి మెడల్స్ మరెన్నో సాధించి మన రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కోచ్ లు ఎన్. బంగారు రాజు, పైలా రామారావుకు అభినందనలు తెలియజేశారు.

## బాబోయ్ .. రౌడీ మూకలు..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




విశాఖ నగరంలో రౌడీ మూకలు మరోసారి రెచ్చిపోయా యి. టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కత్తులతో దాడి ఘటన మరవక ముందే మరో ఘటన చోటు చేసుకుంది.అర్ధరాత్రి రౌడీ మూక గాజువాకలోని బీసీ రోడ్డులో హల్ చల్ చేసింది. స్థానికులు, పోలీ సుల సమాచారం మేరకు గాజువాకలోని బీసీ రోడ్డులో సోమవారం అర్ధరాత్రి 11:30 గంటల సమయంలో కొందరు రౌడీ మూక రోడ్డు పైనే మద్యం సేవిస్తూ వారిలో వారు గొడవపడుతున్నారు. వారి మధ్య గొడవ కాస్త ముదరడంతో ఒకరిపై ఒకరు రాళ్ళు రువ్వుకున్నారు. ఆ రాళ్లు రోడ్డు పక్కనే ఉన్న కారుపై పడుతుం డడంతో జీవంకుమార్ అనే స్థానికుడు రౌడీ మూకను వారించాడు. రాళ్లు కారు మీద పడతాయని, పనీపాటా లేదా ఇదేం పద్ధతి. అర్ధరాత్రి న్యూసెన్స్ ఏంటనీ,ఇంటికి వెళ్లాలని సూచించాడు. దీంతో రౌడీ మూక వారి గొడవను పక్కన పెట్టి జీవం కుమార్‌ను టార్గెట్ చేసారు. పక్కనున్న మెట్ల ద్వారా జీవం కుమార్ ఇంటి ప్రహరీ లోకి ప్రవేశించి అతనిపై బీర్ బాటిల్‌తో దాడి చేసారు. దీంతో జీవంకుమార్‌కు గాయాలు అవ్వడంతో అతనిని ఆసుపత్రికి తరలించారు. బాధితుడి అన్నయ్య సురేష్ గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేసాడు. దీంతో రంగంలోకి దిగిన గాజువాక పోలీ సులకు రౌడీ మూకలోని అప్పలరాజు, బషీర్, వెంకటరమణ, కార్తీక్, చరణ్, శ్యామ్ కుమార్, వరప్రసాద్, సూర్య, బాలాజీ, రమేష్‌లను అదుపులోకి తీసుకొన్నారు. మిగి లిన సుశాంత్ పరారీలో ఉన్నాడు. వీరిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### రౌడీ మూకల కదలికలపై నిఘా పెడితేనే..

విశాఖ నగరంలో నెలకొంటున్న పరిస్థితుల నేపథ్యంలో రౌడీ మూకల కదలికలపై పోలీసులు ధ్రుష్టి పెట్టాల్సిన అవసరం చాల ఉంది. రౌడీ షీటర్లూ హద్దు మీరకండి. మారండి లేదా చర్యలు తప్పవు అనీ పోలీసులు రౌడీలకు ఎన్ని కౌన్సిలింగ్ లు ఇచ్చినా వారి ప్రవర్తనలో మాత్రం మార్పు రావడం లేదు.. సిటీ పరిధిలో ఉన్న రౌడీలకు ఆయా స్టేషన్ల పరిధిలో కౌన్సిలింగ్ ఇచ్చి కదలికలపై దృష్టి పెట్టాల్సి ఉన్నా ఆ ప్రక్రియ కొన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మాత్రం పేలవంగా జరుగుతుందన్న విమర్శలున్నాయి. పాత రౌడీషీటర్లతోపాటు, కొత్తగా వచ్చిన రౌడీలపైనా రౌడీ మూకలు, ఆకతాయిలు, జులాయిలపైన దృష్టి పెట్టాల్సిన ఆవశ్యకత ఉంది. ఇప్పటికైనా పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి నగరంలో నెలకొంటున్న అశాంతిని తొలగించే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకొంటున్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, YELLAMELLI MARY KUMARI W/O YELLAMELLI PRASADARAO, previously called POLUMURI KUMARI, R/O 39-33-94/2/9, HIG:103, SAI RHAGAVA ENCLAVE, MADHAVADHARA, VIZAG now changed my name from POLUMURI KUMARI to YELLAMELLI MARY KUMARI Henceforth I will be called as YELLAMELLI MARY KUMARI for all purposes.

(Ro.No. 14357)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా

భోగాపురం బ్రాంచ్,
డి.నెం.7-70, రాజుల వీధి, ఎన్‌హెచ్-16 దగ్గర, భోగాపురం,
విజయనగరం - 535216, ఫోన్:08922-240466

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, భోగాపురం బ్రాంచ్ తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో భోగాపురం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, బ్యాంక్ ఆఫ్ బరోడా, భోగాపురం బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీనత తీసుకోవటమైనది మరియు SARFAESI చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికీ ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చివరి అవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయుటమైనది.

ఋణగ్రహీతల వివరములు : శ్రీమతి ముక్కదాల మరి ప్రియ (లేటు శ్రీ ముక్కదాల కొండలు గారి చట్టరీత్యా వారసురాలు), బ్లాక్ నెం.57, వార్డు నెం.11, గొల్ల వీధి, ఆదర్శ్ నగర్, తగరపువలస, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్ - 531162 మరియు వేరొక చిరునామా: డి.నెం.8-57-110, గొల్ల వీధి, ఆదర్శ్ నగర్, తగరపువలస, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 531162 (Term Loan (Baroda Home Loan-) A/c No. 82710600001062 & Term Loan (Baroda Mortgage Loan) A/c No. 82710600001077).

| డిమాండ్ నోటీసు తేది: | స్వాధీనత నోటీసు తేది: | స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది: | రూల్ 8(6) నోటీసు తేది: |
|---|---|---|---|
| 04-03-2023 | 08-08-2023 | 12-08-2023 | 09-07-2025 |

చెల్లించవలసిన మొత్తం: తేది.28.02.2023 నాటికి రూ.35,06,215.01 పై (అక్షరాల ముప్పై ఐదు లక్షల ఆరు వేల రెండు వందల పదిహేను రూపాయల ఒక్క పైసా మాత్రమే) + అన్ సర్వీస్డ్ వడ్డీ రూ.63,629.29 పై + వర్తించని వడ్డీ రూ.62,850.10 పై తేది.28-02-2023 నుండి లీగల్ మరియు ఇతర ఛార్జీలతో సహా.

స్థిరాస్తి వివరములు:

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం ఎస్ఆర్ఓ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, చిట్టివలస గొల్లవీధి దగ్గర, ఆదర్శ నగర్, వార్డు నెం.11, బ్లాక్ నెం.57, చిట్టివలస గ్రామం, ఎస్.నెం.43/9 లోని 170.44 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 78.86 చ॥గ॥ల దక్షిణ భాగం విస్తీర్ణం గల భూమి అందు 709.74 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, అసెస్మెంట్ నెం.1089013708, డి.నెం.8-57-110తో గల ఇంటి యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : వేముల రామారావు గారికి చెందిన జిరాయితీ భూమి, దక్షిణం: కె. అప్పారావు గారికి చెందిన జిరాయితీ భూమి, పడమర : నీలపు రాములు గారికి చెందిన జిరాయితీ భూమి, ఉత్తరం : సాధారణ మార్గం (దారి).

తేది : 09-07-2025
ప్రదేశం : భోగాపురం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా



## సాంస్కృతిక సేవలకు ఘన సత్కారం

విశాఖపట్నం జూలై 15 ప్రభాతవార్త

టౌన్ కొత్త రోడ్డు దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం తరపున ఇటీవల నిర్వహించిన స్వామివారి దశావతార మహోత్సవాలలో సాంస్కృతి కార్యక్రమాలకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవీ రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించి తన చక్కని వ్యాఖ్యానంతో అందరినీ ఆకట్టుకున్నారు. వ్యాఖ్యాతగా వీరి సాంస్కృతిక సేవలను గుర్తిస్తూ దేవస్థానం ఆలయ ప్రాంగణంలో ఆలయ ఈవో టి.రాజగోపాలరెడ్డి, ఆలయ అర్చకులు పి.జగన్నాథచార్యులు ఘనంగా సత్కరించి ప్రశంసాపత్రాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ సిబ్బంది ప్రసాద్, శ్రీరామ్, శ్రీహరి సేవకులు ఎన్.అప్పారావు పాల్గొన్నారు.

## 27న గౌరీ విద్యార్థులకు బహుమతుల ప్రధానం...

### కేంద్ర గౌరీ సేవా సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ

విశాఖపట్నం, జూలై 15, ప్రభాతవార్త



కేంద్ర గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 27న ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతి ప్రధాన కార్యక్రమం ఉంటుందని సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఉదయం రైల్వే న్యూ కాలనీ లోని కేంద్ర గౌరీ గౌర సేవా సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్ని అన్ని విధాలా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో వారికి ప్రోత్సాహిక బహుమతులిచ్చి సత్కరించేందుకు కార్యవర్గం నిర్ణయించినట్టు తెలిపారు. టెన్త్ (సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ), ఈ ఏడాది ఇంటర్ సెకెండియర్ అన్ని గ్రూపుల్లో (ఇంగ్లిష్, తెలుగు మీడియం) 80శాతానికి పైగా మార్కులు సాధించిన వారికి, పాలీసెట్, ఎంసెట్, నీట్, ఐఐటీ, గేట్, ఐసెట్, ఈసెట్, ఏఐఈఈఈ, ఏయూసెట్, లాసెట్, ఏపీఆర్జేసీ, పీజీసెట్ ఉత్తమ ర్యాంకులు కనబర్చిన వారికి ఈ పథకంలో అర్హుల్ని చేస్తామన్నారు. ఉత్తమ విద్యార్థులకు గౌరీ జాతీయుల్లో ప్రముఖుల చేతుల మీదుగా వారి తల్లిదండ్రుల సమక్షంలో సత్కరించనున్నట్టు తెలిపారు. అలాగే ఈ నెల 27న ఆదివారం ఉదయం 9గంటలకు తాటిచెట్ల పాలెంలోని ఆశీర్వాద్ కల్యాణ మండపంలో నిర్వహించనున్న సభకు అంతా విచ్చేయాలని బుద్ధ శివాజీ కోరారు. కార్యక్రమానికి అతిథులుగా శాసనసభ్యులు పెతకంశెట్టి గణబాబు, కొణతాల రామకృష్ణ, మేయర్ పీలా శ్రీనివాసరావు, వైస్ చాన్సలర్ సూరిశెట్టి జవహర్ విచ్చేస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమతితో పాటు జ్ఞాపిక, ధృవీకరణ పత్రం అందజేస్తామన్నారు. అర్హులంతా ఈ నెల 19వ తేదీలోగా రైల్వే న్యూకాలనీలో ఉన్న కేంద్ర గౌరీ సేవా సంఘం కార్యాలయంలో దరఖాస్తులందజేయాలని, మార్కుల జాబితా జెరాక్సు కాపీల్ని పొందుపర్చాలని సూచించారు. విద్యార్థుల ఫొటోతో పాటు ఆధార్ కార్డు జెరాక్సు కూడా జతపర్చాలన్నారు. పూర్తిచేసిన దరఖాస్తుల్ని సంబంధిత గ్రామ సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సంతకాలు చేయించి తేవాలన్నారు. ఆధారం లేని గవర జాతి మెరిట్ విద్యార్థుల్లో 10మంది వరకు రూ.10వేల చొప్పున ఉపకార వేతనాలందజేస్తామన్నారు. అదే విధంగా ఇంటర్ పాసైన పేద గవర విద్యార్థుల్ని మూడేళ్ల పాటు ఉచితంగా శ్రీగౌరీ డిగ్రీ కళాశాలలో చదివించే నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం ఆయా గ్రామ సంఘాలతో మాట్లాడాలన్నారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఆడారి లచ్చ అప్పారావు, కోశాధికారి కె.వి.కె శ్రీనివాసరావు, మల్లా బలరాం, వేగి సత్యనారాయణ, పి.గణేష్, మల్లా రవి, బొడ్డేటి జగ్గయ్యమ్మ, సంజీవరావు నాయుడు, మల్ల రమణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ దైవ నామస్మరణం చేయాలి..



మాధవధార, జూలై 15, ప్రభాతవార్త

ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ ప్రతిరోజు దైవనామస్మరణం చేయాలని, దేవునికంటూ కొంత సమయం కేటాయించాలని అన్నమయ్య కళాక్షేత్రం, తిరుమల పీఠాధిపతులు విజయశంకర్ స్వామీజీ తెలిపారు. మంగళవారం మాధవధార మాధవ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాల కోసం, మన భారతదేశపు పురాణ ఇతిహాసాల గురించి, ప్రతి ఒక్కరూ కలియుగంలో కలిని అంతమందించి దైవనామ స్మరణతోనే సమస్యల నుండి దూరమై దేవునికి చేరువతారని ఈ సందర్భంగా ఆయన తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో ఉన్న ప్రముఖ దేవాలయాలు సందర్శనలో భాగంగా మాధవస్వామిను దర్శించుకున్నట్లు తెలిపారు. ఆలయ అర్చకులు సనపల గోవిందస్వామి పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పీఠాధిపతి విజయ శంకర్ స్వామీజీ భక్తులకు ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## మద్దిగ్రామంలో భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ అమ్మవారి ఉత్సవం

పద్మనాభం, జూలై15, ప్రభాతవార్త



మండలంలో మద్దిగ్రామ ప్రారంభంలో కొలువుదీరిన ముత్యాలమ్మ అమ్మవారి పండుగను మంగళవారం గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా పూజారి అచ్చెన్న ఇంటిలో పూజలు చేసారు. అనంతరం పూర్వ సాంప్రదాయం ప్రకారం పూజలు మొదట సూర్య నారాయణ తయారు చేసిన అమ్మవారి ప్రతిమలైన ఘటాలకు ప్రత్యేక పూజలు చేసారు.అనంతరం అక్కడ నుండి జంక్షన్ సమీపంలో ఉన్న అమ్మవారి వనం గుడి వరకు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలు అమ్మవారిని తీసుకొచ్చారు. ముందుగా పూజారి అచ్చెన్న ఎంపీటీసీ రాంబాబు, గుడి నిర్వాహకుడు కనకల అప్పలరాజు, సర్పంచ్ సన్యాసమ్మ దంపతులు పూజలు చేసిన తరువాత ప్రజలు పసుపు, కుంకుమలతో మొక్కులు చెల్లించారు. ప్రతి ఏడాది మాదిరిగా ఉదయం ఈ పండుగను నిర్వహించారు.

## అన్ని దానాల్లో అన్నదానం గొప్పది



జగదాంబ, జూలై 15, ప్రభాతవార్త

అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని ఉత్తరాంధ్ర జేఏసీ కన్వీనర్ గొర్లె శ్రీనివాస నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ని శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు జన్మదిన వేడుకలు మంగళవారం మధ్యాహ్నం దాబాగార్డెన్స్‌లో గల ప్రేమ సమాజంలో కేక్ కటింగ్ చేసి అనాథ వృద్ధులకు అన్నదానం, స్వీట్ పంపిణీ కార్యక్రమం విశాఖపట్నం బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సంపత్ వినాయక ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ని శ్రీనివాస్ రావు ఉత్తరాంధ్ర జేఏసీ కన్వీనర్ గొర్లె శ్రీనివాస నాయుడు, ఉత్తరాంధ్ర బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వై వెంకటేశ్వరావు, విశాఖపట్నం జిల్లా గౌరవాధ్యక్షులు కామన వెంకట సుబ్బారావు, అధ్యక్షులు పల్ల రమణ యాదవ్ విశాఖ పట్టణ అధ్యక్షులు సుభాస్ చంద్ర బోస్ కార్యదర్శి శివ ప్రసాద్ ఉపాధ్యక్షులు శేషగిరిరావు, హేమంత్, లోగిస గణేష్ తదితర బిసి నాయకులు పాల్గొన్నారు.

## మయోపియా దృష్టిలోపం పట్ల అవగాహన అవసరం



### కంటి వైద్యులు కౌసల్య అక్కిన

ఆరిలోవ, జూలై 15, ప్రభాతవార్త

ప్రస్తుత రోజుల్లో పిల్లల్లో వేగంగా పెరుగుతున్న మయోపియా కంటి వ్యాధి పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన ఎంతో అవసరమని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కంటి వైద్యులు డాక్టర్ కౌసల్య అక్కిన అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల కళ్ళల్లో వృద్ధి చెందే మయోపియా వ్యాధి పట్ల పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనించాలని, మయోపియా వ్యాధి సోకినవారు దగ్గర వస్తువులను స్పష్టంగా చూడగలుగుతారు కానీ దూరపు వస్తువులు వారికి అస్పష్టంగా కనిపిస్తాయని, కళ్ళు తిరగడం తరచూగా కళ్ళు రుద్దడం స్క్రీన్లు లేదా పుస్తకాలు మొహం దగ్గరగా పెట్టుకోవడం, తరగతి గదిలో బోర్డు చూడటంలో ఇబ్బంది పడటం వంటి మయోపియా వ్యాధికి హెచ్చరిక సంకేతాలు అని తెలిపారు. ఆరోగ్యకరమైన అలవాట్లను పిల్లల్లో ప్రోత్సహించాలని ముఖ్యంగా సహజమైన సూర్యకాంతిలో గడపటం, బహిరంగ ఆటలు, నడక, సైకిల్ తొక్కడం వంటివి ప్రోత్సహిస్తే దృఢమైన శరీరంతో పాటు ఆరోగ్యకరమైన దృష్టిని అందిస్తాయి అన్నారు.

## గెద్దపేట గ్రామంలో మెగా పామాయిల్ ప్లాంటేషన్ కార్యక్రమం

పద్మనాభం, జూలై 15, ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు మేరకు గెద్దపేట గ్రామంలో ఉన్న ఎస్ పూర్ణచంద్ర రావు పొలంలో ఎన్ఎంఇఓ పథకం ద్వారా మంగళవారం ఉద్యానవన శాఖ అధికారులు రైతులను ప్రోత్సహించడానికి మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యానవన శాఖ బి.శ్యామల ముఖ్య అతిథిగా మాట్లాడుతూ పామాయిల్ పెంపకం వచ్చే లాభాలను ఆమె వివరించారు. ప్రభుత్వం ద్వారా పామాయిల్ మొక్కలను రైతులకు ఉచితంగా అందిస్తున్నదని చెప్పారు. ఎకరానికి 50 మొక్కలను వేయాలని అన్నారు. పామాయిల్ గెలలను ప్రభుత్వం నిర్ణయించే ధరకు తీసుకోబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడి మన్మధరావు, భీమిలి ఉద్యానవన శాఖ అధికారిణి బానుప్రియ లీలావతి, మేనేజరు శ్రీనివాసరావు, విఏఏ ప్రవంతి పాల్గొన్నారు.

## నేడు ఈమా లైమ్ లైట్ అవార్డుల వేడుక

### సినీ ప్రముఖులు, ప్రఖ్యాత కళాకారులతో అత్యద్భుతమైన మెగా ఈవెంట్ -ఈవెంట్ రంగ దిగ్గజాలు హాజరు

విశాఖపట్నం, జులై 15, ప్రభాతవార్త



విశాఖ నగర నడిబొడ్డున ఈమా లైమ్ లైట్ అవార్డుల వేడుక కన్నుల పండుగ గా నిర్వహిస్తున్నట్లు వైజాగ్ ఈవెంట్ మేనేజర్ అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు సందీప్ కుమార్, షరీఫ్ ఖాన్‌లు సంయుక్తంగా తెలిపారు. మంగళవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ బీచ్ రోడ్ లో గల గాదిరాజు ప్యాలెస్‌లో బుధవారం రాత్రి ఈమా అవార్డుల వేడుక అంగరంగ వైభవంగా చేపడుతున్నట్లు చెప్పారు. ఈ వేడుకలో భాగంగా ఈవెంట్ రంగంలో ప్రతిభ వంతులైన యాంకర్లు, సింగర్లు, డాన్సర్లు, సౌండ్, లైటింగ్, ఎల్ఈడి టెక్నీషియన్లు, ఈవెంట్ ఇండస్ట్రీలో భారీ ప్రొడక్షన్ లు గల దిగ్గజాలకు అవార్డులు ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ముంబై, కలకత్తా , బెంగళూరు, ఢిల్లీ తదితర నగరాల నుంచి సెలబ్రిటీ కళాకారులు ఈ ఈవెంట్‌లో ప్రదర్శన ఇచ్చేందుకు విశాఖకు వస్తున్నారని చెప్పారు. అనంతరం ఈ అవార్డుల వేడుకకు ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న కామాక్షి క్రాఫ్ట్స్ అధినేతలు వెంకటేష్ ,సిరి దంపతులు మాట్లాడుతూ విశాఖలో ఎంతో ప్రతిష్టాత్మకంగా, భారీ హంగులతో జరుగుతున్న ఈ ఈవెంట్ రాష్ట్రంలోనే ఒక ఐకాన్ గా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ ఈవెంట్ కు స్పాన్సర్ గా వ్యవహరించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సినీ నటుడు సమీర్, గాదిరాజు పాలెస్ జిఎం మధు, ఈమా కార్యవర్గ సభ్యులు కామేష్ పాలూరి, సురేష్ కుమార్, జి ఎన్ రాజు, సంతోష్ కుమార్,, ఆనంద్ మోహన్, ఆశ పట్నాయక్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న స్వరార్చన నీలిమారాణి సినీ గీతాలాపన



జగదాంబ, జులై 15, ప్రభాతవార్త

స్వరార్చన సినీ సంగీత సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు భూపతిరావు ఆధ్వర్యంలో మంగళవారం పౌర గ్రంధాలయంలో సాలూరు నీలిమారాణిచే మూడు గంటలసేపు సినీ గీతాలాపన అద్యాంతం ఆహుతులను అలరించింది. ఇటీవల సినీ నటులు కోటా శ్రీనివాసరావు, బి.సరోజాదేవి ఆత్మశాంతికి నివాళులు అర్పించారు. ముందుగా విశాఖ గాయని గాయకుల సంఘం అధ్యక్షులు భయ్యాశ్రీనివాస్, భూపతిరావు, ఎం వి ఆర్ గాయని గాయకుల సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి సినీ గీతాలాపన ప్రారంభించారు. శ్రీ రాముని చరితం, వినాయక నీ మూర్తికే,చిటపట చినుకులు పడుతూఉంటే భూపతిరావుతో నీలిమారాణి మధురంగా ఆలపించారు. సుజాత, పావని సహగాయణి మణులుగా సహకరించారు. రాధారాణి వ్యాఖ్యాతగా వ్యవహారించారు. ఎంవీఆర్ వందన సమర్పణ చేసారు.

## సాలాపు రామారావు ఆర్థికసహాయంతో గాజువాక డిపో జింక్ ఆంజనేయ స్వామి ఆలయానికి యాండ్రిల్స్

గాజువాక,జులై 15,ప్రభాతవార్త



గాజువాక డిపో జింక్ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి టిడిపి సీనియర్ లీడర్ సాలాపు రామారావు (చిన్నా) ఆర్థిక సహాయంతో ఇనుప గేట్‌ని మంగళవారం ఏర్పాటు చేసారు. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమం లో సాలాపు రామారావు అనురాధ దంపతులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సాలాపు రామారావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని,పరోపకరానికి పెద్ద పీట వేయాలని కోరారు. ఎంతో చరిత్ర కల్గిన జింక్ ఆంజనేయ స్వామి ఆలయానికి తన ఆర్థిక సహాయంతో ఇనుప గేట్ అమర్చడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మూర్తి, ప్రముఖ గుత్తెదారుడు విజయ్, వెంకటేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

## 16 న వెంకటాపురం రామాలయ మూడవ వార్షికోత్సవం



పద్మనాభం, జూలై 15, ప్రభాతవార్త

మండలంలో వెంకటాపురం గ్రామంలో ఉన్న వెంకటాపురం గ్రామంలో ఉన్న రామాలయం మూడవ వార్షికోత్సవంను ఈ నెల 16న నిర్వహించనున్నట్లు మాజీ ఎంపిటీసీ గంగరాజు చెప్పారు. ఈ సందర్భంగా ఉదయం సీతారాముల వారికి పూజలు నిర్వహించ బడతాయని, మద్యాహ్నం ఆలయ ఆవరణలో భక్తులకు బారీ అన్నదాన కార్యక్రమంను నిర్వహిస్తారని ఆయన అన్నారు.ఈ వార్షికోత్సవంకి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హాజరవుతారని, ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## 25న 5వ జోన్‌లో బహిరంగ వేలం

విశాఖపట్నం, జూలై 15, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 5వ జోన్ పరిధిలోని పలు దుకాణాలు, కళ్యాణ మండపాలు, రోడ్ సైడ్ మార్కెట్లకు జూలై 25, శుక్రవారం ఉదయం 11 గంటలకు 5వ జోన్ (జ్ఞానాపురం) జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని జోనల్ కమిషనర్ బి.రాము మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మహా విశాఖ నగర పాలక సంస్థ, జ్ఞానాపురం, జోన్-5, పరిధిలోని వార్డు నెం.40 నుండి 63 వరకు ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపములు, రోడ్డు సైడ్ మార్కెట్ల కు తేది 25.07.2025, (శుక్రవారం) ఉదయం 11.00 లకు 5వ జోనల్ కార్యాలయము, జ్ఞానాపురం నందు దిగువ తెలిపిన వివరాలు ప్రకారం బహిరంగ వేలము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వార్డు నెం.60 గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం. 8,22,23,24,47,48,52,55, 56, 57, 58, అశోక్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్‌లో దుకాణం నెంబర్ 1,2,3, మరియు ములగాడ షాపింగ్ కాంప్లెక్సులో దుకాణం నెం.03 షాప్ లకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు, వార్డు నెం 51లోని మాధవ స్వామి కళ్యాణ మండపంనకు మూడు సంవత్సరాల కాల పరిమితి వరకు, మార్కెట్స్‌లలో గుల్లలపాలెం దుకాణం, రోడ్ పక్కన మార్కెట్స్ (హాకర్ మండలం)లకు ఒక సంవత్సరం కాల పరిమితి వరకు వేలం పాట జరుగునని 5వ జోన్ జోనల్ కమిషనర్ తెలిపారు. కావున ఆసక్తి గల వారు వేలం పాటలో పాల్గొనేటప్పుడు వేలంపాటకు సంబంధించి ధరావత్తు మొత్తం డి.డి రూపంలో తీసుకురావాలని, ఎస్.సి రిజర్వుడు కేటగిరి వారు సంబంధిత కుల ధృవీకరణ పత్రం సమర్పించవలసి ఉంటుందని, వేలం పాటలో పాల్గొనే ప్రతి ఒక్కరు ఆధార్, పాన్ కార్డు కలిగి ఉండాలని, తదుపరి పూర్తి వివరణ కొరకు జోన్-5, జ్ఞానాపురం కార్యాలయము పని దినములలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలకు సీఎస్ఆర్ నిధులు

### వాటి స్థితిగతులపై సమగ్ర నివేదిక ఇవ్వాలని డిఇఓను అదేశించిన గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, జూలై 15, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి స్థితిగతులపై వారం పదిరోజుల్లో సమగ్ర నివేదిక అందించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. సరైన మౌళిక వసతులు లేక విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి పత్రికల్లో వస్తున్న కథనాలకు స్పందిస్తూ ఎంవిపి కాలనీ నివాసంలో మంగళవారం విద్యాశాఖ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. కొన్ని పాఠశాలల్లో తరగతి గదులు లేక మరికొన్ని పాఠశాలల్లో ఫర్నీచర్ కొరత కారణంగా విద్యార్థులు నేలపైనే కూర్చుని విద్యాభ్యాసం చేస్తున్నారని ఇది వాంఛనీయం కాదని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. జిల్లాలోని 309 పాఠశాలలకు 2019-2024 మధ్యలో నాడు నేడు పథకం కింద రూ. 105కోట్లు మంజూరు చేసినప్పటికి రూ. 48కోట్లు మాత్రమే విడుదల చేశారని అధికారులు వివరణ ఇచ్చారు. ఈ కారణంగా అనేక పాఠశాలల్లో పనులు అసంపూర్తిగా మిగిలియని చెప్పారు. నియోజకవర్గంలో ఏయే పాఠశాలల్లో ఇలాంటి పరిస్థితులు ఉన్నాయెఆ క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఆ పనులను పరిశ్రమల సీఎస్ఆర్ నిధుల ద్వారా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమకుమార్ సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహారావు పాల్గొన్నారు.

## సుందర విశాఖ బీచ్ తీర ప్రాంతాన్ని మరింత మెరుగుపరచండి..

### కాలువల ద్వారా బీచ్‌లో వ్యర్థాలు చేరకుండా నియంత్రణ చర్యలు చేపట్టండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం, జూలై 15 ప్రభాతవార్త

విశాఖ నగరం సుందర బీచ్ తీర ప్రాంతానికి ప్రతీక అని, బ్లూ ఫ్లాగ్ హోదా కలిగిన విశాఖ నగర బీచ్ తీర ప్రాంతాన్ని మరింత మెరుగుపరిచే చర్యలు చేపట్టాలని, వర్షాలు సంభవించినప్పుడు కాలువల ద్వారా బీచ్‌లో వ్యర్థాలు చేరకుండా నియంత్రణకై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జీవీఎంసీ ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. మంగళ వారం ఆయన ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి.నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ కె.శివ ప్రసాద్, పర్యవేక్షక ఇంజనీరు పి.వి.వి. సత్యనారాయణ రాజుతో కలిసి ఆర్ కె బీచ్ నుండి సబ్ మెరైన్ వరకు బీచ్ తీర ప్రాంతమంతా పరిశీలిస్తూ పర్యటించారు. ఈ పరిశీలనలో కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరం సుందర బీచ్ తీర ప్రాంతానికి ప్రతీక అని, బ్లూ ఫ్లాగ్ హోదా కలిగిన విశాఖ నగర బీచ్ తీర ప్రాంతాన్ని, రోడ్లను పరిశుభ్రతతో మరింత అందంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఆర్కే బీచ్, పాండురంగాపురం, వైఎంసిఏ బీచ్ సమీపంలో వర్షాలు సంభవించినప్పుడు రోడ్డుపైన ఉన్న రంధ్రాల ద్వారా, కాలువల ద్వారా బీచ్ లోనికి వ్యర్థాలు, మురుగునీరు చేరుతున్న తీరును గమనించి, బీచ్ కలుషితం కాకుండా వాటిని నియంత్రించేందుకు బీచ్ ఒడ్డు నందు ఒక ఛానల్‌ను నిర్మించేందుకు ప్రణాళికతో కూడిన ప్రతిపాదనలను సమర్పించాలని, పాండురంగపురం బీచ్ సమీపంలో ఉన్న మురుగనీటి పంప్ హౌస్ కొన్ని రోజుల నుండి పనిచేయకపోవడాన్ని పరిశీలించి, పంప్ హౌస్ ద్వారా మురుగునీరు సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు చేరేలా మరమ్మత్తులకు అవసరమగు చర్యలకు సంబంధించి ప్రతిపాదనలను సమర్పించాలని, కాలువల ద్వారా వ్యర్థాలు బీచ్‌లో చేరకుండా ప్రస్తుతం ఉన్న మెస్సులను మార్చివేసి పటిష్టమైన మెస్సులను అవసరమగు చోట వెంటనే ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ పివివి సత్యనారాయణ రాజుకు కమిషనర్ ఆదేశించారు. అనంతరం బీచ్ రోడ్డుపై వర్షపు నీరు వెళ్లే రంధ్రాల వద్ద పారిశుధ్య కార్మికులు రోడ్లు శుభ్రపరచిన ఇసుకను, వ్యర్థాలను చేర్చుతున్నారని, అలా చేయడం వలన బీచ్‌లో వ్యర్థాలు పేరుకు పోతాయని పారిశుద్ధ్య కార్మికులకు అవగాహనపరిచి పనితీరును మెరుగుపరచాలని, బీచ్‌లో ఎక్కువగా వున్న వ్యర్థాలను గమనించి ఇకపై బీచ్‌లో వ్యర్థాలు లేకుండా నిత్య పరిశుభ్రతతో అందంగా తీర్చిదిద్దాలని శానిటరీ ఇన్స్పెక్టర్ గోవిందరావుకు కమిషనర్ ఆదేశించారు. అనంతరం బీచ్ ఫుట్ పాత్‌ను శుభ్రం చేస్తున్న మినీ స్వీపింగ్ మిషన్ పనితీరును గమనించి, ఎంత సమయం నుండి స్వీపింగ్ జరుగుతుందని డ్రైవర్ ను ఆరా తీస్తూ శుభ్రపరచిన వ్యర్థాలను, ఇసుకను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. మినీ స్వీపింగ్ మిషన్ శుభ్రత బాగులేదని, శుభ్రపరచిన అనంతరం కూడా వ్యర్థాలు, ఇసుక అక్కడే ఉంటున్నాయని, అన్ని స్వీపింగ్ మిషన్ల పనితీరును పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ శివ ప్రసాద్‌కు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ కు కమిషనర్ ఆదేశించారు. స్వీపింగ్ మిషన్ల పనితీరును నిత్యం గమనిస్తూ ఉండాలని, ఎమినిటీస్ కార్యదర్శులు బాధ్యతతో విధులు నిర్వహించాలని కమిషనర్ వారికి ఆదేశించారు. పాండురంగపురం బీచ్ సమీపంలో ఉన్న అరకు కాఫీ నిర్వాహకులతో మాట్లాడుతూ డస్ట్ బిన్ లో ఉన్నప్పటికీ కూడా వ్యర్థాలు ఎందుకు ఎక్కువగా ఉన్నాయని ఆరా తీసి, బీచ్ వద్ద ఉన్న షాపుల నిర్వాహకులు అందరూ కలిసి ప్రత్యేకంగా వ్యర్థాలను వెలికి తీసేందుకు ఒక వర్కర్ ను వారే ఏర్పాటు చేసుకునేలా వారికి అవగాహన పరచాలని అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ బి.ప్రసాద్ రావుకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్ గంగాధర్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ మధుసూదన రావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ అన్నమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జివిఎంసీ "ప్రాజెక్ట్ సారథి" ప్రారంభం

### విశాఖ నగరంలో ఏఐ ఆధారిత ట్రాఫిక్ మేనేజ్మెంట్ వ్యవస్థ పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, జూలై 15, ప్రభాతవార్త



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పైలెట్ ప్రాజెక్టుగా "ప్రాజెక్ట్ సారథి" అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా కృత్రిమ మేధ ఆధారిత సమగ్ర ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను నగరంలో ప్రవేశ పెట్టడం జరిగినదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ పైలట్ ప్రాజెక్ట్ "సారథి" ట్రాఫిక్ పోలీస్ విభాగం సమన్వయంతో విశాఖ నగరంలో అమలు చేయడం జరుగుచున్నదని ఆయన తెలిపారు. నగరంలోని 5 ప్రాంతాలలో 5 కంపెనీలతో కూడిన ఈ పైలట్ ప్రాజెక్టు "సారథి"ని -వాహన నంబర్ ప్లేట్ గుర్తింపు, రెడ్ లైట్ ఉల్లంఘన గుర్తింపు అలాగే ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్స్‌తో అమలు చేస్తున్నారన్నారు. ఈ పైలట్ ఒక నెలపాటు కొనసాగుతుందని, అత్యుత్తమ ఫలితాలను ఇచ్చే మోడల్‌ను ఎంపిక చేసి త్వరలో నగరమంతా విస్తరించి అమలు చేయడం జరుగునన్నారు. విశాఖ నగరంలో కృత్రిమ మేధ ఆధారిత సమగ్ర ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసిన కంపెనీ పేర్లు, జంక్షన్ల వివరాలు తెలిపారు. బ్రిహస్పతి టెక్నాలజీస్, హైదరాబాద్‌కు అక్కయ్యపాలెం జంక్షన్ సంపత్ వినాయక టెంపుల్‌ను, మెటా ఫ్యూషన్ టెక్నాలజీస్‌కు నోయిడా ఉర్వశి జంక్షన్, ద్వారకా ఆర్టీసీ కాంప్లెక్స్‌ను, డాటా కార్ప్, బెంగళూరుకు ఆర్ అండ్ బీ జంక్షన్ పాస్‌పోర్ట్ ఆఫీసు, ఆర్ అండ్ బీను, ఎన్.ఇ.సి.,కు నోయిడా గోపాలపట్నం పెట్రోల్ బంక్ జంక్షన్, సింహాచలం ఆర్టీసీ కాంప్లెక్స్‌ను, సి.ఎం.ఎస్. కంప్యూటర్స్ లిమిటెడ్‌కు ముంబై యెండాడ జంక్షన్ విమ్స్ హాస్పిటల్, ఓల్డ్ డైరీ ఫార్మ్‌ను కేటాయించినట్లు తెలిపారు.ఈ ప్రాజెక్టు అమలు చేయడం ద్వారా విశాఖ నగరంలో నగర రహదారులపై వాహనాల రాకపోకలు సజావుగా సాగడం, రోడ్డుప్రమాదాల నివారణ, ట్రాఫిక్ ఉల్లంఘనల తగ్గింపు, స్మార్ట్ సిటి లక్ష్యాలకు అనుగుణంగా సాంకేతికత వినియోగం సాధించడం లక్ష్యం అని కమిషనర్ పేర్కొన్నారు.

## ప్రజా ఆరోగ్య విభాగంపై జీవీఎంసీ కమిషనర్ సమీక్ష

విశాఖపట్నం, జూలై 15, ప్రభాతవార్త




పారిశుధ్య కార్మికుల పనితీరును నిశితంగా పరిశీలించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి రమణమూర్తి, ప్రధాన వైద్యాధికారి ఈ ఎన్ వి.నరేష్ కుమార్, ఏఎమ్ఓహెచ్‌లు, ఇతర ప్రజా ఆరోగ్యపు అధికారులు, జీవీఎంసీ మెకానికల్, తాగునీటి విభాగం ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యపు అధికారులు ప్రతిరోజు ఉదయం క్షేత్రస్థాయిలో పారిశుద్ధ కార్మికుల పనితీరును నిశితంగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉదయాన్నే పారిశుద్ధ్య పనుల పరిశీలన చేస్తే రాత్రి పారిశుద్ధ్య కార్మికుల పనితీరు మనకు తెలుస్తుంది అన్నారు. నిత్యం క్లాప్ వాహనం ద్వారా ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ జరగాలని, అధికారుల పర్యవేక్షణలో ప్రతి క్లాప్ వాహనం రూట్ మ్యాప్ ప్రకారం మూడు ట్రిప్పులు తప్పనిసరిగా వేయడం ద్వారా చెత్త సేకరణ శత శాతం జరుగుతుందన్నారు. క్లాప్ వాహనం ద్వారా ఇంటింటా చెత్త సేకరించేటప్పుడు ప్రజల అవగాహన కొరకు మైక్ అనౌన్స్మెంట్ ఉండాలన్నారు. వార్డ్ శానిటరీ కార్యదర్శులు, శానిటరీ ఇన్స్పెక్టర్లు చెత్త పడే ప్రదేశాలను గుర్తించి వ్యర్థాలు పడకుండా పర్యవేక్షించాలని, కంపాక్టర్ బిన్ లు ఒకే చోట ఉంచకుండా అప్పుడప్పుడు ప్రదేశాలు మార్చుతూ ఉండాలన్నారు. ప్రజారోగ్యపు అధికారులు వారంలో ఒక్కరోజు పారిశుద్ధ్య కార్మికులతో చర్చించడం ద్వారా పారిశుద్ధ్య పనితీరు యొక్క లోపాలను సరిదిద్దువచ్చని తెలిపారు. చాలాచోట్ల పారిశుధ్య కార్మికులు రోడ్లను తుడిచి కాలువలోకి నెట్టి వేస్తున్నారని అలా చేయకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. పారిశుధ్య కార్మికులను పిన్ పాయింట్ వారిగా సర్దుబాటు చేసి పారిశుధ్య పనులు నిర్వహించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కాలువులపై ఆక్రమణలు ఉంటే గుర్తించి వెంటనే ఒక నివేదిక తయారు చేసి సమర్పించాలన్నారు. వాణిజ్య సముదాయాల ముందు వ్యర్థాలు ఉంటే ఆ దుకాణదారుడు నుండి అపరాధరుసం వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో దోమలు వృద్ధి చెందకుండా అవగాహన కార్యక్రమాలు సరిగా నిర్వహించడం లేదని జీవీఎంసీ బయాలజిస్ట్ సాంబమూర్తి పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, దోమలు వృద్ధి చెందకుండ ఫాగింగ్, స్ప్రేయింగ్ తో పాటు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆదేశించారు. మురుగు కాలువల క్రాసింగ్ వద్ద తాగునీటి పైపులు కలుషితం కాకుండా ఎమినిటిస్ కార్యదర్శులు, జీవీఎంసీ తాగునీటి విభాగం సహాయక ఇంజనీర్లు పరిశీలించి వెంటనే సరి చేయాలని,ప్రజలకు అందించే తాగునీటి పైపులైన్లు లీకులు లేకుండా అరికట్టాలని, ప్రతిరోజు నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించిన అనంతరం తాగునీరు ప్రజలకు అందించాలన్నారు. స్వీపింగ్ యంత్రాలు పనితీరు బాగోలేదని వాటి నిర్వహణ బాధ్యత సక్రమంగా జరిగేలా చూడాలని జీవీఎంసీ మెకానికల్ ఇంజనీర్ విభాగం అధికారులను ఆదేశించారు. ప్రజా ఆరోగ్య విభాగం ఇంజనీరింగ్ విభాగం సమన్వయంతో విధులు నిర్వహించడం ద్వారా పారిశుధ్య పనులు మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. జీవీఎంసీలో మెరుగైన సేవలు అందించే వారికి త్వరలో ప్రభుత్వం అందించే. ర్యాంకులు, అవార్డులను వార్డు, జోనల్ స్థాయిలో ప్రకటించి అందిస్తామని అందుకు ప్రతి ఒక్కరు మంచి పని తీరును కనబరిచేందుకు కృషి చేయాలన్నారు. అదనపు కమిషనర్, ప్రధాన వైద్యాధికారి ప్రజారోగ్య విభాగం పనితీరుపై సూక్ష్మ పరిశీలన చేపట్టి ప్రత్యేక శ్రద్ధను కనబరచాలని కమిషనర్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సహాయ వైద్యాధికారులు, శానిటరీ సూపర్వైజర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 7/15/2025 11:51 PM Page 1






# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు: డిఎస్ పి శ్రీనివాస్

**నక్కపల్లి, ప్రభాతవార్త**

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని, అందుకు అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని, ఈ విషయంలో వాహనదారులు, ప్రజలు సహకరించాలని డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాసరావు కోరారు. మంగళవారం నక్కపల్లి పోలీస్ స్టేషన్ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ సమాజాన్ని పాడు చేయాలని ఏ ఒక్కరు ప్రయత్నించిన అటువంటి వారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కు పోలీసులు ప్రజలు సహకారం అందించాలని కోరారు. ప్రాణం చాలా విలువైనదని దాన్ని రక్షించుకుంటే మనపై ఆధారపడే వారికి ధైర్యం కల్పించిన వాళ్ళం అవుతామని అన్నారు. అందుకోసం జాతీయ రహదారిపై ప్రయాణం చేసే ప్రతి ఒక్కరు భద్రతలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా




ఉపయోగించాలని, ఇతర వాహనాలు నడిపే వాళ్ళు మద్యం తాగి నడపరాదని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, రహదారులు ఇరువైపులు దాటేటప్పుడు చూసుకుని దాటాలని కోరారు. ఇదే కాకుండా ఇటీవల రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో నేరాలు నియంత్రణకు సంబంధించి జాతీయ రహదారిపై సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, నిరంతరం ఆ సిసి కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు పోలీస్ నుంచి తప్పించుకోలేరని, అందుకు డ్రోన్ కు కెమెరాలను ఉపయోగిస్తున్నామని చెప్పారు. ఇటీవల నక్కపల్లిలో భారీ స్థాయిలో గంజాయిని పట్టుకోవడమే కాకుండా ఆ విషయంలో కష్టపడిన సిఐ కె. కుమారస్వామి, ఎస్సై సన్నిబాబు, స్టేషన్ సిబ్బంది సాహసాన్ని వెలకట్టలేమని, ఇప్పటికే జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా రివార్డ్ కూడా అందజేసి అభినందించారని చెప్పారు. నక్కపల్లి సర్కిల్ పరిధిలో నేరాలు నియంత్రణ విషయంలో సిబ్బంది కష్టపడి పనిచేయడం అభినందనీయమని అన్నారు. స్టేషన్ నిర్వహణ రికార్డులను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా సిఐ కె. కుమార్ స్వామితో పోలీస్ క్వార్టర్స్ వద్ద నిర్మించబోయే నూతన సర్కిల్ కార్యాలయ భవనం విషయమై చర్చించారు. వారితోపాటు ఎస్సై సన్నిబాబు ఉన్నారు.

## బయ్యవరంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటా ప్రచారం

**కశింకోట,జూలై 15, ప్రభాతవార్త**



మండలంలోని బయ్యవరం గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియోజవర్గం ఇంఛార్జ్ పీల గోవింద సత్యనారాయణ ఆదేశాలతో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార మంగళవారం నిర్వహించారు తెలుగుదేశం నాయకులు. ఈ సందర్భంగా టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాబర్ గడపగడపకు తమ నాయకులతో తిరుగుతూ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు నభూతో నభవిష్యత్ అనే విధంగా ప్రభుత్వం నిర్వహిస్తుంది అన్నారు. పెన్షన్ 4000 రూపాయలు, అలాగే ఉచిత గ్యాస్ పంపిణీ తల్లికి వందనం, అన్నా క్యాంటీన్, రోడ్ల గ్రామంలో మౌలిక సదుపాయాలు కోసం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షులు సీరం వెంకటలక్ష్మి, గ్రామ పార్టీ అధ్యక్షులు సిద్ది ప్రసాద్, మండల నాయకులు మేడిశెట్టి నాగ రామ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగు మల్లు నాయుడు

**చోడవరం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా నగర్ లో ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు పాల్గొని ఇంటింటికి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం తొలి అడుగు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వారా స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు సహకారంతో తోలి అడుగు వేసామని ఈ సందర్భంగా తెలుపుతూ రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సంక్షేమం నిర్వహిస్తామని అలాగే ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని తెలియజేశారు త్వరలో చోడవరంలో అన్న క్యాంటీన్ ప్రారంభిస్తామని ఉచిత గ్యాస్ సిలిండర్ తల్లికి వందనం విజయవంతంగా పూర్తి చేసామని ఈ సందర్భంగా గుర్తు చేశారు గత ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప మరే ఏ కార్యక్రమాలు చేపట్టలేదని ఎద్దేవ చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు లాంటివని రానున్న రోజుల్లో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని అలాగే మీకు ఏమైనా సమస్యలు ఉన్నట్లే తెలియజేసినట్లయితే వాటిని పరిష్కార దిశగా ముందుకు వెళతామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి పంచాయతీ టౌన్ అధ్యక్షులు చిన్నా, బమ్మిడిపాటి వారి సత్రం చైర్మన్ విస్సు, పంచాయతీ సీనియర్ మెంబర్ శ్రీనివాస్, బాలి బోయిన దేవుడు, ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పల్లెల్లో వైద్య సేవలు మరింత విస్తృతం కావాలి..

**- డిఎంఅండ్‌హెచ్‌ఓ హైమావతి**

**గొలుగొండ, జూలై 15,ప్రభాతవార్త**



ప్రస్తుత సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నా యని సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు తగిన సూచనలు సలహాలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ హైమావతి అన్నారు. మండలంలో బీడీగుమ్ములు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి మందుల నిల్వలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి వివరాలపై ఆరా తీశారు. ఆయుష్మాన్ భారత్ సేవలు కార్డులను ఆన్లైన్లో నమోదు వేగవంతం చేయాలని ఆదేశించారు. పల్లెల్లో నివసిస్తున్న ప్రజలు ఆరోగ్యం పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండి తగిన వైద్య సేవలు అందించాలని సూచించారు. గర్భిణీ కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగేలా వారిని ప్రోత్సహించాలని ఇందుకు తగిన ఆరోగ్య సూత్రాలను కూడా అవలంబించేలా సిబ్బంది చొరవ చూపాలన్నారు అన్ని అత్యవసర సేవలు కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పరిధిలోని స్వీకరించి అంతకు మించి వైద్యం అవసరమైతే ఏరియా ఆసుపత్రికి తరలించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి కీర్తి సిబ్బంది పాల్గొన్నారు.

## అశోక్ గజపతి రాజుకు గవర్నర్‌గా నియమించడం పట్ల హర్షం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గోవా గవర్నర్ గా భారత ప్రధాని నరేంద్ర మోడీ నియమించడం పట్ల మండలంలోని క్షత్రియులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం వేంపాడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలు వేసి సంబరాలు నిర్వహించారు. ఒక మహోన్నత వ్యక్తికి ఇటువంటి గొప్ప గౌరవం దక్కడం చాలా సంతోషంగా ఉందని గ్రామ ఉపసర్పంచ్ అయినంపూడి అప్పలరాజు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ లకు ఈ సందర్భంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో కృతజ్ఞతలు తెలిపారు. అశోక్ గజపతి రాజుకు గవర్నర్ గా నియమించిన పట్ల పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ సంతోషం వ్యక్తం చేశారు. అశోక్ గజపతిరాజు లాంటి గొప్ప వ్యక్తికి ఇటువంటి గొప్ప గౌరవం దక్కడం ఉత్తరాంధ్ర ప్రజలకే గర్వకారణమని అన్నారు. సంబరాలు నిర్వహించిన క్షత్రియులు విజయ్ బాబు, కల్లేపల్లి వెంకటపతి రాజు, అయినంపూడి చంద్రం, వేగేశ్న సూర్యనారాయణ రాజు, శివ తోపాటు డిఎల్ పురం కు చెందిన అయినంపూడి రామకృష్ణంరాజు, అయినంపూడి రవిరాజు ,పళ్ళ రాంబాబు, కల్లేపల్లి రాముంరాజు, తిరుమల రాజు అప్పలరాజు, కొక్కెర్లపాటి తాతరాజు, మిల్లు సూరిబాబు రాజు తదితరులు ఉన్నారు.

## జిల్లా అధ్యక్షులు తాతయ్య బాబుకు సమస్యలు చెప్పుకుంటున్న బాబురావు

**ఎలమంచిలి, జూలై 15, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ ఆవిర్భవించినప్పటి నుండి విలీన గ్రామాలు ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదని గ్రామాలలో రోడ్లు లేక చాలా అవస్థలు పడుతున్నామని ఇప్పటికైనా మున్సిపల్ మంత్రి పట్టణంలో పర్యటన నేపథ్యంలో విలీన గ్రామాల్లో గల సమస్యలను పరిష్కరించడానికి చొరవ చూపాలంటూ జిల్లా టిడిపి అధ్యక్షుడు తాతయ్య బాబుకు రామారాయుడుపాలెం కు చెందిన గొర్లె బాబురావు గ్రామంలో గల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం అవుతున్న ఎప్పటికీ అభివృద్ధి అంటూ ఏమి జరగలేదని తెలిపారు. దీనిపై సత్వరమే మున్సిపల్ మంత్రి నారాయణతో సంప్రదించి ఎలమంచిలి మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలను అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలని కోరారు. దీనిపై జిల్లా అధ్యక్షుడు తాను మంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## విప్పలపాలెం ఆయకట్టు సాగునీరు విడుదల

**గొలుగొండ, జూలై 15, ప్రభాతవార్త**



మండలంలో ప్రధాన ఆయకట్టు అయిన విప్పలపాలెం ఛానల్ కాల్వ నుండి రైతులకు సాగునీరును చైర్మన్ గొర్లి సత్యనారాయణ రైతులతో కలిసి విడుదల చేశారు. ప్రస్తుతం వరి విత్తనాలు వేసి నారు మడులు సిద్ధం చేస్తున్నారని ఈ తరుణంలో వర్షాలు వెనుకడుగు వేయడంతో వరి నారుమళ్లను నీరు అవసరమన్నారు. నీరు ఎంతో ఉపయోగమని సీజన్ కూడా ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## గూడుపమ్మను దర్శించుకున్న రిటైర్డ్ ఈవో "వెంకటాద్రి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని రేబాక గూడుపమ్మ తల్లి ఆలయాన్ని మంగళవారం పాయకరావుపేట పాండురంగ స్వామి ఆలయ రిటైర్డ్ ఈవో నరిశే వెంకటాద్రి దర్శించుకున్నారు. ఆలయంలో ఉన్న అమ్మవారికి వెంకటాద్రిభవానీ దంపతులు పూజా కార్యక్రమాలు చేశారు. మారుమూల గ్రామంలో పచ్చని ప్రకృతి వనాల మధ్య అద్భుతమైన ఆలయాన్ని నిర్ణయించే నిర్మించారని అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా వెంకటాద్రి దంపతులను ఆలయ ధర్మకర్త గొట్టుముక్కల శ్రీహరి రాజు శేష వస్త్రంతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని ఆషాఢ మాసంలో గూడుపమ్మ ఆలయాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## పవన్ కళ్యాణ్‌పై తప్పుడు పోస్టులు పెడితే క్షమించేది లేదు: జనసేన నేత "బోడపాటి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై ప్రతిపక్ష పార్టీకి చెందిన వ్యక్తులు తప్పుడు ప్రచారం చేయాలని చూస్తే క్షమించేది లేదని, తీవ్రంగా ప్రతిఘటిస్తామని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్ హెచ్చరించారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సోషల్ మీడియాలో ఐదు రోజులు పవన్ కళ్యాణ్ ముఖ్య మంత్రి అంటూ తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుగా ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచించే వ్యక్తులని అన్నారు. అటువంటిది లేనిపోని పోస్టులు పెట్టి ప్రజలను పక్కదారి పట్టించాలని చూడటం దారుణం అని, ఇలా చేస్తే జనసేన చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ విధంగా ఎవరైనా పోస్టులు పెడితే తీవ్ర స్థాయిలో ప్రతిఘటించాలని శివ దత్ జన సైనికులకు, జనసేన పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.

## సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

**ఎలమంచిలి, జూలై 15, ప్రభాతవార్త**



మున్సిపల్ మంత్రి నారాయణ నేడు పట్టణంలో జరగబోవు సూపర్ పాలెం లో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొంటారని అనంతరం స్థానిక గుర్రప్ప కళ్యాణ మండపం వద్ద సమావేశంలో పాల్గొంటారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు తాతయ్య బాబు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద గల హరిజన పేట కాలనీలో మంత్రి పర్యటించి అనంతరం సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. మున్సిపాలిటీలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్ల నానాజీ, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, ఆడారి ఆదిమూర్తి, ఆడారి రమణబాబు, గొర్ల బాబురావు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## సమాచారం లేకుండా భూములు సర్వేను చేయనివ్వం

**ఎలమంచిలి, జూలై 15, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద పల్లి గ్రామంలో మంగళవారం రెవెన్యూ అధికారులు డి పట్టా భూములుపై సమగ్ర సర్వే చేయడా నికి వెళ్లగా, ఆ ప్రాంతంలో ఉన్న రైతులు అఖిలపక్ష సభ్యులు కనీస సమాచారం ఇవ్వకుండా ఎలా సర్వే చేస్తారంటూ అధికారులను నిలదీ శారు. గ్రామస్తులకు సర్వే చేస్తున్నా మంటూ ముందస్తు సమాచారం ఇవ్వాలి కదా అని ఎమ్మార్వో అని అడిగారు. పెద్దపల్లి గ్రామంలో ఆలయంలో అఖిలపక్ష సభ్యులు సమావేశం ఏర్పాటు చేసుకొని ఏది ఏమైనా ప్రభుత్వానికి భూములు ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. దీనిపై పోరాటాన్ని కూడా సిద్ధమని తెలిపారు. కార్యక్రమంలో అఖిలపక్ష సభ్యులు బొద్దపు ఎర్రయ్య దొర, కోడి గుడ్డి రవణ, దాసరి కుమార్, బొద్దపు నాగేశ్వరరావు, దొంగ అచ్యుతరావు, బొద్దపు రమణ, బొద్దపు కృష్ణ, బొద్దపు గణేష్, మనీ ప్రకాష్,కాశి, సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా అడుగులేస్తున్న అనితమ్మ ఆశయాలను వృధా చేయవద్దు: "కొప్పిశెట్టి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**




పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్క పేద కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఏకైక లక్ష్యంతో ముందడుగులు వేస్తున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆశయాలు కనుగుణంగా ప్రతి ఒక్క నిరుద్యోగి ఆమె కల్పిస్తున్న అవకాశాలను ఉపయోగించుకుని ఆయా సంస్థల్లో స్థిరపడాలని పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. నక్కపల్లి జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి గోవిందరావు అధ్యక్షతన మంగళవారం ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభమైన అనంతరం ఆయన మాట్లాడారు. ముందుగా నైపుణ్యం అనేది చాలా ముఖ్యమని ఆ నైపుణ్యమే మనలను అనుకున్న లక్ష్యానికి చేరుస్తుందని అన్నారు. ఏ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాం అనేది ముఖ్యం కాదు, ఆ కంపెనీలో ఎటువంటి తర్ఫీదు పొందాం ఆ తర్ఫీదుతో ఇతర కంపెనీలో అనుకున్న జీతం పొందగలుగుతున్నామని ఆలోచించాలని అన్నారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నైపుణ్య అభివృద్ధి అధికారులతో మాట్లాడి పాయకరావుపేట నియోజక వర్గంలో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులకు రానున్న కంపెనీలో అవకాశం కలిగేటట్లు ఇప్పటినుంచే పలు కంపెనీలో ఉద్యోగాలు పొందాలని ఆలోచనతో ఈ జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నారని, ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు. పిలిచి మీకు ఉద్యోగం ఇస్తున్నాము ఎవరి చుట్టూ తిరగవద్దు అని చెప్పే వ్యక్తులు ఈరోజు ఎవరు ఉంటారని అది ఒక వంగలపూడి అనిత కే చెందుతుందని వెంకటేష్ అన్నారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు మాట్లాడుతూ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక దృష్టితో 15 జాతీయ కంపెనీలతో మాట్లాడి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంటే మాకు అనుకున్న ఉద్యోగమే కావాలనుకోవడం సరైన నిర్ణయం కాదని మీ చదువు తగ్గట్టు ఉద్యోగం పొందడం భాగ్యం అని పొందిన ఉద్యోగం చేసిన నైపుణ్యం సాధిస్తే భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జాబ్ మేళాలో ఉద్యోగం పొంది ఆ పొందిన ఉద్యోగం నిర్లక్ష్యం చేసి వ్యవహరించడం మంచిది కాదని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, చించెలుపు పద్దు, పైల లింగం నాయుడు, గింజల లక్ష్మణరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, దార్ల కృష్ణ లు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఇటువంటి ప్రయోగాలు చేయలేదని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సంవత్సరం కాలంలో మెగా జాబ్ మేళాలు పాయకరావుపేట తో పాటు నక్కపల్లిలో కూడా ఏర్పాటు చేసి పేద బడుగు బలహీన వర్గాల నిరుద్యోగులకు అవకాశం కల్పించాలని అన్నారు. ఈ జాబ్ మేళాను ఉపయోగించుకుని సమయాన్ని వృధా చేసుకోకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## కొప్పిశెట్టి బుజ్జిని సత్కరించిన అభిమానులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి పిఏసిఎస్ అధ్యక్షులుగా ఎన్నికైన మాజీ ఉపమాక దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి నీ ఉపమాక ప్రాంతానికి చెందిన టిడిపి శ్రేణులు సత్కరించారు. చిన్న వయసులోనే బుజ్జి బ్యాంక్ అధ్యక్షులుగా ఎన్నిక కావడం రైతులకు ఎంతో ఉపయోగ ఉంటుందని వారన్నారు. బుజ్జిని సత్కరించిన వారిలో కొంకు పూడి దొరబాబు, ఎలమంచిలి బుజ్జి, కొప్పిశెట్టి వాసు తదితరులు ఉన్నారు.

## నేడు సత్యవరంలో సుపరిపాలన తొలి అడుగులు

**పాయకరావుపేట, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం నెలరోజుల పాటు అత్యంత ప్రతిష్టంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకునేందుకు ఏర్పాటుచేసిన సుపరిపాలన తొలి అడుగులు కార్యక్రమం బుధవారం పాయకరావుపేట మండలం సత్యవరం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల శాఖ అధ్యక్షులు చించెలుపు పద్దు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొంటారని పార్టీ శ్రేణులు కూటమి నాయకుడు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ఉపాధ్యాయులు జీతాలు తెలుగులో ప్రభుత్వం దృష్టి పెట్టాలి :యుటిఎఫ్

**నక్కపల్లి, ప్రభాతవార్త**

ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించడంలో సంబంధిత అధికారులు తగిన చొరవ చూపకపోవడం వల్ల జీతాలు రాకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే చెల్లింపులు విషయం దృష్టిపెట్టాలని యుటిఎఫ్ కోరింది యుటిఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు అంబేద్కర్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు జీతాలు రావడానికి ఇంకా ఎంత సమయం పడుతుందనే ఆందోళనలో ఉపాధ్యాయులు ఉన్నారు అన్నారు. జూన్ 15 నాటికి బదిలీ ప్రక్రియ పూర్తయి బదిలీ అయిన స్థానాల్లో ఉపాధ్యాయులు చేరినప్పటికీ పొజిషన్ ఐడీలు సమస్యలు ఉన్న ఉపాధ్యాయులు మినహాయించి, క్లియర్ వేకెన్సీ లో జాయిన్ అయి ఎల్ పి సి లు సమర్పించిన ఉపాధ్యాయులకు జూలై 6 నుంచి 10 లోపు సప్లిమెంటరీ బిల్లులు పెట్టవలసి ఉండగా సిఎఫ్ఎంఎస్ విభాగం లో 10 వ తేదీతోనే నిలిపివేయడం వలన నిర్ణీత సమయంలో బిల్లులు సమర్పించని కారణంగా మరో నెల రోజులు పాటు జీతాలు అందని పరిస్థితి ఉపాధ్యాయులకు నెలకొందని ఆవేదన చేశారు. రికార్డుల మూత మోగించడంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులలో బదిలీ కాబడిన కొద్ది మంది ఉపాధ్యాయులకు ఎటువంటి సాంకేతిక సమస్యలు లేనిఉపాధ్యాయులకు బిల్లులు సకాలంలో పెట్టడంలో సంబంధిత అధికారులు వైఫల్యం చెందారని, దీనిపైన ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జూలై 16 నుంచి మరల ప్రారంభం కానున్న సీఎఫ్ఎంఎస్ విభాగంలో సప్లిమెంటరీ బిల్లులు అప్లోడ్ చేసుకునే దానికి అవకాశం కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకుని ఉపాధ్యాయులకు జీతాలు రావడంలో సహకరించాలని వారు కోరారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన.. 225 మందికి ఎంపిక.!

**నక్కపల్లి, జూలై 15, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి ద్వారా స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాల నక్కపల్లి నందు మంగళవారం ప్రతిష్టాత్మంగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సారథ్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాకి 545 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరు 255 మంది వారి సామర్థ్యాన్ని బట్టి ఉద్యోగ అవకాశాలు దక్కాయి. నియామకపు ఉత్తర్వులు పాయకరావుపేట నియోజకవర్గం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి వెంకటేష్ ల చేతుల మీదుగా జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి గోవిందరావు అందజేశారు ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ ఈరోజు జరిగినటువంటి జాబ్ మేళాకు సుమారుగా 16 బహుళ జాతీయ కంపెనీలు హాజరయ్యాయని అలాగే 1500 ఖాళీలు వివిధ కంపెనీలో ఉన్నాయని ఈ జాబ్ మేళాకు 10వ తరగతి నుండి పీజీ వరకు ఐటి, డిప్లమో, బీటెక్, బి బి ఏ, ఎం బి ఏ, బి ఏ, బీకాం, బీఎస్సీ కి సంబంధించి ప్రతి ఒక్క నిరుద్యోగి అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని చెప్పారు. స్థానికంగా కానీ ఇతర ప్రదేశాల్లో కూడా ఉద్యోగ అవకాశం పొందినటువంటి వారు నియామకం పత్రం తీసుకున్న ప్రతి వ్యక్తి ఆ కంపెనీలో చేరాలని, అది దూరమా దగ్గర అని చూడకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళాలో 16 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొని 545 మంది నిరుద్యోగ యువతీ, యువకులు హాజరుకాగా 225 మంది వివిధ కంపెనీ లకు ఎంపిక కావటం జరిగిందని, సుమారు 60 మందికి ఉద్యోగ మేళా నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాలు అందిచటం జరిగిందని జిల్లా నైపుణ్య అభివృద్ధి అదికారి తెలిపారు. ఈ కార్యక్రమం లో నక్కపల్లి ఎంపీడీఓ దెందుకూరు సీతారామరాజు , జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీదేవి ,నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, చించిలపు పద్దు, పైలా లింగం నాయుడు ,పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పుశెట్టి బుజ్జి, బిజెపి నాయకులు కోసూరి శ్రీనివాసరావు, పాయకరావుపేట పట్టణ అధ్యక్షులు ఏళ్ల వరహాలు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురం దాసు నూకరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు ధార్ల కృష్ణ, నగిరెడ్డి నరేష్ ,కొప్పిశెట్టి వీరబాబు ,పిక్కి శ్రీనివాసరావు, పల్లా రాంబాబు, రెడ్డి వరహాలు, అడ్డూరి లోవరాజు, అయినంపూడి అప్పలరాజు, కంపెనీల ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన డీఈవో గిడ్డి అప్పారావు నాయుడు

**ఎలమంచిలి, జూలై 15, ప్రభాతవార్త**



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంపపాలెం, సోమలింగపాలెం గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలను డిఇఓ గిడ్డి అప్పారావు నాయుడు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా జంపపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు యొక్క వర్క్ బుక్ లను పరిశీలించారు అనంతరం ఉపాధ్యాయులకు విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం సోమలింగపాలెం లోని ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల పోలీస్ రికార్డ్లను పరిశీలిం చారు. గత ఏడాది ఉత్తీర్ణత గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యా యులు అంకితభావంతో పనిచేసే విద్యార్థుల భవిష్యత్తుపై నిరంతరం కృషి చేయాలని ఉపాధ్యాయు లకు పలు సూచన చేశారు. ఈ సంవత్సరం పలు ప్రైవేటు పాఠశాల నుంచి నూతనంగా 27 మంది విద్యార్థులు చేరడం అభినందనీయమని అన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పని తీరును పరిశీలించి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఎన్ ఎం ఎం ఎస్ మెటీరియల్ ను డీఈవో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఈఓ కార్యాలయం అధికారి వెంకటేశ్వరరావు,పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బి కృష్ణమూర్తి, ఎస్ఎంసి చైర్మన్ పి విశ్వేశ్వరరావు, పాల్గొన్నారు.

## నేడు జనవాని కార్యక్రమం

**ఎలమంచిలి, జూలై 15, ప్రభాతవార్త**

పట్టణంలోని జిల్లా పరిషత్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రతి బుధవారం నియోజకవర్గ స్థాయి జనవాణి కార్యక్రమం నిర్వహణలో భాగంగా నేడు జనావాని కార్యక్రమాన్ని నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ జనవాని కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొని స్వయంగా అర్జీలను స్వీకరిస్తారని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ సిబ్బంది తెలిపారు.

Main tab page 62_Main tab page 62.qxd 7/15/2025 11:51 PM Page 1






# తల్లికి వందనానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వండి: కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్

**పాడేరు, జూలై 15, ప్రభాతవార్త**

జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు తల్లికి వందనం పథకం అందించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. బడి బయట పిల్లలందరూ బడిలోనే ఉండాలన్నారు. విద్య, డిఆర్ డిఏ బ్యాంకులు ఆర్థిక చేకూర్పు, గ్రామ సచివాలయాలు, ఐసిడి ఎస్, వైద్యా ఆరోగ్య శాఖ, నైపుణ్యాభివృద్ధి, గృహ నిర్మాణాల శాఖల పురోగతి పై కలెక్టరేట్ నుండి మంగళవారం వీడికాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లికి వందనం మంజూరులో జాప్యం చేయకూడదన్నారు. ఈనెల 16 నుండి ప్రత్యేక డ్రైవ్ పెట్టి ప్రతీ ఒక్కరికి ఆధార్ నమోదు చేయాలని చెప్పారు. ప్రతీ మూడువ శనివారం స్వచ్ఛాంధ్రా, స్వర్ణాంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. పర్యాటక ప్రాంతాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బాటిల్స్ ను నిరోధించాలన్నారు. ప్రతీ గ్రామం, మండల కేంద్రాలలో ఫ్రడే డ్రై డే నిర్వహించాలని ఆదేశించారు. ప్లాస్టిక్ కాలుష్యపై అందరికి అవగాహన కల్పించాలని స్పష్టం చేసారు. పీ ఎం జన్మన్ పథకంలో మంజూరు చేసిన అంగన్వాడీ భవన నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ అందించాలన్నారు. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని చెప్పారు. ఎం. ఇ. ఓలు, సహాయ గిరిజన సంక్షేమాధికారులు ప్రతి రోజు రెండు పాఠశాలలను తనిఖీ చేయాలన్నారు. ఎం ఇ ఓలు ప్రధానోపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి మార్గదర్శిని కార్యక్రమాన్ని అమలు చేయాలని చెప్పారు. పి ఎం జన్ మన్ పథకం లో మంజూరు చేసిన గృహ నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. 8 వేల గృహాలను ఇంకా గ్రౌండింగ్ చేయాలని



ఆదేశించారు. ఈ నెలాఖరు నాటికి గ్రౌండింగ్ చేయాలని సూచించారు. పూర్తి చేసిన గృహాల నిధులు విడుదలవు తున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, రంపచోడవరం ఐటిడి ఏ పి ఓ కె. సింహచలం, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్.రజని, డిఆర్డిఏ పిడి వి. మురళి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి పి. ఎస్. కుమార్, ఎల్ డి ఎం మాతు నాయుడు, ఇ ఇ హౌసింగ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల అమ్మకాలు నిషేధం: ఎస్సై జె. రామకృష్ణ

**ముంచంగిపుట్టు, జూలై 15, ప్రభాతవార్త**



పాఠశాల పరిసరాల్లో మత్తు పదార్థాలు అమ్మకాలు నిషేధమని ముంచంగి పుట్టు ఎస్సై జయ రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం పాఠశాల పరిసరాలలో గల పాన్ షాపులు కిరాణా షాపులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గల పాఠశాలలో చదివే పిల్లల తల్లిదండ్రులు ఆయా పాఠశాలలను విద్యాలయాలుగా తీర్చిదిద్దాలని విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఉండేందుకు పాఠశాల పరిసరాల్లో వాటి అమ్మకాలను నిషేధించడం జరిగిందన్నారు. ఈ మేరకు భాగంగా నిర్వహించిన తనిఖీల్లో పలు షాపుల్లో తనిఖీలు నిర్వహించగా మత్తు పదార్థాలైన సిగరెట్, ఖైని, గుట్కా అమ్మకాలు చేస్తున్న పలు షాపులకు ఫైన్ వేయడం జరిగిందన్నారు. పాఠశాల పరిసరాల్లో నిషేధిత మత్తు పదార్థాలను అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా శాఖంబరి మహోత్సవం

**అరకులోయ, జూలై 15, ప్రభాతవార్త**



అరకులోయ యండపల్లి వలస గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం శాఖంబరి మహోత్సవం భక్తిశ్రద్ధలతో కన్నుల పండగ జరిగింది. మహోత్సవం లో భాగంగా అమ్మవారి ని వివిధ రకాల కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే దేవాలయం ను కూడా కూరగాయలతో అలంకరించి శాఖంబరి మహోత్సవము ను దేవాలయ కమిటీ వైభవంగా జరిపారు. శాఖంబరి మహోత్సవం అనంతరం అమ్మవారి కి భక్తులు ఆషాడమాస సారె ను అందజేసి తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆయా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

### - రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**హుకుంపేట, జూలై 15: ప్రభాతవార్త**



ప్రతి ఇంట సంతోషమే కూటమి ప్రభుత్వం ప్రథమ ధ్యేయమని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.మండలం హుకుంపేట పంచాయతీ ధాలిగుమ్మడి గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులతోఆయన ఇంటింటికీ వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను అందజేసి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకు న్నారుపింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలపై అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏడాదిలో ఏపీ ప్రభుత్వం సాధించిన విజయాలు.రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు వివరించి. ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ లాంటి వ్యక్తి ముఖ్యమంత్రికి అనర్హుడన్నారు. గత వైఎస్ఆర్ పాలేసులో కూర్చొని అప్పుడప్పుడు బయటకు వచ్చినా పరదాలు కట్టేసిన ఘనుడు అని విమర్శించారు. తల్లికి వందనం పేరుతో ఎంతమంది ఉంటేఅందరికి పథకాన్ని వర్తింపచేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కాబోతున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఈనెలలో సాయం చేయనున్నట్లు చెప్పారు. అధికారంలోకి రాగానే చెప్పిన విధంగా పింఛన్లను రూ.4 వేలకు పెంచి మాట నిలబెట్టుకున్న సీఎం అని తెలియజేయాన్నారు. నాడు రోడ్లపై వెళ్లాలంటే నరకయాతన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం సుఖంగా వెళ్లే పరిస్థితి ప్రజా ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలన్నదే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాగర సుబ్బారావు,దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, ఉండేల్ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, ఎంపీటీసీ కొమ్మ రమ, బి బొడ్డపుట్ సర్పంచ్ పాడి బాలన్న, మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు,మాజీ బ్యాంకు డైరెక్టర్ టమిక కూరాజు, క్లస్టర్ ఇంచార్జి త్రినాథ్, మాజీ సర్పంచ్ కూడ వెంకటరావు,అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి, మహిళా నాయకులు కిముడు మహేశ్వరి,వార్డు మెంబర్ నాగరాజు, వెంకట్,టీడీపీ మండల యువత అధ్యక్షులు కామేశ్వర్రావు, టీడీపీ నాయకులు రమేష్,సీమ్.రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలి

**పాడేరు, జూలై 15, ప్రభాతవార్త**



ఆల్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వ పెడరేషన్, మరియు ఏపీరాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం అమరావతి పిలుపు మేరకు అల్లూరి జిల్లా పెన్షనర్స్ సంఘం ఆధ్వర్యంలో పాడేరు జిల్లా కలెక్టరేట్ వద్ద పెన్షనర్స్ యొక్క పెండింగ్, డిమాండ్ల సాధన కొరకు మంగళవారం ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రొబ్బా నాగభూషణం రాజు, జనరల్ సెక్రటరీ శ్రీహరి రావు,ట్రెజరర్ జి.మోహన్ రావు, ముఖ్యసలహాదారులు కె.గంగన్న పడాల్,ఎల్.కృష్ణ, సంయుక్త కార్యదర్శి వై వి రామకృష్ణ, బి.త్రినాధరావు, వైస్ ప్రెసిడెంట్స్ ఏం.సి హెచ్ రాంనాయుడు, గారు సంక్త కార్యదర్శి పలసికృష్ణారావు, గంపరాయిమోహనరావు,జిల్లా ఉపాధ్యక్షులు సి హెచ్ ప్రసాదరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి., ఏ.రామాంజులు, ఎం.మోదకొండ, ముంచంగిపుట్టు. యూనిట్ ఏం. కృష్ణమూర్తి, ముఖ్యసలహాదారులుకే.మచ్చయ్య. ప్రచార కార్యదర్శి జే.వెంకటరమణ, ఉపాధ్యక్షులు,అధిక. సంఖ్యలో. గౌరవ విశ్రాంత. ఉద్యోగులు పెద్దసంఖ్యలో ధర్నా విజయవంతం చేసారు.

## మండల కేంద్రంలోని ముమ్మరంగా వాహన తనిఖీలు

**ముంచంగిపుట్టు, జూలై 15, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో స్థానిక ఎస్సై జే. రామకృష్ణ, పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై జే.రామకృష్ణ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ఎవరైనా ఉల్లంఘిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలతో పాటు వాహనాలను సీజ్ చేయడం, ఫైన్ వెయ్యడం జరుగుతుందని, సాయంత్రకాలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు రేష్ డ్రైవింగ్ పై ప్రత్యేక దృష్టి సారిస్తూ వాహనదారులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజా జీవనానికి ఇబ్బంది లేకుండా వాహనాలు నడపాలని అలా కాకుండా శబ్ద కాలుష్యం ద్వారా ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగిస్తే అటువంటి వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని వాహనదారులకు ఎస్ఐ రామకృష్ణ హెచ్చరిస్తూ పలు సూచనలు చేశారు.

## అన్నదాత సుఖీభవ ఇ.కె.వై.సి కాని వారు చేసుకోండి.. ఏ. ఓ చక్రధర్

**రాజవొమ్మంగి, జూలై 15, ప్రభాతవార్త**

అన్నదాత సుఖీభవ పథకంలో ఇ. కె. వై. సి కాని వారు ఉంటే వెంటనే చేయించుకోవాలని ఏ. ఓ చక్రధర్ తెలియజేస్తున్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన అర్హులు జాబితాలో పేర్లు లేకపోతే సచివాలయం వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు. ఇ. కె. వై. సి కూడా చేయించుకోవాలని తెలిపారు.

## షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉద్యోగాలు ఆదివాసీలకే ఉండాలి

### - ఆదివాసి పార్టీ డిమాండ్

**చింతపల్లి జూలై 15 ప్రభాతవార్త**



ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగాలన్నీ ఆదివాసీలకే ఉండాలని భారత్ ఆదివాసి పార్టీ ప్రతిపాదించిందని భారత్ ఆదివాసి పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఒక ప్రకటనలో తెలిపారు. రాజస్థాన్ రాష్ట్రం లోని డుంగర్ పూర్ వేదికగా జరుగుతున్న జాతీయస్థాయి ఆదివాసీ సమావేశంలో దేశంలోని వివిధ ఆదివాసి రాజకీయ పార్టీలు ఆదివాసీ సంఘాలు హాజరయ్యాయి అన్నారు. ఆ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నుండి హాజరైన భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాలు సతశాతం స్థానిక ఆదివాసులతోనే నియమించే జీవో ఎంఎస్ నెంబర్ 3 ని సుప్రీంకోర్టు రద్దు చేసిందని ఆ జీవో స్థానంలో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియమాకుల చట్టం చేయాలని పోరాడుతున్నామన్నారు. షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకల చట్టం జాతీయస్థాయిలో కూడా ఉండాలని భారత్ ఆదివాసి పార్టీ ఎంపీ రాజకుమార్ రౌత్ పార్లమెంట్లో మాట్లాడాలని భారత్ ఆదివాసి పార్టీ జాతీయ అధ్యక్షులు మోహన్లాల్ రోత్ సూచించారు అన్నారు. పోలవరం నిర్వాసితులకు పునరావాసం కల్పించడంలో కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయని, బోగస్ గిరిజన కుల ధ్రువీకరణ పత్రాలతో గిరిజన హక్కులు పొందుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పార్లమెంటు దృష్టికి తీసుకు వెళ్లాలని కోరినట్లు రాజబాబు తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నుండి భారత్ ఆదివాసీ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు తెల్లం రవి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి సర్యం కన్నప్ప రాజు పాల్గొన్నారు.

## చింతపల్లి ప్రాంతాన్ని నియోజకవర్గంగా గుర్తించాలి

### - జై భీమ్ జిల్లా ప్రెసిడెంట్ పరమేశ్వరరావు

**చింతపల్లి జూలై 15 ప్రభాతవార్త**



చింతపల్లి ప్రాంతాన్ని నియోజకవర్గంగా గుర్తించాలని జై భీమ్ అల్లూరి జిల్లా ప్రెసిడెంట్ వి పరమేశ్వరరావు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చింతపల్లి మండలంలో జరిగిన సమావేశంలో పరమేశ్వరరావు మాట్లాడుతూ, చింతపల్లి చారిత్రకంగా బ్రిటిష్ పరిపాలన కాలం నుంచి గుర్తింపు పొందిన ప్రాంతమని, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు ఆదివాసీ హక్కుల కోసం బ్రిటిష్ సైన్యంతో పోరాడిన కాలంలో ఈ ప్రాంతం ఎందరో ఉద్యమ నాయకులను అందించిన ఘనతను కలిగి ఉందని గుర్తు చేశారు. అయినప్పటికీ, ప్రభుత్వ రంగసంస్థలను ఒకదాని వెంబడి ఒకటి తరలించి చింతపల్లికి అన్యాయం చేస్తున్నారని,ఈ ప్రయత్నాలను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే చింతపల్లిని నియోజకవర్గంగా ప్రకటించాలని కూటమి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.జై భీమ్ చింతపల్లి మండల అధ్యక్షుడు చిట్టిబాబు మాట్లాడుతూ, చింతపల్లి జిల్లా కేంద్రంగా ఉండడానికి అన్ని అర్హతలు కలిగి ఉన్నప్పటికీ, అల్లూరి సీతారామరాజు పేరును పాడేరుకు ఇచ్చి చింతపల్లికి అన్యాయం జరిగిందని విమర్శించారు. పాలకులు సమయస్ఫూర్తితో ఆలోచించి చింతపల్లిని నియోజకవర్గంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఈ డిమాండ్ నెరవేరకపోతే, చింతపల్లి ప్రాంత ప్రజలంతా కలిసి సంబంధిత కార్యాలయాల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## ప్రభుత్వ ఐటిఐ రెండవ విడత ప్రవేశం కొరకు గడువు పెంపు

**చింతపల్లి జూలై 15 ప్రభాతవార్త**



చింతపల్లి ప్రభుత్వ ఆర్ఐటిఐ నందు రెండవ విడత ప్రవేశాల కొరకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకొనుటకు ఈనెల 20వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఏ రమణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అందరూ తప్పనిసరిగా ఏదైనా దగ్గరలోని ప్రభుత్వ ఐటిఐ లో ఈనెల 22 మధ్యాహ్నం ఒంటిగంటలోగా సర్టిఫికెట్ పరిశీలన చేయించుకోవాలన్నారు. వెరిఫికేషన్ చేయించని అభ్యర్థుల పేర్లు మెరిట్ లిస్టులో రావని కాబట్టి కౌన్సిలింగ్ కి అనర్హులుగా గుర్తించబడతార న్నారు. వెరిఫికేషన్ చేయించిన అభ్యర్థులందరూ ఈ నెల 23వ తేదీ ఉదయం 10 గంటలకు చింతపల్లి ప్రభుత్వ ఐటిఐ నందు జరిగే కౌన్సిలింగ్ కు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9885549944, 7780240104 నంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

## ఆపరేషన్ సేఫ్ క్యాంపస్: చింతపల్లి ఎస్సై వెంకటేశ్వరరావు


**చింతపల్లి జూలై 15 ప్రభాతవార్త**



చింతపల్లి మండల కేంద్రంలో పాఠశాలలు మరియు కాలేజీల పరిసర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న పాన్ షాప్ లలో ఆపరేషన్ సేఫ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎస్సై వెంకటేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, కాలేజీలు విద్యాసంస్థలకు దగ్గరలోని నిర్వహిస్తున్న పాన్ షాపుల లో, పాన్ మసాలా, గుట్కా, ఖైని, సిగరెట్లు ఇతరత్రా మత్తు పదార్థాలు అమ్మరాదు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల పరిసర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న షాపులను తనిఖీ చేసామని ఆయన తెలిపారు. మత్తు పదార్థాలను అమ్మ రాదని, అటువంటివి తమ తనిఖీల్లో దొరికితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యా సంస్థల పరిసర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న వ్యాపారులందరూ గమనించి, తమకు సహకరించాలని ఆయన కోరారు

## స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

**అరకులోయ, జూలై 15, ప్రభాతవార్త**



అరకు వేలి మండలం సుంకరమెట్ట పంచాయతీలో మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ప్రతి ఇంటికి ఉపయోగించాలని ఒత్తిడి చేస్తుండడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండించింది. అదాని కి దోచిపెట్టడానికి స్మార్ట్ మీటర్లు వేగంగా బిగించాలని చూస్తుంది స్మార్ట్ మీటర్ల వలన లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అందుకే సిపిఎం పార్టీ దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఈ సందర్భంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె రామారావు, సిపిఎం పార్టీ మండల నాయకులు గెమ్మెలి చిన్నబాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు విద్యుత్తు అందుబాటులో ఉండాలంటే ప్రస్తుతం ఉన్న విద్యుత్ మీటర్లే కొనసాగించాలని డిమాండ్ చేసారు. సెల్ ఫోన్ లో రీఛార్జ్ చేస్తున్నట్లు విద్యుత్ మీటర్లను కూడా సిమ్ కార్డులు పెట్టి రీఛార్జ్ చేయాలంటే ఆదివాసి గిరిజన ప్రాంతంలో సాధ్యం కాదని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నారా లోకేష్ ప్రస్తుత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యుత్ స్మార్ట్ మీటర్లను తీవ్రంగా వ్యతిరేకించినట్లు చెప్పారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తరువాత అదే వైసిపి ప్రభుత్వం చేసిన ఒప్పందాన్ని కొనసాగిస్తూ స్మార్ట్ మీటర్లు ను ఏర్పాటు చేయాలని చెప్పడం సమంజసం కాదన్నారు. రాష్ట్రంలో ప్రతి పైసా ప్రైవేటు వారికి కట్టబెట్టడానికి విద్యుత్ మీటర్లు కూడా వదలకుండా పి4 పేరుతో భారతదేశ సంపదను కట్టబెట్టడానికి సిద్ధమై పరిపాలిస్తున్నారని విమర్శించారు. విద్యా, వైద్యం, విద్యుత్, రైల్వే,స్టీల్ ప్లాంట్, ఎల్ఐసి, ఎయిర్పోర్ట్ ఇలా ఇతర అన్ని రకాల ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వారికి కట్టబెట్టాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. కాగా విద్యుత్ స్మార్ట్ మీటర్లను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని నిరసన సందర్భంగా సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహిళలు, యువత పాల్గొన్నారు.

## జమాల్ఖాన్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు ప్రచారం

**చింతూరు, జులై 15, ప్రభాతవార్త**



సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా మంగళవారం జమాల్ ఖాన్ ఆధ్వర్యం లో ఏడుగురాళ్లపల్లి పంచాయతీ పరిధిలోని బొడ్డుగూడెం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సుపరిపాలన పై తొలి అడుగు కరపత్రాలను పంచి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం ప్రభుత్వం సుపరిపాలన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అందరికీ చేరేలా ప్రజలకు చేరువ అయ్యేలా, ప్రతి కార్యకర్త పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ,విధులు నిర్వహించాలని ఇంకా తెలుగుదేశం ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందేలా సాంకేతిక పరిజ్ఞానంతో తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి ఎప్పటికప్పుడు నెట్ ద్వారా ప్రజాభిప్రాయాల ప్రచారాన్ని అంద జేయాల్సి ఉంటుందని ఈ ప్రచారంలో తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మహమ్మద్ జమాల్ ఖాన్ తో పాటు జహంగీర్ మాట్లాడుతూ ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో వ్యవసాయ బోర్లు గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా ఉండటంతో గిరిజన రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, వాటిని ఇప్పుడు వ్యవసాయ పంపు సెట్లను అభివృద్ధిపరిచి ప్రభుత్వంతో చర్చించి వెంటనే ఏర్పాట్లు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, గిరిజన రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సాల్మన్ రాజు, ఎస్ కే జానీ. బొడ్డుగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు మడక వెంకయ్య. కార్యదర్శి భూక్య మోహన్, మహిళ నాయకురాలు భూక్య జయసుధ, కనితి శివాజీ, రవ్వ జోగారావు, రవ్వ కన్నమ్మ, రవ్వ లక్ష్మీ, రాంబాబు పాల్గొన్నారు

## భూముల రీసర్వేలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవు

### - జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ

**పాడేరు,జూలై 15, ప్రభాతవార్త**



ఈనెలాఖరు నాటికి భూములు రీ సర్వే ప్రక్రియ పూర్త చేయకపోతే చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ హెచ్చరించారు. రీసర్వేలో జాప్యం ఎందుకు చేస్తున్నారని వి ఆర్ ఓలు, విలేజ్ సర్వేలపై ఆగ్రహం వ్యక్తం చేసారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి రెవెన్యూ అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ గత వారం రోజులుగా భూ సర్వేలో పురోగతి సాధించలేని వి ఆర్ ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామన్నారు. జలాశయాల పరిధిలో ఉన్న రైతులకు డిమాండ్ నోటీసు జారీ చేసి వారి నుండి నీటి పన్నులు వసూళ్ల చేయాలని ఆదేశించారు. తాహశీల్దారు కార్యాలయాల్లో 12 ఆడిట్ పేరాలు పెండింగ్లో ఉన్నాయని వాటిని పరిష్కరించాలని సూచించారు. ముంపు ప్రభావిత ప్రాంతాల లో పునరావాస ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గోదావరి, శబరి నదులు ప్రవాహాలు పరిశీలించి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. పద్మలత, 22 మండలాల తాహశీల్దారులు, డిప్యూటీ తాహశీల్దారులు, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో కష్టపడినా వారికి పార్టీలో సముచిత స్థానం

### - పార్టీ సమీక్షలో రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు, జూలై 15, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం టిడిపి ఇంచార్జి ఈశ్వరి ఆధ్వర్యంలో జరిగిన క్లస్టర్ యూనిట్ ఇంచార్జి బూత్ ఇంచార్జిలు టీడీపీ మండల నాయకులు ప్రధాన కార్యదర్శుల సూపరిపాలన తొలిఅడుగు కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తి చేయాలనీ రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ శ్రావణ్ కుమార్ టీడీపీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీలో కష్టపడినా ప్రతిఒక్కరికి పార్టీ అధిష్టానం సమూచిత స్థానం కల్పిస్తుందని టీడీపీ కూటమి ప్రభుత్వం గెలిచి ఏడాది పూర్తి అయినా సందర్బంగా ఎన్నికలో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్ర కూటమి అమలు చేస్తున్న తిరును ప్రతి ఒక్క కుటుంబంలో కలిసి వివరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు సూపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం ప్రతి ఒక్కరు చేయాలనీ రాష్ట్రంలో పాడేరు నియోజకవర్గంలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో వెనకబడి ఉందని దీన్ని గమనించి సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమం వేగవంతం చేయాలనీ రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు బూత్ ఇంచార్జులు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదువుతోనే బంగారు భవిష్యత్తు అరకు సీఐ హిమగిరి

**డుంబ్రిగుడ రూరల్, జూలై 15, ప్రభాతవార్త**



క్రమశిక్షణతో కూడిన చదువు బంగారు భవిష్యత్తుకు దోహదపడుతుందని అరకు సీఐ హిమగిరి,ఎస్సై పాపినాయుడు అన్నారు. మండలంలోని కిల్లోగుడ ప్రభుత్వ ఉన్నత, బాలుర ఆశ్రమ, జాముగూడ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల లో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గంజాయి, మత్తు పదార్థాలతో కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గంజాయి, పొగాకు వంటి వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. పాఠశాల స్థాయిలో ఉన్నత చదువులకు తోడ్పాటునిచ్చుకోవాలన్నారు. చదువుతోపాటు క్రీడలు శారీరక ఎదుగుదలను అందిపుచ్చుకోవచ్చన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి బంగారు భవిష్యత్తుకు పునాదులు ఏర్పరచుకోవాలని ఆయన కోరారు.

## రాజు మాస్టర్కు ఘన సన్మానం

**ముంచంగిపుట్టు జూలై 15, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా, పేట మాలిపుట్టు పాఠశాలలో 8 సంవత్సరాలు పనిచేసి 2025 సాదరణ బదిలీలో మండల పరిషత్ మోడల్ ప్రైమరీ పాఠశాల కడుతుల బదిలీ అయిన సందర్భంగా పాఠశాల యస్ యమ్ సి కమిటీ చైర్మన్, గ్రామస్తులు, యువత, పాఠశాల సిబ్బంది మంగళవారం రాజు మాస్టారు దుశ్శాలువ తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ మాట్లాడుతూ కేవలం విద్యాబోధనే కాక గ్రామంలో జరిగే ప్రతీ కార్యక్రమానికి తన సహాయ సహకారాలను అందిస్తూ, తలలో నాలుకలా రాజు మాస్టర్ ఉండేవారని, 8 సంవత్సరాల కాలంలో ఉద్యోగ ప్రస్థానం గ్రామ విద్యార్థిని, విద్యార్థులతో పాటు బడిలో పిల్లలను చేర్పించడంతోపాటు విద్యార్థిని విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షల్లో ప్రస్తుత పోటీ ప్రపంచానికి సరిపడా జ్ఞానాన్ని అందిస్తూ, వాళ్లతో మరి యువతతో ప్రతి కార్యక్రమంలో మమేకమవుతూ గ్రామస్తులందరితో కలివిడిగా ఉంటూ మంచి అనుబంధాన్ని ఏర్పరచుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పేట మాలిపుట్ ప్రధానోపాధ్యాయులు టి రమేష్ ,చైర్మన్ వి బలరం ,వైస్ సర్పంచ్ మధుబాల,పద్మసేన్ మాస్టర్, అప్పలస్వామి మాస్టర్, పార్వతి, ఇంద్రావతి ,వి ఆర్ పి రుక్మందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

## రాగోలులో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం



గుర్ల, జూలై 14, ప్రభాతవార్త: మండలంలో రాగోలు గ్రామంలో మంగళవారం సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికీ తెలుగుదేశం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. భోగాపురం మండలం లింగాలవలస గ్రామంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు పర్యటించారు. గ్రామ సర్పంచ్ బుగత రామ్మోహన్, టిడిపి నాయకులు కనకల పైడినాయుడు, సురల వెంకటరమణ, ఒదూరి నరసింహులు, రాంబోతు అప్పలనాయుడు, గ్రామ టీడీపీ అధ్యక్షులు ఎరుబోతు గౌరీబాబు, బూత్ ఇంచార్జి బర్ల శ్రీను, కనకల నాగ,కొలుసు అప్పలనారాయణ, బి.బంగార్రాజు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చెరువులో చేపల మృతి... సుమారు రూ.3 లక్షల నష్టం

దత్తిరాజేరు, జూలై 15, ప్రభాతవార్త : మండలంలోని దత్తి గ్రామంలో పాచి బంధ చెరువులో 1100 కిలోల చేపలు మృతి చెందాయని అదే గ్రామానికి చెందిన పొట్నూరు ఈశ్వరరావు అన్నారు. మంగళవారం చెరువు వద్దకు వెళ్లి చూడగా చేపలన్ని మృతి చెంది నీటి మీద తేలి ఉన్నాయని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు విష మందును చెరువులో కలిపి ఉండడం చేత ఈ ప్రమాదం జరిగిందన్నారు. ఎవరో మా మీద కోపానికి ఈ పని చేశారన్నారు. సుమారు మూడు లక్షలు రూపాయల నష్టం జరిగిందని బాధితుడు లబోదిబోమంటున్నారు.



## 'మధ్యవర్తిత్వం ద్వారా పెండింగ్ కేసుల పరిష్కారం'

శృంగవరపుకోట, జూలై 15, ప్రభాతవార్త: మధ్యవర్తిత్వం ద్వారా పెండింగ్ కేసులను సులువుగా పరిష్కరించుకోవచ్చుని ఈ విధంగా కక్షిదారులకు సమయం డబ్బు ఆదా అవుతుందని న్యాయమూర్తి, మండల న్యాయసేవా కమిటీ ఛైర్మన్ బి.కనకలక్ష్మి తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయవాదులతో కలిసి మధ్యవర్తిత్వం-దేశం కోసం అనే అంశంపై ఎస్.కోట పట్టణంలోని దేవీ జంక్షన్ వద్ద న్యాయ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోర్టులో పెండింగ్‌లో ఉన్న సివిల్, చెక్ బౌన్స్, కుటుంబ, పరిష్కరించదగ్గ క్రిమినల్ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. సుప్రీంకోర్టు, హైకోర్టు వంటి ఉన్నత న్యాయస్థానాల ఆదేశాలు మేరకు పెండింగు కేసుల పరిష్కారానికి గాను మధ్యవర్తిత్వంపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి రామారావు, ఉపాధ్యక్షుడు బి.త్రిమూర్తులు, ఎం.దుర్గాప్రసాద్, మీడియా సెక్రటరీ డబ్ల్యు.ఎన్.శర్మ, లోక్ అదాలత్ సభ్యుడు బి.సత్యనారాయణ, ఎన్టీవీ దాసు, వారాది ఈశ్వరరావు, ఎస్.ఐ గంగరాజు, కోర్టు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డ్రమ్ సీడర్ విధానంతో ఖర్చు ఆదా... దిగుబడి అధికం

పాచిపెంట, జూలై 15, ప్రభాతవార్త : సాంప్రదాయ పద్ధతిలో వరి నాటే కంటే డ్రమ్ సీడర్ విధానం ద్వారా నేరుగా వరి నాటుకుంటే అధిక దిగుబడులు పొందవచ్చుని, ఖర్చు గణనీయంగా తగ్గుతుందని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో మంగళవారం వెలుకుపల్లి గ్రామంలో రైతు ఈశ్వరరావు వేసిన డ్రమ్ సీడర్ వరిని పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో మొట్టమొదటిసారిగా డ్రమ్ సీడర్ వరి విధానాన్ని రైతు ఈశ్వరరావు ఆచరించడం ఎంతో అభినందనీయమని రైతులు ఈ విధానాన్ని పాటిస్తే ఎంతో సమయంతో పాటు సాగు ఖర్చులు కూడా తగ్గుతాయని దిగుబడులు కూడా 10 శాతం పెరుగుతాయని అన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు నాగమణి వినోద్ మరియు ఏఈఓ గణేష్ పాల్గొన్నారు.



## 'సుపరిపాలనలో తొలి అడుగు'కు విశేష స్పందన

గుర్ల, జూలై 15 ప్రభాతవార్త: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి తెలిపారు. మంగళవారం పాలవలస గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులను కలిసి సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అమలు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఒకపక్క సంక్షేమం మరోపక్క అభివృద్ధి ప్రధాన అజెండాగా ముందుకు వెళ్తూ సంక్షేమానికి అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న సీఎం చంద్రబాబు కృతజ్ఞత తెలియజేశారు. మన రాష్ట్రాన్ని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టడానికి కృషి చేయడం, హామీలను ఇవ్వడమే కాకుండా ఆచరణలో పెట్టడం హర్షించదగ్గ విషయం అభినందనీయమని కొనియాడారు. అన్ని రంగాల అభివృద్ధి సాధన కోసం ప్రణాళికాబద్ధమైన సుపరిపాలనను అందించడమే ప్రభుత్వం ధ్యేయమన్నారు. దేశం పార్టీ కార్యకర్తలు వల్లూరు బంగారు నాయుడు,గేదెల అప్పలనాయుడు మాజీ సర్పంచ్ సుంకరి పైడినాయుడు, వల్లూరి పైడితల్లి నాయుడు, పొట్నూరు అప్పలనాయుడు, సుంకరి రమణ, బంగారు నాయుడు, కోట లక్ష్మీనాయుడు, తాడి భాస్కరరావు, సంజన అప్పలనాయుడు తాడి గౌరీ నాయుడు పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉచిత మెగా వైద్య శిబిరం

గజపతినగరం, జూలై 15, ప్రభాతవార్త: స్థానిక బి.ఎస్.ఆర్ హాస్పిటల్, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. ఈ శిబిరంలో సుమారుగా 125 మంది రోగులు పాల్గొనగా, వారందరికీ ఉచిత వైద్య పరీక్షలు చేపట్టారు. అలాగే ఉచితంగా రోగులకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ శరత్ పాత్రో (కార్డియాలజిస్ట్) డాక్టర్ బాల ప్రదీప్ (న్యూరాలజిస్ట్) డాక్టర్ ప్రవర్తన్ (జనరల్ మెడిసిన్) డాక్టర్ సతీష్ రెడ్డి (ఈఎన్‌టి) డాక్టర్ పద్మావతి (గైనకాలజిస్ట్) పాల్గొని రోగులకు పరీక్షలు చేశారు. పదిమంది రోగులకు ఆపరేషన్ నిమిత్తం ఆరోగ్యశ్రీ కింద ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఆర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బెల్లాన లక్ష్మినరేన్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## మా గిరిజన హరిజన హక్కులను కాపాడండి సారూ...

శృంగవరపుకోట, జూలై15, ప్రభాతవార్త:మా గిరిజన హరిజన హక్కులను కాపాడాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. మంగళవారం విజయవాడలో జాతీయ షెడ్యూల్ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్‌ను ఎమ్మెల్సీ రఘురాజు కలిసారు. జిందాల్ భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శాంతియుతంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నామని పోలీసు బలగాలతో మా నిరసనలు అడ్డుకుంటున్నారని ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని ఎమ్మెల్సీ రఘురాజు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా మినిస్ట్రీస్ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ వారికి కూడా జిందాల్ సమస్యలను దృష్టికి తీసుకెళ్లామని భూనిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతున్నామని కమిషన్ ఈమేరకు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్సీ తెలిపారు.



## 'మన చేతుల శుభ్రతతోనే సగం రోగాలు దూరం'

సాలూరు, జూలై 15, ప్రభాతవార్త :మనం తినే ఆహారం పరిశుభ్రంగా ఉంటే వ్యాధులకు దూరంగా ఉండొచ్చని అది జరగాలంటే ముందు మన చేతులు శుభ్రంగా క్లీన్ చేసుకొని ఆహారం తీసుకోవాలని ఎంఈఓ రాజకుమార్ స్పష్టం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలతో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ భాగంగా (ఎస్ఏబిపి) కార్యక్రమంలో భాగంగా ఇంచార్జ్ కమిషనర్ ప్రసాద్ ఇంకా శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ సూచనలు మేరకు పట్టణ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం శానిటేషన్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముందుగా హ్యాండ్స్ క్లీనింగ్ ఎలా చేసుకోవాలో డెమో చూపెట్టారు. అలాగే చేతులే కాకుండా మన ఇంటిని ఇంకా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని శానిటేషన్ సిబ్బంది పలు సూచనలు చేసారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు

పార్వతీపురం, జూలై 15, ప్రభాతవార్త: జియ్యమ్మవలస మండలకేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల సిగబడి మరియు జీ.టీ వాడ ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాలను మరియు బొమ్మిక గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ (104 ప్రోగ్రామ్) ప్రోగ్రాంను జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎస్ పద్మావతి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణీల రిజిస్ట్రేషన్ సక్రమంగా చేయాలని, అబా ఐడి క్రియేట్ చేయాలని సిబ్బందిని సూచించారు, అదేవిదంగా మలేరియా జ్వరాల వ్యాప్తి గురించి అడిగి తెలుసుకున్నారు. సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు అన్ని స్కూలు పిల్లలకు నిర్వహించాలని సూచించారు. అనమియ యాక్షన్ కమిటీలో భాగంగా రక్తం తక్కువగా ఉన్న గర్భిణీలకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో సూచనలు ఇచ్చారు మరియు గర్భిణీలలో ఎనీమియా కేసులు తగ్గుటకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలో సిబ్బందికి తగు సూచనలు సలాహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జగదీష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## దివ్యాంగుల సంఘాల సభ్యులకు అవగాహన సదస్సు

రామభద్రపురం, జూలై 15 ప్రభాతవార్త: రామభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రెహాస్విస్ సి.డి.సి. వారి ఆధ్వర్యంలో మంగళవారం దివ్యాంగుల సంఘాల సభ్యులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగపండు గోపాలనాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ శతపతి అన్నపూర్ణ మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందటానికి సభ్యుల అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమానికి బొంతలకోటి శంకరరావు, దొకల రవికుమార్, త్రినాథ్‌లు పాల్గొని మాట్లాడారు. ఈ శిక్షణలో పది దివ్యాంగుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.





## అశోక్ గజపతిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

కురుపాం, జులై 15, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుకు గోవా గవర్నర్‌గా నియమితులైన సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తోయక జగదేశ్వరి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం విజయనగరంలో అశోక్ బంగ్లా వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అశోక్ గజపతి రాజును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజుతో కొంతసేపు ముచ్చటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ నాయకులకు, నిజాయితీ నాయకులకు పార్టీలో గుర్తింపు ఉంటుందని, దానికి నిదర్శనం అశోక్ గజపతి రాజు అని అన్నారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర బి.సి సెల్ నాయకులు మరడన తవిటి నాయుడు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంకాడ రామక్రిష్ణ, జియ్యమ్మవలస ఎంపీపీ బొంగు సురేష్, మండల కన్వీనర్ జోగి భుజంగరావు, కొమరాడ మండల రైతు అధ్యక్షులు బత్తిలి శ్రీను, తదితరులు ఉన్నారు.



## ఉత్సాహంగా యూత్ స్కిల్స్ డే

బాడంగి, జూలై 15 ప్రభాతవార్త: మంగళవారం స్థానిక పిఎంశ్రీ జడ్పీ పాఠశాల ఒకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం యూత్ స్కిల్స్‌డే ను ఏడాది యూత్ ఎంపవర్మెంట్ త్రూ ఏఐ అండ్ డిజిటల్ స్కిల్స్ పేరిట నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ యూత్ స్కిల్స్ డే 2015 నుండి కేంద్ర ప్రభుత్వం స్కిల్ ఇండియాలో భాగంగా యువతను పనికి సన్నద్ధం చేయడం గౌరవనీయమైన ఉపాధి, స్వయం ఉపాధి మరియు వ్యాపార అభివృద్ధి కోసం నైపుణ్యాలు,యువతకు పని సాధన,ఆత్మ నిర్భరత కొరకు అవసరమైన నైపుణ్యాలు పెంపొందించడంపై దృష్టి సారించడం ఉద్దేశ్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు కావున విద్యార్థులు చదువుతో పాటు ఒకేషనల్ శిక్ష విద్యార్థికి ఇష్టమైన రంగంలో తీసుకోవాలని బాడంగి పాఠశాలలో కూడా రిటైల్, ఎలక్ట్రానిక్స్, ఐటీ మూడు ట్రేడ్స్ ఉన్నాయని ప్రతీ విద్యార్థి వీటిలో చేరి ఉపాధి అవకాశాలను పెంచుకోవాలని కోరారు ఒకేషనల్ విద్య గురించి గెస్ట్ లెక్చరర్ క్లాస్ కూడా నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు ఆర్ట్, డ్రాయింగ్, క్విజ్, వన్ యాక్ట్ ప్లే, స్కిల్స్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రంలో ఒకేషనల్ ఉపాధ్యాయులు వెంకటరమణ,దినేష్ షేక్ హసీనా విద్యార్థులు పాల్గొన్నారు.



## అశోక్ గజపతిరాజుకు పలువురి అభినందన

గజపతినగరం, జూలై 15, ప్రభాతవార్త: గోవా గవర్నర్‌గా నియమితులైన మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజును,ఏఎంసి చైర్మన్ పి.వి.వి గోపాలరాజు మంగళవారం ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. దుశ్శాలువతో అశోక్‌ను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన మహోన్నత వ్యక్తిత్వం అశోక్ గజపతిరాజు సొంతం అన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా నిలిచారన్నారు. కొండపల్లి భాస్కర్ నాయుడు, చిరంజీవి రాజు పాల్గొన్నారు.



## గవర్నర్ పదవికి ఆయనే అర్హుడు: డీసీఎంఎస్ ఛైర్మన్



శృంగవరపుకోట, జూలై 15, ప్రభాతవార్త: గవర్నర్ పదవికి టీడీపీ సీనియర్ నేత మాజీమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు అర్హుడని డీసీఎంఎస్ ఛైర్మన్ గొంపక్రిష్ణ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అశోక్ బంగ్లాలో గొంప అశోక్ గజపతిరాజును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో వెంపడాం విద్యార్థులకు పతకాలు

నెల్లిమర్ల, జూలై 15, ప్రభాతవార్త: పూసపాటిరేగ మండలం వెంపడాం ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు తిరుపతిలో గత మూడు రోజులపాటు జరిగిన రాష్ట్రస్థాయి గ్రాప్లింగ్ కుస్తీ క్రీడా పోటీల్లో బహుమతులు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.సూర్యకుమారి తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న ఆరుగురు విద్యార్థుల్లో ఇద్దరు బంగారు పతకాలు, ఇద్దరు రజిత పతకాలు, ఇద్దరు కాంస్య పతకాలు సాధించినట్లు ఆమె తెలిపారు. జాతీయ స్థాయి పోటీలు ఈనెల 26వ తేదీ నుంచి చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బిలాస్పూర్‌లో జరుగుతాయని ఆమె తెలిపారు.పతకాలు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయిని సూర్య కుమారి, ఫిజికల్ డైరెక్టర్ ఆదిలక్ష్మి, షేక్ మస్తాన్, ఉపాధ్యాయులు అభినందించారు.



## గజపతినగరం తాలూకా పంచాయతీరాజ్ మినిస్టీరియల్ యూనియన్ ఎన్నికలు ఏకగ్రీవం

గజపతినగరం, జూలై 15, ప్రభాతవార్త: ఏపీ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ మంగళవారం సాయంత్రం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన గజపతినగరం తాలూకా ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన కర్రోతు రాజ్ కుమార్ (సీనియర్ అసిస్టెంట్) పర్యవేక్షణలో ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా జి.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఎస్.రాజశేఖర్, కార్యదర్శిగా ఎంవిఆర్ సన్యాసిరావు, సహాయ కార్యదర్శిగా పిఎస్వి ప్రసాదరావు, కోశాధికారిగా ఆర్.నవీన్ కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు అధికారిగా కర్రోతు రాజకుమార్, పరిశీలికునిగా పీఎం రవికుమార్ వ్యవహరించారు. నూతన కార్యవర్గం చేత ఎన్నికల అధికారి రాజ్ కుమార్ ప్రమాణం చేయించారు.



## నారుమడి యాజమాన్య పద్ధతులపై అవగాహన

గజపతినగరం, జూలై 15, ప్రభాతవార్త: రైతులకు నారుమడి యాజమాన్య పద్ధతులపై మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని వేమలి, శ్రీరంగరాజపురం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. నారుమడి యాజమాన్యం, ఉడుపు, కాలిబాటలు తీయటం, వరి గట్లపై కంది విత్తనాలు సాగు, పత్తి పంటలో అంతర పంటగా కంది సాగు చేయటం వంటి అంశాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించారు. శ్రీ రంగరాజపురం గ్రామంలో శంకరావు అనే రైతు తన 20 ఎకరాలలో తాడుతో వరసలలో వరి ఉడిచే పద్ధతి ద్వారా ఉడవటం చేసి చూపించారు. ఇలా ఉడవటం వలన మొక్కలకు సరైన సాంద్రత ఉండి, పురుగు తెగులు ఉధృతి తగ్గి దిగుబడి పెరుగుతుందని వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



## పాలకుల పరిపాలనా శిక్షణ కార్యక్రమం




విజయనగరం, జూలై15 , ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ (ఆప్కాబ్) ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన రాష్ట్రంలోని 13 జిల్లా సహకార బ్యాంకుల డీసీసీబీ ఛైర్మన్లకు లక్నోలో బ్యాంకర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ కార్యాలయంలో మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో విజయనగరం డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ప్రధానంగా పాలన సామర్థ్యం పెంపు, నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి మరియు సహకార రంగంలోని తాజా అభివృద్ధులపై దృష్టి సారిస్తోంది.పాలనా వ్యవస్థలు, బోర్డు మరియు కమిటీల పాత్ర, సమర్థ గవర్నెన్స్ పద్ధతులపై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. కమిటీ వ్యవస్థల ఫంక్షనింగ్, పారదర్శకత, బాధ్యతాయుత నిర్వహణ వంటి అంశాలపై నిపుణులు లోతైన అవగాహన కల్పించారు .నాయకత్వ అభివృద్ధి, బోర్డు గవర్నెన్స్, రిస్క్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై మరిన్ని సెషన్లు, పరిశీలనాత్మక సందర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## రహదారిని తవ్వేసి 700 కుటుంబాలను నిర్బంధిస్తారా?


### -చీపురుపల్లి పట్టణ శివారులోని జగనన్న కాలనీవాసుల ఆవేదన..

చీపురుపల్లి, జూలై 15, ప్రభాతవార్త: చీపురుపల్లి పట్టణ శివార్లలోని నూతనంగా నిర్మించిన జగనన్న కాలనీలో గత 30 సంవత్సరాలుగా వాడుకలో ఉన్న రహదారిని కూటమి పాలకులైన జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మిషనరీ శ్రీనివాసరావు రహదారిని తవ్వేసి కాలనీలో నివాసం ఉంటున్న సుమారు 700 కుటుంబాలకు రాకపోకలు సాగినవ్వకుండా కాలనీలో నిర్బంధించడం పట్ల కాలనీవాసులంతా మంగళవారం నాడు సంఘటన స్థలంలో ఆందోళనకు సిద్ధమయ్యారు. ఈ సంఘటనకు సంబంధించి కాలనీవాసులు కథనం మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా జగనన్న కాలనీ పేరుతో 1400 మందికి ఈ ప్రాంతంలో ఇళ్ల స్థలాలు కేటాయించగా సుమారు 700 కుటుంబాలు నిర్మించుకొని ప్రస్తుతం కుటుంబాలతో పాటు జీవిస్తున్నామని వారు వివరించారు. రాజకీయంగా నాయకులు మధ్య ఏవైనా విభేదాలు ఉంటే వారు వారు సరి చేసుకోవాలి గాని కాలనీలో నివాసం ఉంటున్న వారి రహదారిని తవ్వేసి కాలనీవాసులను నిర్బంధించడం ఎంతవరకు సమంజసమని పలువురు ఆరోపించారు. రహదారిని తవ్వి వదిలేయడం వలన నిత్యం పాఠశాలకు వెళ్లే పిల్లలు కూడా పాఠశాలలకు వెళ్లకుండా ఇళ్ల వద్దే ఉండవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. అదేవిధంగా కూలి పనులు చేసుకునే తాము కాలనీ నుండి బయటికి రావడానికి కూడా ఇబ్బంది పడుతున్నామన్నారు. అర్ధరాత్రి సమయంలో రహదారికి ప్రొక్లయినర్‌తో గండ్లు పెట్టి నిర్బంధించారని మహిళలు ఆరోపించారు. ఈ సంఘటనను తెలుసుకున్న స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు, మీసాల వరహాల నాయుడు బెల్లాన వంశీ తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని కాలనీవాసులతో చర్చించి అక్కడనుండి సంబంధిత రెవెన్యూ పోలీస్ వర్గాలకు కాలనీవాసులు తరపున జరిగిన ఘోరాన్ని వివరించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కూటమి పాలనలో సౌకర్యాలు కల్పిస్తామన్న అదే పాలకులు ప్రజలు వాడే రహదారిని సైతం కబ్జా చేసి ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇదే నా కూటమి పాలకుల పనితీరు అని ప్రశ్నించారు. సంబంధిత వ్యక్తుల పైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సంఘటన స్థలం నుండి రహదారిని తవ్వేసిన ప్రొక్లైనర్ యజమానికి ఫోన్ చేసి మళ్లీ తిరిగి రప్పించారు. రహదారిని తవ్వి వదిలేసిన అదే ప్రొక్లయినర్‌తో రహదారికి ఏర్పడిన గుండ్లను పూడ్పించారు. అధికార పార్టీ నాయకుల అండదండలతోనే ఇటువంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారంటూ పలువురు కాలనీవాసులు కూటమి పాలకుల పనితీరుపై విమర్శలు గుప్పించారు. అనంతరం రెవెన్యూ పోలీస్ అధికారులకు ఫిర్యాదులు అందజేస్తామని ఈ సందర్భంగా కాలనీవాసులు తెలిపారు.



## ఎన్టీఆర్ పథకాలను చంద్రబాబు కొనసాగిస్తున్నారు: ఎమ్మెల్యే 'కోళ్ల'

శృంగవరపుకోట, జూలై 15, ప్రభాతవార్త: టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. మంగళవారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల పాల్గొని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి సారథిగా ఒక ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్టీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుతం అనేక కొత్త సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె ఇంటింటికి ప్రచారం చేస్తూ ప్రజలకు కరపత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు,రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్ పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గోవా గవర్నర్‌గా అశోకగజపతిరాజు నియామకం పట్ల ఐయుకేఎఫ్ హర్షం

రామభద్రపురం, జూలై 15 ప్రభాతవార్త: మాజీ కేంద్రమంత్రి, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజును గోవా రాష్ట్ర గవర్నర్‌గా నియమించడం పట్ల ఇంటర్నేషనల్ యునైటెడ్ కలాం ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ మరియు ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం తమ హర్షాతిరేకాలు వ్యక్తం చేసాయి. ఈ మేరకు ఐయుకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు ఓ ప్రకటన విడుదల చేశారు. ఐయుకేఎఫ్ రాష్ట్ర యూత్ వింగ్ అధ్యక్షురాలు స్వాతి, విజయనగరం,మన్యం జిల్లాల ఇన్చార్జిలు జాగరపు ఈశ్వర ప్రసాద్,యజ్జల నిర్మల, గ్రామీణ వైద్యుల సంఘం జోనల్ ప్రధాన కార్యదర్శి గెద్ద చిరంజీవి,జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోట్ల పైడిరాజు,కర్రి సత్యనారాయణ, భవానీ తదితరులు తమ హర్షం వ్యక్తం చేశారు.

## నేటి నుంచి పారిశుద్ధ్య పక్షోత్సవాలు

పార్వతీపురం, జూలై 15, ప్రభాతవార్త : పారిశుధ్య కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించి, తద్వారా వ్యాధులకు కారణమైతే సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ హెచ్చరించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పారిశుధ్య పక్షోత్సవాలు, వెక్టర్ హైజీన్ యాప్, పీ 4 సర్వే తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య పక్షోత్సవ కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా నిర్వహించాలన్నారు. మలేరియా, ఇతర జ్వరాలు ఉండే ప్రాంతాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. అలాగే నీటి నమూనాలను సేకరించి స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని అన్నారు. ప్రతీ రోజు, పక్షం రోజులకు, మూడు మాసాలకు ఒకసారి చేపట్టవలసిన పనులు ఉంటాయని, వాటిని సంబంధిత యాప్‌ల నందు నమోదు చేయాలని అన్నారు.



## మధ్యవర్తిత్వం... దేశం కోసం అవగాహన


కురుపాం, జూలై 15, ప్రభాతవార్త: జూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్ట్ ఆవరణలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వం, రాజీ పథక సంఘంసర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు మేరకు కురుపాం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో మంగళవారం మధ్యవర్తిత్వం.. దేశం కోసం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు గొటారి వెంకటరావు, పారా లీగల్ వలంటీర్ అందవరపు కోటేశ్వరరావు, మండల న్యాయ సేవ సంస్థ సిబ్బంది పాలకొల్లు శ్రీనివాస్ కక్షి దారులకు మధ్యవర్తిత్వం మరియు రాజీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కక్షిదారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.






## అశోక్ గజపతిరాజుకు అభినందన వెల్లువ

పార్వతీపురం, జూలై 15, ప్రభాతవార్త : గోవా గవర్నర్‌గా నియమితులైన మాజీ కేంద్రమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పూసపాటి అశోక్ గజపతి రాజుకు మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర వేర్వేరు సందర్భాల్లో శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం ఉదయం విజయనగరంలోని అశోక్ బంగళాలో అశోక్ గజపతిరాజును కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తరాంధ్ర రాజకీయ దురంధరుడు, అజాతశత్రువు, ఎలాంటి ఆరోపణలు లేని అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియమితులవ్వడం ఉత్తరాంధ్ర ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. నిజాయితీకి నిలువుటద్దం, అభివృద్ధికి మారుపేరుగా నిలిచే అశోక్ గజపతిరాజుకి స్థాయికి తగ్గ పదవి లభించిందని ఈ పదవిలో ఆయన గొప్పగా రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వెల్లడించారు.





## దెబ్బతింటున్న రహదారులు !



మక్కువ, జూలై 15 ప్రభాతవార్త: మండలంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిందనడానికి రోడ్లు మీద ట్రాక్టర్లు ఫుల్ కేజ్ వీల్స్‌తో రహదారులను తొక్కుతూ పాడు చేసేస్తున్నారన్న దృశ్యాలు కనపడుతున్నాయి. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రహదారుల పైన దమ్ము ట్రాక్టర్లు రోడ్ల పైన తిప్పకూడదన్న నిబంధనలను పక్కనపెట్టి నిత్యం రోడ్లపైనే తిరుగుతున్నాయి. రోడ్ల పైన దమ్ము ట్రాక్టర్లు తిరుగుతుండడంతో రోడ్లు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుంది. ట్రాక్టర్ యజమానులు కేజీ వీల్స్‌కు ఐరన్ బెల్టులు ధరించి తిరగాల్సి ఉన్నప్పటికీ బెల్టులు ధరించక పోవడంతో రహదారులు గాడులు పడిపోతున్నాయి. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని రహదారి దెబ్బ తినకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

16-7P g7exHMNWJQE.qxd:16-7P g7exHMNWJQE.qxd 1/1/02 8:04 AM Page 1



# రాష్ట్రంలో 5,774 ఎంపిటిసి స్థానాలు

## లెక్క తేల్చిన అధికారులు

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంపిటిసి స్థానాల లెక్క తేలింది. మొత్తంగా 5,774 స్థానాలు ఉన్నట్టు పంచాయతీరాజ్ శాఖ ఖరారు చేసింది. ఈనెల 12తో ఎంపిటిసి స్థానాల పునర్విభజన పూర్తయింది. దీంతో స్థానాలపై స్పష్టత వచ్చింది. గత మార్చిలో 5,817 ఎంపిటిసి స్థానాలు ఉండగా... ప్రస్తుతం ఆ సంఖ్య 5,774కు తగ్గింది. కొత్తగా ఏర్పాటైన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పలు గ్రామాలు విలీనం కావడం, ఓఆర్ఆర్‌లోని గ్రామాలను సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేయడమే ఇందుకు కారణం. కొన్ని మండలాల్లో జనాభా ప్రకారం రెండు, మూడు ఎంపిటిసి స్థానాలే ఉండటంతో ప్రభుత్వం చట్ట సవరణ చేసింది. ఒక మండలంలో కనీసం ఐదు ఎంపీటీసీల స్థానాలు ఉండే విధంగా మార్పులు చేసింది. వాస్తవానికి ఒక ఎంపిటిసి స్థానానికి 3,500 జనాభా ఉండాలి. ఎంపిపి వైస్‌ఎంపీపీలకు ఇద్దరు ఎంపిటిసి కావాలి. వారిని ఎన్నుకోవడానికి, వారు వేదిక మీద కూర్చుంటే సమావేశానికి హాజరుకావడానికి కనీసం మరో ఎంపిటిసిఅయినా ఉండాలి. కానీ పలు గ్రామాల్లో ఆ పరిస్థితులు లేకపోవడంతో ప్రతి మండలంలో కనీసం ఐదుగురు ఎంపిటిసిలు ఉండే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దీంతో అనేక మండలాల్లో ఐదు ఎంపిటిసిల స్థానాలు ఏర్పడ్డాయి. రాష్ట్రంలో గతమార్చి తర్వాత కొత్తగా మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పడటంతో సమీప గ్రామాలను అందులో కలిపారు. ఓఆర్ఆర్ లోపలి గ్రామాలను సైతం సమీప మున్సిపాలిటీల్లో విలీనం చేశారు. దీంతో ఎంపిటిసిల స్థానాలు సంఖ్య తగ్గింది. గత మార్చిలో 5,817 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ప్రస్తుతం ఆ సంఖ్య 5,774కు తగ్గింది. మేడ్చల్‌మల్కాజ్గిరి జిల్లాలో 19 ఎంపిటిసి స్థానాలు ఉండగా ఆ జిల్లాను అర్బన్ జిల్లా మార్చారు. దీంతో ఆ 19 స్థానాలు కనుమ రుగైపోయాయి. ఖమ్మం, నారాయ ణపేట్, నాగర్ కర్నూలు, కొత్తగూడెం జిల్లాల్లో నాలుగు చొప్పున, ములుగు, సంగారెడ్డి జిల్లాల్లో మూడు చొప్పున, రంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాలో ఒకటి చొప్పున ఎంపిటిసి స్థానాలు పట్టణ స్థానిక సంస్థల్లో వీలి నమయ్యాయి. రాష్ట్రంలో అత్యధికంగా నెల్గొండ జిల్లాలో 352 ఎంపీటీసీ స్థానాలు ఉండగా.. అత్యల్పం గా ములుగు జిల్లాలో 84 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి.

**జిల్లాల వారీగా ఎంపిటిసిల స్థానాల వివరాలు**

మంచిర్యాలలో 166, ఆసిఫాబాద్‌లో 127, మంచిర్యాలలో 129, నిర్మల్ 157, కరీంనగర్‌లో 170, జగిత్యాలలో 216, సిరిసిల్లలో 123, పెద్దపల్లిలో 139, నిజామాబాద్‌లో 307, కామారెడ్డిలో 237, సిద్దిపేటలో 230, సంగారెడ్డిలో 273, మెదక్‌లో 190, రంగారెడ్డిలో 231, వికారాబాద్‌లో 227, మహబూబ్‌నగర్‌లో 175, నారాయణపేటలో 132, నాగర్ కర్నూల్లో 210, గద్వాల్లో 142, వనపర్తిలో 133, సూర్యాపేటలో 235, నల్గొండలో 352, భువనగిరిలో 178, వరంగల్‌లో 130, హన్మకొండలో 129, ములుగులో 84, మహబూబాద్‌లో 193, భూపాలపల్లి 109, జనగామలో 134, ఖమ్మంలో 288, కొత్తగూడెంలో 288లో ఉన్నాయి.



## సహకార రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** సహకార రంగములో నూతన ఒరవడికి శ్రీకారంచుట్టినట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. దేశంలోనే ఎక్కడాలేని విధంగా ప్రాథమిక సహకార సంఘాలను రైతు ఉత్పత్తిదారుల సంఘాలుగా మార్చడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన సదస్సులో మాట్లాడుతూ ప్రస్తుత అవసరాలకు తగ్గట్టు మరియు వ్యవసాయరంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సహకారం పరపతి సంఘాలు తమ దృక్పథం మార్చుకోవాలన్నారు. కేవలం ఒకటి లేదా రెండు సేవలకు పరిమితం కాకుండా, రైతులకు సంబంధించి అన్ని సేవల రూపకల్పనలో పాలుపంచుకొన్నట్లయితేనే ఆర్థిక పరిపుష్టి సాధించడంతో పాటు రైతులకు కూడా ప్రయోజనకారిగా ఉండగలమని పేర్కొన్నారు. ముల్కనూరు లాంటి సహకార సంస్థలు మరిన్ని రాష్ట్రంలో ఉద్భవించే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ఇప్పటికే ఉన్న ప్రాథమిక సహకార పరపతి సంఘాలను రైతు ఉత్పత్తి సంఘలుగా మార్చి, వారికి మరింత ఆర్థికతోడ్పాటు అందించే ఆలోచన చేశామని తెలిపారు. రాష్ట్రంలో 311 సహకార పరపతి సంఘాలను రైతు ఉత్పత్తిదారుల సంఘాలు లుగా ఎన్నిక చేయడం జరిగిందన్నారు. వీటికి ఒక్కొకదానికి 15 లక్షల ఈక్విటీ గ్రాంటు మరియు 18 లక్షల మేనేజ్ మెంట్ ఖర్చు (మొత్తం 33 లక్షలు ) 167.93 కోట్లు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. ఇందులో మొదటి విడతాగా 9 కోట్లు 85 లక్షల 40 వేల రూపాయలు (ప్రతి శితిదీళీ కు 3,16,849 రూ ) విడుదల చేశామని వివరించారు.

## గత ప్రభుత్వ తప్పిదాలు కాంగ్రెస్‌కు ఆపాదించొద్దు: ఎంపి చామల

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం చేసిన పదేళ్ల తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దుతు దీనంతటికి మా ప్రభుత్వవైఫల్యంగా బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులు రాంచందర్‌రావు ఆపాదించొద్దని ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హితవు చెప్పారు. గాంధీభవన్‌లో ఎంపి చామల కిరణ్ మాట్లాడుతూ బిజెపి లో పాత కళాకారులు పోయి కొత్త కళాకారుడు వచ్చాడని ఎకసెక్కాలు చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మాటల్లో సబ్జెక్ట్ లేదు. రాంచందర్ రావుకు మతి మరుపు ఉన్నట్లు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు రేషన్ కార్డు లలో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఫోటో ఎందుకు పెట్టలేదని నిల దీశారు. త్రిపుల్‌ఆర్, మెట్రో ఫేజ్-2 త్వరగా నిధులు ఇచ్చి పూర్తి చేయడానికి సహకరిస్తే వాటి దగ్గర మోడీ ఫోటో లు పెడతామని తెలిపారు. బ్రిటీష్ హయాంలోనే కొందరు మైనారిటీ ముస్లిం లను బిసి లలో చేర్చారని ఆయన గుర్తుచేశారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో కూడా మైనారిటీ ముస్లింలు బిసిలలోనే ఉన్నారు. రాంచందర్‌రావు విషయపరిజ్ఞానం పెంచుకుంటే మంచిదని కోరారు. గత పదేళ్లలో ఏ రోజైనా తుంగతుర్తి అభివృద్ధి గురించి జగదీష్‌రెడ్డి మాట్లాడలేదని అన్నారు. గంజి లేని జగదీష్‌రెడ్డి బెంజ్ కారులో ఎలా తిరుగుతున్నాడని ప్రశ్నించారు.

## సిఎం ప్రజావాణికి అందిన దరఖాస్తులు 353

**హైదరాబాద్ (బేగంపేట), జూలై 15, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 353 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 60దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 63 దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 22 దరఖాస్తులు, పౌర సరఫరాల శాఖకు సంబంధించి 07దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం 57దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 144 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. సిఎం ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా. జి. చిన్నారెడ్డి స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.

## 23న విద్యాసంస్థల బంద్

### ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజు దోపిడీని అరికట్టాలి

### వామపక్ష విద్యార్థి సంఘాలు

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 23న విద్యా సంస్థల బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ విద్యా సంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేటు విద్యా సంస్థల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ విద్యా సంస్థల బంద్‌ను నిర్వహిస్తున్నట్టు విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం విడుదల చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని, విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు. బంద్ పోస్టర్‌ని హిమాయత్ నగర్‌లోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఆవిష్కరించారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఎలక్ట్రిక్ బస్సులు ఆర్‌టిసికి ఇవ్వాలి

### టిజిఎస్ ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఎలక్ట్రిక్ బస్సులు ఆర్‌టిసికి ఇవ్వాలని టిజిఎస్ ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేసింది. వాతావరణ కాలుష్యంతో పర్యావరణం దెబ్బ తినకుండా ఉండాలంటే డీజిల్, పెట్రోల్ వాహనాలకు బదులుగా ఎలక్ట్రిక్ బస్సుల తయారీని కేంద్ర ప్రభుత్వం సమర్థించటాన్ని ఆర్‌టిసి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు ఎస్ బాబు, ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న తప్పు పట్టారు. కేవలం ఆర్‌టిసి బస్సుల వల్లనే పర్యావరణం దెబ్బతినడం లేదని, టూ వీలర్ దగ్గర నుండి.. సుమారు 60 లక్షల వాహనాలు తెలంగాణ ప్రాంతంలో ఆపరేట్ అవుతున్న సందర్భంలో పర్యావరణం దెబ్బ తినడం లేదా అని ప్రశ్నించారు. ఆర్‌టిసి బస్సుల వల్ల కాలుష్యం కేవలం 0.09 శాతం మాత్రమేనని, మిగిలిన కాలుష్యమంతా ఇతర వాహనాలతోనే వస్తోందన్నారు. కాలుష్యం పేరుతో కార్పొరేట్ శక్తులకు సబ్సిడీ ఇచ్చి, బస్సులను తయారు చేయడం కార్పొరేట్ రంగాన్ని బలోపేతం చేసి, ఆర్‌టిసిని నిర్వీర్యం చేయడమేనన్నారు. కార్పొరేట్ శక్తుల చేతుల్లో ఉన్న బస్ బాడీ బిల్డింగ్ యూనిట్లకు సబ్సిడీ ఇచ్చి వారిని బాగు చేసే బదులు.. అదే సబ్సిడీలు ఆర్‌టిసికిచ్చి వారి బాడీ బిల్డింగ్ యూనిట్లలో ఎలక్ట్రిక్ బస్సుల తయారయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే 600 ఎలక్ట్రిక్ బస్సులు తెలంగాణ ఆర్‌టిసిలో అద్దెబస్సులుగా రావడం వలన కొన్ని డిపోలు, గ్యారేజీలు ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడం జరిగిందని.. దానివలన ఆ డిపోల నుండి వందలాది మంది సిబ్బంది బలవంతంగా బయటికి గెంటివేయబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.

## తెలంగాణ కాంగ్రెస్ బిసి నేతలకు బెంగళూరులో ఘనస్వాగతం

### ఎఐసిసి ఒబిసి సలహా మండలి సమావేశంలో కీలకనిర్ణయాలు

**హైదరాబాద్, జూలై 15,ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ బిసినేతలకు బెంగళూరులో ఘనస్వాగతం లభించింది. కర్ణాటక సిఎం సిద్ధరామయ్య ఆధ్వర్యంలో మంగళవారం బెంగళూరు లో ఎఐసిసి ఒబిసి నేషనల్ అడ్వైజరీ మండలి సమావేశంలో పాల్గొన్నారు. ఎఐసిసి ఒబిసి సలహా మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోవడానికి టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్,సురేఖ, వాకాటి శ్రీహరిలు కులగణన సర్వే చేసిన విధానం వివరించారు. రాజకీయంగా విద్యా,ఉపాధి విషయంలో కూడా 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తీర్మాణం చేశామని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చడానికి కేంద్రంకు పంపామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. బెంగళూరు వెళ్లిన ఎఐసిసి ఒబిసి సెల్ జాతీయ అధ్యక్షుడు అనిల్ కుమార్ జైహింద్, సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంత రావు, బీకే.హరిప్రసాద్, మాజీ ఎమ్మెల్యే పూర్ణిమ యాదవ్ మరియు ఇతర నేతలు ఉన్నారు.

## 12 శాతమున్న ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లా?



**తెలంగాణలో కాంగ్రెస్ కుట్రలు ప్రజలకు వివరిస్తా**

**బిసి జాబితా నుంచి ముస్లింలను తీసేస్తేనే మద్దతు**

**బిసిలకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమిస్తాం**

**కేంద్రమంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్లు**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** బిసిల రిజర్వేషన్ల అమలుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల అమలు వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని మండి పడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు పేరుతో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం దుర్మార్గమన్నారు. ముస్లింలను బీసీ రిజర్వేషన్ల జాబితా నుండి తొలగించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. తక్షణమే బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించి 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బీసీలకే దక్కేలా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేస్తామంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం 12 శాతమున్న ముస్లింలకు మాత్రం వందకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమవడం దుర్మార్గమన్నారు. బనకచర్ల విషయంలో కేంద్రం రెండు రాష్ట్రాల సీఎంలతో సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ వాదనను బలంగా విన్పించాలని కోరారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన బండి సంజయ్ విలేకరులతో మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజ కవర్గంలో ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే టెన్త్ విద్యార్థులందరికీ సైకిళ్లను అందజేస్తున్నామని 20 వేలకుపైగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టు అంశంపై కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల ముఖ్య మంత్రులతో సమావేశం కాబోతుందన ఈ నేపథ్యంలో తెలంగాణ వాదనను బలంగా విన్పించాలని అయన కోరారు. కేంద్రానికి అన్ని రాష్ట్రాలూ సమానమేనని ఏ రాష్ట్రానికి అన్యాయం చేయదని స్పష్టం చేశారు. రాష్ట్ర వాదనను సీఎంల మీటింగ్ లో రేవంత్ రెడ్డి గట్టిగా విన్పించాలన్నారు. బీసీ రిజర్వేషన్ల అమలు వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ప్రభుత్వం వాస్తవాలను కప్పి పుచ్చే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అదనంగా ఇస్తున్న రిజర్వేషన్లు 5 శాతమేనని దీనివల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అట్లాగే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలవుతున్నాయని అందులో ముస్లింలు లబ్ది పొందుతుండగా రాష్ట్రంలో 12 శాతం మంది ముస్లింలు ఉంటే... కాంగ్రెస్ 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా ముస్లింలకు ఇకపై వందకు వంద శాతం రిజర్వేషన్లు పొందబోతున్నారని తెలిపారు. బీసీలకు మాత్రం తీవ్రమైన అన్యాయం జరుగుతుందని మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం అయినా ఆర్డినెన్స్ తీసుకు వస్తామని చెప్పడం దుర్మార్గమని ఆరోపించారు. తక్షణమే బీసీ రిజర్వేషన్ల జాబితా నుండి ముస్లింలను తొలగించాలని కేంద్ర సహాయ మంత్రి సంజయ్ డిమాండ్ చేశారు. 42కు 42 శాతం రిజరే షన్లను బీసీలకు అమలు చేస్తానంటే కేంద్రాన్ని ఒప్పించి ఆమోదం తెలిపే బాధ్యతను మేం తీసుకుంటామని లేనిపక్షంలో ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కాంగ్రెస్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ముస్లింలను బీసీ జాబితా నుండి తొలగించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంఎల్సీ అంజిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలకు రాజ్యాధికారం అప్పగించడమే కాంగ్రెస్ లక్ష్యం

### బిసి ధూంధాం పోస్టర్ ఆవిష్కరణలో పిసిసి మహేష్‌కుమార్, మంత్రి వివేక్

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** అణగారినవర్గాలకు రాజ్యాధికారం అప్పగించడమే కాంగ్రెస్ లక్ష్యమని రాజకీయ,ఆర్థిక సమానత్వంతో దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్, మంత్రి వివేక్ అన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం"42శాతం రిజర్వేషన్ కోసం ధూంధాం"పోస్టర్ ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం వెంటనే తెలంగాణ బిసి రిజర్వేషన్ బిల్లును భారత రాజ్యంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని ఆయన కోరారు. స్థానిక సంస్థలలో 42శాతం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ కల్పించేలా ఈనెల 18న ఉస్మానియాలో చేపట్టిన ధూంధాం విజయవంతం చేయాలని ఆయన కోరారు. 42 శాతం వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల కోసం ధూంధాంను బిసిల హక్కుల సాధనలో భాగంగా, ఆల్ ఇండియా ఒబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే కార్యక్రమం విజయవంతమైతే కేంద్రంలో కూడా చలనం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర మంత్రి వివేక్ వెంకట్ స్వామి విద్యార్థుల ఉద్యమానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి నాయకులు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళల ఆనందమే తెలంగాణ సౌభాగ్యం

### రూ. 20.56 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కు అందించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** ఆడబిడ్డల ఆనందమే తెలంగాణ సౌభాగ్యమని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో తెలంగాణ మహిళలు గణనీయమైన విజయాలను సాధిస్తు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా మహిళా సమాఖ్య నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో ముఖ్య అతిథిగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా మహిళా సమాఖ్యకు రూ. 20.56 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును అందచేశారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళా స్వయం సహాయక బృందాల మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కామారెడ్డి కలెక్టరేట్లో మహిళా సంఘాలు నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ ద్వారా ప్రతి నెల రూ. లక్ష ఆదాయాన్ని మహిళా సంఘాలు పొందుతూ ఇందిరా మహిళా శక్తి విజయానికి చక్కటి ఉదహరణగా నిలుస్తున్నారన్నారు. ఒకప్పుడు మహిళలకు బ్యాంకులు అప్పు ఇవ్వాలంటేనే బయపడే పరిస్థితి ఉండేదనీ,కానీ ఇప్పుడు అవే బ్యాంకుల ద్వారా ఏడాదికి కనీసం రూ. 25 వేల కోట్లకు తగ్గకుండా రుణాలు సమకూర్చుతున్నాయన్నారు. త్వరలో కామా రెడ్డిలో పసుపు ఆదారిత పరిశ్రమను మహిళా సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పుతామన్నారు. మహిళలు స్వతంత్రంగా ఎదగాలి..కోటీశ్వరులుగా నిలవాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

### ఎస్‌టిఎఫ్, డిటిఎఫ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాల ఆధ్వర్యంలో

## కల్లు కాంపౌండ్‌లపై ముప్పేట దాడులు

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** కల్లు కాంపౌండులపై ప్రత్యేకంగా దాడులు నిర్వహించాలని ఎన్‌ఫోర్స్‌మెంట్‌డెరెక్టర్ షానవాజ్ ఖాసీం ఇచ్చిన అదేశాల మేరకు దాడులను ముమ్మరం చేశారు. హెచ్‌డిఎఫ్, ఏ టీం లీడర్ అంజిరెడ్డి టీమ్‌లు నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 32 లీటర్ల కల్లును అక్రమంగా రవాణ చేస్తూ ఉండగా స్వాధీనం చ్కేసకున్నారు. ఒక్క బైక్‌ను సీజ్ చేసి,శాంపిల్ తీసుకున్నారు. కాంబ్లే గిరిధరిపై కేసు నమోదు చేశారు. ఎస్‌టిఎఫ్ సిసిఐ వెంకటేశ్వర్ల అధ్వర్యంలో గోల్కొండ, శంషాబాద్ బండ్లగూడ ప్రాంతాల్లో కల్లు కాంపౌండ్‌లలో తనిఖీలు నిర్వహించి కల్లు శాంపిల్లను సేకరించారు. సిఐ నాగరాజు ఆధ్వర్యంలో మైలార్‌దేవరపల్లి హైదర్‌గూడ, ముద్దోవ్వాల, జంగంపేట్, ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. అన్ని కల్లు దుకాణాల్లో శాంపిల్లను సేకరించారు. ఎస్‌టిఎఫ్‌బి టీం గద్వాల, రాయన్‌పేట, ఏదుర్తి నుంచి మసాయిపేట ప్రాంతాల్లో సిఐ బిక్షారెడ్డి,సిఐ బిక్షారెడ్డి,ఎస్ఐ బాలరాజులతోపాటు సిబ్బంది కలిసి 6 చోట్ల దాడులు నిర్వహించారు. ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఎలాంటి అనుమతులు, లైసెన్స్‌లు లేకుండా కల్లు దుకాణాలను నిర్వహిస్తుండంతో ఈ కల్లు కంపౌండ్‌లోని ఉన్న కల్లును నేలపాలు చేశారు. మరో 595 లీటర్ల కల్లును స్వాధీనం చేసుకుని అవసరమైన శాంపిల్స్‌ను తీసుకున్నారు. మల్లయ్య, నరేందర్ కృష్ణ, వెంకటేష్ పద్మమ్మలపై కేసు నమోదుచేసి వారిని గద్వాల ఎక్సైజ్ స్టేషన్ అప్పగించారు. నాగర్ కర్నూల్ ఎక్సైజ్ ఎక్సైజ్‌స్టేషన్ సిబ్బందితో కలిసి 350 లీటర్ల అనుమతి లేని కల్లును స్వాధీనం చేసుకుంటున్నారు. మంగూనూర్, బిజినేపల్లి ప్రాంతాల్లో ద్కాడలు నిర్వహించారు. నాగర్ కర్నూల్ డిటిఎఫ్ సిఐ సిబ్బంది కలిసి ఒక వాహనంలో అనుమతులు లేకుండా తరలిస్తున్న 31.2 లీటర్ల కల్లును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై బిజెపి దృష్టి

### మెజారిటీ స్థానాలు గెలవాలంటూ దిశానిర్దేశం

### రాష్ట్ర నేతలతో సునీల్‌బన్సాల్ సమావేశం

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** బిజెపి అధినాయకత్వం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టిసారించింది. మెజారిటీ స్థానాలు గెలపొందాలంటూ నేతలకు జాతీయ నేతలు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో బిజెపి రాష్ట్ర శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డితో జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ అభయ్ పాటిల్‌తో భేటీ అయ్యారు ఈ సమావేశంలో ముఖ్యంగా రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ సన్నాహాలపై ప్రధానంగా చర్చించారు. పార్టీలో కొత్త, పాత వివాదంపై కూడా డిస్కస్ చేసినట్లుగా సమాచారం. రాష్ట్ర కమిటీలో తమ వారికి కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఈటల, మహేశ్వర్ రెడ్డి కోరినట్లుగా సమాచారం. ఇక స్థానిక ఎన్నికల బాధ్యతలను పూర్తిగా ఈటల రాజేందరు అప్పగించే అవకాశం ఉన్నట్లుగా తెలిసింది. ఇవాళ మధ్యాహ్నం స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ నిర్వహించి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై సునీల్ బన్సల్ నాయకులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌తో పాటు జోనల్ స్థాయి వర్క్‌షాప్‌లు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సునిల్ బన్సల్ భేటీ కొనసాగుతున్న నేపథ్యంలో కంటోన్మెంట్ బోర్డు సమావేశం ఉండటంతో ఎంపి ఈటల మధ్యలోనే వెళ్లిపోయారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని, మెజార్టీ స్థానలు కైవసం చేసుకుని మరోసారి ఎన్నికలలో సత్తా చాటాలని, నేతలందరూ కలిసికట్టుగా పనిచేయాలంటూ దిశానిర్ధేశనం చేశారు.

## మంత్రి జూపల్లితో నిథమ్ డైరెక్టర్ భేటీ

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథమ్) డైరెక్టర్‌గా నియమితులైన ప్రొఫెసర్ వెంకటరమణ.. పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరమణకు మంత్రి జూపల్లి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## సాహితీ, సాంస్కృతిక రంగాల్లో యువతను ప్రోత్సహించాలి

### మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

### వైభవంగా తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిష్టాత్మక ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం

**హైదరాబాద్ (నాంపల్లి), జూలై 15, ప్రభాతవార్త :** తెలుగు భాషా, సంస్కృతి పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటు చేసిన తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయేటా ప్రతిభావంతులకు, మేధావులకు, వివిధరంగాల్లో నిష్ణాతులకు పురస్కారాలు ఇవ్వడమే కాకుండా సాహిత్య సాంస్కృతిక రంగాల్లో అభిరుచి, ఆసక్తిగత యువతను గుర్తించి వారిలోని సృజనాత్మకశక్తిని పెంపొందించి ప్రోత్సహించే కీలక బాధ్యతను విశ్వవిద్యాలయం పోషించాలని, ఆ దిశగా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచించారు. విశ్వవిద్యాలయ నాంపల్లి ప్రాంగణంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో మంగళవారం సాయంత్రం విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యా నందరావు సభాధ్యక్షతన జరిగిన 2023 ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుత్తా సుఖేందర్‌రెడ్డి విశిష్ట అతిథులుగా సింగరేణి కాలరీస్ సీఎండి ఎం.బలరామ్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, విస్తరణ సేవావిభాగం అదనపు సంచాలకుడు రింగు రామమూర్తితో కలిసి వివిధరంగాల్లో విశేష సేవలందించిన 12మంది ప్రముఖులు ఎలనాగ (కవిత్వం), డా. ప్రభల జానకి (విమర్శ), ఆచార్య ఆర్. లక్ష్మీరెడ్డి (చిత్రలేఖనం), ఎ. సంపత్‌రెడ్డి (శిల్పం), పేరిణి రమేష్ లాల్ (నృత్యం), బి. హరిప్రియ (సంగీతం), కాసుల ప్రతాపరెడ్డి (పత్రికా రంగం), గుమ్మడి గోపాలకృష్ణ (నాటకరంగం), కడకంచి పాపయ్య (జానపద రంగం), ధూళిపాళ మహదేవమణి (అవధానం), ఆచార్య కె. మలయవాసిని (ఉత్తమ రచయిత్రి), డా. శాంతినారాయణ (నవల/కథ)లను ఘనంగా సత్కరించి ప్రతిభా పురస్కారంతోపాటు 20,116 రూపాయల నగదు, శాలువ, అభినందనపత్రాన్ని అందజేసి వారి సేవలను ప్రశంసించి శుభాభినందనలు తెలిపి ప్రసంగించారు. మన మాతృభాష తెలుగును కాపాడుకునే బాధ్యతను ప్రతీఒక్కరూ విధిగా తీసుకోవాలని, అన్యభాషలను ద్వేషించకుండా గౌరవించాలని కోరారు. కళలు, సాహిత్యం ద్వారా సమాజాన్ని మేల్కొలిపి చైతన్యవంతుల్ని చేస్తున్న ప్రతిభామూర్తులను తగురీతిన పురస్కారాలతో సన్మానించడం హర్షణీయమని ఎం.బలరామ్ అన్నారు. అధ్యక్షోపన్యాసంలో ఆచార్య నిత్యానందరావు పురస్కార గ్రహీతలను సభకు పరిచయంచేస్తూ వారిలోని అసాధారణ ప్రతిభాపాటవాలను వివరించారు. ముందుగా కోట్ల హనుమంతరావు స్వాగతోపన్యాసంలో వివిధ రంగాలలో తెలుగు విశ్వవిద్యాలయం చేస్తున్న కృషిని సవివరపరిచారు. చివరిగా పురస్కార గ్రహీతలు తమ స్పందనలో విశ్వవిద్యాలయానికి కృతజ్ఞతలు తెలిపారు. రింగు రామమూర్తి కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించారు.



ప్రతిభా పురస్కార గ్రహీతలతో సుఖేందర్‌రెడ్డి, నిత్యానందరావు, బలరామ్, హనుమంతరావు, రామమూర్తి తదితరులు

## వర్షాలు పడొద్దని శాపనార్థాలతో కెటిఆర్ రాక్షసానందం

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**హైదరాబాద్, జూలై 15,ప్రభాతవార్త:** నైరుతి రుతుపవన సీజన్ పూర్తి గా ప్రారంభం కాకుండానే కెటిఆర్ శాపనార్థాలు ప్రారంభమైనాయనీ, వర్షాలు పడొద్దని కోరుకుంటూ ఆయన రాక్షసానందం పొందతున్నారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మంగళవారం సిఎల్‌పి సమావేశంలో మాట్లాడుతూ వానకాలం విత్తనాలు ఇంకా విత్తనేలేదురైతులకు నీళ్ల ఇవ్వడం లేదని కెటిఆర్ గగ్గోలు పెడుతున్నాడని అన్నారు. ఎవరైనా మంచి వర్షాలు పడాలని రైతులు బాగుండాలని కోరుకుంటారు కానీ కెటిఆర్ రైతులు పచ్చగా ఉంటే ఓర్వలేకపోతున్నారని దుయ్యబట్టారు. ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోయి పంటలు ఎండిపోతున్నాయని పిచ్చి వాగుడు వాగుతున్నాడని సత్యం విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఒక్క ఎకరం ఎండిపోయిందా? కేటీఆర్ నిరూపించాలి అని ఆయన అన్నారు. రైతులకు 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ ను ఇస్తున్నామని తెలిపారు. ఏ సబ్ స్టేషన్ దగ్గర చిన్న నిరసన లేదని అన్నారు. విద్యుత్ డిమాండ్ 16 వేల మెగావాట్లు దాటినా రెప్పపాటు కూడా కరెంటు పోకుండా చూశామని అన్నారు. రైతుల కోసం వేల కోట్లు వెచ్చించి ఉచిత విద్యుత్ ఇస్తున్నామని మేడిపల్లిసత్యం తెలిపారు. ఎక్కడైనా ఒకటి రెండు ట్రాన్స్ ఫార్మర్లు పని చేయకపోతే వాటిని చూపించాలిన అన్నారు. కెటిఆర్ ఇంట్లో కూర్చుని ట్వీట్లు చేస్తున్నాడు, పొలాల వెంట వెళ్లి చూడు ఏం జరుగుతుందో చూడాలని అన్నారు.

# ఫోన్ కేస్‌తోనూ ముప్పే !



అవసరం, వ్యాపకం.. అమ్మాయిలకు ఫోన్ ఇంతకే పరిమితం కావడం లేదు. అది వాళ్లకో ఫ్యాషన్ స్టేట్‌మెంట్ కూడా. అందుకే క్యూట్ బొమ్మలు, చెయిన్లు, స్టోన్లంటూ భిన్న ఫోన్‌కేస్‌లతో అలంకరించేస్తుంటారు. అయితే అది అందానికి చేటవుతోందని గుర్తించారా మరి?

ఒక్కసారి ఊహించుకోండి... ఉదయం లేచి ఫోన్ చేతిలోకి తీసుకున్న దగ్గర్నుంచి... దాన్ని ఎక్కడెక్కడ పెడతాం! మంచం, డెస్క్‌టాప్, టీపాయ్, మనం ఎక్కడుంటే దాన్ని అందుబాటులో పెట్టాల్సిందే. వీటిల్లో తెర కాస్త మేలు దానిమీద దుమ్ము కనిపించినా, జిడ్డుగా తోచిన శుభ్రం వేసేస్తాం. కానీ వెనకా శుభ్రం చేయాలన్న ఆలోచనే రాదు.

దీంతో అది కాస్త సూక్ష్మజీవులకు ఆవాసంగా మారుతుంది. వాటిని తాకి ఆ చేతులతో ముఖాన్ని తాకితే అవి కాస్త మన చర్మంలోకి చేరతాయి. దీనితో యూక్నే, నైట్‌వాడ్స్, బ్లాక్‌హెడ్స్ వంటి సమస్యలన్నీ. పైగా అన్నీ తయారయ్యేది సింథటిక్ పదార్థాలు, ప్లాస్టిక్‌తోనే, అంటే తయారీలో రసాయనాలు వాడాల్సిందే. ఈ అలర్జీలు, కాంటాక్ట్ డెర్మటైటిస్‌లకు కారణం. అంతేనా, కొన్నిసార్లు ఏదో పనిచేసుకుంటూ భుజానికి ముఖానికీ మధ్య ఫోన్ బంధించి ఉంచుతాం. లేదా మాట్లాడేటప్పుడు అనుకోకుండా చెవికి, చెంపకీ ఫోన్ అదిమి పెడతాం ఈ రాపిడి అక్కడి హెయిర్ ఫాలికల్స్ మీద ప్రభావం చూపడమే కాదు, యాక్నేకీ కారణమవుతుంది. కాబట్టి, ఈ సమస్యలు తప్పాలంటే ఫోన్‌తోపాటు దాని కేసుని తరచుగా శుభ్రం చేయాలి. అలాగే ఇప్పుడు ఆంటీబ్యాక్టీరియల్ మెటీరియల్‌తో తయారవుతోంది. వాటిని తెచ్చుకుంటే సరిగ్గా ఎప్పుడూ హెడ్‌ఫోన్‌లు, ఇయర్ పాడ్స్ నిడివి వాడినా యాక్నే, అలర్జీల నుండి దూరంగా ఉండొచ్చు. వీటితోపాటు స్కిన్ కేర్ హైజీన్... అంటే బయటికి వెళ్లొచ్చాక ముఖం శుభ్రం చేసుకోవడం, మేకప్ తొలగించుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకుంటే తిప్పలే ఉండవు. □

# మహిళలకు పథకాలపై అవగాహన కల్పిస్తూ..




**రైతులు, గిరిజనులు, మహిళలనే కాకుండా పల్లెల్లో అందరి కోసం అన్నీ తానై పనిచేస్తున్నారు లచ్చిపతిని శాంతి. దీని కోసం 'దీక్షా' స్వచ్ఛంద సంస్థను స్థాపించి వేల కుటుంబాల్లో మార్పు తెచ్చారు. అధికారులు సైతం ఈమె కృషికి అభినందనలు తెలుపుతున్నారు. ఆ ప్రయాణం గురించి తెలుసుకుందాం..**

అమ్మవాళ్లది రాజమహేంద్రవరం సమీపంలోని నీలధరాపుపేట. పెళ్లి తర్వాత విజయనగరం జిల్లా బాడంగి మండలం, వీరసాగరం వచ్చాక ఇక్కడి రైతులు, మహిళలు పడుతున్న ఇబ్బందుల్ని గమనించా. వీళ్లకోసం ఏదైనా చేయాలనుకున్నా. అప్పట్లో మా గ్రామ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు లేక, బ్యాంకు రుణాలు అందేవి కాదు. అధికారుల సాయంతో పాసు పుస్తకాలు చేయించా. మహిళల కోసం 'అక్షర విజయం' కార్యక్రమాన్ని నిర్వహించా. నేనూ దూరవిద్యలో పిజి పూర్తి చేశా.

**నాబార్డ్ మెచ్చింది..**

గ్రామం కోసం కలసికట్టుగా పనిచేయాలని 1999 'దీక్షా మహిళా సంక్షేమ సంఘం' స్థాపించా. మొదట రోడ్లు, వీధులు, చెరువుల్ని బాగు చేసుకున్నాం. తర్వాత 'మన సంరక్షణ సమితి'లో భాగమై ప్రస్తుత పార్వతీపురం మన్యం జిల్లాలోని ఐదు గిరిజన గ్రామాల్లో చెట్ల సంరక్షణ, పోడు వ్యవసాయం, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన.. వంటివి చేపట్టాం. 2005లో గ్రామాల్లోని రైతులకు ప్రకృతి వ్యవసాయంపైన అవగాహన కల్పించా. మా గురించి తెలుసుకున్న నాబార్డ్.. రైతు క్లబ్‌లు పెట్టమంటూ 2012లో సూచించింది. మొత్తం 45 గ్రామాల్లో క్లబ్‌లు ఏర్పాటుచేశాం. వీటిద్వారా రైతులు తమ సమస్యల్ని చర్చించి అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించు కుంటారు. మా ప్రాంతంలో రైతుల నుంచి దళారులు తక్కువ ధరకు వ్యవసాయ ఉత్పత్తుల్ని కొనడమే కాకుండా, ఆ డబ్బు సమయానికి ఇచ్చేవారు కాదు. పరిష్కారంగా 'రైతుల జట్టు' ఉత్పత్తిదారుల కంపెనీని నాబార్డ్ సహకారంతో ఏర్పాటుచేసుకున్నాం. దీన్లో 10 గ్రామాలకు చెందిన రైతులు సభ్యులు 2017 నుంచి బెల్లం ప్రాసెస్ చేసి, మార్కెటింగ్ చేస్తున్నాం. అనకాపల్లి పరిశోధన కేంద్రం నుంచి బెల్లం పొడి, క్యూబ్స్, చాక్లెట్లు.. తయారీపైన శిక్షణ తీసుకున్నాం. రాగి లడ్డూలు, పల్లీ ఉండలు, సున్నుండలు తయారుచేస్తున్నాం. బెల్లం ప్రాసెసింగ్ పరిశ్రమ కోసం ఎంపి ఫుడ్ ప్రాసెసింగ్‌లో దరఖాస్తు చేయగా.. డిసిసిబి, యాప్ ద్వారా రూ.5 కోట్ల రుణం వచ్చింది. ఈ యూనిట్ అందుబాటులోకి వస్తే బెల్లంతో మరిన్ని ఉత్పత్తులు తెస్తాం. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం. అనుబంధ సంస్థలైన ఎఆర్ఎస్, కెవికెల ద్వారా పంట రైతులకు యాజమాన్య పద్ధతుల్లో శిక్షణ ఇచ్చి జీడి, పసుపు, తృణధాన్యాల్ని ప్రాసెసింగ్ చేయిస్తున్నాం.

**పథకాలపై అవగాహన...**

'దీక్షా' నిర్వహణలో రైతుల జట్టు, అక్షయ ధరణి, రైతు నేస్తం ఎఫ్‌పిసిలు ఉన్నాయి. మొత్తం 3500 మంది రైతులు వీటిలో అంకితభావంతో పనిచేస్తున్నారు. విశాఖకు చెందిన వై.లక్ష్మి, రైతుల జట్టుకు సిఇఒ, 'అక్షయ సిఇఒ లక్ష్మి.. మొదట్నుంచీ నాతో కలిసి ప్రయాణిస్తున్నారు. ఈ ఎఫ్‌పిసిలకు వ్యవసాయశాఖ, ఉద్యాన శాఖల నుంచి నిరంతర సహకారం, ప్రోత్సాహం అందుతున్నాయి. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నందుకు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పురస్కారం అందించడంతోపాటు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ (ఆర్ఇఎసి) సభ్యురాలిగా, ఆర్ఎఆర్ఎస్ గుంటూరు సలహాదారుగా నియమించింది. 750 మంది మహిళలకు టైలరింగ్‌లో, వివిధ వ్యవసాయ ఉత్పత్తులపై విలువ ఆధారిత ఉత్పత్తుల్ని తయారుచేసుకునేలా నాబార్డ్ సహకారంతో శిక్షణ ఇచ్చాం. వీరందరికీ డిసిసిబి ద్వారా రుణాలనూ అందించాం. మేం పనిచేసే ప్రతిచోటా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందేలా అవగాహన కల్పిస్తున్నాం. గిరిజన గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ వాలంటీర్లకు 'గూంజ్' స్వచ్ఛంద సంస్థ సహకారంతో గృహోపకరణాల కిట్లు అందిస్తున్నాం. ఉచిత నేత్ర శిబిరాలు నిర్వహించి ఇప్పటివరకూ 30 వేల క్యాటరాక్ట్ ఆపరేషన్లు చేయించాం. 'లీఫార్మసీ-విశాఖపట్నం సంస్థ ద్వారా రక్తహీనత ఉన్న 1500 మంది గిరిజన గర్భిణులకు ప్రతి నెలా పౌష్టికాహారం అందిస్తున్నాం. □

# శాకాహారుల మెనూలో..



**శరీరంలో జీవక్రియలు సక్రమంగా జరగాలన్నా, కండరాలు బలోపేతం కావాలన్నా ప్రొటీన్లు ఎంతో అవసరం. ప్రత్యేకించి ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరి సలపని పనులతో నిత్య బిజీగా ఉండే మహిళలు అలుపు లేకుండా ఉత్సాహంగా ఉండాలంటే ప్రొటీన్లు** అధికంగా ఉండే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. అయితే ఇవి ఎక్కువగా లభించే మాంసాహారం, కోడిగుడ్లను పక్కన పెట్టి శాకాహారానికే ప్రాధాన్యమిస్తుంటారు కొందరు. ఇలాంటి వారు ప్రొటీన్లు పొందాలంటే ఈ పదార్థాల్ని మెనూలో చేర్చుకోవాలంటూన్నారు నిపుణులు.

**పప్పుధాన్యాలు....** కందులు, పెసలు, మినుములు మొదలైన వాటిలో ఉండే పోషకాలతో ఎన్నో ఆరోగ్య



ప్రయోజనాలు ఉన్నాయి. పప్పుధాన్యాల్లో ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. వీటిలోని పీచు పదార్థాలు కూడా శరీర బరువును క్రమబద్ధీకరిస్తాయి. అదేవిధంగా వీటిలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ డయాబెటిస్ లాంటి దీర్ఘ కాలిక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి.

**చిక్కుల్లు...** కిడ్నీ బీన్స్ (రాజ్మా), బ్లాక్ బీన్స్.. వంటి చిక్కుడు జాతికి చెందిన పదార్థాల్లో ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకుంటే



ప్రొటీన్లతో పాటు బి-విటమిన్, ఫైబర్ శరీరానికి పుష్కలంగా అందుతాయి. అలాగే వీటిలోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు.. గుండె జబ్బులు, క్యాన్సర్ లాంటి వ్యాధుల నుంచి రక్షణనిస్తాయి.

**నట్స్...** ప్రొటీన్లతో నిండి ఉండే బాదం పప్పు, పిస్తా, అక్రోట్ వంటి గింజలను ప్రతిరోజూ తీసుకుంటే గుండెకు ఎంతో మేలు కలుగుతుంది. వీటితో పాటు కొన్ని రకాల విటమిన్లు ఫైబర్ శరీరానికి అందుతాయి. అయితే నట్స్‌లో క్యాలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి. కాబట్టి మితంగా తీసుకోవడం మంచిదని



ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**.పచ్చి బఠాణీలు..**ఒక కప్పు పచ్చి బఠానీల్లో 8 గ్రాముల వరకు ప్రొటీన్ ఉంటుంది. వీటిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు శరీరం లోని చెడు కొలెస్ట్రాల్ స్థాయుల్ని తగ్గిస్తాయి. తద్వారా క్యాన్సర్, డయాబెటిస్ లాంటి దీర్ఘకాలిక వ్యాధుల నుంచి దూరంగా ఉండచ్చు. ఇక వీటిలో 'ఎ'. 'కె', 'సి'.. విటమిన్లు, ఫైబర్ వంటి పోష కాలు కూడా సమృద్ధిగా లభిస్తాయి.

**సోయా బీన్స్...** సోయా బీన్స్‌లో మాంసాహారానికి సరిసమానమైన స్థాయిలో ప్రొటీన్లు ఉంటాయి. ఇందు లోని బి, డి, ఇ- విటమిన్లు, క్యాల్షియం, ఐరన్, జింక్, అన్‌శ్యాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించి.. రక్తపోటును నివారి స్తాయి. సోయాలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలు మహిళల్లో మెనోపాజ్ దుష్ప్రభావాల్ని తగ్గించడంతో పాటు రొమ్ము క్యాన్సర్ నుంచి కూడా రక్షణ కల్పిస్తాయి. □

## చెలి చిట్కా

- సూప్‌ను స్టవ్‌మీద నుండి దించి రెండుచెంచాల పాలమీగడ కలపండి రుచిగా ఉండటమే కాక చిక్కదనం వస్తుంది.
- బ్రష్‌ను ఉప యోగించేముందు ఉప్పునీటిలో కొంచెం నానబెట్టండి. వేడినీరు వాడండి.
- రాత్రి పడుకోబోయే ముందు మౌత్‌వాష్ చేసుకోవాలి. □

# చింతించడానికీ ఓ సమయం..



మనిషో చోట... మనసో చోట... చాలామంది అమ్మాయిలూ, మహిళలు ఎదుర్కొన్న పరిస్థితే ఇది, దీనంతటికీ కారణం మైండ్‌ఫుల్‌నెస్ లేకపోవడం. చేస్తోన్న పని మీద మనసు నిలవకపోవడం దీనికన్నా ముఖ్యమైన విషయాలు మనసుని వేధిస్తూ ఉండటం.


ఇకపై ఇలా కాకూడదంటే... వ్యాయామాలకీ అల్పాహారానికి, భోజనానికి, పని సమయాన్ని ఎలా కేటాయిస్తామో.... సమస్యల కోసం ఆలోచించడానికీ ఓ సమయం కేటాయించాలి. దాన్నే 'వర్రీ విండో టైం' అంటున్నారు నిపుణులు.

15-20 నిమిషాలు చాలు! రోజులో మనకు వచ్చిన ప్రతికూల ఆలోచనలన్నీ ఓ చోట రాకుంటే ఉదయం ప్రయాణాల్లోనో, పనులన్నీ అయిపోయాకో, బ్రేక్ సమయంలో రాసిన వాటి ఎంపికగా చదువుతూ... వాటికోసం ఆలోచించమంటున్నారు. దీనికి పూర్తిగా 15-20 నిమిషాలు సరిపోతాయి. అలా చేయడం వల్ల ఒకదాని మీదే దృష్టి కేంద్రీకృతమై ఉంటుంది. దాంతో సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయి. కొన్ని వాటిని ఎలావచ్చో మైండ్ ఆలోచిస్తుంది. మైండ్ ఫుల్‌నెస్ టెక్నిక్ ఇది. నిర్ణీత సమయం తర్వాత ఆలోచనల్ని వెంటనే కట్టడి చేయాల్సిన బాధ్యత కూడా మీదే అంటే మనసూ, మైండ్ మీద నియంత్రణ ఈ స్థాయిలో ఉండాలంటోంది ఈ పద్ధతి. ఇంట్లో ఉండే నెగిటివిటీనీ, దుమ్మూ, దూళినీ బయటికి పంపడానికి ఎలా అయితే... ద్వారాలు, కిటికీలు తెరుస్తామో... అలానే మన మైండ్‌లో ఉండే ప్రతికూల ఆలోచనల్ని తరిమేయడానికి ఈ సమయాన్ని ఉపయోగించుకోమంటోంది వర్రీ విండో పద్ధతి అందుకే దీని పేరు కూడా. అయితే రాత్రిళ్లు, నిద్రపోయేముందు మాత్రం దీనికి సమయం కేటాయించొద్దు అంటున్నారు నిపుణులు. ఎందుకంటటే ఈ సమయంలో ఆలోచనల్ని అదుపు చేసుకోవడం కష్టమట. □

# ఒళ్లు విరుచుకుంటున్నారా?

పొద్దున నిద్ర లేవగానే ఒళ్లు విరుచుకుంటాం. ఎక్కువసేపు కూర్చొని చేసే పని పూర్తయ్యాక అప్రయత్నంగానే చేతులు చాచి, ఒళ్లు విరుచుకుంటాం. దీంతో పాటు తెలియకుండానే ఆవలిస్తాం కూడా. మనమే కాదు, పిల్లలు, కుక్కల వంటి చాలా జంతువులూ తరచూ ఒళ్లు విరుచుకుంటుంటాయి. ఇంతకీ దీంతో ఏమైనా ప్రయోజనముందా?

ఒళ్లు విరుచుకుకోవటమనేది మెదడులోని హైపోథలమస్ భాగంలో మొదలవుతుంది. నిద్ర మ శరీర వంటి పనులను హైపోథలమస్ చేస్తుంది. దీన్నుంచి విడుదలైన హార్మోన్లు కార్టిజల్ వంటి ఇతర హార్మోన్లనూ ప్రేరేపిస్తుంది. కార్టిజాల్ ఒత్తిడి కారక హా అయినప్పటికీ జీవ గడియారంలో ఇదీ ఒక భాగమే. ఒళ్లు విరుచుకు పడుతున్నప్పుడు హాయి భావన కలగటానికి ఇది ఒక కారణం కావొచ్చు. లాభాలు చాలానే ఒళ్లు విరుచుకో వడంతో చాలా లాభాలే ఉన్నాయి. వయసు మీద పడుత విరుచుకోవటం తగ్గుతుండొచ్చు గానీ ప్రయోజనాల గురించి తెలిస్తే ఔరా అనాల్సిందే.



- కండర సంకోచాలను నియంత్రించే నాడులు తిరిగి గాడిలో పడతాయి. దీనితో ఎక్కువసే కదలకుండా ఉండటం వల్ల కండరాల్లో తలెత్తిన ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా కండరాల వదులై కదలికలు సాఫీగా సాగుతాయి.
- లోపలి అవయవాలను పట్టి ఉంచే అనుసంధాన కణజాల పొరలు ఉత్తేజితమవుతాయి. అనుసంధాన కణజాలాల ఆరోగ్యం మెరుగవుతుంది.
- భంగిమను సరిచేసే కండరాలే శరీరం నిటారుగా ఉండటానికీ తోడ్పడతాయి. ఒళ్లు విరుచుకోవటం వల్ల ఉత్తేజితమయ్యే ఈ కండరాలు నడుస్తున్నప్పుడు తూలిపోకుండానూ కాపాడతాయి.

# కాఫీ ప్రేమికుల కోసం..

**ఓ కప్పు వేడివేడి కాఫీ తాగితే.. వర్క్‌టెన్షన్** పరార్ కదా! ఇందుకు ప్రతిసారీ వంటగది, పాంట్రీకి వెళ్లనక్కర్లేదు. ఈ మగ్ వార్మర్ ఒకటి మీ దగ్గర ఉంటే చాలు. క్షణాల్లో మీరున్నచోటు నుంచే కాఫీ చేసుకుని తాగేయొచ్చు మరి. ఒక్క కాఫీ మాత్రమే కాదు వేడివేడి సూప్‌లను సైతం తయారుచేసుకోవచ్చు. ఈ వాటర్ ప్రూఫ్ మగ్ ఛార్జింగ్‌తో పనిచేస్తుంది. □



# పిల్లలు నిజాయితీగా..

**పిల్లలు ప్రతి చిన్న విషయానికి అబద్ధం చెప్పడం, తాము తప్పు చేయడంలేదని వాదించడం వంటివి చేస్తున్నారంటే అది తల్లిదండ్రులను చూసి నేర్చుకుంటూ ఉండొచ్చు. అబద్ధాలు చెప్పే అలవాటు పెద్దవాళ్లకు ఉంటే గనుక పిల్లలు గ్రహిస్తారు. అదే విధానాన్ని అనుసరిస్తారు.** తాము నిజం మాట్లాడకుండా పిల్లలను మాత్రం పాటించాలని చెప్పడం మంచిది కాదు. వారిలో మార్పు తేవాలని అనుకోవడం కన్నా ముందుగా తల్లిదండ్రుల్లో మార్పు రావాలి. ఆ తర వాతే.. పిల్లలకు నేర్పించాలి. ఉన్నదున్నట్లుగా నిజాన్ని మాత్రమే మాట్లాడగలగడం, నిజాయితీగా ఉండటం వల్ల ఎటువంటి ప్రయోజనాలు ఉంటాయో కథల ద్వారానూ వినిపించాలి.

**అడిగి తెలుసుకోండి...** రోజూ కొంత సమయాన్ని పిల్లలతో గడపాలి. వారితో చర్చిస్తూనే వారి ఆలోచనలను పంచుకోవాలి. ఆ రోజు విశేషాలను అడిగి తెలుసుకుంటూనే ఆయా సందర్భాల్లో పిల్లలెలా ప్రవర్తించి ఉంటారో గుర్తిం



చాలి. చుట్టుపక్కలవారితో అనుబంధాన్నెలా కొనసాగిస్తు న్నారో తెలుసుకోవాలి. స్నేహితుల ఆలోచనలను అర్థం చేసుకోవడంతోపాటు వారిపట్ల నిజాయితీగా ఉండటం వల్ల ఎటువంటి ప్రయోజనాలు ఉంటాయో కథల ద్వారానూ వినిపించాలి.


**అడిగి తెలుసుకోండి...** రోజూ కొంత సమయాన్ని పిల్లలతో గడపాలి. వారితో చర్చిస్తూనే వారి ఆలోచనలను పంచుకోవాలి. ఆ రోజు విశేషాలను అడిగి తెలుసుకుంటూనే ఆయా సందర్భాల్లో పిల్లలెలా ప్రవర్తించి ఉంటారో గుర్తించాలి. చుట్టుపకనకలవారితో అనుబంధాన్ని కొనసాగిస్తున్నారో తెలుసుకోవాలి. స్నేహితుల ఆలోచనలను అర్థం చేసుకవోడంతోపాటు వారిపట్ల నిజాయితీగా ఉంటే, ఆ బంధాలను కలకాలం నిలుపుకోగలమన్న అవగాహన కలిగించాలి.

**ప్రశంసిస్తేనే...** మార్కుల విషయంలో మాత్రమే కాకుండా పిల్లల ప్రవర్తన ప్రశంసాపూర్తకంగా కనిపిస్తే వెంటనే అభినందించాలి. దీంతో ఇతరులను ప్రశంసించగలిగే నిజాయితీ పిల్లలూ నేర్చుకుంటారు. అసూయ, ద్వేషం వంటివి ప్రదర్శించకుండా మనస్ఫూర్తిగా ఎదుటివారి గొప్పతనాన్ని గుర్తించి అభినందించడం తెలుసుకుంటారు. దీని ద్వారా ఎదుటివారి విశ్వాసాన్నీ, ప్రేమనూ పొందవచ్చని ప్రయోగాత్మకంగానూ పిల్లలకు అర్థమవుతుంది. అందరితో సత్సంబంధాలను ఏర్పరుచుకోగలుగుతారు. □

# ధైర్యమే ఆయుధం..

ఆధ్యాత్మికం

**స్వామి వివేకానంద పరివ్రాజక** సన్యాసిగా దేశమంతా పర్యటిస్తూ వారణాసి వెళ్లారు. అంజనేయ ఆలయం దర్శించుకొని తిరిగివస్తున్నారు. ఇంతలో కోతుల సమూహం కనిపించింది. అన్ని కోతులు ఒకేసారి ఎదురొచ్చే సరికి ఏం చేయాలో తోచక వెనుతిరిగారు. అవి వెంబడించసాగాయి. స్వామీజీ నడక వేగాన్ని పెంచారు. మర్కటాలూ అంతే వేగంగా తరమసాగాయి. నిస్సహాయస్థితిలో స్వామీజీ అటూ ఇటూ చూస్తున్నారు. ఇంతలో దగ్గర్లో చెట్టుకింద ఓ వృద్ధసాధువు 'అవేమీ చేయవు. భయపడకుండా ధైర్యంగా ఎదుర్కో అని హితవు పలికారు. దాంతో వివేకానంద పరుగు ఆపి నిర్భయంగా, స్థిమితంగా నిలబడ్డారు. తదేక దీక్షతో కోతుల వంక చూశారు. అంతే అవి తోకముడిచి పారిపోయాయి. కొన్ని సంవత్సరాల తర్వాత స్వామీజీ న్యూయార్క్‌లో ప్రసంగిస్తూ వారనాసి సంఘటన ప్రస్తావించారు. ఆ ఉదంతం నుంచి దేన్నయినా ధైర్యంగా ఎదుర్కోవాలనే పాఠం నేర్చుకున్నాను. సమస్యలను చూసి పారిపోకుండా నిర్భయముగా నిలిస్తే ఎంతటి భయానక పరిస్థితులైనా చక్కబడతాయి. జీవితంలో ఎదురయ్యే కష్టాలు ఆ కోతుల్లాంటివే! మనం భయపడితే, అవి భయపెడతాయి. ఎదురుతిరిగితే అవే పారిపోతాయి. పిరికివాళ్లకు పిల్లి కూడా పులిలాగే కనిపిస్తుంది. ధీశాలులు పులిని చూసినా భయపడరు. వాళ్లను ఏ అవాంతరాలూ అడ్డుకోలేవు. ధైర్యమే ఆయుధమౌతుంది అంటూ ఉద్ఘాటించారు. □



# కొల్హాపురీ గుడ్డుకూర

**గుడ్లతో ఆమ్లెట్**, ఇగురు, పులుసు, బుర్జీ ఇలా ఎన్నో రకాలుగారుచికరమైంది, ఎంతో ప్రసిద్ధి పొందింది కొల్హాపురీ ఎగ్ కర్రీ. మహా ఇది ప్రసిద్ధం. కొల్హాపురీ మసాలాతో చేసే ఈ కూర వేరే లెవెల్లో ఉంటుంది.

కావలసినవి: గుడ్లు 6, ఉల్లితరుగు కప్పున్నర, టొమాటో ముక్కలు పేస్ట్, కొల్హాపురి మసాలా, ధనియాల పొడి, కారం చెంచా చొప్పున, ప పొడి, ఆవాలు, మెంతులు పావు చెంచా చొప్పున, నూనె 2 టేబుల్ తగినంత, కొత్తిమీర తరుగు పావు కప్పు

**తయారీ:** ముందుగా గుడ్లను ఉడకబెట్టి సిద్ధంగా ఉంచాలి. ప్యాన్‌లో నూనె వేయాలి. అవి చిటపటలాడుతున్నప్పుడు.. జీలకర్ర, మెంతులు.. ఉల్లిపా ఉల్లితరుగు బంగారురంగులోకి మారాక.. అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి నిమిషం వేయించాలి. టొమాటో ముక్కలు కలపాలి. అవి మెత్తగా అయ్యాక.. కొన్ని నీళ్లు, ధనియాల పొడి, కారం, పసుపు, జీలకర్ర పొడి జోడించి కలపాలి. నాలుగైదు నిమిషా తర్వాత ఉడికించిన గుడ్లకు మధ్యలో గాటుపెట్టి వేయాలి. ఓసారి రుచి చూసి కారం, ఉప్పు తగ్గితే ఇంకొంచెం వేసి.. సన్న సెగ మీద ఇంకో రెండు నిమిషాలు ఉడక నివ్వాలి. వేసి కలియబెట్టి దించాలి. అంతే.. అదిరి పోయే కొల్హాపురీ గుడ్డు కూర సిద్ధమైనట్లె. □



16-7-25 Tera page-8.qxd:16-7-25 Tera page-8.qxd 1/1/02 6:48 AM Page 1



# తెర



## జూనియర్‌కి బాస్..

ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి రాధా కృష్ణ దర్శకత్వం వహించిన యూత్ ఎంటర్‌టైనర్ జూనియర్‌తో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. జెనీలియా కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈ సినిమాలో నాది ఒక మంచి బాస్ క్యారెక్టర్. సినిమా ముందు కెళ్తున్న కొద్ది ఆ క్యారెక్టర్‌లో చాలా మార్పులు వస్తాయి. అవన్నీ కూడా చాలా కొత్తగా ట్రీట్ చేశారు డైరెక్టర్. జీవితమన్నప్పుడు అన్ని ఉంటాయి. అయితే ఎన్నో అద్భుతమైన సినిమాలు చేశాను. బొమ్మరిల్లు హాసిని వెరీ మెమొరబుల్ క్యారెక్టర్. అలాగే హ్యాపీలో మధుమతి, కథ సినిమా.. ఇప్పటికీ ఆడియన్స్ నా క్యారెక్టర్స్ పేరుతోనే నన్ను పిలుస్తుంటారు. అది ఒక నటిగా చాలా గొప్ప ఆనందాన్ని ఇస్తుంది. మంచి క్యారెక్టర్స్ వస్తే నటించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. చిన్న క్యారెక్టర్ అయినా గుర్తుండిపోయే క్యారెక్టర్ చేయడం నాకు ఇష్టం. ఇండస్ట్రీలోకి రావడం, ఇన్ని పాత్రలు చేయడం, ప్రేక్షకుల నుంచి విశేషమైనటువంటి అభిమానాలు పొందడం ఇదంతా కూడా నాకు ఒక డ్రీమ్ లాగా అనిపిస్తుంది. ఇంతకుమించిన డ్రీమ్ ఏమీ లేదు. మజిలీ రీమేక్ చేశాం. అది అద్భుతమైన విజయాన్ని ఇచ్చింది. మరో మంచి లవ్ స్టోరీ కుదిరితే సినిమా చేయాలని ఆలోచన అయితే ఉంది.




### ఓ రాజకీయ కుటుంబ నేపథ్యం

## ప్రభుత్వ సారాయి దుకాణం

జాతీయ అవార్డ్ దర్శకులు నరసింహ నంది తాజాగా ఎస్వీఎస్ ప్రొడక్షన్స్, శ్రీనిధి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ప్రభుత్వ సారాయి దుకాణం సినిమా ఫస్ట్‌లుక్ విడుదల కార్యక్రమం గ్రాండ్‌గా జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మాత ప్రసన్న కుమార్, దర్శకులు సముద్ర, నటుడు పృధ్వితో పాటు చిత్ర యూనిట్ పాల్గొన్నారు. షేక్స్పియర్ కథలోని పాత్రల ఆధారంగా తీసుకొని తెలంగాణలో ఒక మారుమూల ప్రాంతంలో జరిగే పొలిటికల్ ఫ్యామిలీ ఇతివృత్తంగా పగ, ద్వేషం, ఈర్ష్య, అసూయ, ప్రేమ మనిషిలోని వివిధ కోణాలను చూపిస్తూ ప్రభుత్వ సారాయి దుకాణం సినిమా కథను తయారు చెయ్యడం జరిగింది. 1980 నాటి పరిస్థితులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మలిచారు. ఈ సందర్భంగా దర్శకులు నరసింహ నంది మాట్లాడుతూ కమర్షియల్ అంశాలతో కూడుకున్న కథ ఇది. అన్ని వర్గాల ప్రేక్షకులు ఈ కథకు కనెక్ట్ అవుతారని తెలిపారు. దర్శకుడు సముద్ర మాట్లాడుతూ....నేను నరసింహ నంది మంచి స్నేహితులం. ప్రతి సినిమా విభిన్నంగా చేస్తూ వచ్చారు. ప్రభుత్వ సారాయి దుకాణం మోషన్ పోస్టర్ చాలా బాగుంది అని అన్నారు. నిర్మాత ప్రసన్న కుమార్ మాట్లాడుతూ నరసింహ నంది డైరెక్ట్ చేసిన 1940లో ఒక గ్రామం సినిమాకు నేషనల్ అవార్డ్ రావడం విశేషం. ఈ చిత్ర యూనిట్ చాలా క్రమశిక్షణతో కనిపిస్తున్నారు. ఆర్టిస్ట్‌గా కాకుండా గెస్ట్‌గా వచ్చిన పృధ్వి ఈ సినిమా చాలా బాగుందని చెపుతున్నారు. తప్పకుండా ఆయన మాటలు నిజం కాబోతున్నాయని తెలిపారు. నటుడు పృధ్వి మాట్లాడుతూ ఈ సినిమాలో మా అమ్మాయి శ్రీలు చక్కటి రోల్‌లో నటించింది. తనతో పాటు అందరికి ఈ సినిమా ఒక మంచి బ్రేక్ రావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నిర్మాత నరేష్ గౌడ మాట్లాడుతూ.... త్వరలో మా ప్రభుత్వ సారాయి దుకాణం సినిమా థియేటర్స్ లో అందరిని అలరించబోతోందన్నారు. నిర్మాత పరిగి మల్లిక్ మాట్లాడుతూ నరసింహ నంది ప్రాణం పెట్టి ఈ సినిమాను తెరకెక్కించాని చెప్పారు. హీరో విక్రమ్ మాట్లాడుతూ..ఈ చిత్రం తప్పకుండా మీ అందరికి నచ్చుతుందని భావిస్తున్నానన్నారు. ఈ సినిమా నా కెరీర్‌లో ఒక మంచి సినిమాగా మిగిలిపోతుందని నమ్మకం ఉంది అని హీరో సదన్ పేర్కొన్నారు. హీరో వినయ్, హీరోయిన్ అధితి మైకేల్, హీరోయిన్ శ్రీలు దాసరి, హీరోయిన్ మోహన సిద్ధి, నటుడు తిలక్ తదితరులు మాట్లాడారు.

## 18న ఓం సంత్ తుకారాం

పదిహేడవ శతాబ్దపు మరాఠీ సాధువు, కవి భక్తిని ప్రతిఘటనగా మార్చిన సంత్ తుకారాం జీవితం, వారసత్వం, సాహిత్య విప్లవం ఆధారంగా దర్శకుడు, నిర్మాత, నటుడు అయిన ఆదిత్య ఓం సంత్ తుకారం చిత్రాన్ని రూపొందించారు. ఈ చిత్రంలో ప్రముఖ మరాఠీ నటుడు సుబోధ్ భావే టైటిల్ రోల్‌ను పోషిస్తున్నారు. మరాఠీ, హిందీ సినిమాల్లో భావే తన అద్భుతమైన నటనతో అందరినీ మెప్పించారు. ఈ చిత్రం జూలై 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో శివ సూర్యవంశీ, షీనా చోహన్, సంజయ్ మిశ్రా, అరుణ్ గోవిల్, శిశిర్ శర్మ, హేమంత్ పాండే, గణేష్ యాదవ్, లలిత్ తివారీ, ముఖేష్ భట్, గౌరీ శంకర్, ట్వింకిల్ కపూర్, రూపాలి జాదవ్, దీరి అక్బర్ సామి వంటి ప్రఖ్యాత నటులు కీలక పాత్రలకు జీవం పోశారు. ప్రముఖ నటుడు ముఖేష్ ఖన్నా ఇచ్చిన వాయిస్ ఓవర్ సినిమాకి హైలెట్ కానుంది. నిఖిల్ కామత్, రవి త్రిపాఠి, వీరల్, లావన్ స్వరపరిచిన పాటలు అందరినీ ఆకట్టుకోనున్నాయి. శాస్త్రీయ,



జానపద, భక్తి భావాల్ని కలిగించేలా పాటలు ఉండనన్నాయి. ప్రతి పాట తుకారాం పాత్ర భావోద్వేగ, తాత్విక పరిణామాన్ని ప్రతిధ్వనిస్తుంది. పురుషోత్తం స్టూడియోస్‌తో కలిసి బి. గౌతమ్‌కు చెందిన కర్జన్ ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రం పాన్‌ఇండియా వైడ్‌గా రిలీజ్ కాబోతోంది.

### హాలీవుడ్ స్థాయికి

## హైదరాబాద్ ఎదగాలి

**శ్రీమద్ భాగవతం తెలంగాణ సినిమా పరిశ్రమకు కొత్త ఊపిరి అవుతుంది**

**చిత్ర షూటింగ్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్ష**

హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక రామోజీ ఫిల్మ్ సిటీలో 'శ్రీమద్ భాగవతం పార్ట్ 1 చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయ మూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రంగారెడ్డి, ప్రముఖ నిర్మాత మోతీ సాగర్, రామోజీ గ్రూప్ ఎండీ కిరణ్, విజయేశ్వరి (ఎండి, రామోజీ ఫిల్మ్ సిటీ) తదితర ప్రము ఖులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీమద్ భాగవతం సినిమా తీయాలన్న ఆలోచన వచ్చినందుకు సినిమా టీమ్‌ను అభినందిస్తున్నా. తరం మారుతున్న ఈ సమయంలో శ్రీమద్ భాగవతం లాంటి సినిమాలు చాలా అవసరం. నలభై ఏళ్ల క్రితం రామాయణం సీరియల్ రామాయణాన్ని అందరికీ చేరువ చేసింది. కోవిడ్ టైమ్‌లో మళ్లీ రామాయణం సీరియల్‌ను టెలికాస్ట్ చేస్తే రికార్డు సృష్టించింది. 2035 లోగా తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమిగా తీర్చి దిద్దాలని మేం సంకల్పించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమిగా తీర్చిదిద్దాలని ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఇందుకోసం 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకుం టున్నాం.. ఇందులో సినిమా రంగానికి ఒక ప్రత్యేక చాప్టర్ ఉంటుంది. ఆనాడు రామానంద్ సాగర్ తీసిన రామాయణం సీరియల్ ఎంత పాపులర్ అయిందో.. శ్రీమద్ భాగవతం పార్ట్1 సినిమా అంత హిట్ అవ్వాలని కోరుకుం టున్నా.. రాబోయే రోజుల్లో హాలీవుడ్ సిని మాలు కూడా హైదరాబాద్‌లో షూటింగ్ చేసే




రామోజీ ఫిల్మ్ సిటీలో 'శ్రీమద్ భాగవతం పార్ట్ 1 చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవానికి హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి

స్థాయికి ఎదగాలని మా ఆకాంక్ష.. అని ఆయన పేర్కొన్నారు.

ఈ చిత్రం తెలంగాణలో సినిమా పరిశ్రమకు కొత్త ఊపిరి పోసే అవకాశం ఉందని, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి అత్యాధునిక సౌకర్యాలు దీనికి దోహదపడతాయని సినీ పరిశ్రమ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. శ్రీమద్ భాగవతం పార్ట్1 చిత్రం తెలుగు సినిమా ఖ్యాతిని మరింత పెంచే దిశగా ఒక ముందడుగుగా భావిస్తున్నారు.

### ఎన్టీఆర్ పాత్రల ప్రేరణతో

## వీరమల్లు విల్లు



పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మక చిత్రం హరి హర వీరమల్లు జూలై 24న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. తాజాగా ఈ చిత్రం గురించి దర్శకుడు జ్యోతి కృష్ణ ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. హరి హర వీరమల్లు చిత్రంలో పవన్ కళ్యాణ్ పాత్రను రూపొందించడానికి దిగ్గజ నటులు ఎన్టీఆర్, ఎంజీఆర్‌ల నుండి ప్రేరణ పొందానని జ్యోతి కృష్ణ వెల్లడించారు. ఎన్టీఆర్, ఎంజీఆర్ వంటి దిగ్గజ వ్యక్తుల మాదిరిగానే పవన్ కళ్యాణ్‌లో ఉన్న అద్భుతమైన లక్షణాలను గమనించిన తర్వాతే ఆయన పాత్రను రాయడానికి ప్రేరణ పొందానని జ్యోతి కృష్ణ పేర్కొన్నారు. ధర్మపరుడిగా, బలవంతుడిగా మరియు ప్రజల మనిషిగా పవన్ కళ్యాణ్‌కి ఉన్న ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకొని హరి హర వీరమల్లులో ఆయన పాత్రను చాలా జాగ్రత్తగా రూపొందించినట్లు దర్శకుడు జ్యోతి కృష్ణ తెలిపారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఎంజీఆర్ సందేశాత్మక, నిజాయితీతో కూడిన సినిమాలు చేస్తూ నట జీవితాన్ని కొనసాగించారు. ఈ అంశం నాకు స్ఫూర్తినిచ్చింది. అందుకే హరి హర వీరమల్లులో 'మాట వినాల్లి అనే శక్తివంతమైన మరియు ఆలోచింపజేసే పాటను స్వరపరిచాము. ఈ పాట యొక్క సారాంశం పవన్ భావజాలాన్ని ప్రతిబింబిస్తూ జీవితంలో సానుకూలత మరియు ధర్మాన్ని స్వీకరించడాన్ని తెలియజేస్తుంది. ఈ పాట ప్రేక్షకులను బాగా ప్రభావితం చేసింది.. అని జ్యోతి కృష్ణ అన్నారు. నటుడిగా ఎన్టీఆర్ యొక్క గొప్ప ప్రదర్శనలు పౌరాణిక మరియు జానపద చిత్రాల నుండి వచ్చాయి. ముఖ్యంగా రాముడు, కృష్ణుడు పాత్రలలో ఆయన ఒదిగిపోయిన తీరు చిరస్థాయిగా నిలిచిపోయింది. ఎన్టీఆర్ తన శక్తిని మరియు ధర్మాన్ని నిలబెట్టే సామర్థ్యాన్ని సూచించే విల్లు, బాణం పట్టుకున్న శ్రీరాముడిగా అద్భుతంగా చిత్రీకరించబడ్డారు. ఈ అంశం నుండి ప్రేరణ పొంది, హరి హర వీరమల్లులో పవన్ కోసం విల్లు, బాణాన్ని రూపొందించాము. పవన్ కళ్యాణ్ యొక్క శక్తిని సూచించడానికి, న్యాయం కోసం పోరాడటానికి మరియు ధర్మాన్ని నిలబెట్టడానికి ప్రతీకగా ఈ ఆయుధాలు రూపొందించబడ్డాయి అని జ్యోతి కృష్ణ వివరించారు. అలాగే తాను స్క్రిప్ట్ రాస్తున్నప్పుడు ప్రజలు పవన్ కళ్యాణ్‌ను కథానాయకుడిగా కాకుండా నాయకుడిగా చూస్తున్నారని గ్రహించానని ఆయన అన్నారు. కథనాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దేలా ప్రతి సన్నివేశాన్ని ప్రత్యేకంగా సృష్టించాలనుకున్నాను.. అని జ్యోతి కృష్ణ చెప్పారు.



## 4వేల కోట్లతో రామాయణ

నితీష్ తివారి దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ప్రాజెక్ట్ రామాయణ. ఈ సినిమాపై రోజు రోజుకూ ప్రేక్షకుల్లో అంచనాలు భారీగా పెరిగి పోతున్నాయి. తాజాగా ఓ ఇంట ర్వ్యూలో నిర్మాత నమిత్ మల్హోత్రా ఈ సినిమా బడ్జెట్ గురించి చేసిన వ్యాఖ్యలు మరోసారి అందరి దృష్టిని ఆకర్షించాయి. ఏకంగా రూ. 4000 కోట్లతో దీన్ని నిర్మిస్తున్నట్లు చెప్పి ఆశ్చర్యపరిచారు. భారతీయ సినీ చరిత్రలో ఇప్పటివరకూ.. ఇంత భారీ బడ్జెట్ చిత్రం తెరకెక్కలేదని.. రామాయణ చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. ఏ భారతీయ సినిమా కూడా ఈ ప్రాజెక్ట్ దరిదాపుల్లోకి కూడా రాలేదని తెలిపారు.

### సమ సమాజ స్థాపన కోసం

## అగ్రహారంలో అంబేద్కర్




మన భారత రాజ్యాంగ రూపశిల్పి బాబా సాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాల స్ఫూర్తితో రూపొందిన చిత్రం 'అగ్రహారంలో అంబేద్కర్ణ్. ఇప్పటికే పలు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో పురస్కారాలు అందుకున్న ఈ చిత్రాన్ని రామోజీ లక్ష్మోజి ఫిల్మ్స్ పతాకంపై మంతా కృష్ణచైతన్య స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. హీరో కూడా ఆయనే కావడం విశేషం. ఈ సినిమా టైటిల్ సాంగ్‌ను దళిత సంచలనం పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ రిలీజ్ చేశారు. కృష్ణచైతన్య ఎన్నో కష్టాలు పడి తెరకెక్కించిన ఈ చిత్రం అసాధారణ విజయం సాధించాలని ఆయన ఆకాంక్షి ంచారు. అంబేద్కర్ అభిమానులైన ప్రతి ఒక్కరూ అగ్రహారంలో అంబేద్కర్ చిత్రం చూసి తీరాలని పిలుపునిచ్చారు. కృష్ణచైతన్య మాట్లాడుతూ అంబేద్కర్ భావజాలాన్ని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యంగా తెరకెక్కించిన ఈ చిత్రాన్ని సినిటేరియా మీడియా వర్క్స్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం.. కుల మత ప్రాంత వర్గ వైషమ్యాలకు అతీతంగా సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన అంబేద్కర్‌కు గొప్ప నివాళిగా.. ఎన్నో వ్యయప్రయాసలకు లోనై చిత్రీకరించిన ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరిస్తారని ఆశిస్తున్నాం అన్నారు.

## 'మిస్టర్ రెడ్డికి ఎమోషన్లు ఎన్నో..



ఎంతో తపన ఉంటేనే సినిమాలు నిర్మిస్తారు. ఎన్నో వ్యయ ప్రయాసలు పడితే గానీ ఓ మూవీ బయటకు రాదు. ఈ క్రమంలో నన్ను ఎంతో మంది మోసం చేశారు. కానీ నేను ఎప్పుడూ ఎక్కడా భయప డలేదు. నా టాలెంట్‌ను నమ్ముకుని ఇక్కడి వరకు వచ్చాను అని 'మిస్టర్ రెడ్డి చిత్ర నిర్మాత టి. నరసింహారెడ్డి అన్నారు. ఈ మూవీని జూలై 18న రిలీజ్ చేయబో తోన్నారు. ఈ క్రమంలో ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇది అన్ని రకాల ఎమోషన్‌తో తీసిన చిత్రమన్నారు.

## రాశి నెగెటివ్ షేడ్



యదార్థ సంఘటనలతో రూపొందిన ఓ వైవిధ్యమైన గ్రామీణ ప్రేమకథగా ఉసురే ఆగస్టు 1న థియేటర్స్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. సీనియర్ హీరోయిన్ రాశి ఈ చిత్రంలో ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్‌ను చూస్తుంటే ఇదొక సహజమైన, వైవిధ్యమైన ప్రేమకథలా అనిపిస్తుంది. ప్రముఖ హీరోయిన్ రాశి నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపిస్తుందని అర్థమోతుంది.

## 'సయార్ణా ఈ తరానికి ప్రతిబింబం

భారతదేశంలో అత్యంత ప్రసిద్ధమైన ఫిల్మ్ మేకర్స్‌లో ఒకరైన మహేష్ భట్ తాజాగా 'సయార్ణా పై స్పందించారు. ప్రతి తరానికి ఒక ప్రేమకథ ఉంటుంది. ఆ తరానికి ప్రతిబింబంలా ఆ ప్రేమ కథ నిలుస్తుంది. నా దృష్టిలో 'సయార్ణా ఈ తరానికి చెందిన ప్రేమ కథగా, ప్రేమకు నిర్వచనంగా మారుతుంది. నేను ఆషికి సినిమాను ఎంతో నిజాయితీతో, స్వచ్ఛమైన ప్రేమతో చేశాను. అందుకే ప్రేక్షకులు ఆ చిత్రానికి ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యారు. నేటి తరానికి రొమాంటిక్ సినిమా ఎలా ఉండాలో చెప్పే నియమాల్ని 'సయార్ణా తిరిగి రాస్తుందని నమ్మకంగా చెప్పగలను. ఇంత వరకు మోహిత్ తీసిన చిత్రాల్లో ఇది చాలా భిన్నంగా అనిపిస్తోంది. ఈ చిత్రంలో మోహిత్ తనలోని ప్రేమ, లోతుని చూపించినట్టుగా కనిపిస్తోంది. తెరపై ఇద్దరు ప్రతిభావంతులైన నటులతో సయారాను తెరకెక్కించారు. ఇంత గొప్ప సినిమాను తీసేందుకు ముందుకు వచ్చిన వైఆర్ఎఫ్ వంటి స్టూడియోని చూస్తే గర్వంగా, సంతోషంగా ఉంది. సయారా చాలా కొత్తగా కనిపిస్తోంది. కొత్తవారితో మాత్రమే జరిగే ఓ మ్యాజిక్‌లా ఉంది. సయారా చిత్రంపై నా అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. జూలై 18న ఈ మూవీని చూడాలని వెయిట్ చేస్తున్నాను అని అన్నారు.



### 'పోలీసు వారి హెచ్చరిక్ణతో

## బాధ్యత పెరుగుతుంది

తూలికా తనిష్క్ క్రియేషన్స్ బ్యానర్‌పై అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో బెల్లి జనార్థన్ నిర్మాతగా ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'పోలీసు వారి హెచ్చరిక్ణ . ఈ చిత్రానికి కిషన్ సాగర్, నళినీ కాంత్ సినిమాటో గ్రాఫర్స్‌గా పనిచేయగా గజ్వేల్ వేణు సంగీతాన్ని అందించారు. శివ శర్వాణి ఎడిటింగ్ వర్క్ చేశారు. ఈ చిత్ర తొలి టికెట్ లాంచ్ చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరు అయిన మట్టి కవి బెల్లి యాదయ్య మాట్లాడారు. 'నేను ఎన్నో సంవత్సరాల క్రితం నాటక రంగంలో నటించా.. ఇంతకాలం తర్వాత ఈ సినిమా కోసం ఇప్పుడు కెమెరాల ముందుకు వచ్చి మాట్లాడుతున్నాను. ఈ సినిమా మా ప్రాంతంలో కొన్ని నిజమైన లొకేషన్స్‌లో షూటింగ్ చేశాం. ఈ సినిమాలో మంచి కంటెంట్ ఉంది. అలాగే సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుంద్ణి అని అన్నారు. నాకు చిన్నప్పటి నుండి సినిమాలపైన ఉన్న ఆసక్తితో ఈ సినిమాలో మంచి పాత్రను పోషించానని నటుడు సన్నీ అఖిల్ చెప్పుకొచ్చారు. నేను సాధారణంగా నాటికల ద్వారా ప్రేక్షకులకు పరిచయం. ఎక్కువగా నెగటివ్ రోల్స్‌లో నటించా.. ఈ సినిమాలో నా పాత్ర ఇప్పటి వరకు ప్రేక్షకులు నన్ను చూసిన పాత్రలతో పోలిస్తే కొంచెం భిన్నంగా ఉంటుంది అని నటి జయ వాహిని అన్నారు.

నిర్మాత బెల్లి జనార్ధన మాట్లాడుతూ... నేను ఆర్మీలో పని చేసి వచ్చాను. ఒక సినిమాను తెరపై చూపించేందుకు ముందుగా దర్శకులు ఎంతో కష్టపడతారు. మంచి కంటెంట్ ఉన్న ఈ సిని మాను ప్రేక్షకులు ఆదరిస్తారని కోరుకుంటున్నాను అన్నారు. దర్శకుడు బాబ్జి మాట్లాడుతూ మనకు సాధారణంగా బయట కనిపించే సినిమాలు కాకుండా ఈ సినిమా కాస్త భిన్నంగా ఉండ బోతోంది. ఈ సినిమాలో నెగటివ్ క్యారెక్టర్ల మధ్య మంచి సన్ని వేశాలు ఉండబోతున్నాయి. వారి మధ్య ప్రేమ, పాటలు




ఉండబోతున్నాయి. మా చిత్ర టైటిల్ ఇప్పటికే ప్రేక్షకులలోకి బాగా వెళ్ళింది. దానికి పోలీస్ వారికి మేము ధన్యవాదాలు తెలుపు కోవాలి. ఒక మంచి సందేశాన్ని ఈ చిత్రం ద్వారా ప్రేక్షకులకు తెలుపబోతున్నాము. ఈ సినిమా చూసిన ప్రేక్షకులు సమాజం మీద ఒక ప్రేమతో, బాధ్యతతో థియేటర్ నుండి బయటకు వెళ్తారు. మా సినిమాను అందరూ సపోర్ట్ చేయండి అంటూ ముగించారు.

16-7pg10exVKP.qxd:16-7pg10exVKP.qxd 1/1/02 7:00 AM Page 1



# ఒత్తిడి తట్టుకోలేకపోతున్న బ్యాటర్లు



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ సిరీస్‌లో టీమిండియా బ్యాటర్లు పేలవ ప్రదర్శనతో వరుస వైఫల్యాలు చవిచూస్తున్నారు. ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో టీమిండియా ఓటమిపాలైంది. ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. నాల్గో టెస్టు మ్యాచ్ ఈ నెల 23 నుంచి ప్రారంభమవుతుంది. ఈ టెస్టు మ్యాచ్‌కు భారత్ జట్టుకు చెందిన కీలక ప్లేయర్లలో మార్పులు జరగనున్నాయి. టీమిండియా వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్, స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాను మార్చే అలోచన జరుగుతోంది. మూడో టెస్టులో ప్లేయర్ల వైఫల్యంపై బోర్డు పోస్ట్‌మార్టం చేస్తోంది. ఇంగ్లండ్ నిర్దేశించిన 193 పరుగుల

## ఇంగ్లండ్ నాల్గో టెస్ట్‌కు రిషబ్, బుమ్రా దూరం

స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ బ్యాటర్లు ఒత్తిడి తట్టుకోలేక తడబడుతూ వరుస వికెట్లు సమర్పించుకుని ఓటమి పాలయ్యారు. ముఖ్యంగా యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, ఆకాష్ దీప్, రిషభ్ పంత్, వాషింగ్టన్ సుందర్ వంటి కీలక ఆటగాళ్లు ఛేజింగ్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. భారత్ రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించిన యశస్వి జైస్వాల్ (0) ఏడు బంతుల్లో డకౌట్ అవ్వడం టీమ్ ఇండియాకు భారీ ఎదురుదెబ్బ. ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో ఆర్చర్ బౌన్సర్‌కు పెవిలియన్ చేరాడు. ఈ సిరీస్‌లో జైస్వాల్ కీలక ఛేజింగ్‌లో అతను పూర్తిగా నిరాశపరిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 13 పరుగులు చేసిన జైస్వాల్, రెండో ఇన్నింగ్స్‌లో ఖాతా తెరవలేకపోయాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (6) కూడా తక్కువ స్కోరుకే అవుట్ అయిపోవడం ఆందోళన కలిగించింది. బ్రిడాన్ కార్స్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగిన గిల్, కెప్టెన్‌గా జట్టుకు కావాల్సిన స్థిరత్వాన్ని ఇవ్వలేకపోయాడు. ఈ సిరీస్‌లో గిల్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నప్పటికీ, ఈ కీలక ఛేజింగ్‌లో అతను విఫలం కావడం జట్టును ఒత్తిడిలోకి నెట్టింది. ఆకాష్ దీప్ నిష్క్రమణతో పెరిగిన ఒత్తిడి నైట్ వాచ్‌మన్‌గా క్రీజులోకి వచ్చిన ఆకాష్ దీప్ (1) కూడా ఎక్కువసేపు నిలబడలేకపోయాడు. బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ కావడంతో భారత్ కష్టాల్లో పడింది. ఆకాష్ దీప్ బౌలింగ్‌లో హ్యారీ బ్రూక్‌ను అవుట్ చేసి అద్భుతంగా రాణించినప్పటికీ, బ్యాటింగ్‌లో అతను తనవంతు సహకారం అందించలేకపోయాడు. ఇక తొలి ఇన్నింగ్స్‌లో 74 పరుగులతో మెరిసిన రిషభ్ పంత్, జట్టును ఆదుకున్నప్పటికీ, కీలకమైన నాలుగో ఇన్నింగ్స్ ఛేజింగ్‌లో కేవలం 9 పరుగులే చేసి, పెవిలియన్ చేరాడు. పంత్ నుంచి మ్యాచ్ గెలిపించే ఇన్నింగ్స్ ఆశించారు. గబ్బాలో ఆస్ట్రేలియాపై విజయాన్ని అందించిన విధంగా ఇక్కడ కూడా పంత్ తనదైన శైలిలో దూకుడుగా ఆడితే విజయం సాధ్యమని భావించినా నిరాశే మిగిల్చాడు.





## మహిళల ప్రపంచ కప్..
# ఫైనల్స్‌కు హారిక, వైశాలి

**న్యూఢిల్లీ:** మహిళల ప్రపంచ కప్-2025లో భారత్‌కు చెందిన ద్రోణవల్లి హారిక మరియు ఆర్ వైశాలి కఠినమైన టైబ్రేక్‌ల ద్వారా పోరాడి 16వ రౌండ్‌కు చేరుకున్నారు, ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో స్వదేశీయులైన కోనేరు హంపి మరియు దివ్య దేశ్‌ముఖ్‌లతో చేరారు. అయితే, కాటెరినా లగ్నోతో జరిగిన హోరాహోరీ మ్యాచ్ తర్వాత వంటికా అగర్వాల్ ప్రచారం నిరాశాజనకంగా ముగిసింది. అమెరికాకు చెందిన కారిస్సా యిప్‌పై వైశాలి అద్భుతమైన స్థితిస్థాపకతను ప్రదర్శించింది. క్లాసికల్ గేమ్స్ మరియు ప్రారంభ రాపిడ్ టైబ్రేక్‌లు డ్రాగా ముగియడంతో, వైశాలి 10+10 రాపిడ్ గేమ్‌లను గెలుచుకుని 4-2 తేడాతో మొత్తం విజయాన్ని నమోదు చేసింది. ఆమె తదుపరి కజకిస్తాన్‌కుచెందిన మెరుర్ట్ కమలిడెనోవాతో తలపడనుంది, ఆమె డిఫెండింగ్ ఛాంపియన్ అలెగ్జాండ్రా గోరియాచ్కినాను ఓడించడంద్వారా భారీ ఓటమిని చవి చూసింది. వైశాలి విజయానికి హారిక అద్దం పట్టింది, గ్రీకు ప్రత్యర్థి స్టావ్రౌలా సోలాకిడౌను టైబ్రేకర్లలో 4-2 స్కోరుతో ఓడించింది. ఆమె తదుపరి సవాలు లాగ్నో, వంటికాను ఓడించి ముందుకు సాగింది. లాగ్నోతో జరిగిన తన తొలి క్లాసికల్‌గేమ్‌లో విజయంతో వంటిక ఆశలు రేకెత్తించింది, కానీ పట్టు విడుచుకోలేకపోయింది. రష్యన్ గ్రాండ్‌మాస్టర్ తిరిగి పుంజుకుని మ్యాచ్‌ను సమం చేసినా చివరికి 10+10 రాపిడ్ టైబ్రేకర్‌లో వంటికను ఓడించింది. ఇంతలో, దివ్య దేశ్‌ముఖ్ తన ప్రీక్వార్టర్ ఫైనల్ పోరులో చైనాకు చెందిన రెండవ సీడ్ జు జినర్‌తో తలపడనుండగా, కోనేరు హంపి స్విస్ గ్రాండ్ మాస్టర్ అలెగ్జాండ్రా కోస్టెనిక్‌తో తలపడనుంది.

## కాంటినెంటల్ టూర్.. లాంగ్‌జంప్‌లో
# సోజన్‌కు కాంస్యం



**న్యూఢిల్లీ:** వరల్డ్ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ కాంస్య (కేటగిరీ-సి) ఈవెంట్ అయిన లిగ్నానో మీటింగ్‌లో మహిళల లాంగ్ జంప్‌లో యాన్సీ సోజన్ మూడవ స్థానంలో నిలిచింది. ఇటలీలో జరిగిన ఈ పోటీలో ఆమె ఆరు జంప్‌లలో ఐదు 6.15 మీటర్ల మార్కును దాటాయి. నాల్గవ ప్రయత్నంలో 6.36 మీటర్ల జంప్ చేసి స్థిరత్వాన్ని ప్రదర్శించింది. ఆమె 6.26 మీటర్లు (మొదటి ప్రయత్నం), 6.35 మీటర్లు (రెండవ ప్రయత్నం), 6.19 మీటర్లు (మూడవ ప్రయత్నం), 6.36 మీటర్లు (నాల్గవ ప్రయత్నం), 6.18 మీటర్లు (ఐదవ ప్రయత్నం), మరియు 6.11 మీటర్లు (చివరి ప్రయత్నం) దూకింది. ఆస్ట్రేలియాకు చెందిన డెల్టా అమిడ్జోవ్స్కీ కేవలం రెండు చెల్లుబాటు అయ్యే ప్రయత్నాలను మాత్రమే నమోదు చేసినప్పటికీ 6.47 మీటర్లతో స్వర్ణం గెలుచుకుంది. అలాగే దక్షిణాఫ్రికాకు చెందిన డేనియల్ నోల్టే 6.44 మీటర్లతో రజతం గెలుచుకుంది. ఆమె అత్యుత్తమ ప్రదర్శన ఆమె సీజన్‌లో అత్యుత్తమ ప్రదర్శన అయిన 6.54 మీటర్ల కంటే చాలా తక్కువ, ఈ సంవత్సరం మే ప్రారంభంలో ఆమె నమోదుచేసింది. అయితే, 2025 యూరోపియన్ లెగ్‌లో స్పెయిన్‌లో ఆమె 6.21 మీటర్లు దూకినప్పటి నుండి యాన్సీ ఈ జంప్ గణనీయమైన మెరుగుదలను సూచిస్తుంది. గత ఏడాది సెప్టెంబర్‌లో బెంగళూరులోని శ్రీకంఠీరవ స్టేడియంలో ఆమె నమోదు చేసిన 6.71 మీటర్ల వ్యక్తిగత అత్యుత్తమ రికార్డుకూడాఉంది. దీంతో 2025 ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లకు అర్హత ర్యాంకింగ్స్‌లో, రోడ్ టు టోక్యో 25లో యాన్సీ ప్రస్తుతం చివరి స్థానంలో ఉంది.

## జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్..
## తొలి రౌండ్‌లో నిష్క్రమించిన
# రుతపర్ణ, శ్వేతపర్ణ



**న్యూఢిల్లీ:** జపాన్ ఓపెన్ సూపర్ 750లో ఒడిశాకు చెందిన పాండా సోదరీమణులు రుతపర్ణ మరియు శ్వేతపర్ణ మహిళల డబుల్స్ ఓపెనింగ్ రౌండ్‌లోనే ఓడిపోయారు. టోక్యోలో మంగళవారం జరిగిన భారత ద్వయం జపాన్‌కు చెందిన కోకోనా ఇషికావా, మైకో కవాజో చేతిలో 30 నిమిషాల వ్యవధిలో 13-21, 7-21 తేడాతో ఓడిపోయింది. టోర్నమెంట్ ప్రారంభ రోజున బరిలోకి దిగిన ఏకైక భారతీయులు శ్వేతపర్ణ మరియు రుతపర్ణ, జనవరిలో జరిగిన 2025 ఇండియా ఓపెన్ సూపర్ 750 తర్వాత వారి మొదటి మ్యాచ్‌లో జపాన్ ప్రత్యర్థులతో పోటీ పడలేకపోయారు. భారత షట్లర్లు బుధవారం ఎనిమిది మ్యాచ్‌లలో తలపడనున్నారు. ఇక పురుషుల సింగిల్స్‌లో లక్ష ్యసేన్ చైనాకు చెందిన వాంగ్ జడ్ఎక్స్‌తో తలపడనుండగా, నలుగురు మహిళా సింగిల్స్ క్రీడాకారిణులు పివి సింధు, ఉన్నతి హుడా, అనుపమ ఉపాధ్యాయ, రక్షి త రామ్‌రాజ్ బరిలోకి దిగుతారు. పురుషుల డబుల్స్‌జోడీ సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి మరియు చిరాగ్ శెట్టి, మరియు హరిహరన్ అంసకరుణన్‌రూబన్ కుమార్‌కూడా మహిళల డబుల్స్‌లో కవి ప్రియ సెల్వం సిమ్రాన్ సింఘితో కలిసి తమ ప్రచారాన్ని ప్రారంభించనున్నారు.

# నేషనల్ రగ్బీ ఛాంపియన్‌గా బీహార్




**న్యూఢిల్లీ:** జూనియర్ నేషనల్ రగ్బీ ఛాంపియన్‌షిప్-2025లో ఉత్కంఠభరితమైన ఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఒడిశాను ఓడించి, బీహార్ అండర్ 18 బాలుర జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పటికే ఈ వారం ప్రారంభంలో బాలికల అండర్ 18 కిరీటాన్ని కూడా బీహార్ కైవసం చేసుకోవడం విశేషం. అత్యంత నిలకడగా ఆడిన రెండు జూనియర్ రగ్బీ జట్లు పాల్గొన్న ఈ ఫైనల్ పోటీకి సరైన క్లైమాక్స్. గోల్డాన్ కుమార్ ఒక ట్రై మరియు కన్వర్షన్‌తో బీహార్ తరపున గోల్ చేయడం ప్రారంభించాడు, కానీ ఒడిశా మంటుడు, సుబాష్ హన్స్‌దా, ఈశ్వర్ పూజారి చేసిన ప్రయత్నాల ద్వారా తిరిగి విజయం సాధించి తిరుగులేని ఆధిక్యాన్ని సంపాదించింది. బీహార్ తరఫున సన్నీ కుమార్ ఒక గోల్ చేయడంతో గోల్డాన్ మరోసారి సత్తా చాటాడు.

చివరి క్షణాల్లో విజయ ప్రయత్నం చేసి 17-15 తేడాతో టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు.

కాగా ఈ ఏడాది ప్రారంభంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ బాలుర ఫైనల్‌లో ఒడిశాను (14-12) ఓడించిన బీహార్, మరోసారి అత్యంత ముఖ్యమైన సమయంలో ఆధిక్యంలో ఉంది. గ్రూప్ దశలో చండీగఢ్ (49-0) మరియు హర్యానా (62-0) పై విజయాలు, పంజాబ్ పై 29-0 రౌండ్ ఆఫ్ 16, పశ్చిమ బెంగాల్ పై 39-0 క్వార్టర్ ఫైనల్, మరియు మహారాష్ట్రపై 10 -5 సెమీఫైనల్ విజయాలతో వరుస గెలుపులు సాధించింది. ఫైనల్‌కు ముందు, ఉత్కంఠభరితమైన మూడవ స్థానం కోసం జరిగిన ప్లే ఆఫ్‌లో మహారాష్ట్ర ఢిల్లీని ఓడించి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. అథర్వ్ పాల్కర్ చేసిన ట్రై మరియు కన్వర్షన్ మహారాష్ట్రను ప్రారంభంలోనే నియంత్రణలోకి తెచ్చింది, కానీ జావేద్ ఖాన్ మరియు పుష్పేందర్ ఢిల్లీ తరపున ట్రై మరియు ట్రైకన్వర్షన్ కాంబోతో స్కోరును తిప్పికొట్టారు. ఇక రెండవ అర్ధభాగం చివరిలో మ్యాచ్ సమంగా ఉండటంతో, సౌరభ్ సంజయ్ రాజ్‌పుత్ ఒక ట్రై చేసి దానిని సమం చేశాడు, ఆ తర్వాత గోల్డెన్ ట్రైతో మ్యాచ్‌ను మరియు పోడియం స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఢిల్లీకి, 2024లో 7వ స్థానంలో నిలిచిన తర్వాత, జూనియర్ రగ్బీలో పురోగతితో నాల్గవ స్థానం చేరింది.

# ముంబైలో టెస్లా తొలి షోరూం

**ముంబై, జులై 15:** అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత్ మార్కెట్లోకి ప్రవేశించింది. మహారాష్ట్ర రాజధాని ముంబయిలో తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. ఈ సంస్థకు వెల్‌కమ్ చెప్పారు. భారత్‌లో ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మోడల్ వై కారును సంస్థ ఆవిష్కరించింది. తొలుత మోడల్ ఈవీలను టెస్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ ఆర్‌డబ్ల్యూడీ వెర్షన్ (బేస్) మోడల్ వై ధర రూ.61.07 లక్షలుగా (ఆన్‌రోడ్) నిర్ణయించింది. లాంగ్‌రేంజ్ వెర్షన్‌ధర రూ.69.15 లక్షలుగా ఉంది. బేస్ మోడల్ ధర అమెరికాలో 44,990 డాలర్లు (రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్లు (రూ.31.57లక్షలు) జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09లక్షలు)గా ఉంది. దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చుల కారణంగా భారత్‌లో దీని ధర ఎక్కువగా ఉంది. కొన్నిరోజుల క్రితం భారత రోడ్లపై మోడల్‌ను పరీక్షి ంచిన సంగతి తెలిసిందే. ముంబయి-పుణె జాతీయ రహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇది పూర్తిగా అప్‌డేట్ అయిన మోడల్ కారుగా నిపుణులు గుర్తించారు. దీని కోడ్‌నేమ్ జునిపెర్. సాధారణ మోడల్ కంటే దీనిలో ఎక్కువ ఫీచర్లు ఉంటాయి. అమెరికా, కెనడా మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నారు. దీని సీ షేప్‌లోని ఎల్ఈడీ లైట్లు, ట్విన్ స్పోక్ అలాయ్ వీల్స్, టెస్లా ప్రత్యేకతను తెలిపే గ్లాస్ రూఫ్ ఉన్నాయి. ఇది భారత్‌లో ఆరు రంగుల్లో లభించవచ్చని భావిస్తు న్నారు. ప్రపంచవ్యాప్తంగా మోడల్ కారు ఆల్‌వీల్ డ్రైవ్‌గా లభి స్తోంది. వీటిల్లో లాంగ్ రేంజ్ బ్యాటరీ ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జి చేస్తే 500600 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. కేవలం 4.6 సెకన్లలో గంటకు 0 96 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది.



అత్యధికంగా గంటకు 200 కి.మీ. వేగంతో ప్రయాణించ గలదు. దీనిలో భారీ 15.4 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను అమర్చారు. వెనక సీట్లలోని ప్యాసింజర్ల కోసం 8 అంగుళాల ప్రత్యేకమైన స్క్రీన్ కూడా ఉంటుంది. అడాస్ ఫీచర్లు, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్ వంటి హంగులు ఇందులో కస్టమర్లకు లభించనున్నాయి. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ, టెస్లా సరైన రాష్ట్రం, నగరాన్ని ఎంచుకుంది. ఈ కంపెనీ కార్ల డిజైన్, ఇన్నోవేషన్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. 2015లో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు తొలిసారి

# నష్టాలకు బ్రేక్..లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 15:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో పాటు దేశీయంగా రిటైల్ ద్రవ్యోల్బణం ఆరేళ్ల కనిష్ఠానికి చేరడం వంటి కారణాలు పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. దీంతో నాలుగు రోజుల వరుస నష్టాలకు బ్రేక్‌పడింది. అన్ని రంగాల షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఆటో ఇండెక్స్ ఒకటిన్నర శాతం మేర లాభపడగా, ఫార్మా, హెల్త్ కేర్ సూచీలు ఒక శాతం మేర పెరిగాయి. సెన్సెక్స్ ఉదయం 82,233.16 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,253.46) స్వల్ప నష్టాల్లో ప్రారంభమయ్యాయి. కాసేపటి తర్వాత మళ్లీ లాభాల బాట పట్టిన సూచీ.. ఇంట్రాడేలో 82,743.62 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 317.45 పాయింట్ల లాభంతో 82,570.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 113.50 పాయింట్ల లాభంతో 25,195.80 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.82గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, ట్రెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు రాణించాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, టాటా స్టీల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 68.99 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3,374 డాలర్ల వద్ద కొనసాగింది.



# టిసిఎస్‌లో వేరియబుల్ పే..

**ముంబై, జులై 15:** ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఏప్రిల్-జూన్ త్రైమాసికానికిగానూ ఉద్యోగులకు వేరియబుల్ పే అలవెన్స్‌ను ప్రకటించింది. మొత్తం ఉద్యోగుల్లో 70 శాతం మందికి నూరు శాతం చెల్లింపులు చేయనున్నట్లు పేర్కొంది. తమ వ్యాపార విభాగాల పనితీరు ఆధారంగా మిగిలిన ఉద్యోగులకు చెల్లింపులు ఉంటాయని తెలిపింది. ఇలా ఎక్కువ మందికి పూర్తి వేరియబుల్ పే చెల్లింపులు చేయడం ఇది వరుసగా రెండోసారి అని సంస్థ తెలిపింది. క్వార్టర్లీ వేరియబుల్ పే ప్లాన్ ప్రకారం సీ2 గ్రేడ్ వరకు ఉన్న అందరు ఉద్యోగులకు నూరు శాతం వేరియబుల్ పే అందుకుంటారు. సీ3 గ్రేడ్, ఆపై ఉన్న వారికి వారి విభాగాల పనితీరు ఆధారంగా చెల్లింపులు ఉంటాయి అని టీసీఎస్ చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ మిలింద్ లక్కడ్ ఉద్యోగులకు పంపిన ఇ-మెయిల్‌లో పేర్కొన్నారు. టీసీఎస్‌లో ఉద్యోగుల్లో వివిధ గ్రేడ్‌లు విభజన ఉంటుంది. వై లెవెల్ అనేది ట్రైనీలతో ప్రారంభమవుతుంది. తర్వాత సిస్టమ్ ఇంజనీర్లు(సి1) ఉంటారు. ఆ తరువాత సి2, సి3, సి4, సి5 ఇలా గ్రేడ్‌ల వారీ విభజన ఉంటుంది. సాధారణంగా సి3, అంతకంటే ఎక్కువ బ్యాండ్‌ల్లోని సిబ్బందిలో సీనియర్ మేనేజర్లు, వ్యాపార యూనిట్ హెడ్స్‌గా ఉంటారు.




# భారత్ మార్కెట్‌కు వియత్నాం కార్లు


**ముంబై, జులై 15:** దేశీయ కార్ల మార్కెట్‌లోకి విదేశీ కార్ల కంపెనీలు క్యూ కడుతున్నాయి. ఎన్నోఏళ్ల ఎదురుచూపుల తర్వాత అమెరికాకు చెందిన టెస్లాదేశంలోకి మంగళవారం ఎంట్రీ ఇచ్చింది. ముంబయిలో తొలి కార్ల షోరూమ్‌ను ప్రారంభించింది. అదేరోజున మరో విదేశీ కంపెనీ తన ప్రణాళికలను ప్రారంభించింది. వియత్నాంకు చెందిన విన్‌ఫాస్ట్ సంస్థ తన వీఎఫ్6, వీఎఫ్7 మోడళ్ల ప్రీ బుకింగ్‌ను వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తెచ్చింది. ఆగస్టులో వీటిని లాంచ్ చేయబోతోంది. దేశంలోకి ఎంట్రీ ఇచ్చిన రోజే.. మరో విదేశీ కంపెనీ నుంచి టెస్లా ఎదుర్కోవడం గమనార్హం. ముంబయిలో తొలి షోరూమ్‌ను ప్రారం భించిన టెస్లా.. దేశీయంగా తొలుత మోడల్ ఈవీలను విక్రయించనుంది. ఇందులో బేస్ మోడల్ ధర రూ.60 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. లాంగ్ రేంజ్ మోడల్‌ధర రూ.68 లక్షలుగా నిర్ణయించింది. స్టాండర్డ్ వేరియంట్ 60కెడబ్ల్యూహెచ్ బ్యాటరీ కలిగిన కారు సింగిల్ ఛార్జింగ్‌తో 500 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. 75 కెడబ్ల్యూహెచ్ బ్యాటరీ కలిగిన లాంగ్ రేంజ్ వేరియంట్ 622 కిలోమీటర్లు వెళుతుంది. ఈ ఏడాది మూడో త్రైమాసికం నుంచి డెలివరీలు ప్రారంభం కానున్నాయి. రూ.22 వేలు చెల్లించి రిజర్వేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ మొత్తం నాన్‌రిఫండబుల్. వియత్నాంకు చెందిన విన్‌ఫాస్ట్ ఆగస్టులో వీఎఫ్6, వీఎఫ్7 మోడళ్లను లాంచ్ చేయనుంది. రూ.21 వేలు చెల్లించి కంపెనీ వెబ్‌సైట్‌లో ప్రీ బుకింగ్ చేసుకోవచ్చు. ఈ మొత్తం రిఫండబుల్. టెస్లా తన కార్లను దిగుమతి చేసుకుంటుండగా.. విన్‌ఫాస్ట్ మాత్రం తమిళనాడులో 2 బిలియన్ డాలర్లు వెచ్చించి తయారీ ప్లాంట్‌ను నెలకొల్పుతోంది.



# వాణిజ్యం

## 3.51 బిలియన్ డాలర్లకు తగ్గిన వాణిజ్యలోటు

**న్యూఢిల్లీ, జూలై 15:** భారత వాణిజ్యలోటు గణనీయంగా తగ్గింది. 3.51 బిలియన్ డాలర్లకు చేరింది. అదే గత ఏడాది జూన్‌నెలలో 7.30 బిలియన్ డాలర్లు ఉన్న వాణిజ్యలోటు ఏటికేడాది చొప్పున చూస్తే గణనీయంగా తగ్గినట్లు తెలు స్తోంది. ఎగుమతులు భారీగా నమోదు చేయడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. వాణిజ్య ఎగుమ తులు జూన్‌నెలలో 67.98 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇదే గత ఏడాది-జూన్‌లో 63.83 బిలియన్ డాలర్లు నమోదయ్యాయి. దీన్ని బట్టి చూస్తే భారత్‌లో దిగుమతులపరంగాచూస్తే డిమాండ్ భారీగా ఉన్నట్లే తెలుస్తోంది. వాణిజ్య లోటు తగ్గడం అనేది భారత కరెంటు ఖాతా మెరుగుపడేందుకు సానుకూల సంకేతంగా నిలుస్తోంది. దేశ వాణిజ్యలోటు మేనెలలో కూడా గణనీయంగా తగ్గింది. గత ఏడాద ఇమేనెలలో నమోదయిన 9.35 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఈ ఏడాది జూన్‌నెలలో 6.62 బిలియన్ డాలర్లుగా నమోదయింది. మేనెలలో కూడా వాణిజ్య ఎగుమతులు 71.12 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. వార్షిక పద్ధతిలో చూస్తే 2.77శాతం పెరిగాయి. మొత్తం ఎగుమతులు గత ఏడాది ఇదేనెలలో 69.20 బిలియన్ డాలర్లుగా నమోదయింది. ఇతర కార్యాచరణ చర్యలపరంగాచూస్తే కేంద్ర ప్రభుత్వం కీలకంగా ఉన్న 14 రంగాలకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలను ప్రకటించడంతో కొంతమేర ఎగుమతులకు ఊతం లభించింది. ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, టెలికాం, ఈవీ బ్యాటరీల రంగానికి ఈ పిఎల్ఐ స్కీం అన్వయింప చేసారు. 2025-26 సంవత్సరంలో ప్రభుత్వం లక్ష కోట్ల డాలర్ల విలు వైన ఎగుమతులు చేయాలనన లక్ష్యంతో ఉంది. స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందాలు వివిధ దేశాలతో చేసుకోవడం వల్ల ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. ఇటీవలే బ్రిటన్, యుఎఇలతో స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందాలు జరిగాయి. వాణిజ్యశాఖ కార్యదర్శి సునీల్ బర్త్‌వాల్ మాట్లాడుతూ పరిశ్రమల సదస్సులోనే ఎఫ్‌టిఎల ప్రాధాన్యతలను వివరించామని, భారత్ యుకె స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందం ఇందుకు నిదర్శనమని వెల్లడించారు.



# హీరో మోటోకార్ప్ విదేశీ విస్తరణ

**న్యూఢిల్లీ, జులై 15:** ద్విచక్ర వాహనాల తయారీ దిగ్గజం హీరో మోటోకార్ప్ అంతర్జాతీయంగా కార్యకలాపాలను మరింతగా విస్తరించడంపై దృష్టిపెడుతోంది. ఇందులో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంద్వితీయార్థంలో జర్మనీ, ఫ్రాన్స్, స్పెయిన్, బ్రిటన్ మార్కెట్లలోకి అడుగు పెట్టే ప్రణాళికల్లో ఉంది. 2024-25 వార్షిక నివేదికలో షేర్ హోల్డర్లను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో కంపెనీ చైర్మన్ పవన్ ముంజాల్ ఈ విషయాలు తెలిపారు. హీరో ఫర్ స్టార్టప్స్ తదితర సొంత వేదికల ద్వారా కొత్త తరం ఎంట్రప్రెన్యూర్లను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. కొత్త ఉత్పత్తులు, సేవలపై పరిశోధనలు సాగించేందుకు, వాటిని అభివృద్ధి చేసేందుకు అవసరమైన తోడ్పాటు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. దక్షిణాసియా నుంచి లాటిన్ అమెరికా వరకు అంతర్జాతీయ మార్కెట్లలో 2024-25 లో 43శాతం వార్షిక వృద్ధి సాధించినట్లు ముంజాల్ వివరించారు. రిటైల్‌లో వ్యూహాత్మక విస్తరణతో ఎలక్ట్రిక్ స్కూటర్ విడా అమ్మకాలు 200 శాతం పెరిగాయని చెప్పారు. ఇక లిస్టెడ్ కంపెనీ ఏథర్ ఎనర్జీతో భాగస్వామ్యం కట్టడమనేది దేశీయంగా 'ఇవి' ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను, ప్రీమి యం ఎలక్ట్రిక్ వాహనాల సెగ్మెంట్‌లో స్థానాన్ని పటిష్టం చేసుకునేందుకు దోహదపడినట్లు పేర్కొన్నారు. అటు అమెరికన్ సంస్థ జీరో మోటార్ సైకిల్స్ భాగస్వామ్యం ద్వారా సరికొత్త ప్రీమియం మోటార్ సైకిల్ వస్తోందని చెప్పారు. యూలర్ మోటార్స్‌లో రూ.510 కోట్ల పెట్టుబడి పెట్టడమనేది అంతర్జాతీయంగా ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ సెగ్మెంట్‌లో తమ కార్యకలాపాల విస్తరణకు దోహదపడుతుందని పేర్కొన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.